టిసిపార్డ్
TSIPARD

స్థానిక పాలన
గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 7 సంచిక: 7

ఆగష్టు, 2015

ఎడిటర్
**అనిత రామచంద్రన్,** ఐ.ఏ.ఎస్.
కమీషనర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**కె. యాదయ్య**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా పబ్లికేషన్స్, టిసిపార్డ్**
**కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ
**టిసిపార్డ్**
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
తెలంగాణ, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.tsipard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని, టిసిపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ........ 4
పల్లె ప్రగతికి ఆశాజ్యోతి మన గ్రామజ్యోతి ........ 5
పల్లె ప్రజల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా గ్రామ జ్యోతి ........ 7
సమన్వయం ........ 9
మన ఊరు - మన ప్రణాళిక - ఒక విప్లవాత్మక నిర్ణయం ........ 11
సమగ్ర కుటుంబ సర్వే ........ 12
పంచాయతీల పరిణామ క్రమం ........ 14
గ్రామజ్యోతి - గ్రామసభ - నిర్వహణ - ప్రాముఖ్యత ........ 16
గ్రామ పంచాయతీ ఆదాయ వనరులు ........ 19
స్థానిక ప్రభుత్వాలకు కేంద్ర ఆర్థిక సంఘం నిధులు ........ 26
షెడ్యూల్డు ప్రాంతాలకు పంచాయతీల విస్తరణ ........ 29
షెడ్యూల్డు కులాల మరియు తెగల ప్రణాళిక ........ 32
తెలంగాణ పల్లె ప్రగతి ........ 34
తెలంగాణకు హరితహారం ........ 36
మిషన్ కాకతీయ - పనితీరు ........ 38
తెలంగాణలో ఆహార భద్రత ........ 40
త్రాగునీరు మరియు పారిశుద్ధ్యం ........ 41
లింగుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి ........ 47
ఇబ్రహీంపూర్ ........ 48
గ్రామీణ ఆరోగ్యం - పౌష్టికాహారం ........ 48
గ్రామజ్యోతి విద్యాభివృద్ధి - గ్రామపంచాయతీల పాత్ర ........ 49
గ్రామీణ పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు ........ 54
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం అమలుపరచటంలో
గ్రామ పంంచాయతీ నిర్వహించవలసిన కార్యక్రమం ........ 58
ప్రభుత్వ సంక్షేమ పథకాలు ........ 60
తెలంగాణాలో కార్మిక సంక్షేమం ........ 61
ఆదాయాభివృద్ధి కార్యకార్యక్రమాలు ........ 61
గ్రామంలో మౌళిక వసతులు ........ 62
గ్రామాభివృద్ధికి భాగస్వామ్య ప్రణాళిక ........ 64
గాంధీజీ కలలుగన్న స్వరాజ్య స్థాపనకు ఆదర్శం ఈ-గంగదేవపల్లి ........ 65
ఆదర్శగ్రామం అంకాపూర్ ........ 66
పల్లె సమగ్ర సేవా కేంద్రం ........ 66

# గ్రామసర్వతో ముఖాభివృద్ధికి 'గ్రామజ్యోతి'

ఏ కార్యక్రమం అయినా చిత్తశుద్ధితో అమలు చేస్తే ఆశించిన ఫలితాలు సాధించవచ్చు. కార్యక్రమాలను అమలు చేయడం ఒక ఎత్తైతే వాటిని లక్షిత లబ్ధిదారులకు చేరవేయడం ద్వారా ఫలితాలను చూడవచ్చు. గత 68 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. కాని ఆశించిన ఫలితాలు రావడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకతతో అమలు బాధ్యతను అప్పజెప్పేందుకు ఉద్దేశించిన కార్యక్రమమే గ్రామజ్యోతి. గ్రామాభివృద్ధికి ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజలే అమలు చేయుటకు ఉద్దేశించిన కార్యక్రమమే మన గ్రామజ్యోతి.

ఈ కార్యక్రమాన్ని ఈ నెల 17వ తేదీన వరంగల్ జిల్లా గంగదేవిపల్లి గ్రామంలో ప్రారంభించడం ఒక విధంగా సమంజసం. ఈ గ్రామాన్ని స్థానిక ప్రజలే ఒక ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దారు. ఈ గ్రామంలో జరుగుతున్న గ్రామ పరస్పర సహాయ, సహకార, సమన్వయ సాధన రీతిలో తెలంగాణ రాష్ట్రమంతటా అన్ని గ్రామాలలో గ్రామజ్యోతి కార్యక్రమాన్ని అమలు చేయాలని నిశ్చయించిన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు అభినందనీయులు. ఆయన లక్ష్యం ఉదాత్తమైనది. క్రింది స్థాయిలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, మార్పు మార్గదర్శకులు, నియమించబడిన అధికారులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సంకల్పం, చిత్తశుద్ధి, అంకితభావంతో అమలు చేస్తే ఇందుకు నిధులు తోడైతే ప్రజల ఆకాంక్ష నెరవేరినట్లే. ఆ బాటలో ముఖ్యమంత్రి వచ్చే నాలుగేళ్ళలో వివిధ పథకాల ద్వారా 25 వేల కోట్ల రూపాయలు గ్రామాభివృద్ధికి కేటాయించడం శుభపరిణామం. గతంలో నిధులులేకనే విధులు అమలు కాలేదు కనుక మార్పు ఏజెంట్లు ఈ గ్రామజ్యోతి కార్యక్రమంలో గ్రామ పంచాయితీలలో వివిధ కార్యక్రమాలు అమలయ్యేట్లు చూస్తూ సమన్వయంను పెంపొందించుటకు కృషిచేయగలరు. ఎందుకంటే ప్రజలే వారి గ్రామానికి ఏమి కావాలని నిర్ణయించుకొనుట ద్వారా పనిచేయడం జరుగుతుంది కనుక తప్పక గ్రామజ్యోతి ఆశించిన ఫలితాలను సాధించగలుగుతుంది.

గ్రామజ్యోతిని అమలు చేయడంలో అన్ని స్థాయిల్లో గ్రామ, మండల, జిల్లా మరియు రాష్ట్రస్థాయిల్లోని అన్ని శాఖలకు చెందిన అధికారుల పాత్రను కార్యక్రమంలో ఇముడ్చుట వలన మంచి ఫలితాలను పొందే అవకాశం ఉందనేది నిస్సందేహం. ముఖ్యంగా ప్రభుత్వ సంకల్పం, గ్రామ పంచాయితీ సామర్థ్యం, కేటాయించిన నిధులను క్రింది స్థాయిలో ఖచ్చితంగా ఉద్దేశించిన కార్యక్రమాలకు మరియు వసతుల కల్పనకు ప్రాధాన్యీకరిస్తారు. కనుక గ్రామాభివృద్ధి తప్పక జరుగుతుంది. అనుభవజ్ఞులైన, అంకితభావంతో పనిచేసే స్థానిక నాయకులు సరైన అవగాహనతో చిత్తశుద్ధిగా పనిచేయడమే గ్రామజ్యోతి విజయవంతానికి దోహదపడుతుంది.

నేడు తెలంగాణ ఉద్యమం వలన అవగాహన పెంచుకున్న ప్రజలు వారి స్థానిక లక్ష్యాల నిర్దేశనతో ముందుకువస్తారు. ఆయా పథకాలు అమలు చేయడానికి సహకరిస్తారు. కనుక గ్రామజ్యోతి కార్యక్రమం విజయవంతమవుతుందని ఆశిద్దాం. గతంలో ముఖ్యమంత్రి గారు వాటర్‌గ్రిడ్ పేరుతో ఇంటింటికి నల్లా నీళ్ళు అందించేందుకు తీసుకున్న నిర్ణయం మంచి కార్యక్రమంగా పేరొందింది. అదేవిధంగా మిషన్ కాకతీయ ద్వారా 9600 వరకు చెరువుల పునరుద్ధరీకరణ పనులు చేపట్టారు. ఈ గ్రామజ్యోతి కూడా మార్పు ఏజెంట్ల ద్వారా ఇప్పటికే ప్రజలకు చేరువయింది. తద్వారా ప్రజలకు లక్షిత వర్గాలకు ప్రయోజనం చేకూరులాగున అమలు చేయబడుతుందని ఆశిద్దాం. ఆశ ఉంటే ఆ ఆశను నెరవేర్చుకొనుటకు మంచి మార్గంతో చేరుకోవచ్చు. తద్వారా బంగారు తెలంగాణను సాధించుకోవడంలో గ్రామజ్యోతి ప్రప్రథంగా నిలుస్తుందని ఆశిద్దాం.

( అనిత రామచంద్రన్ )

SthanikaColor_3-10.indd 4 15/08/15 3:30 AM

# పల్లెప్రగతికి ఆశాజ్యోతి మన గ్రామ జ్యోతి

> "కేంద్రంలో ఇరవై మంది కూర్చుని శాసించే పద్ధతి సిసలైన ప్రజాస్వామ్యం కాదు.
> ప్రతి గ్రామంలోని ప్రజలు దిగువ స్థాయి నుంచి నడిపేదే ప్రజాస్వామ్యం"
>
> – మహాత్మాగాంధీ

దేశ అభివృద్ధికి పట్టుకొమ్మలు మన గ్రామాలు, పల్లెలే ప్రగతికి మూలం. జనాభాలో 70 శాతం పైగా గ్రామీణ ప్రజలే. గ్రామాల సమగ్ర అభివృద్ధే దేశాభివృద్ధికి సూచికలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దారిద్ర్య నిర్మూలనకు, గ్రామాల సమగ్రాభివృద్ధికి మరియు సంక్షేమ పథకాల అమలు కొరకు అనేక కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. పేదరికంపై రాజీ లేని పోరాటం సల్పుతున్నాయి. అయినప్పటికీ ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, ఉపాధి వంటి అంశాలు కీలకమైన సవాళ్ళుగా నిలుస్తున్నాయి. పౌష్టికాహారం అందించి సరైన వైద్య సేవల ద్వారా గర్భిణీ స్త్రీ ల ఆరోగ్య సంరక్షణతో మాతా శిశు మరణాల సంఖ్యను తగ్గించడం వంటి చక్కటి లక్ష్యాలతో సాగవలసిన సమగ్ర శిశు అభివృద్ధి పథకం అనుకున్న లక్ష్యాలను చేరుకోలేక పోతుంది.

విద్యాహక్కు మానవ హక్కులలో భాగం. జాతి, కులం, రంగు, లింగ భేదం లేకుండా 6 నుంచి 14 ఏళ్ళలోపు బాల బాలికలందరికీ విద్యను అభ్యసించే సదుపాయం రాజ్యాంగం, ప్రభుత్వాలు కల్పించాయి. అయినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో ప్రమాణాలు, నాణ్యతతో కూడిన గుణాత్మకమైన చదువు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. పాఠశాల మౌళిక సదుపాయాల కల్పన కోసం వివిధ సంస్థల ద్వారా నిధులను కేటాయించినప్పటికీ, ఆచరణలో గ్రామాలలోని పాఠశాలలో మరుగుదొడ్లు, ప్రహారీగోడలు, క్రీడా మైదానాలు, సరైన తరగతి గదులు లేని దుస్థితి.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన సంస్థలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయలేకపోతున్నాయి. మహిళలు, బాలల ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

రక్షిత త్రాగునీటి సరఫరాకు కావలసిన వ్యవస్థను రూపొందించుకుని, సరిపడ పరిమాణాన్ని, నాణ్యతను పాటిస్తూ అందరికీ నీటి సరఫరా చేయడం, ఇంటింటికి మరుగుదొడ్లు, మురుగు కాల్వలు నిర్మించి, గ్రామ పారిశుద్ధ్య నిర్వహణ చేయవలసిన పంచాయితీలు ఎందుకు వెనుకబడి పోతున్నాయి? సహజ వనరుల సమాచార లేమి, నీరు, అడవులు, పచ్చికబయళ్ళు, భూగర్భ సంపద, జల సంపద ఇతర సామాజిక ఆస్తులు, స్థానిక వనరులను దుబారా కాకుండా, క్షీణించిపోకుండా రక్షించుకోలేని పరిస్థితి. పేదరిక నిర్మూలనే ప్రధానోద్దేశంగా, పంచవర్ష ప్రణాళికలు రూపుదాల్చి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిన దేశంలో నేడు జనాభాలో సగంమంది వరకు తిండి లేక ఆకలితో అలమటించే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడినట్లు వివిధ సర్వేలు చెప్తున్నాయి.

ఎందుకిలా జరుగుతోంది?
ఎక్కడుంది లోపం?
ఎందుకీ వైఫల్యం?
దీనికి ప్రధాన కారణం!

- ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు జరగడానికి కేంద్ర బిందువులయిన పంచాయితీ పాలక వర్గాలను మరియు లక్షిత వర్గాలయిన ప్రజలను ప్రభుత్వ పథకాల అమలులో భాగస్వామ్యం చేయకపోవడం.
- పథకాల అమలులో వివిధ శాఖల అధికారులు, ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరించడం.
- ప్రభుత్వ శాఖల అభివృద్ధి ప్రణాళికలు గ్రామ స్థాయిలో, ప్రజల సమక్షంలో, ప్రజల నిర్ణయంతో జరగకపోవడం.
- ఒక శాఖ ప్రణాళిక ఇతర శాఖలతో సంబంధం లేకపోవడం.
- ముఖ్యంగా ఎంతో శక్తివంతమైన, రాజ్యాంగబద్ధమైన, పాలనలో పారదర్శకతను ప్రదర్శించే గ్రామసభలు, గ్రామాభివృద్ధికి, గ్రామ సమస్యల పరిష్కారానికి వేదికలైన గ్రామసభలు సమర్థవంతంగా నిర్వహించక పోవడం.

ఈ లోటుపాట్లు సరిదిద్దడానికి, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పెంచే ప్రయత్నంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలలో ప్రజల భాగస్వామ్యం కల్పించడానికి, సమిష్టికృషి, సంఘీభావం, పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించే విధంగా **గ్రామజ్యోతి** అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది.

ఇది సాహసోపేతమైన నిర్ణయం.
జన్మనిచ్చిన పల్లెకు పునర్జన్మనివ్వాలని
నడక నేర్పిన పల్లెను ప్రగతి అడుగులు వేయించాలని
తల్లిలాంటి పల్లెకు ఉపాధి అవకాశాలు సృష్టించాలని
చీకట్లో మగ్గుతున్న గ్రామాలకు వెలుగులు నింపాలని

పల్లె బ్రతుకుకు నేనున్నానని బరోసా ఇచ్చి, ఎంతో దార్శనికతతో మన ముఖ్యమంత్రి గారు, పంచాయితీ రాజ్ వ్యవస్థను పరిపుష్టం చేసే దిశగా గ్రామజ్యోతి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు వీలుగా ప్రజల దైనందిన వ్యవహారాలకు సంబంధించినటువంటి ఆరోగ్యం,



SthanikaColor_3-10.indd 5 15/08/15 3:30 AM

**పోషకాహారం, ప్రాథమిక విద్య, వ్యవసాయం, పశుపోషణ త్రాగునీరు, పారిశుద్ధ్యం, కుటుంబ సంక్షేమం, చిన్న తరహా పరిశ్రమలు పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు** మొదలయిన అంశాలపై నిర్ణయం, అమలు, పర్యవేక్షణ వంటి అధికారాలను పంచాయితీలకే అప్పచెప్పడానికి రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన **గ్రామజ్యోతి** అనే కార్యక్రమాన్ని చేపట్టింది.

*మన ఊరు మన ప్రణాళిక గ్రామజ్యోతికి భూమిక.*
*హరిత విప్లవం సృష్టించిన అంకాపూర్,*
*సహకార గ్రామీణ బ్యాంకులో విజయం సాధించిన ముల్కనూరు,*
*ప్రజల సమిష్టి కృషికి నిదర్శనమైన గంగదేవిపల్లి,*
*వంటివి గ్రామజ్యోతికి ఆదర్శాలు.*

గ్రామ పంచాయితీ పాలక వర్గం వివిధ శాఖల గ్రామస్థాయి అధికారుల సేవలను, గ్రామంలోని ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో గ్రామాల్లో లభ్యమయ్యే మానవ వనరులు, సహజవనరులు, ఆర్థిక వనరులను వినియోగించుకుంటూ వారి అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు తయారుచేసుకోవాలి. ప్రజల అవసరాలు, గ్రామ సమస్యలు, అందుబాటులో ఉన్న వనరులను సమ్మిళితం చేసి, ప్రజల సహకారంతో అట్టడుగు స్థాయిలో భాగస్వామ్య ప్రణాళికల రచన జరగాలి. ప్రజలందరూ వారి భాగస్వామ్యంతో వారి అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న భౌతిక, సామాజిక, ఆర్థిక, సహజ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచుకొని సుసంపన్నమయిన జీవితం గడపాలి.

గ్రామసభలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాలు, శ్రమశక్తి సంఘాలు, మహిళా సమాఖ్యలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామములోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పటిష్టమయిన సామాజిక భాగస్వామ్య ఎజండా అంశాలపై సవివరంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ శాఖల క్షేత్రస్థాయి అధికారులు, గ్రామసభలో పాల్గొని ఆయా శాఖలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసుకొని గ్రామసభలో చర్చించి ఆమోదింప చేసుకోవాలి.

**ఉదా:**

1. వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి, విత్తనాల అభివృద్ధి పంపిణీ, ఎరువుల సరఫరా, పండ్లు, కూరగాయల సాగు, హరితహారం మొదలగు అంశాలపై వ్యవసాయ శాఖ, ఆయా గ్రామసభలో కార్యాచరణ రూపొందించుకోవాలి.
2. ఆరోగ్యం, పోషకాహారానికి సంబంధించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందేటట్లు, గ్రామంలోని ప్రజలందరి ఆరోగ్యానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం తయారుచేసి వారికి తగిన వైద్య సేవలు అందించడానికి కార్యాచరణ రూపొందించుకోవాలి.
3. త్రాగునీరు, పారిశుద్ధ్యం విషయంలో గడపగడపకూ మంచినీరు నల్లాల ద్వారా అందించి, గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించి, మురుగుకాల్వల నిర్వహణ వంటి వాటికి ప్రణాళికలు తయారు చేసుకోవాలి.
4. బడీడు పిల్లలందరిని బడిలో చేర్పించడం, బడి మానకుండా చూడడం, వారికి నాణ్యమయిన విద్యను అందించే విధంగా చూడడం, పేద విద్యార్థులను వసతి గృహాల్లో చేర్పించడం, మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు పరచడం, విద్యా ప్రణాళికలు తయారు చేసుకుని పర్యవేక్షించడం.
5. సమగ్ర శిశు అభివృద్ధి పథకము ద్వారా వంద శాతం గర్భిణీ స్త్రీల నమోదు, పౌష్టికాహారం అందించి అందరికీ ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేటట్లు చూడడం ద్వారా మాతా శిశు మరణాలను తగ్గించడం.
6. పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు / సామాజిక సంక్షేమం, షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతుల వారికోసం ప్రభుత్వం ఆర్థిక సహాయంతో వసతి గృహాల నిర్వహణ, వివిద సంస్థల ద్వారా ఆదాయాభివృద్ధి కార్యక్రమాల్లో లబ్ధిదారుల ఎంపిక మొదలగు వాటికి గ్రామసభలో చర్చించి నిర్ణయాలు గైకొనాలి.
7. పౌర సరఫరాల వ్యవస్థ ద్వారా మెరుగైన ప్రజా పంపిణీ జరిగేటట్లు గ్రామసభలో చర్చించి నిర్ణయాలు గైకొనడం.
8. మౌళిక సదుపాయాలు అంతర్గత రహదారులు, వీధి దీపాలు, కమ్యూనిటీ కేంద్రాలు వంటి మౌళిక సదుపాయాల కల్పన గురించి గ్రామసభలో సమగ్రంగా చర్చించాలి.

ఇది లక్ష్య సిద్ధి కొరకు గ్రామ ప్రజలు సంఘటితంగా జరిపే కృషి. ఇది నిరంతర ప్రక్రియ ప్రాధాన్యత ప్రాతిపదికగా వనరులను వినియోగించుకునేది.

గ్రామాలలో వివిధ ప్రభుత్వ శాఖలను నేరుగా గ్రామ పంచాయితీకి అనుసంధానం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందించడానికి ప్రతి గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్ది గ్రామ పరిధిలోనే **సమగ్ర సేవా కేంద్రం** (One Stop Shop) ద్వారా అన్ని రకాల సేవలను అందించడం జరుగుతుంది.

**గ్రామజ్యోతి** ఒక ఆదర్శ సమ సమాజ సంస్థాపన కోసం ప్రజలే సూత్రధారులై, పాత్రదారులై స్వయంగా నిర్వహించుకునే వినూత్నమైన అభ్యుదయ ప్రక్రియ. ప్రణాళికా రచనకు సమాచారం ప్రాతిపదిక.

ప్రతి గ్రామ పంచాయితీ ప్రాథమిక సమాచారం (డేటాబేస్) ఏర్పాటు చేసుకోవడం ద్వారా వారి గురించి వారు ఎక్కువ సంగతులు తెలుసుకునేందుకు వీలవుతుంది. ఇందుకు **"మన ఊరు మన ప్రణాళిక"** మరియు **"సమగ్ర కుటుంబ సర్వే"** ఎంతో దోహదపడుతుంది. ప్రజలు ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించడానికి వారి భాగస్వామ్యంతో రూపొందించిన ప్రణాళికే సమీకృత భాగస్వామ్య ప్రణాళిక.

**గ్రామాలు బాగుపడాలి.**

**గ్రామీణ వ్యవస్థ బాగుపడాలి.**

**స్వయం సమృద్ధి సాధించాలి.**

పంచాయితీలు ఈ లక్ష్యాన్ని సాధించాలి. అందుకోసం పంచాయితీ ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవలసిన వారు అంతిమంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులే.

అదే గ్రామజ్యోతి లక్ష్యం.

*– కె. యాదయ్య, టి.సిపార్డ్*

# పల్లెప్రజల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా 'గ్రామజ్యోతి'

**'గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి' అనే గాంధీజీ ఆశయానికి నిజ రూపం ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందించుకుంటుంది. విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటుంది. గ్రామాల్లో ముందుగా పారిశుద్ధ్యంపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తుంది. ఆ తర్వాత వ్యవసాయంపై దృష్టి పెట్టింది ప్రత్యామ్నాయ పంటలు, వాణిజ్య పంటల పైకి రైతుల దృష్టి మళ్లించేందుకు చర్యలు చేపట్టింది. యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించడం, ఉద్యోగావకాశాలు కల్పించడంపై కార్యాచరణ రూపొందించడంలో నిమగ్నమైంది.**

కులవృత్తులను ప్రోత్సహించడం, పాడి పరిశ్రమను విస్తృతపర్చడంపై కూడా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. ప్రతి చేతికి పని, ప్రతి గ్రామంలో ప్రగతి అనే లక్ష్యంతో కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగుతుంది. గ్రామాల్లోని ప్రతి ఒక్క కుటుంబానికి పరిశుభ్రమైన మంచినీటిని అందించడానికి పూనుకుంది. విద్య, వైద్యం గ్రామాలకు చేరువ చేయబోతుంది. ఉపాధి అవకాశాలను గ్రామీణ యువతకు చేరువ చేసేందుకు సిద్ధమైంది.

గ్రామీణ పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రణాళికా బద్ధంగా చర్యలకు శ్రీకారం చుడుతోంది. ప్రజలు తమ గ్రామాల ను అభివృద్ధి చేసుకొనేందుకు సొంత ప్రణాళికలు రూపొందించుకొనే వెసులుపాటు ఇవ్వబోతుంది. వేల కోట్లు ఖర్చు చేసి గ్రామీణ ప్రజలకు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేరువ చేయబోతుంది గ్రామాభివృద్దే దేశాభివృద్ధిగా భావించి చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా 'గ్రామజ్యోతి' కార్యక్రమానికి రూపకల్పన చేస్తుంది.

ఇప్పటికే వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని ప్రకటించి త్వరలో పనులు ప్రారంభించడానికి చర్యలు వేగవంతం చేసింది. మిషన్ కాకతీయ పేరుతో చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు పెంచడానికి చర్యలు తీసుకుంది. ప్రతిపాదిత గ్రామజ్యోతి కార్యక్రమం గ్రామాల సమగ్రాభివృద్ధికి శ్రీకారం చుట్టేదిగా ఉంటుందని ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ రావు అభిప్రాయపడ్డారు. ప్రజలు తమ గ్రామాభివృద్ధికి తామే ప్రణాళికలు రూపొందించుకోవడం, ప్రభుత్వ సహకారంతో వాటిని అమలు పర్చుకోవడానికి ఇదో మహాదావకాశంగా భావిస్తున్నారు.

ఏ రాష్ట్రంలో లేని విధంగా గ్రామజ్యోతి కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. సుదీర్ఘ కాలంగా వివిధ కారణాల వల్ల అభివృద్ధికి నోచుకోని గ్రామాలు, మారుమూల పల్లెలూ ఈ పథకంతో అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడబోతుంది. తెలంగాణ గ్రామాల్లో ఇప్పటికే అనేక సమస్యలు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాల ను రూపొందించి వేల కోట్ల నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు కాని కారణంగా గ్రామాల్లోని కోట్లాది మంది ప్రజలు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. నిధులు సరిపోకపోవడం లేదనే సాకుతో అభివృద్ధి పనులు చేపట్టలేక పోతున్న గ్రామాల సంఖ్య కూడా వేలల్లో ఉంది.

తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకొని 'గ్రామజ్యోతి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతుంది. ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు ఈ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లి నుండి ప్రారంభించడానికి సిద్ధమయ్యారు.

రాష్ట్రంలో సుమారు 8701 గ్రామాలున్నాయి. అందులో 656 గ్రామాలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఈ ఏకగ్రీవంతో గ్రామ ప్రజల్లో సమగ్రాభివృద్ధి ఆకాంక్ష వ్యక్తమయింది. గ్రామాల్లో సమస్యలను పరి ష్కరించడం మౌలిక సదుపాయాలు కల్పించుకోవడం ద్వారా ప్రజల కష్టాలు తీర్చేందుకు గ్రామజ్యోతి ఎంతగానో ఉపయోగపడుతుంది.

రాష్ట్రంలో అక్షరాస్యతను పెంచి, ప్రజలను అభివృద్ధిలో భాగస్వాముల ను చేయడం ద్వారా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు ఈ కార్యాచరణ దోహదపడుతుంది. తెలంగాణలో అక్షరాస్యత 66.46 శాతంగా నమోదైంది. ఇందులో దళిత, గిరిజనుల అక్షరాస్యత ఆశించిన మేరకు నమోదు కాలేదు. తెలంగాణలో సంపూర్ణ అక్షరాస్యతకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టింది. విద్యారంగాన్ని బలోపేతం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. అందులో భాగంగా కులాలు లేని గురుకులాలను ఏర్పాటు చేయడానికి సిద్ధమయింది.



SthanikaColor_3-10.indd 7 15/08/15 3:30 AM

తెలంగాణలో కేజీ టూ పీజీ ఉచిత విద్యకు శ్రీకారం చుడుతోంది. గ్రామాల్లోని చిన్న పిల్లలను పాఠశాలలో చేర్పించడం, అర్హులైన పేద విద్యార్థులను వసతిగృహాల్లో చేర్పించడం, వారికి కడుపునిండా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

నిరక్షరాస్యులైన వయోజనులకు విద్యను పున:ప్రారంభించడానికి చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తుంది. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లను ఏర్పాటు చేసింది. మంచినీటి సరఫరా, ఆటస్థలాల ఏర్పాటుపై దృష్టి కేంద్రీకరించింది. వైద్య, ఆరోగ్య రంగాలను పటిష్టం చేయడానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతోంది.

గ్రామాల్లో అంగన్‌వాడీల ద్వారా నూరుశాతం గర్భిణల నమోదు, వారికి పౌష్టికాహారం పంపిణీ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరిగేలా చూడటానికి ప్రాధాన్యమిస్తుంది. మాతాశిశు సంరక్షణ, పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ, కుటుంబ నియంత్రణ వంటి అంశాలకు ప్రాధాన్యం కల్పించింది.

జూనియర్ డాక్టర్ల సేవలు గ్రామీణ ప్రాంతాల్లో వినియోగించుకుని ప్రజారోగ్యాన్ని కాపాడడానికి చట్టపరమైన చర్యలు తీసుకుంది. గ్రామాల్లో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. గ్రామీణ ప్రజల్లో చైతన్యం నింపి శ్రమదానం ద్వారా తమ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రోత్సాహకాలను కల్పిస్తోంది.

ప్రతి గ్రామంలో హరిత వనం కావాలనే ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు మొక్కలు నాటే కార్యక్రమాలకు సర్పంచులను బాధ్యులను చేస్తుంది. గ్రామాల్లో రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించడానికి వాటర్ గ్రిడ్ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్‌రావు శ్రీకారం చుట్టారు. ఫ్లోరోసిస్ బారినపడిన పల్లె ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడానికి కంకణబద్ధమైన క్రియాశీలక కార్యచరణ ప్రకటించారు.

ఇక మీదట ప్రతి గడపకు ప్రభుత్వం నల్లా నీరు అందించనుంది. జనాభా పెరిగిపోవడం, దానికనుగుణంగా గతంలో పక్కా ప్రణాళిక లేకపోవడం, ఇంజినీర్ల నిర్లక్ష్యం కారణంగా తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. కానీ తెలంగాణ ప్రభుత్వం నలభై వేల కోట్లతో రక్షిత మంచినీటి కార్యక్రమాన్ని అమలు చేసి తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నది. గ్రామాల్లో సరైన మురుగునీటి కాలువ నిర్మాణాలు లేకపోవడం వల్ల వర్షాకాలంలో మురుగునీటి ప్రవాహం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ అనారోగ్యాలకు గురౌతున్నారు. వందశాతం మురుగునీటి కాలువలు పూర్తి చేయాలనేది ప్రభుత్వ సంకల్పం.

అనేక గ్రామాలకు ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. మారుమూల పల్లెలకు విద్యుత్ సౌకర్యం కల్పించనున్నది. రానున్న రెండు, మూడేళ్లలో పూర్తిస్థాయిలో కరెంట్ లోటును తీర్చనుంది. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతోంది. ప్రతి నియోజకవర్గానికి తారురోడ్ల నిర్మాణానికి రెండుకోట్లు కేటాయించింది. అన్ని గ్రామాల్లో తారురోడ్ల నిర్మాణానికి, బీటీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్న నేపథ్యంలో వాటిని గుర్తించి ఆ స్థలాల్లో ఆటస్థలాలు పార్కుల నిర్మాణ కోసం ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. ప్రభుత్వ భూముల పరిరక్షణ, వినియోగంలో జవాబుదారీతనం కల్పించింది. ముఖ్యంగా గ్రామాలు-మండల కేంద్రాలు - జిల్లా కేంద్రాలను అనుసంధానం చేసే విధంగా రోడ్డు మార్గాలను ఏర్పాటు చేస్తుంది.

ఆదాయం, కులం, నివాసం ధృవీకరణ పత్రాలను గ్రామాల్లోనే పొందే వెసులుబాటు కల్పించబోతుంది సంబంధిత శాఖలను గ్రామ పంచాయతీలకు అనుసంధానం చేస్తూ పాలనాపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రజలకు అందుబాటులో సేవలందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

ప్రతి పల్లెను డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దబోతుంది. ఇక మీదట ప్రజలు తమ సౌకర్యాలను గ్రామ పంచాయతీ కార్యాలయం ద్వారా పొందే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు, స్థానిక సంస్థల ప్రతినిధులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి పాలనాపరంగా అవగాహన కల్పిస్తోంది.

పంచాయతీల ద్వారా ఉపాధి అవకాశాల మెరుగుకై, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనున్నారు. మెరుగైన ప్రజా పంపిణీ వ్యవస్థతోపాటు రైతులకు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల ద్వారా సేవలందించేందుకు శ్రీకారం చుట్టనున్నారు.

ప్రభుత్వ ఆస్తులు ప్రజల భూముల సంరక్షణ వనరుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వనున్నది ప్రభుత్వం. గ్రామాల్లో జరగనున్న అభివృద్ధి పనుల ను సమీక్షించుకోవడం ప్రజలను భాగస్వాములను చేయడం కోసం ప్రతి రెండు నెలలకోసారి గ్రామ సభలు ప్రజల సమక్షంలో నిర్వహించనున్నారు. దీని ద్వారా పారదర్శకత, జవాబుదారీతనం పెరగనుంది.

ప్రభుత్వం సంకల్పించిన గ్రామజ్యోతి పథకానికి ప్రజా సహకారం, తోడ్పాటు అందినట్లయితే తెలంగాణలోని అన్ని గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా మారడానికి ఎంతో సమయం పట్టదు.

*-డా॥ కె.. ఆసయ్య, టిసిపార్డ్*



SthanikaColor_3-10.indd 8 15/08/15 3:30 AM

గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు. గ్రామాలు సుభిక్షంగా వుండాలంటే, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో చైతన్య వంతంగా గ్రామ ప్రజలంతా పాల్గనాలి/ గ్రామ సర్పంచ్ ప్రజా ప్రతినిధులు, గ్రామస్థాయిలో వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామంలోని విభిన్న కుల, మత, వర్గాల మధ్య ఐకమత్యం, సామరస్యం, సమన్వయం ఉన్నప్పుడే సుస్థిర అభివృద్ధి సాధ్యపడుతుంది.

గ్రామ పంచాయతీ పరిపాలనలో సర్పంచ్, సమర్థవంతమయిన నాయకత్వం, ముందుచూపుతో, గ్రామీణ వ్యవస్థకు దిశ, నిర్దేశం చేసి, గ్రామ అభివృద్ధికి మార్గ నిర్దేశకునిగా వ్యవహరించాలి.

# సమన్వయం

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజా సంఘాలు, వివిధ ప్రభుత్వ శాఖలు, సంబంధిత అధికారులు గ్రామ ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీలో లభ్యమయ్యే ఆర్థిక, భౌతిక మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి.

ఆర్థిక పరమయిన ఆదాయంలో, సంపదలో, అవకాశాలలో విభిన్న వర్గాలమధ్య అసమానతలను తగ్గించాలి. ప్రజలు జీవించడానికి అవసరమయిన, కూడు, గుడ్డ, నీడతో పాటు, అర్థవంతమయిన జీవితం గడపడానికి, జీవన ప్రమాణాలు, మెరుగు పరచడానికి ఆరోగ్యం, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, పోషకాహారం, త్రాగునీరు, మహిళా, శిషు సంక్షేమం వంటి కీలకమయిన అంశాలతోపాటు ప్రజల జీవనోపాదులు పెంచడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయి.

ఈ విధమయిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, లక్షిత వర్గాలకు, చెందాలంటే, గ్రామపంచాయతీ స్థాయిలో వివిధ శాఖల మధ్య అనుసంధానం ఉండాలి. వివిధ శాఖలు, శాఖలకు సంబంధించిన అధికారుల మధ్య సమాంతర సంబంధాలు (హారిజాంటల్ లింకేజి) ఏర్పడనంతవరకు సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదు. ఇదే కన్వర్జెన్స్.

అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల మధ్య సమన్వయం లేనందు వల్ల స్థానిక అధికారులు సర్వ స్వతంత్రంగా ఎవరికి వారే యమునా తీరే చందంగా వ్యవహరించడం వల్ల స్థానిక ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల అయోమయ పరిస్థితి ఏర్పడుతుంది.

పరస్పర అవగాహనాలోపం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మధ్య అగాధాన్ని పెంచుతుంది. అది పంచాయతీ పాలనలో ప్రతిఫలిస్తుంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు, ప్రజా సంఘాలు సమన్వయంతో పనిచేసినప్పుడు ఆర్థిక అభివృద్ధి, సామాజిక న్యాయం సాధించడంతోపాటు ప్రగతి పథానికి సోపానాలు వేయవచ్చు.

గ్రామస్థాయిలో వివిధ ప్రభుత్వ పథకాలకు అర్హులయిన లబ్ధిదారుల జాబితా వారు పొందిన వివిధ పథకాల వివరాలతో కూడిన పట్టికలు గ్రామ పంచాయతీలో అందరికీ అందుబాటులో ఉండాలి. గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులందరికీ ఈ వివరాలు తెలియాలి. అప్పుడే అందరికీ సమన్యాయం జరుగుతుంది.

సంబంధిత లబ్ధిదారులు కూడా, తాము ప్రభుత్వ పథకాలను, వాటి ఫలాలను అనుభవిస్తున్న విషయం తెలిసి సంతృప్తి పడతారు. గ్రామ ప్రజలకు తమ గ్రామములోని లబ్ధిదారుల వివరాలు తెలుస్తాయి. పరిపాలనలో పారదర్శకత వుంటుంది. విషయాలు గోప్యంగా ఉంచడం ద్వారా అయోమయ పరిస్థితులు ఎదురవుతాయి. సంబంధిత గ్రామ పంచాయితీలో వ్యక్తిగత లబ్ధిదారుల వివరాలతోకూడిన జాబితాను తయారుచేసి ఇట్టి సమాచారం ప్రజలకు అందుబాటులో వుంచాలి.

గ్రామస్థాయిలో వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, విద్యా, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమం ఎస్.సి, ఎస్.టి. సంక్షేమం సర్వశిక్షా అభియాన్, మధ్యాహ్న భోజన పథకం, సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషను సమగ్ర శిశు అభివృద్ధి పథకం, రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ పథకం, ఉపాధి హామీ పథకం, జిల్లా సమగ్ర వ్యవసాయ ప్రణాళిక, నేషనల్ హార్టీకల్చర్ మిషన్, వాటర్ షెడ్ కార్యక్రమాలు, ఇందిరా ఆవాసయోజన తదితర కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిత పథకాల క్రింద కోట్ల రూపాలయల నిధులు ఖర్చు అవుతున్నాయనేది అందరికీ తెలిసిన విషయమే. ఈ పథకాల సమగ్ర సమాచారం ఒకచోట లభ్యం కాకపోవటం వల్ల సంతులిత అభివృద్ధి సాధన కష్టతరమ వుతోంది.

ఒక శాఖలో తయారుచేయబడిన ప్రణాళికలతో మరొక శాఖ తయారుచేసిన ప్రణాళికలను అనుసంధానించకపోవటం వల్ల వివిధ పథకాల నుండి ఆశించిన ఫలితాలను పొందలేకపోవటం జరుగుతోంది.



SthanikaColor_3-10.indd 9 15/08/15 3:30 AM

ఉదాహరణకు పశుసంవర్ధక శాఖ గ్రామీణ ప్రాంతంలో పాల ఉత్పత్తి గణనీయంగా పెంచాలని ప్రణాళిక తయారు చేసుకొంటే మేలైన పశుపోషణకు అవసరమైన పశుగ్రాసాన్ని పొందటానికి వ్యవసాయ శాఖ ప్రణాళికలతోను, పశువుల దాణా అవసరాలు తీర్చుకొనటానికి పరిశ్రమల శాఖ తోనూ, పాల ఉత్పత్తుల మార్కెటింగు కోసం మార్కెటింగ్ శాఖ తోనూ, రవాణా సౌకర్యాలకొరకు రహదారుల శాఖతోనూ, రైతులకు పరపతి సౌకర్యాలకు బ్యాంకులతోను, సహకార సంఘాల ప్రణాళికలతోను తమ ప్రణాళికలను అనుసంధానించుకోవాలి.

అదే సమన్వయం (కన్వర్జెన్స్) ఈ విధమైన ప్రక్రియను గ్రామస్థాయిలో అన్ని శాఖల అనుసంధానంతో చేపట్టి ప్రణాళికా ప్రక్రియలో సమాంతర సంబంధాలే కాక ఒకే శాఖలో వివిధ స్థాయిలలో పనిచేస్తున్న అధికారులు, సంస్థల మధ్య కూడా క్షితిజ సంబంధాలు (వర్టికల్ లింకేజ్) ఏర్పడేల గ్రామ పంచాయతీ పాలక వర్గం చొరవ చూపాలి.

పేదరికం, ఒక సంక్షిప్తమయిన, వివిధ హోదాలతో కూడుకున్న వ్యవస్థ పేదరికం, పేదల సమస్యకాదు. మొత్తం సమాజం బాధ్యత. సామాజిక భద్రత స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, మనుగడ, ప్రశాంతత, సుస్థిర అభివృద్ధి. ఇవన్ని పేదరిక నిర్మూలనపై ఆధారపడి వుంటాయి. దారిద్ర్యంతో వచ్చే సమస్యలు అన్ని ఇన్నీ కావు, పేదరికం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుంది. అవమానపడేలా చేస్తుంది.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదరిక నిర్మూలనలో భాగంగా వివిధ శాఖల సమన్వయంతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది.

గ్రామీణ ప్రాంతాలలో కూలి పనులు ఇవ్వడం ద్వారా ప్రజలకు జీవనోపాధి భద్రతను కల్పించడం ఈ చట్టం ఉద్దేశ్యం. తీవ్ర పేదరికానికి కారణమైన కరవు, అడవుల నరికివేత, భూమి కోత వంటి వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన పలు పనులను చేయటానికి ఈ చట్టంలో సూచించారు. ఈ చట్టం ద్వారా కల్పించిన పని సక్రమంగా అమలు పరచినప్పుడు ఆ ప్రాంతంలోని పేదరికాన్ని రూపుమాపగల సామర్థ్యం మరియు వనరులను బలోపేతం చేస్తూ ఆస్తులను ఏర్పాటు చేసే అవకాశం ఈ పథకానికి ఉంటుంది.

పంచాయితీ రాజ్ శాఖ ద్వారా రహదారులు, గ్రామపంచాయితీ భవనాలు, మురికి కాలువల నిర్మాణం పనులు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా గుర్తించిన లబ్ధిదారుల భూములలో పట్టు పరిశ్రమ, మల్బరీ మొక్కల పెంపకంపై అవగాహన మరియు సాంకేతిక సలహాలు సూచనలు ఇవ్వటం. మత్స్య పరిశ్రమ శాఖ ద్వారా చెరువులలో చేప పిల్లల పెంపకం, అటవీ శాఖ ద్వారా వన నర్సరీల పెంపకం, రెవెన్యూ శాఖ ద్వారా పేదవారి భూములను గుర్తించి అభివృద్ధి చేయడం, పోస్టల్ శాఖ ద్వారా వేతనాల చెల్లింపులు, స్మార్ట్ కార్డ్ ఏజన్సీల ద్వారా గ్రామాలలో కూలీలకు సకాలంలో వేతనాల చెల్లింపులు, వ్యవసాయ శాఖ ద్వారా వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ భూమి అభివృద్ధి పనులు, ఐ.టి.డి.ఏ. ద్వారా గిరిజన ఏజన్సీ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం పనుల అమలు, నీటిపారుదల శాఖ ద్వారా చెరువుల మరమ్మత్తులు, విద్యుత్ శాఖ ద్వారా ఉపాధి హామీ, ఇందిరా జలప్రభ పథకములు వేస్తున్న బోరుబావులకు సంబంధించి విద్యుత్ సౌకర్యం కల్పించుట.

గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం, అంగన్ వాడీ స్కూల్ టాయిలెట్‌లు మరియు గ్రామాలలో మురికి కాలువలను శుభ్రపరచడం, వ్యర్థ పదార్థాలను తొలగించటం. అపనా ఎన్.జి.ఓ. ల ద్వారా కూలీలను చైతన్యపరచటం. సామాజిక తనిలు నిర్వహించటం. ఉద్యానవన శాఖ ద్వారా పండ్లతోటల పెంపకం, ఎ.పి.ఎమ్.ఐ.పి. శాఖ ద్వారా పండ్ల తోటలకు డ్రిప్ ఏర్పాటు. పశుసంవర్ధక శాఖ ద్వారా పాడిపరిశ్రమలను అభివృద్ధి చేయటం.

ఈవిధంగా ఇన్ని శాఖల అనుసంధానంతో వివిధ కార్యక్రమాలను చేపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని, గ్రామ సర్పంచు మరియు పంచాయితీ పాలకవర్గం ఈ పథకాన్ని గ్రామ పంచాయితీ స్వకార్యక్రమముగా భావించి పంచాయితీ, గ్రామ సభల ద్వారా ప్రజలను, ఉపాధి మరియు ఇతర సిబ్బందిని సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని అమలుచేయాలి.

ఈ విధంగా పంచాయితీలు, 73వ రాజ్యాంగ సవరణలోని అధికరణ 11వ షెడ్యూలులో పేర్కొన్న 29 అంశాలకు సంబంధించిన ప్రభుత్వ శాఖలు, ఆయా శాఖల అధికారుల, సమన్వయంతో అభివృద్ధి విధానాలలో ప్రణాళికలు, చేయవలసిన అవసరం ఎంతో వుంది.

ఈ ప్రక్రియనంతా, గ్రామ సర్పంచు, వార్డు సభ్యులు, ప్రజలు, శ్రమ శక్తి సంఘాలు, ప్రజా సంఘాలు, సంబంధిత అధికారుల మధ్య సమన్వయంతోనే, సాధ్యమవుతుంది. ఎంతటి సమస్య అయినా సమన్వయంతో సామరస్యంగా, సాధించుకోవచ్చు.

– కె. యాదయ్య
సంయుక్త సంచాలకులు (పరిపాలన)
టి-సిపార్డ్



SthanikaColor_3-10.indd 10 15/08/15 3:30 AM



# మన ఊరు - మన ప్రణాళిక ఒక విప్లవాత్మక నిర్ణయం

మన ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ కె.చంద్రశేఖర్ రావు మానస పుత్రిక మన ఊరు -మన ప్రణాళిక. గ్రామ ప్రజలు తమ ఊరిని అభివృద్ధి చేసుకునే క్రమంలో సమస్యలను సరిగ్గా అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి సరైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి జూలై 2014 లో ఈ కార్యక్రమాన్ని నల్గొండలో ప్రారంబించారు. దీని ద్వారా అభివృద్ధి కొరకు ఖర్చు చేసే ప్రతి పైసా వృధా కాకూడదనే సత్‌సంకల్పంతో ప్రజలు ముందుకు సాగాలని వారు ఆశిస్తున్నారు.

ప్రజలు తమకు ఏం కావాలో తమే నిర్ణయించుకునే అవకాశం కల్పించినట్లయితే వారు సామాజిక బాధ్యతగల పౌరులుగా తయారవుతారు. మాకు రోడ్డు కావాలి. నీళ్లు కావాలి, బడి కావాలి అని అంటూ స్థానిక ప్రజా ప్రతి నిధుల కార్యాలయాల చుట్టూ తిరగడం కాకుండా ఇది మన ఊరు, మన సొమ్ము మన ఊరిని మనమే పునర్నిర్మిద్దాం అనే సంకల్పం వారిలో కలగాలనే ఉద్దేశ్యంతో మన ప్రభుత్వం మన ఊరు – మన ప్రణాళిక పేరుతో తెలంగాణ నవ నిర్మాణ ప్రణాళిక సిద్ధం చేసింది. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎవరికి వారు ప్రణాళికలు వేసుకోవటం ద్వారా ప్రభుత్వ నిధుల అమలులో పాదర్శకత పెరిగి మరియు ప్రతి పైసా అభివృద్ధికే ఖర్చు చేయవచ్చు.

ఇలా చేయటం వల్ల సమగ్ర గ్రామీణాభివృద్ధి జరిగి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధింపచేయవచ్చు. ప్రజల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించి తద్వారా వారి సమస్యలను పరిష్కరించే విధంగా మన ఊరు మన ప్రణాళిక సన్నద్ధమయింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాల మేరకు ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం తదితరులు గ్రామాల్లో ఉన్న సహజ వనరుల పరిస్థితి, రవాణా సదుపాయాలు, వీధులు, వీధిలైట్లు మురుగు కాల్వలు, గ్రామ ఆర్థిక పరిస్థితి, అభివృద్ధికి ఆస్కారమున్న అంశాలను గుర్తించి ప్రతి అంశానికి గ్రామ స్థాయి కమిటీల ద్వారా సమగ్ర సమాచారం సేకరించి ప్రణాళికలు చేయాలి.

ఈ విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవటం వల్ల జిల్లా కేంద్రాలకు పరిమితమైన అధికారాలు గ్రామ స్థాయికి వికేంద్రీకరించాలని ప్రజల అవసరాల కొరకు ప్రజలు కోరుకున్నదే ప్రణాళిక కావాలని ఇందులో ప్రజలే విధాన నిర్ణేతలు కావాలని పూర్తిగా, క్షేత్రస్థాయిలోనే అభివృద్ధి ప్రణాళికలు జరగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించడం ఒక విశిష్టమైన విప్లవాత్మక నిర్ణయం, ఇది గ్రామాల సుస్థిర ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది.

మన ఊరు మన ప్రణాళికకు అనుబంధంగా తెలంగాణ ప్రభుత్వం "గ్రామ జ్యోతి"కి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా గ్రామాలన్ని అభివృద్ధి చెంది తెలంగాణ పునర్నిర్మాణం జరిగి మన ముఖ్యమంత్రి గారి ఆశయాలకు అనుగుణంగా బంగారు తెలంగాణా సాధించుకుందాం.

*– కె. విద్యుల్లత, ఫ్యాకల్టి – టిసిపార్డ్*

### మన ఊరు- మన ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యాలు

- సమగ్ర గ్రామాభివృద్ధికి కీలక అంశాలైన సహజవనరులు, వ్యవసాయం, పౌష్టికాహారం, త్రాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, ఉపాధి కల్పనతో కీలకపాత్ర పోషించేందుకు పంచాయతీరాజ్ సంస్థలను సంసిద్ధులను చేసి సామాజిక న్యాయం, ఆర్థికాభివృద్ధితో సుపరిపాలన దిశగా ముందుకు తీసుకెళ్ళడం.
- మన ఊరు, మన సమస్యలు, మన ఆలోచనలు మన వనరులు, మన పరిష్కారాలు మరియు మన యాజమాన్యం దిశగా పంచాయితీరాజ్ సంస్థలను సన్నద్ధం చేయడం ద్వారా గ్రామాభివృద్ధికి బాటలు చేయడం.
- గ్రామ పంచాయితీలు మరియు గ్రామసభల యొక్క శక్తిసామర్థ్యాలను పెంపొందించడం.
- ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్ణయాలు తీసుకోవడం, జవాబుదారీతనం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం.
- గ్రామ పంచాయితీలో అవగాహన కల్పించడం మరియు సామర్థ్యం పెంపు ద్వారా వీటిని బలోపేతం చేయడం.
- ప్రజల భాగస్వామ్యం పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించు దిశగా గ్రామ సభలను బలోపేతం చేయడం.



SthanikaBW11_26_August15.indd 11 15/08/15 4:03 AM

# సమగ్ర కుటుంబ సర్వే - 2014 తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవడానికి ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుటుంబ సర్వేను ఆగస్ట్ నెలలో, 2014లో నిర్వహించింది తద్వారా తెలంగాణలోని ప్రజల జీవన పరిస్థితి, సామాజిక, ఆర్థిక స్థితిగతులు విషయాలు సంపూర్ణంగా, లోతుగా తెలుసుకోవడానికి ఈ సమగ్ర సర్వే ఉపయోగపడింది.

ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు దీనిని ఒక ప్రతిష్టాత్మకంగా తీసుకుని సమగ్ర కుటుంబ సర్వే సమర్థవంతంగా నిర్వహించడానికి కావాల్సిన  అన్ని ఏర్పాట్లు చేశారు.

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహించి రికార్డ్ సృష్టించింది. ఈ సర్వే ద్వారా వచ్చిన అంశాలు, విషయాలు బంగారు తెలంగాణకు బాట వేయడానికి, భవిష్యత్ ప్రణాళికలు వేయడానికి ప్రజా సంక్షేమ పథకాల నిర్వహణకు, నూతన కార్యక్రమాల ఆవిర్భావానికి తోడ్పడింది.

## మన రాష్ట్రంలో కోటి కుటుంబాలు

మన రాష్ట్రంలో కోటికి పైగా కుటుంబాలున్నట్లు సర్వే ద్వారా తెలింది. 1,01,93,027 కుటుంబాలు ఉండగా, దీనిలో 91,38,646 కుటుంబాలు సర్వేలో పాల్గొని తమ వివరాలను అందించారు. రాష్ట్రంలోని మొత్తం కుటుంబాల్లో 20% హైదరాబాద్‌లో నివసిస్తున్నట్లు సర్వేలో తేలింది.

## జిల్లాల వారీగా కుటుంబ వివరాలు

మన రాష్ట్రంలో అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 16,56,109 కుటుంబాలు ఉన్నాయి. అత్యల్పంగా నిజామాబాద్ 6,96,994 కుటుంబాలు ఉన్నాయి. మన రాష్ట్ర జనాభా 3,63,37,160 వీరిలో పురుషుల కంటే స్త్రీలే ఎక్కువగా ఉన్నారు.

మొత్తం 3,63,160 జనాభా ఉండగా, 63,60,158 (17.50%) మంది షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), 36,02,288(9,91%) షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు), 1,85,61,856 (51.08%) బీసీలు, 78,12,858 (21.50%) ఓసీలు, 52,53,710 (14.46%) మైనారిటీల జనాభా ఉన్నట్లు సర్వే ద్వారా తెలిసింది.

రాష్ట్రంలో మొత్తం 5,01,643 మంది వికలాంగులు ఉన్నట్లు గుర్తించగా, ఇందులో 3,02,364 మందికి అంగవైకల్యం (60%) ఉంది. ఇక 65,199 మంది (13%) అంధులు, 66,469 మంది (13%) మూగ, చెవిటి వారు, 5,751 మంది (1%) మరుగుజ్జులు, 5,933 మంది (1%)

**జిల్లాల వారీగా కుటుంబ వివరాలు**

| జిల్లా | కుటుంబాలు | జనాభా | పురుషులు | మహిళలు | ట్రాన్స్‌జండర్ | డిక్లరేషన్ఇచ్చిన కుటుంబాలు |
|---|---|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | 8,16,948 | 28,24,953 | 14,08,358 | 14,12,087 | 4,508 | 7,74,717 |
| హైదరాబాద్ | 9,76,765 | 37,94,218 | 19,21,079 | 18,66,550 | 6,589 | 6,77,096 |
| కరీంనగర్ | 12,02,074 | 38,38,323 | 19,08,592 | 19,24,109 | 5,622 | 11,36,450 |
| ఖమ్మం | 8,31,022 | 26,23,072 | 13,01,834 | 13,16,784 | 4,454 | 7,53,997 |
| | 9,67,013 | 42,84,024 | 21,57,520 | 21,20,600 | 5,904 | 8,77,344 |
| మెదక్ | 8,52,083 | 30,92,584 | 15,45,391 | 15,42,060 | 5,133 | 7,78,079 |
| నల్గొండ | 11,02,609 | 35,95,203 | 18,07,066 | 17,82,789 | 5, 348 | 10,59,402 |
| నిజామాబాద్ | 6,96,994 | 24,67,212 | 11,72,910 | 12, 90,582 | 3,820 | 6,51,201 |
| రంగారెడ్డి | 16,56,109 | 61,36,368 | 31,03,804 | 30, 21,599 | 10,965 | 14,01,634 |
| వరంగల్ | 10,91,410 | 36,46,955 | 18,21,534 | 18,19,500 | 5,921 | 10,28,706 |
| మొత్తం | **1,01,92,027** | **3,63,03,012** | **1,81,48,088** | **1,80,96,660** | **58,264** | **91,38,646** |
| శాతం | **100** | **100** | **49.99** | **49.85** | **0.16** | **89.66** |



SthanikaBW11_26_August15.indd 12 15/08/15 4:03 AM

కుష్టురోగులు, 55,927 మంది (11%) మానసిక వికలాంగులు ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది.

రాష్ట్రంలోని మొత్తం జనాభాలో 4,007 మంది (0.01%) అనాథలు /దిక్కులేని వారు, 9,70,522 మంది (2.67%) శాశ్వత గూడు లేకుండా సంచార జీవితం గడుపుతున్నట్లు సర్వేలో తేలింది. 20,856 మంది (0.06%) సంచార జీవితం గడుపుతున్నప్పటికీ ఎక్కడో ఒక చోట ఇల్లు ఉందని తెలిసింది.

## అక్షరాస్యత

మన రాష్ట్ర అక్షరాస్యత శాతం 66.46%, జాతీయ స్థాయి సగటు అక్షరాస్యత కంటే తక్కువ (72.99%), మహబూబ్‌నగర్‌లో 55.04% అక్షరాస్యత శాతం ఉండగా, హైదరాబాద్‌లో 83.25% ఉంది. పురుషుల అక్షరాస్యత శాతం 74.95% ఉండగా, మహిళల అక్షరాస్యత శాతం 57.92% ఉంది. ఎస్.సి. మరియు ఎస్.టి లల్లో అక్షరాస్యత శాతం 58.90% మాత్రమే ఉంది.

అలాగే 1,16,304 మంది (0,32%) మహిళలు (30 ఏళ్ల పైబడిన వారు) ఒంటరి జీవితాలు గడుపుతుండగా, 16,22,133 మంది (4.47%) మహిళలు వితంతువులు/ భర్తలు వదిలేసిన వారుగా జీవనం సాగిస్తున్నారు. 22,950 మంది (0,06%) పారిశుద్ధ్య కార్మికులున్నట్లు సర్వేలో తేలింది.

మొత్తం జనాభాలో 7, 11,857 (1.96%) వివిధ రకాల తీవ్రమైన వ్యాధులతో బాధపడుతుండగా, వారిలో క్యాన్సర్‌తో 32,329 మంది (4%), గుండె సంబంధ వ్యాధులతో 1,17,888 మంది (16%), క్షయ వ్యాధితో 30,988 మంది (4%), కుష్టు వ్యాధితో 5,800 (1%), పక్షవాతంతో 68,954 మంది (9%), ఎయిడ్స్‌తో 10,638 (3%), అస్తమాతో 75,114 మంది (10%), ఫ్లోరోసిస్ వ్యాధితో 65,903 మంది (9%), మూర్ఛవ్యాధితో 41,190 మంది (5%), ఫైలేరియాతో 36,236 మంది (5%), ఇతర వివిధ రకాల వ్యాధులతో 2,73,945 మంది (36%) బాధపడుతున్నట్లు గుర్తించారు.

మొత్తం కుటుంబాల్లో 7, 05,478 కుటుంబాలు (7%) ఆదాయం పన్ను చెల్లిస్తుండగా, 71,15,229 కుటుంబాలకు (70%) బ్యాంకు ఖాతాలు ఉన్నట్లు తెలిసింది. 12,56,300 కుటుంబాలు (12%) పోస్టాఫీసు ఖాతాలు కలిగి ఉన్నాయి. 35,30,927 కుటుంబాలు (35%) స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వం కలిగి ఉన్నాయి.

మొత్తం జనాభాలో 15,55,099 మంది (4.28%) వివిధ రకాల ఉద్యోగాలు చేస్తుండగా, అందులో 3,15,534 మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు (0.87%), 1,49,865 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు (0.41%), 1,19,193 మంది రాష్ట్ర ప్రాజెక్టు ఎంప్లాయీస్ (0.53%) ఉన్నారు. 7,79,738 మంది ప్రైవేటు ఉద్యోగులు/ నెలసరి వేతనం పొందేవారిగా (2.15%) గుర్తించారు.

మొత్తం కుటుంబాల్లో 22, 78,182 కుటుంబాలు (22%) ద్విచక్ర వాహనాలు, 1,16,792 కుటుంబాలు (1%) కు త్రిచక్ర వాహనాలు, 3,00,184 కుటుంబాలకు (3%) ట్రాక్టరు తదితర వ్యవసాయ అనుబంధ యంత్రాలు ఉన్నట్లు తేలగా, 70,755 కుటుంబాలకు (1%) కు ఎయిర్ కండిషన్ మెషీన్లు ఉన్నట్లు స్పష్టమైంది.

మొత్తం కుటుంబాల్లో 3,24,312 కుటుంబాలు (3%) తాత్కాలిక/ ప్లాస్టిక్ షీట్లతో కూడి పై కప్పుల ఇండ్లలో నివసిస్తుండగా 3,24,100 కుటుంబాలు (3%), గుడిసెల్లో 7,41,492 కుటుంబాలు (7%) పెంకుటిళ్లు, సిమెంటు రేకులు, తదితర పైకప్పులు ఉన్న ఇండ్లలో నివసిస్తున్నారు. 46,78,865 కుటుంబాలు (46%) ఆర్‌సీసీ పైకప్పు ఉన్న ఇండ్లలో ఉంటున్నారు. 24,90,594 కుటుంబాలకు (24%) కిరాయి ఇండ్లలో నివాసం ఉంటున్నారు.

42,10,419 ఇండ్లలో (41%) లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేవు. 14, 49,462 ఇండ్లకు (14%) విద్యుత్తు సౌకర్యం లేదు. 45,02,101 కుటుంబాలు (44%) ఒకే గది, 32,25,932 కుటుంబాలు (32%) రెండుగదులు, 12,92,764 కుటుంబాలు (13%) మూడు గదులు, 6,82,699 కుటుంబాలు (7%) నాలుగు గదులు, ఆపై గదులు ఉన్న ఇండ్లలో నివాసం ఉంటున్నారు. 12,30,406 కుటుంబాలు (12%) ప్రభుత్వ సాయంతో ఇండ్ల నిర్మాణం చేసుకున్నట్లు సర్వేలో తేలింది.

మొత్తం కుటుంబాల్లో 32,65,508 కుటుంబాల (32.04%) కు సొంత భూములు ఉన్నాయి. 69,19,506 కుటుంబాల (67.88%) కు భూమి లేదని 9,67,418 కుటుంబాల (9.49%) కు ఎకరం లోపు సొంత భూమి ఉన్నట్లు స్పష్టమైంది. 6,83,244 కుటుంబాల (6.70%) కు 1-2 ఎకరాలు, 5,73895 కుటుంబాల (5.63%) కు 2-3 ఎకరాలు, 3,62,222 కుటుంబాల (3.55%) కు 3-4 ఎకరాలు, 3,00,991 కుటుంబాల (2.95%) కు 4-5 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించారు. 6,84,014 కుటుంబాల (6.71%) కు ఐదెకరాలకు పైగా సొంతభూమి ఉన్నట్లు తేలింది.

రాష్ట్రంలో మొత్తం కుటుంబాల్లో 1,83,627 కుటుంబాల (2%)కు చెరువుల నీరే శరణ్యంగా మారిందని స్పష్టమైంది. 4,14,149 కుటుంబాల (4%) కు పబ్లిక్ (సామాజిక) బావులు, 9,40,881 కుటుంబాల (9%) కు చేతిపంపులు, 31,58,734 కుటుంబాల (31%) కు రక్షిత మంచినీటి పథకాల సొంత నల్లాలు, 36,07,295 కుటుంబాలకు (35%) పబ్లిక్ నల్లాలు, 3,43,061 కుటుంబాలకు (3%) సొంతబోర్లు, 8,16,502 కుటుంబాలకు (8%) బావులు, 4,48,079 కుటుంబాలకు (4%) క్యాన్ల నీరే దిక్కయింది.

రాష్ట్రంలో 69,13,458 ఎకరాలకు సాగునీటి సౌకర్యం ఉండగా, ఇందులో 14,03,791 ఎకరాలు (20%) చెరువులు, కుంటలతో.. 28,49,489 ఎకరాలు (41%) బోర్ల ద్వారా, 8,97,644 ఎకరాలు (13%) కాల్వల ద్వారా 15,85,353 ఎకరాలు (23%) బావుల క్రింద, 1,77,179 ఎకరాలు (3%) ఎత్తిపోతల పథకాలతో సాగవుతున్నట్లు తేలింది.

రాష్ట్రంలో మొత్తం 37,62,032 పశువులు, 40,63,594 గొర్రెలు/ మేకలు 1,57,48,975 కోళ్లు, 4,69,489 పందులు, 3,97,881 ఇతర పక్షులు, జంతువులు ఉన్నట్లు తేలింది.

సమగ్ర కుటుంబ సర్వే ద్వారా వచ్చిన అంశాలు అన్ని కూడా బంగారు తెలంగాణ భవిష్యత్‌కు ఉపయోగపడేటట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై మరియు అధికారులపైనే ఉంది.

*– ఆర్. ఝాన్సీరాణి, ఫ్యాకల్టీ, టిసిపార్డ్*



SthanikaBW11_26_August15.indd 13 15/08/15 4:03 AM

# పంచాయతీల పరిణామ క్రమము

## ఉపోద్ఘాతము:

స్వాతంత్ర్యము అనేది క్రింది స్థాయి నుండి ప్రారంభం కావాలని అందులకై ప్రతి గ్రామము ఒక రిపబ్లిక్‌గా అన్న విధాలైన అధికారులతో పరిపాలించాలని మహాత్మాగాంధీ గారు ఆకాంక్షించారు. అందుకే వారు గ్రామాభివృద్ధే దేశాభివృద్ధిగా వివరించడం జరిగింది. వారి ఆకాంక్షలకు అనుగుణంగా స్వాతంత్ర్యానంతరము భారత ప్రభుత్వంలో కమ్యూనిటీ అభివృద్ధి మరియు సహకార శాఖల మంత్రిగా దేశంలో గ్రామీణాభివృద్ధి ప్రణాళికలు తయారు చేసి వాటిని కమ్యూనిటీ పరంగా అమలు చేసి విజయవంతంగా అమలు చేయుటకు యస్.కే.దే తనదైన శైలిలో విశేష కృషి చేసినారు. ఆ ప్రణాళిక ఆలోచనల నుండే బ్లాకులను సృష్టించారు. 1920 నుండి మద్రాసు ప్రెసిడెన్సీలలో గ్రామపంచాయతీలు పనిచేస్తున్నాయి. వాటినన్నిటినీ సమన్వంచేసి కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలను యస్.కే.దే ప్రారంభించారు. గ్రామాలలోని అభివృద్ధిని సమన్వయం చేసేందుకు బ్లాకు స్థాయిలో ఒక బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారిని నియమించి అభివృద్ధి కార్యక్రమాల అమలు ప్రారంభించినారు.

యస్.కే.దే "రవీంద్రనాథ్ ఠాగూర్ శాంతినికేతన్‌లో ప్రవేశపెట్టిన ప్రయోగాత్మక గ్రామీణాభివృద్ధి ప్రభావం అయ్యి గాంధీయన్ ఆలోచనలు గ్రామ పునాది నిర్మాణం స్వయం సంవృద్ధిపై దృష్టి పెట్టి గ్రామాలను వృద్ధి చేయుటకు కృషి చేసినారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే గ్రామాలలో గ్రామసభ విజయవంతం అయినప్పుడే అని యస్.కే.దే ఆశించారు. అందుకే మొదటగా కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమము 1952 సం॥లో ప్రారంభించడం జరిగింది.

తదుపరి కార్యక్రమ అమలుకు కమ్యూనిటీ అభివృద్ధి బ్లాక్‌లను ఏర్పాటు చేసి అందులో పనిచేస్తున్న అధికారులకు సిబ్బందికి శిక్షణ ఇచ్చుటకు ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ యస్.కే.దే కమ్యూనిటీ డెవలప్‌మెంట్ శాఖ మంత్రివర్యులుగా పై కార్యక్రమము అమలుకు ఎంతో కృషి చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమము ఎంతవరకు తన లక్ష్యాన్ని సాధించినదో తెలుసుకొనుటకు బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీ వేయడం జరిగింది.

అందులో యస్.కే.దే కూడా ఒక సభ్యుడు. 1957 సం॥లో శ్రీ బల్వంతరాయ్ మోహత గారు తన నివేదిక భారత ప్రభుత్వానికి సమర్పించి పై పథకం అమలులో సఫలం కాకపోవడాన్ని కొన్ని కారణాలు తెల్పడం జరిగింది. అందులో మొదటిది ప్రజల భాగస్వామ్యం లేకపోవడం, దలారి వ్యవస్థ, పరిపాలన కేంద్రీకృత విధానము, నిరక్షరాస్యతలు బలమైన కారణాలుంగా తెలుపుతూ, వ్యవస్థ బలోపేతానికి మూడు అంచల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసి పరిపాలన వికేంద్రీకరణ జరగాలని సూచించడం జరిగింది.

పై సలహాననుసరించి 1959 సం॥లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 40, ఆదేశిక సూత్రాలలోని రాష్ట్ర విధానం క్రింద పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది. భారతదేశంలో మూడు(3) అంచెల పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు చేస్తూ అదేవిధంగా పరిపాలన వికేంద్రీకరణకు బీజం నాటడం జరిగింది. అందుకు అనుగుణంగా భారతదేశంలో సుమారు 600 జిల్లా పంచాయతీలు, 5905 పంచాయతీ సమితిలు, 2,30,762 గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగింది.

పంచవర్ష ప్రణాళికలతో పంచాయతీల బలోపేతం చేసే ప్రయత్నం:

భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మీద తన గురువైన ప్రొ॥ హెరాల్డ్‌లాస్కీ సోషలిస్టు సిద్ధాంత కర్త ప్రభావం ఎక్కువగా గలదు. అందుకే భారతదేశం ప్రణాళిక బద్ధమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించారు. యస్.కే.దేను తన మంత్రి వర్గంలోకి తీసుకొని దేశంలోని వెనుకబడిన కమ్యూనిటీలను అభివృద్ధిపర్చుటకు తనకు గల సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి చక్కని గ్రామ ప్రణాళికలు రూపొందించుటకు ప్రోత్సహించినారు. ఆ విధంగా గ్రామ ప్రణాళిక తయారుచేసి వాటిని అమలు చేయుచూ విజయం సాధించినారు.

మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగం అభివృద్ధిని లక్ష్యంగా ఎంచుకోవడం జరిగింది. అందువల్ల కొంత వృద్ధి సాధించినప్పటికీ, సరియైన మార్కెటింగా మరియు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఎక్కువగా లేని కారణంగా వ్యవసాయరంగ ఉత్పత్తి సక్రమ వినియోగం కొరకు రెండవ పంచవర్ష ప్రణాళికలో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుటకు ప్రణాళిక రచన చేయడం జరిగింది. ఆయా రంగాలలో సాధిస్తున్న అభివృద్ధిలో పంచాయతీ సంస్థలను భాగస్వాములను చేసి వారికి అధికారాలను వికేంద్రీకరించుట ద్వారా గ్రామాలను స్వయం సంవృద్ధి సాధించి ప్రజలకు మరింత ఉపయోగించాలని మూడవ పంచవర్ష ప్రణాళికలో "వికేంద్రీకరణ" ను లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగింది. కాని అనుకోని ఉపద్రవాల వల్ల చైనాతో యుద్ధం, ప్రధాని నెహ్రూ మరణం మరియు పాకిస్థాన్‌లో యుద్ధం వల్ల లక్ష్యం నెరవేరలేదు.

## పంచాయతీరాజ్ సంస్థల ఉద్దేశాలు:

1. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
2. గ్రామీణ శ్రామిక వర్గాన్ని ఆర్థికంగా ఎదుగుదలకు ప్రోత్సహిస్తూ వారిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడం
3. ప్రజల సృజనాత్మక శక్తులను ప్రోత్సహించడం
4. వలసలను నిరోధించడం
5. అభివృద్ధి ప్రక్రియలో ప్రజలు, మహిళలను భాగస్వాములను చేయడం
6. పరిసరాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయ పరిచి ప్రజల జీవన విధానంలో అభివృద్ధి వైపు ప్రోత్సహించడం.



SthanikaBW11_26_August15.indd 14 15/08/15 4:03 AM

### 73వ రాజ్యాంగ సవరణకు ముందు పంచాయతీల పరిస్థితి:

1. మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ దేశంలో సక్రమంగా అమలు జరగకపోవడం
2. పంచాయతీలకు సక్రమంగా ప్రతి ఐదు సం॥లకు ఒకసారి ఎన్నికలు జరగకపోవడం
3. పంచాయతీలు ప్రజల కనీస అవసరాలు కల్పించలేని స్థితి
4. పంచాయతీల పరిపాలనకు కావలసిన నిధులు సమకూర్చుకోలేక పోవడం
5. గ్రామసభలలో యస్.సి, యస్.టి మరియు మహిళల భాగస్వామ్యం లేకపోవడం
6. కుల, మత, వర్గ విభేదాలు పెరగడం
7. ప్రజలు సరియైన ఉపాధి మార్గాలు లేక వలస పోవడం
8. ఆర్థికంగా, సామాజికంగా బలమైన వర్గాల చేతికి పంచాయతీ అధికారం అందడం

పై అంశాలన్నీ గమనించి అప్పటి ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి స్వయం సంవృద్ధి సాధించే విధంగా స్థానిక ప్రభుత్వాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో 64వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయుటకు ప్రయత్నించడం జరిగింది. కాని రాజ్యసభలో మెజారిటీ లేని కారణంగా రాజ్యాంగ సవర వీగిపోయి ప్రభుత్వం పడిపోవడం జరిగింది.

తరుపరి శ్రీ పి.వి.నర్సింహారావుగారు ప్రధాన మంత్రిగా వచ్చిన తదుపరి 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 243కి ఎ నుండి ఓ వరకు అంశాలను జతపర్చుకొని 1992 వ సం॥లో పార్లమెంటులో ఆమోదం పొంది, 24 ఏప్రిల్ 1993 నుండి అమలులోనికి వచ్చింది. తద్వారా పంచాయతీరాజ్ సంస్థలు రాజ్యాంగ ప్రతిపత్తి ద్వారా పంచాయతీ ప్రభుత్వాలుగా ఏర్పాటు చేయబడినవి.

### 73వ రాజ్యాంగ సవరణలో ముఖ్య అంశాలు:

1. గ్రామసభకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించుట
2. ప్రాదేశిక నియోజకవర్గాల ఏర్పాటు
3. 50% మహిళ రిజర్వేషన్లు
4. యస్.సి, యస్.టిలకు రిజర్వేషన్లు
5. రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు
6. రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు
7. జిల్లా ప్రణాళిక సంఘాల ఏర్పాటు
8. పదకొండవ షెడ్యూలును రాజ్యాంగానికి జతచేయడం. అందులో 29 సంక్షేమ శాఖలను పంచాయతీలకు బదలాయించుటకు సూచించడం.

### 73వ రాజ్యాంగ సవరణలో ఆర్టికల్ 243 కు జతపర్చిన అంశాలు:

| | | |
|---|---|---|
| 243-ఎ | - | గ్రామసభ |
| 243-బి | - | పంచాయతీ ఏర్పాటు |
| 243-సి | - | పంచాయతీకి సభ్యుల కూర్పు |
| 243-డి | - | రిజర్వేషన్లు - మహిళలకు, యస్.సి యస్.టిలకు |
| 243-ఈ | - | పంచాయతీల కాలపరిమితి |
| 243-ఎఫ్ | - | సభ్యుల అనర్హత |
| 243-జి | - | పంచాయతీ యొక్క బాధ్యతలు, విధులు, అధికారాలు షెడ్యూలు 11 ను జతపర్చనైనది. |
| 243-హెచ్ | - | పన్నులు విధించుకొనే అధికారం |
| 243-ఐ | - | రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు |
| 243-జె | - | పంచాయతీ లెక్కల తని |
| 243-కె | - | రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు |
| 243-ఎల్ | - | కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తింపు |
| 243-యం | - | గిరిజన ప్రాంతాలకు కొన్ని అంశాలు వర్తించవు |
| 243-యన్ | - | కొత్త చట్టాలు, నిబంధనలు వచ్చే వరకు పాత చట్టాలు అమలులో ఉండుట |
| 243-ఓ | - | పంచాయతీ ఎన్నికలలో కోర్టుల జోక్యం నిషేదం |

11వ షెడ్యూల్‌లోని 29 అంశాలను పంచాయతీలకు బదలాయించడం ద్వారా స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయుట. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాలకు వారి వారి ప్రాదేశిక పరిస్థితులకు అనుగుణంగా బదలాయించుకొనుటకు సూచించడమైనది.

### ముగింపు:

పై విధంగా ఉన్న నిబంధనలకు అనుగుణంగా ప్రస్తుతము తెలంగాణ ప్రభుత్వము పంచాయతీలను స్వయం సంవృద్ధి సాధించిన స్థానిక ప్రభుత్వాలుగా బాసిల్లుటకు కావలసిన అన్ని హంగులను కల్పించడానికి ప్రయత్నించుచున్నది. అందులో భాగంగా గ్రామజ్యోతి కార్యక్రమము ద్వారా ప్రజల భాగస్వామ్యముతో వారి వారి అవసరాలు వారే తీర్చుకొనుటకు గ్రామాన్ని అభివృద్ధి దిశగా మరల్చుటకు గ్రామసభలలో ఆ గ్రామం యొక్క అవసరాలతో కూడిన ప్రణాళికను తయారు చేసుకొని అట్టి అవసరాలకు వివిధ పద్దుల క్రింద వచ్చే నిధులను మరియు వివిధ పథకాల ద్వారా సమకూరుతున్న నిధులను సమన్వయపరచుకొని అట్టి పనులను అమలు పరచుకొనుట ద్వారా ప్రగతి పథం వైపు ముందుకు సాగుటకు గ్రామజ్యోతి బాటలు వేయుచున్నది. రండి చేయి చేయి కలపండి, గ్రామాభివృద్ధికి సహకరించండి.

**డా॥ జి. అంజినేయులు**
టిసిపార్డు



SthanikaBW11_26_August15.indd 15 15/08/15 4:03 AM

# గ్రామజ్యోతి గ్రామ సభ - నిర్వహణ - ప్రాముఖ్యత

**గ్రామజ్యోతి కార్యక్రమములో అతిముఖ్యమైన అంశము గ్రామ సభ. వికేంద్రీకృత ప్రజాస్వామ్య వ్యవస్థకు గ్రామసభ పునాది వంటిది. రాజ్యాంగబద్దమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్లే నేరుగా పరిపాలనలో పాలుపంచుకునే అవకాశాన్ని భారతదేశ పౌరులకు 73వ రాజ్యాంగ సవరణలు కల్పించాయి. ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకతను సాధించడమే కాక గ్రామపంచాయతీని ప్రజలకు జవాబుదారీగా మలచడంలో గ్రామసభ కీలకపాత్ర వహిస్తుంది. భారత రాజ్యాంగంలోని 243(ఎ) అధికరణలో పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్-6 స్థానిక ప్రభుత్వాల గ్రామసభ నిర్వహణ గూర్చి వివరిస్తుంది.**

### 1. గ్రామసభలో ఎవరు సభ్యులు:

గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలో నమోదు కాబడిన వయోజనులందరూ గ్రామసభలో సభ్యులే.

### 2. గ్రామసభను ఎప్పుడు నిర్వహించాలి:

❖ గ్రామసభలు ప్రతి సంవత్సరము నాలుగు సార్లు తప్పనిసరిగా నిర్వహించాలి. ప్రభుత్వ ఉత్తర్వులు నెం.791, సాధారణ పరి పాలన శాఖ, తేదీ:7.11.2013లో గ్రామసభలో చర్చించవలసిన విషయములు విశదీకరించనైనది.

ఎ. ఏప్రిల్ 14,
బి. అక్టోబర్ 3న,
సి. జనవరి 2,
డి. జులై 1న

### 3. గ్రామసభ నిర్వహణకు ఏర్పాట్లు:

❖ గ్రామసభను నిర్వహించుటకు ముందు సభ నిర్వహించవలసిన తేదీ, సమయం, స్థలము, అజెండాను గ్రామపంచాయతీ నిర్ణయించాలి.

❖ గ్రామసభ జరుపబోవు తేదీని, సమయమును, స్థలమును గ్రామసభ నిర్వహించవలసిన తేదీకి 2 రోజులు ముందుగా ప్రజలకు తెలియజేయాలి.

❖ సమావేశము నోటీసును దండోరా ద్వారా, మూడు ముఖ్య ప్రదేశాలలో మరియు గ్రామపంచాయతీ కార్యాలయము నోటీసు బోర్డుపై అతికించడము ద్వారా గ్రామసభ సభ్యులకు తెలియజేయాలి.

❖ గ్రామసభ సమావేశాన్ని సూర్యోదయం తరువాత సూర్యాస్తమయం లోపల మాత్రమే నిర్వహించాలి.

❖ గ్రామపంచాయతీ సరిహద్దుల లోపల సభ్యులందరూ కూర్చోవడానికి అనువైన ప్రదేశంలో గ్రామసభ నిర్వహించాలి.

❖ గ్రామపంచాయతీలో అనేక గ్రామాలు ఉన్నట్లయితే రొటేషన్ పద్ధతిలో అన్ని గ్రామాలలో గ్రామసభ నిర్వహించాలి.

❖ గ్రామసభ సభ్యులలో 50 మంది లేదా 10 శాతం ప్రజలు వ్రాతపూర్వకంగా కోరితే సర్పంచ్ గ్రామసభ నిర్వహించాలి.

### 4. గ్రామసభకు హాజరు:

❖ గ్రామసభ సభ్యులు అనగా గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో నమోదయిన ఓటర్లందరూ,
హాజరుకావచ్చును.

❖ గ్రామపంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఎంపిటిసి సభ్యులు/జడ్.పి.టి.సి.సభ్యులు/మండల, జిల్లా పరిషత్ అధ్యక్షులు హాజరుకావచ్చును.

❖ శాసనసభ, శాసనమండలి మరియు పార్లమెంటు సభ్యులు కూడా హాజరుకావచ్చును.

❖ జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, మండల పరిషత్తు అభివృద్ధి అధికారి, తహశీల్దార్, విస్తరణాధికారి (పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి), మరియు గ్రామ, మండల స్థాయిల్లో పని చేస్తున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ శాఖల సిబ్బంది కూడా హాజరుకావచ్చు.

❖ గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న గ్రామస్థాయి అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సంఘాలు వంటివి కూడా పాల్గొనవలయును.

❖ పంచాయతీరాజ్ కమీషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు కూడా వీలును బట్టి హాజరుకావచ్చు.

### 4. కోరం:

పంచాయతీరాజ్ చట్టంను అనుసరించి గ్రామసభ నిర్వహణకు కోరం అంటూ ఏమీ నిర్ణయించలేదు. అయితే గ్రామసభకు ఎంత ఎక్కువ మంది హాజరయితే అంత మంచి ఫలితాలు వస్తాయి.

### గ్రామసభలో చర్చించవలసిన అంశాలు:

భారత రాజ్యాంగంలో 243 ఎ పరిచ్ఛేదమును పురస్కరించుకొని గ్రామసభను పంచాయతీరాజ్ చట్టం 1994 లో 6వ విభాగం క్రింద చేర్చబడినది.

❖ వార్షిక లెక్కలు వివరణ పట్టిక ఆడిట్ నివేదిక

❖ గత సంవత్సర పరిపాలన నివేదిక

❖ ఆ సంవత్సరం కోసం పనులు కార్యక్రమం లేదా బడ్జెటు లేదా వార్షిక కార్యక్రమం వర్తించని ఏదేని కొత్త



SthanikaBW11_26_August15.indd 16 15/08/15 4:03 AM

కార్యక్రమము

- ❖ తాజా పన్ను విధింపు కోసం లేదా ప్రస్తుతమున్న పన్నుల పెంపుదల కోసం ప్రతిపాదనలు
- ❖ పథకాలు, లబ్ధిదారులు, స్థలాల ఎంపిక
- ❖ నిర్ణయించదగునట్టి ఇతర అంశాలు

పై జాబితాలోని అంశాలకు అదనంగా జి.ఓ.యం.ఎస్.నెం.162, తేదీ.4.4.1997 అనుసరించి ఈ క్రింది అంశాలను కూడా గ్రామసభ సమక్షంలో ఉంచడమవుతుంది.

- ❖ గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తి ప్రణాళికలు
- ❖ గ్రామీన స్వచ్ఛందసేవా దళం పనితీరు
- ❖ భూమి అభివృద్ధి నిధుల వినియోగం
- ❖ సహకార సంఘాల పనితీరు
- ❖ గ్రామాలలోని సాధారణ భూముల అంటే పంచాయతీలకు సంక్రమించిన పోరంబోకుల స్థల వివరాలు

**ఇతర సంబంధిత వివరాలు**

- ❖ గృహాలు, ఇతర స్థిరాస్తుల యజమాన్య హక్కు బదలాయింపుల వివరాలు
- ❖ గ్రామ పంచాయతీ ఆమోదిత బడ్జెట్ అంచనాల ప్రతి
- ❖ గ్రామపంచాయతీ అకౌంట్లపై ఆడిట్ నివేదిక ప్రతి
- ❖ పంచాయతీకి బకాయిబడిన పన్నుదారులు ఫీజులు చెల్లించవలసిన వారి వివరాలు
- ❖ పన్నులు, ఫీజుల బకాయిల చెల్లింపులో గ్రామపంచాయతీకి బాకీపడిన బకాయిదారుల వివరాలు

**పైన పేర్కొనబడిన ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి:**

### 1) 1వ గ్రామసభ 14 ఏప్రిల్‌లో చర్చించ వలసిన విషయములు

గత ఆర్థిక సం॥లో అమలుచేసిన కార్యక్రమాలు/కార్యకలాపాల స్థితి (భౌతిక, ఆర్థిక ప్రగతి) మద్దింపు/సామాజిక ఆడిట్ ఏదేని నిర్వహించినట్లయితే దానిపై నివేదిక ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక, బడ్జెట్.

### 2) 2వ గ్రామసభ 1 జులైలో చర్చించ వలసిన విషయములు

వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల క్రింద గుర్తించిన లబ్ధిదారులు, చేపట్టిన/చేపడుతున్న ప్రజా పనులు, భౌతిక, ఆర్థిక, ప్రగతి నివేదికలు.

### 3) 3వ గ్రామసభ 2 అక్టోబరులో చర్చించ వలసిన విషయములు

లబ్ధిదారు(ప్రాధాన్యత కార్యక్రమాలు/కార్యకలాపాల అమలులో ప్రగతి, గ్రామం (గ్రామాలు) చేపట్టిన ప్రజా పనుల్‌భౌతిక, ఆర్థిక, ప్రగతి నివేదికలు, నీరు ప్రయోజన బదిలీ (డి.బి.టీ) ద్వారా అందించిన సర్వీసుల సమీక్ష అమలులోనికి తెచ్చిన మిడ్ కోర్సు మార్పులు.

### 4) 4వ గ్రామసభ జనవరి 2లో చర్చించ వలసిన విషయములు

చేపట్టిన కార్యక్రమాలు/ కార్యకలాపాల సమగ్ర పనితీరు, ప్రభావాలు్ నిర్వహించిన ఏదేని మదింపు.

- ❖ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన (వార్షిక, దీర్ఘకాలిక ప్రణాళికలు)

**గ్రామసభ నిర్వహణలో సర్పంచ్ పాత్ర:**

గ్రామసభకు సర్పంచ్ అధ్యక్షత వహించాలి. ఒకవేళ సర్పంచ్ లేనపుడు ఉపసర్పంచ్ అధ్యక్షత వహించాలి.

గ్రామసభ సమావేశపు చర్చలను నమోదు చేయడానికై ప్రత్యేకంగా కేటాయించిన మినిట్సు పుస్తకం నందు అధ్యక్ష స్థానంలో వున్న సర్పంచ్ తీర్మానాలను నమోదు చేసి సంతకం చేయాలి.

గ్రామసభ ముందుంచిన విషయాలపై సభ్యులు వేసిన ప్రశ్నలకు సర్పంచ్ సమాధానం చెప్పవలెను.

గ్రామసభ సమావేశంలో చేయబడిన సూచనలపై సర్పంచ్ తగు చర్యలు తీసుకోవాలి.

అధిక సంఖ్యలో సభ్యులు హాజరు అయ్యేలా శ్రద్ధ వహించాలి.

గ్రామసభను సర్పంచ్‌గానీ, ఉపసర్పంచ్‌గానీ నిర్వహించనిచో అనర్హత పాలగుదురు.

**గ్రామసభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర:**

గ్రామ సభ నిర్వహణలో గ్రామపంచాయతీ కార్యదర్శి పాత్ర కీలకమైనది.

### 1. గ్రామసభ సమావేశానికి ముందు:

సర్పంచ్‌తో సంప్రదించి గ్రామసభ అజెండా రూపొందించటం, గ్రామసభ నోటీసు జారీ చేయటం, గ్రామసభ సమావేశ వివరాలను విస్తృతంగా ప్రచారం గావించటం, గత సమావేశపు తీర్మానాలపై తీసుకున్న చర్యల నివేదికను రూపొందించటం, గ్రామసభ ముందుంచవలసిన సమాచారాన్ని తయారు చేసుకోవటం, గ్రామసభకు హాజరయ్యే ప్రజలకు అవసరమయ్యే త్రాగునీరు, సౌకర్యవంతంగా కూర్చునేందుకు తగిన సదుపాయం కలుగజేయటం, పారిశుధ్య నిర్వహణ వంటి విధులు పంచాయతీ కార్యదర్శి నిర్వర్తించాలి.

### 2. గ్రామసభ జరుగుతున్న సమయంలో.....

గ్రామసభకు హాజరైన సభ్యుల హాజరు నమోదు చేయాలి. గత సమావేశపు నిర్ణయాలపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించటం, అజెండా ప్రకారం సభను నిర్వహించడంలో, గ్రామసభ చర్చల తీర్మానాల నమోదుకు సర్పంచ్‌కు సహకరించడం వంటివి చేయాలి.

### 3. గ్రామసభ అనంతరదశ:

గ్రామసభ అనంతరం, గ్రామసభ తీర్మానాలను అమలు చేసే నిమిత్తం సర్పంచ్‌తో సమన్వయం చేయడం, గ్రామసభ నిర్వహణపై ఉన్నత అధికారులకు నివేదిక పంపించుట వంటివి చేయాలి.



SthanikaBW11_26_August15.indd 17 15/08/15 4:03 AM

**గ్రామసభలో తీర్మానాలను ఆమోదించేందుకు పాటించాల్సిన పద్ధతి:**

అజెండాలో పొందుపర్చిన అంశాలను గ్రామసభ చర్చించి ఆమోదించే సందర్భంలో హాజరయిన సభ్యులలో మెజారిటీ సభ్యుల అభిప్రాయాన్ని కోరుతూ తీర్మానం ఆమోదం కోసం చేతులు ఎత్తటం ద్వారా అంగీకారం తెలుపవలసినదిగా సభ్యులను కోరవచ్చు.

**గ్రామసభలో గ్రామాభివృద్ధి ప్రణాళిక**

ప్రణాళిక వికేంద్రీకరణ ప్రక్రియ గ్రామ, వార్డు సభలతో మొదలవుతుంది. గ్రామ సభలలో సరైన ప్రాతినిధ్యం అందరి నుండి ఉండేలా చేయడానికి గాను గ్రామసభ ఏర్పాటుకు ముందు దిగువస్థాయిలో వార్డు సభలు, కమిటీలు/ఫోకస్డ్ గ్రూపులతో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ యొక్క దార్శనికతను ప్రజలకు వివరించాలి. వారి సమస్యలను, అభిప్రాయాలను, ప్రాధాన్యతలను గురించి వివరంగా తెలుసుకొని గ్రామ సభ ముందుంచాలి. వార్డు సభలలో మరియు గ్రామసభలలో ప్రజలు ఎక్కువగా హాజరయ్యేలా ప్రోత్సహించుటకు ఈ క్రింద సూచించిన చర్యలు ఉపయుక్తంగా ఉంటాయి.

- ❖ సమావేశ తేదీలను తగినంత ముందుగా నిర్ణయించడం
- ❖ నోటీసులను ముద్రించి విస్తృతంగా పంపిణీ చేయడం (ముఖ్యమైన కూడళ్లలో అంటించడం, న్యూస్ పేపర్ల ద్వారా ప్రచారం మొ.వి)
- ❖ పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్ని కైన ప్రజాప్రతినిధులు ఆ సమావేశాలకు ప్రజలను ఎక్కువగా సమీకరించేలా/పాల్గొనేలా చూసేట్లు ప్రోత్సహించడం
- ❖ స్వయం సహాయక (ఎస్‌హెచ్‌జి) బృందాల వంటి ప్రత్యేక ఆసక్తి గల బృందాలను వార్డు/ గ్రామసభలకు హాజరవ్వమని కోరుతూ తద్వారా సభలను విజయవంతం చేయడానికి వారి సేవలను వినియోగి ంచుకోవడం.
- ❖ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), నెహ్రూ యువకేంద్రాలు (ఎన్‌వైకె), నేషనల్ కాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) , కళాశాల విద్యార్థుల ద్వారా ప్రచారం చేయించుట.
- ❖ ప్రణాళికను రూపొందించటంలో ముఖ్యంగా గ్రామ, వార్డు సభల యొక్క బాధ్యతల గురించి ముద్రించిన నోటీసులను జన కూడళ్ళ వద్ద అంటించటం ద్వారా అవగాహనను కల్పించుట.
- ❖ వార్డు, గ్రామసభల గురించి ఆయా ప్రాంతాలలో పని చేస్తున్న స్వచ్ఛంధ సంస్థలు, లైబ్రరీలు, పాఠశాలలు, సహకార సంఘాల ద్వారా మరియు అంగన్‌వాడీల ద్వారా సమాచారాన్ని తెలియజేయుట.

  గ్రామ సభలకు హాజరు కాలేని పక్షంలో ప్రజలు తమ సమస్యలను, అభిప్రాయాలను వెల్లడించడానికి అవకాశం కల్పించాలి

**గ్రామసభ - సమన్వయం గ్రామజ్యోతి గ్రామాభివృద్ధి ప్రణాళిక**

- ❖ గ్రామాభివృద్ధి ప్రణాళికలో సమస్యలను, అభిప్రాయాలను గుర్తించుటకు అన్ని శాఖల అధికారులు లేదా వారి ప్రతినిధులు వారి వారి శాఖకు సంబంధించి గ్రామ పంచాయతీ పూర్తి సమాచారముతో, గ్రామాభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధుల వివరాలతో, ప్రగతి నివేదికలతో హాజరగునట్లు చర్యలు తీసుకోవాలి.
- ❖ వ్యవసాయదారులు మరియు వ్యవసాయ కూలీలు
- ❖ వృత్తి పనివారలు
- ❖ వాటర్ షెడ్డు కమిటీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథక సంఘాలు (శ్రమ శక్తి సంఘాలు)
- ❖ గ్రామ సంఘాలు మరియు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు
- ❖ పారిశ్రామిక మరియు సేవారంగంలో పనిచేయుచున్న ప్రజలు
- ❖ పాఠశాల విద్యా కమిటీలు మరియు ప్రధానోపాధ్యాయులు
- ❖ అంగన్‌వాడీ వర్కర్లు మరియు తల్లుల కమిటీ సభ్యులు
- ❖ ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ కమిటీ సభ్యులు మరియు ప్రైవేటు వైద్య వృత్తి చేయువారు
- ❖ యువజన సంఘాలు, నిరంతర విద్యా ప్రేరక్‌లు, కళలు, సాంస్కృతిక రంగాలలో నిష్ణాతులు, వికలాంగుల గ్రూపు నుండి ప్రతినిధులు
- ❖ వనసంరక్షణ సమితులు మరియు పర్యావరణ సంరక్షకులు
- ❖ సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ (ఎన్.జి.ఓస్)
- ❖ రాజకీయ పార్టీలు మరియు కార్మిక సంఘాలు మొ.నవి
- ❖ ప్రజలు సమస్యలను అవసరాలను గుర్తించడంలో వారికి శాఖాపరంగా, సాంకేతిక పరంగా సహకారాన్ని అందించి, గుర్తించిన అవసరాలను ప్రాధాన్యీకరించడంలో సహాయపడాలి.
- ❖ గ్రామపంచాయతీ స్థాయిలో సరైన ప్రణాళికలు తయారు చేయాలంటే గ్రామసభ సమర్థవంతంగా పనిచేయాలి. ప్రజలు సూచించిన సమస్యలను, ప్రాధాన్యతలను సమగ్రంగా గుర్తించడమే గ్రామసభ మొదట లక్ష్యం. ప్రజలు ఎంత అధికంగా హాజరై విలువైన అభిప్రాయాలు వెల్లడిస్తే గ్రామప్రణాళిక అంత సమర్థవంతంగా ఉంటుంది.

**గ్రామ సభ సమన్వయ ప్రక్రియలో మొదట వచ్చే ఫలితమే "గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక"**

అభివృద్ధి అంటే నిధులతో ముడిపడిన ఆర్థిక అవసరాలు, పనులే కాక ప్రజల జీవన ప్రమాణాలకు కొలబద్ధ అయిన ఆర్థికేతర సామాజిక అవసరాలను కూడా ప్రణాళికలో పొందుపరచి నిరంతరం సమీక్షిస్తుండాలి. అప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుంది. గ్రామజ్యోతి కార్యక్రమము విజయవంతమవుతుంది.

**బి. లింబగిరిస్వామి, డి.పి.ఓ(రిటైర్డ్)**
**టిసిపార్డు**



SthanikaBW11_26_August15.indd 18 15/08/15 4:03 AM

# గ్రామపంచాయతీ ఆదాయ వనరులు

గ్రామపంచాయతీ ఆర్థిక విషయాలను తెలుసుకోవాలంటే గ్రామపంచాయతీకి వచ్చే ఆదాయ వనరులు, గ్రామపంచాయతీ చేయవలసిన వ్యయాలు, వాటిని బడ్జెట్‌లో ఎలా పొందుపరచాలి, గ్రామపంచాయతీ ఆదాయ వనరుల సమీకరణలో భాగముగా లేఅవుట్లు, భవన నిర్మాణాలు, వేలం పాటలు, ఇంటిపన్ను మదింపుకు సంబంధించిన నియమ నిబంధనలు, పనులు చేసే ప్రక్రియ, చెల్లింపు విధానం, పంచాయతీ ఆస్తులు, రికార్డుల నిర్వహణ, కంప్యూటరీకరణ వంటి విషయాలను పూర్తిగా అవగతం చేసుకోవాలి.

### గ్రామపంచాయతీ ఆదాయ మార్గాలు :

ఏ ప్రభుత్వానికైనా వ్యవస్థకైనా అభివృద్ధి చెందాలంటే పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ అవసరము. ప్రజా ప్రభుత్వ వ్యవస్థలో ముఖ్యముగా స్థానిక ప్రభుత్వాలైన గ్రామపంచాయతీ లలో ఆర్థిక వ్యవహారాల విషయములో పారదర్శకత చాలా అవసరము. పారదర్శకత పాటించిన స్థానిక ప్రభుత్వాల పై ప్రజలకు నమ్మకము పెరుగుతుంది. తద్వార ప్రజల భాగస్వామ్యము పెరిగి అభివృద్ధికి మార్గము సుగమ మౌతుంది.

పంచాయతి రాజ్ చట్టము 1994 ద్వార పన్నులు విధించి, వాటిని తప్పని సరిగా వసూలు చేసి ఆర్థిక వనరులను సమకూర్చుకునే అధికారము గ్రామపంచాయతీలకు మాత్రమే ఇవ్వబడినది. గ్రామపంచాయతి ఆదాయమును స్థూలముగా 4 రకాలు గా వర్గీకరించవచ్చును.

1. స్వంత వనరులు
2. కేటాయించ బడు వనరులు (సంక్రమిత ఆదాయము)
3. ప్రభుత్వ గ్రాంటులు మరియు
4. విరాళాలు, కోర బడని ధరావత్తుల

### స్వంత వనరులు మళ్ళీ రెండు రకాలు:

పన్నులు

పన్నేతరములు

### కేటాయించబడు వనరులు (సంక్రమిత ఆదాయము)

1. వృత్తి పన్ను
2. వినోదపు పన్ను

## I. స్వంత వనరులు మళ్ళీ రెండు రకాలు:

**స్వంత వనరులు**

**పన్నులు**

**తప్పని సరిగ విధించే పన్నులు**

1. ఇంటిపన్ను
2. ప్రకటనల పై పన్ను
3. కొలగారము లేక కాటా రుసుము
4. ప్రత్యేక పన్నులు (ప్రస్తుతము విధిస్తున్న వినియోగ చార్జీలు ఈ పద్దు క్రిందకు వస్తాయి)
   - డ్రైనేజి పన్ను
   - లైటింగా పన్ను
   - నీటి పన్ను

**ఐచ్ఛికముగా విధించే రుసుములు**

1. వ్యవసాయ భూములపై పన్ను
2. ఖాళీ స్థలాలపై పన్ను

**పన్నేతరములు**

**పన్నులు**

1. లైసెన్సు ఫీజు
2. ఆక్రమణల పై పన్ను.
3. లేఅవుట్ ఫీజు
4. భవన నిర్మాణ రుసుము
5. అపరాధ రుసుము
6. నీటి కుళాయిల పై ఫీజు
7. సంయుక్తముగా నెలకొల్పిన మార్కెటు రుసుము
8. దేవాదాయాలద్వార ఆదాయము
9. భూమి అద్దె
10. పెట్టుబడుల పై వడ్డీ
11. వారంటు లేక జప్తు రుసుము
12. ఇతరములు

**వేలములు**

1. వారపు సంత
2. రోజువారి సంత
3. చేపల చెఱువుల వేలము
4. పాతపేపర్లు, వస్తువుల వేలములు
5. ఫలసాయము వేలము
6. రేవుల వేలము..
7. పోరంబోకు భూములు
8. కంపోష్టు వేలము



SthanikaBW11_26_August15.indd 19 15/08/15 4:03 AM

3. స్టాంపుడ్యూటిపై సర్‌చార్జి
4. ఖనిజ వనరుల పై సీనియరేజి రుసుముల్లు
5. రెవెన్యూ వారు వసూలుచేయు నీటితీరువా పన్నులో వాటా ఎకరాకు రు.10-00
6. చిన్నతరహా నీటిపారుదల శాఖ కు చెందిన చెఱువులో చేపల వేలము ద్వార వచ్చిన మొత్తములో 30% గ్రామపంచాయతి కి మత్స్యశాఖ వారు జమచేయుదురు.
7. మెజిస్ట్రీరియల్ ఫైన్స్

**గ్రామపంచాయతీలకు వచ్చు గ్రాంటులు రెండు రకాలు.**

1. సాధారణ గ్రాంటులు,
2. ప్రత్యేక గ్రాంటులు.

### 1. సాధారణ గ్రాంటులు

1. పన్నులు వసూలుపై ప్రోత్సాహక గ్రాంటులు
2. ఏకగ్రీవ పంచాయతిలకు ప్రోత్సాహక గ్రాంటులు
3. తలసరి గ్రాంటు (పంచాయతి జనాభాను అనుసరించి ఒక్కొక్కరికి 4 రూపాయలచొప్పున)

### 2. ప్రత్యేక గ్రాంటులు

1. రాష్ట్ర మరియు కేంద్ర ఆర్థిక సంస్థల గ్రాంటు (ఎస్.ఎఫ్.సి టి.ఎఫ్.సి)
2. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషను గ్రాంటు (చీనేవీ)
3. సర్పంచుల గౌరవ వేతనము (జిల్లా/ డివిజనల్ పంచాయతి అధికారుల ద్వారా పంచాయతి ఖాతాకు జమచేయబడుచున్నది)

గ్రామపంచాయతీలకు వచ్చు ఆదాయ మార్గాలు

### 1. ఇంటిపన్ను:

ఇంటిపన్ను విధించి వసూలు చేయు విధానము సెక్షను 61,62, జి.ఓ.282 తేదీ:12.03.1965 మరియు జి.ఓ.30 తేదీ:20.01.1995లలో వివరించబడినది.

ఇంటిపన్నును ఇంటి మూలధనము విలువ లేదా సాలుసరి అద్దెను బట్టి నిర్ణయించవచ్చును. ఒక సంవత్సరానికి రేట్లు ఈ క్రింది విధముగా ఉండును.

| | అత్యల్పము | అత్యధికము |
|---|---|---|
| 1. మూలధనము విలువపైన | 1/8 % | 1 % |
| 2. సాలుసారి అద్దెపైన | 2% | 20% |

అంటే రూ.100 మూలధనపు విలువ పై కనిష్ట రేటు రే.0-12 1/2 గాను, గరిష్ట రేటు రూ.1-00 గాను ఉంటుంది.

అలాగే సాంవత్సరిక అద్దె రూ.100లు అయితే కనిష్ట రేటు రూ.2.00 లు చొప్పున, గరిష్ట రేటు రూ.20-00లు చొప్పున ఉంటుంది. అయితే ఇండ్ల చుట్టూ కొలతలపై కూడా విధించవచ్చును.

### లైబ్రరీ సెస్సు :

ప్రజలలో పఠనాశక్తిని పెంచటానికి, సాహిత్యాభిలాషను పెంపొందించటానికి, సమాజంలో ఉన్నత విలువలు పెంపొందిచటానికి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఏర్పడింది. ఏ గ్రామపంచాయతీ అయినా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయటానికి తగిన వసతి సమకూర్చగలమని జిల్లా గ్రంథాలయ సంస్థకు రాస్తే, ఆ గ్రామంలో శాఖా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తారు. ఆ విధంగా గ్రంథాలయ శాఖను పరిపుష్టం చేయటానికిగానూ, ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్లు ఇంటిపన్నులో 8% చొప్పున అదనంగా ప్రజల నుండి వసూలు చేసి గ్రంథాలయ సంస్థకు చెల్లించాలి. (జి.ఓ.యమ్.ఎస్.నెం.391 విద్యాశాఖ, తేదీ:28.10.1994 మరియు సెక్షన్ 1 (ఎ) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీల చట్టం 1960) వసూలు కాబడిన తేదీ నుండి 30 రోజులలోపుగా సంబంధిత హెడ్‌కు వసూలు చేసిన సొమ్మును జమచేయాలి.

### 3. కొలగారము లేక కాటా రుసుము:

పంచాయతీరాజ్ చట్టము 1994 సెక్షను 60 ఉప సెక్షను (బి) ప్రకారము గ్రామపంచాయతీ పరిధిలో పండించే వ్యవసాయ ఉత్పత్తులపై తూకము, కొలతలు లేక సంఖ్య పరంగా గ్రామపంచాయతీ పన్ను విధించి వసూలు చేయవలెను.

1964 చట్టమునుసరించి జారీ చేసిన జి.వో.యం.యస్.నెం.295 పంచాయతీరాజ్ (సమితి) శాఖ. తేది.04-04-1979 లో జారీ చేసిన పన్ను రేట్ల ప్రకారము వసూలు చేయవలెను.

### 4. ప్రకటనల పై పన్ను :

సెక్షను 63, మరియు జి.ఓ. 326, తేదీ:3.9.1998లో వివరించినట్లు గ్రామపంచాయతీ ప్రకటనలపై పన్ను విధించవచ్చును. ప్రకటనలపై విధించాల్సిన పన్ను, ప్రకటనల తాలూకు వివరాలు ప్రత్యేక రిజిష్టరులో నమోదుచేసి గ్రామపంచాయతీ తీర్మానం చేయాలి. గ్రామసభలో ప్రవేశపెట్టాలి మరియు అట్టి ప్రకటనల పన్ను విధింపునకు జిల్లా పరిషత్ నుండి ఆమోదం పొందాలి.

### ప్రత్యేక పన్నులను (వినియోగ చార్జీల) విధించు విధానము :

ఇంటి పన్నుతో బాటు ప్రత్యేక పన్నులు (వినియోగ చార్జీలు) కూడా కలిపి ఇంటిపన్నును మదింపు చేయాలి. వినియోగ చార్జీలు ఎందుకు విధించాలి, వాటిని ఏ యే పద్దులకు ఖర్చు చేయవచ్చును వాటి నియమాల గురించి ఇప్పుడు తెలుసుకుందాము.

గ్రామపంచాయతీ ప్రజలకు కల్పించుచున్న కొన్ని సౌకర్యాల ఖర్చుల ను భరించుటకు గాను ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము 1994

లోని సెక్షను 71 ప్రకారము ప్రభుత్వము ఉత్తర్వు జారీచేసిన నియమాల ప్రకారము గ్రామపంచాయతీ కల్పించుచున్న సౌకర్యాలు అనగా వీధిదీపాలు, మంచి నీటి సరఫరా మరియు మురుగు నీటి కాలువల పై గ్రామపంచాయతీ చే చేయబడుతున్న ఖర్చును వినియోగదారులకు పంచి వారి నుండి అట్టి ఖర్చును తిరిగి వసూలు చేయుట దీని ముఖ్య ఉద్దేశ్యము. ఇట్టి వినియోగ చార్జీలు వేయుటకు గ్రామసభను సంప్రదించి నిర్ణయించుటకు గ్రామ పంచాయతీకి పూర్తి అధికారము కలదు. వినియోగ చార్జీలు వేయుటకు ఇతర ఆమోదము అవసరము లేదు.

- వినియోగ చార్జీలు విధించుటకు ముందు గ్రామసభ ఆమోదము పొందవలెను.
- వినియోగ చార్జీలు విధించుటకు ముందు వాటి మీద అనగా వీధి దీపాలు, నీటి సరఫరా మరియు మురుగునీటి కాలువల పై గత మూడు సంవత్సరములకు గాను గ్రామపంచాయతీ చే చేయబడిన ఖర్చు మరియు వాటి వలన వచ్చిన ఆదాయము, ఏ సంవత్సరమునుండి వినియోగ చార్జీలు వేయ దలుచుకున్నారో ఆ సంవత్సరమునకు సంబంధించిన బడ్జెటు అంచనాలు మొదలగు వాటిని పరిగననణలోకి తీసుకొనవలెను.
- ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ సమావేశములో సగానికి తగ్గకుండా సభ్యుల ఆమోదముతో ఏ యే రేట్లతో, ఎంత వ్యవధి వరకు వినియోగ చార్జీలు విధించాలో నిర్ణయించాలి.
- వినియోగ చార్జీలు వేటి కొరకు వసూలు చేసారో వాటి కొరకే ఖర్చు చేయాలి. ఇతర ఖర్చులకు వాడరాదు.
- వినియోగ చార్జీల ద్వారా సమకూరిన ఆదాయము మరియు చేయబడిన ఖర్చుల కొరకు జనరల్ క్యాష్ బుక్‌తో పాటు ప్రత్యేక ఖాతా గల రి జిష్టరు నిర్వహించాలి.(కొత్తగా అక్కౌంటు తెరవరాదు)
- అలా చేయడము వలన గ్రామపంచాయతీ దేనిపై ఎంత ఖర్చు పెడుతున్నది. మరియు ఆపద్దు క్రింద ఎంత ఆదాయము వస్తున్నది అనే విషము తెలుస్తుంది.
- వినియోగ చార్జీల వసూలు కొరకు ప్రత్యేక డిమాండు రిజిష్టరు నిర్వహించాలి.

ఈ వినియోగ ఛార్జీల క్రింద ప్రస్తుతం నీటిపన్ను, డ్రైనేజి పన్ను, లైటింగా పన్నులను విధిస్తున్నారు. ఇంటిపన్ను పై 20% నీటిపన్ను, 15% డ్రైనేజి పన్ను, 10% లైటింగా పన్ను విధించి వసూలు చేయాలి. వినియోగ ఛార్జీల విధింపు విషయమై జి.ఓ.యం.ఎస్. నెం.97 పం॥రా గ్రా॥అ (పంచాయతీల్) ది.14.3.2002 ద్వారా నియమ నిబంధనలు జారీ చేయబడ్డాయి.

### గ్రామపంచాయతీ ఐచ్చికంగా విధించే పన్నులు

**ప్రత్యేక కార్యక్రమము కొరకు వ్యవసాయ భూములపై పన్ను:**

గ్రామపంచాయతీ వ్యవసాయ భూములపై కూడా ప్రత్యేక కార్యక్రమాల అమలు కొరకు అనగా సాగునీటి కాలువలు, చెఱువుల మరమ్మత్తుల కొరకు, సాగునీటి వనరుల అభివృద్ధి కొరకు, గ్యాస్ ఆధారిత వీధి దీపాల కొరకు, రోడ్లు, వంతెనల నిర్మాణము కొరకు, విద్యా, వైద్య, సాంస్కృతిక కార్యక్రమాల కొరకు అవసరమయిన భవన నిర్మాణమ కొరకు, పంటల రక్షణ కొరకు ప్రత్యేక పన్ను విధించి వసూలు చేయవచ్చును.

**ఖాళీ స్థలాలపై పన్ను (3)(iii):**

గ్రామపంచాయతీ పరిధిలో గల ఖాళీ స్థలాలపై భూమి యొక్క వార్షిక అద్దె విలువపై ఒక రూపాయికి (రూ02) రెండు పైసల చొప్పున భూమి సెస్సు గ్రామపంచాయతీ విధించి వసూలు చేయవచ్చును. (ఖాళీ స్థలము అనగా భవనమునకు చుట్టు ప్రక్కల గల స్థలము మినహాయించి) ఈ పన్ను విధించబోయే ముందు భూముల వార్షిక అద్దె విలువను నిర్ణయించాలి.

**పన్నేతరములు:**

**సీనియరేజి రుసుముపై డ్యూటి :**

గ్రామపంచాయతీ పరిధిలో గల క్వారీల నుండి తీసుకుపోతున్న ఖనిజాలు, మైనర్ ఖనిజాలు కాని ఇతర ఖనిజాలపై ప్రభుత్వము విధించు సీనరేజి రుసుము పై ప్రభుత్వ ముందస్తు అనుమతితో, పంచాయతీ సర్‌చార్జీ రుసుము విధించి వసూలు చేయవచ్చును. అయితే ఈ విభాగం క్రింద నియమాలు జారీకాలేదు.

**లైసెన్సు రుసుము నియమాలు :**

గ్రామపంచాయతీకి పన్నులే కాకుండా లైసెన్సు రుసుములు, సుంకాలు విధించి వసూలు చేసే అధికారము ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టము 1994 లోని సెక్షన్ 104, 105, మరియు 120 ద్వారా కల్పించబడినది.

సెక్షన్ 104 ప్రకారము పబ్లిక్ మార్కెట్ లైసెన్సు జారీ చేసినపుడు, లైసెన్సు సంవత్సర రుసుము అట్టి వ్యాపారము ద్వారా వచ్చిన సంవత్సర ఆదాయములో 15% కంటే మించకుండా విధించవచ్చును. (సెక్షను 106)

**టెలి కమ్యునికేషన్ టవర్లు:**

(జి.ఓ.యం.ఎస్.నెం.334, పి.ఆర్ ఆర్.డి, తేదీ.9.10.2012)

టెలి కమ్యునికేషన్ టవర్లు మరియు వాటి అనుబంధ నిర్మాణాల ఏర్పాటుకు ముందుగా ధరఖాస్తుదారుడు గ్రామ పంచాయతీ నుండి ఆమోదం తీసుకోవాలి.

సంబంధిత సాంకేతిక సంస్థల నుండి టవర్ స్థిరత్వము గురించి సర్టిఫికెట్‌ను పొంది ధరఖాస్తుకు ఈ సర్టిఫికేట్ జతపరచి గ్రామ పంచాయితీకి సమర్పించాలి.

**లైసెన్సు ఫీజు వసూలు :**

1. లైసెన్సు ఫీజుల విషయములో డిమాండు రిజిష్టరు నిర్వహించి, డిమాండు సర్టిఫైచేయవలెను.
2. లైసెన్సు పొందకుండా లేక పునరుద్ధరించకుండా వృత్తివ్యాపారము చేసుకొను వారికి డిమాండు నోటీసులు జారీ చేయవలెను.
3. అప్పటికి కూడా లైసెన్సు పొందని లేక పునరుద్ధరించుకొననిచో పంచనామా చేసి కోర్టులో కేసు నమోదు చేయవలెను.



SthanikaBW11_26_August15.indd 21 15/08/15 4:03 AM

4. ఆర్థిక సంవత్సరము ముగిసిన తరువాత లైసెన్సు ఫీజు వసూలుకు కాల దోషము పట్టును.

**ఆక్రమణలపై ఫీజు :**

గ్రామాలలో వివిధ సందర్భాల్లో తాటి, కొబ్బరి ఆకులతో, వెదురు చాపలతో తాత్కాలిక నిర్మాణాలు చేస్తారు. కొన్ని సందర్భాల్లో మురుగు కాలువ, రోడ్డు ప్రక్కల చేసే తాత్కాలిక నిర్మాణాలకోసం పంచాయితీ స్థలాన్ని ఆక్రమించినందులకుగాను నిబంధనలకు లోబడి పంచాయితీ అనుమతించవచ్చును. అయితే అట్టి ఆక్రమణలకు నిర్ణీత రుసుము చెల్లించాలి (సెక్షన్ 99, జి.ఓ.నెం. 88, తేది : 13.3.2000)

**బందెల దొడ్డి ఫీజు :**

గ్రామపంచాయితీచే నిర్వహించబడే బందెల దొడ్డిలో నిర్బందించిన పశువులకు సంబంధిత పశు యజమానులు గ్రామపంచాయితీకి నిర్ణీత రుసుము చెల్లించాలి. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం రీత్యా గ్రామపంచాయితీలే స్వయంగా పశువుల షెడ్లను నిర్మించి, నిర్వహించి, గ్రామస్థుల పశువుల ను ఆ షెడ్లలోనే నిర్ణీత రుసుము చెల్లించి ఉంచేటట్లు చర్యలు తీసుకోవాలి. (సెక్షన్ 46(ఒiii) మరియు జి.ఓ.నెం. 29 తేది : 28.1.97)

**పందులు, కుక్కలకు లైసెన్సులు :**

ప్రతీ సంవత్సరం పందులు, కుక్కల పెంపకందార్లు గ్రామ పంచాయితీ నుండి వాటి పెంపకం నిమిత్తం లైసెన్సులు పొందాలి. అలా లైసెన్సు పొందని కుక్కలను, పందులను నిర్బంధించి పందికి 1 రూపాయి మరి యు కుక్కకు 5 రూపాయల చొప్పున జరిమానా విధించవచ్చును. నిర్ణీత గడువులోపల జరిమానా చెల్లించి సదరు జంతువులను యజమానులు తీసుకు పోనట్లయితే అట్టి పందులు లేక కుక్కలను నిబంధనలకు లోబడి సంహరించాలి. (సెక్షన్ 92, మరియు జి.ఓ.నెం. 345, తేది : 14.8.1995)

**నీటి పంపులపై ఫీజు :**

గ్రామపంచాయితీలు నిర్వహించే రక్షిత నీటి సరఫరా పథకం ద్వారా గృహాలకు కుళాయి/నల్లా కనెక్షన్ తీసుకున్న యజమానుల నుండి నిబంధనల మేరకు నెలనెలా ఫీజు వసూలు చేస్తారు. గ్రామ పంచాయితీకి ఇంటి పన్ను తర్వాత వసూలయ్యే ప్రధాన ఆదాయవనరుగా ఈ ఫీజును చెప్పవచ్చును.

**కేబుల్ టి.వి.పై ఫీజు :**

జి.ఓ.708 (రెవెన్యూ శాఖ) , తేది 18.10.2000 ప్రకారము గ్రామ పంచాయితీలు కేబుల్ టి.వి. ఆపరేటర్ల పై ఫీజు వసూలు చేయవచ్చు. మెమో నెం. 41265 / పంచాయితీలు-ఐ / ఎ-1 / 2000 ప్రకారము గ్రామ పంచాయితీ కార్యనిర్వహణ అధికారి (పంచాయితీ సెక్రటరీ) వినోదపు పన్ను అధికారులుగా ప్రకటించడమైనది.

**వారంటు / జప్తు ఫీజు :**

గ్రామపంచాయితీకి బాకీపడిన వ్యక్తులకు సదరు బకాయిల వివరాల ను తెలుపుతూ కార్యదర్శి నోటీసు జారీ చేయాలి. నోటీసు ముట్టిన 15 రోజులలోగా బాకీ పడిన వ్యక్తి బకాయిలు చెల్లించాలి. ఒకవేళ చెల్లించకపోతే జారీ చేయబడిన బకాయిలు ఎందుకు చెల్లించలేకపోతున్నదీ లేదా ఎందుకు చెల్లించవలసిన అవసరము లేదని భావిస్తున్నాడో ఆ యజమాని వ్రాత పూర్వకముగా, కార్యదర్శికి తెలియజేయాలి. అట్టి జవాబు చట్టరీత్య సమంజసంగా లేని యెడల కార్యదర్శి వారంటు జారీచేసి, అట్టి యజమాని చరాస్థిని జప్తుచేసి, బకాయిలు మరియు వారంటు జారీ, జప్తుల నిర్వాహణా చార్జీలతో సహా రాబట్టుకోవచ్చును. (జి.ఓ.నెం. 133, తేది : 22.3.1996)

**అపరాధ రుసుములు :**

చట్టంలోని సెక్షన్ 82 నుండి 144 వరకు ప్రజా సంక్షేమము, ఆరోగ్యము, భద్రత విషయమై గ్రామ పంచాయితీ చేపట్టదగు చర్యలు, అధికారాలు వివరించబడ్డాయి. అట్టి అధికారాలను వినియోగించుటకు ఆటంకాలు ఏర్పడిన సందర్భాలలో ఆయా నియమాలక్రింద జరిమానాలు, అపరాధరుసుములు విధించే అధికారం పంచాయితీకి ఉంది. (పంచాయితీ రాజ్ చట్టం అనుబంధం 5లో అట్టి వివరాలు ఇవ్వబడినవి.)

**(ఎ) రహదారి రుసుము :**

గ్రామాలలో వ్యవసాయమే ప్రధాన వృత్తి. వ్యవసాయ పనుల నిమిత్తం మరియు పాడి, పాల నిమిత్తం గ్రామస్తులు ఎద్దులు, దున్నపోతులు, గేదలు, మేకలు, గొర్రెలు మొదలైన పశువులను అమ్మటం కానీ, కొనటం కానీ చేస్తుంటారు. మరియు గ్రామాలలో ఇప్పటికీ పాడిపశువులను దగ్గరి బంధువులకు, రక్త సంబంధీకులకు బహుమతిగా ఇవ్వటం ఆనవాయితీ. ఇటువంటి సందర్భాలలో ఇతర గ్రామాలకు రవాణా చేస్తున్న పశువులకు నిబంధనల ప్రకారం రహదారి రుసుమును చెల్లించి, గ్రామపంచాయితీ నుండి రశీదు పొందాలి. రహదారి అనుమతిపత్రం లేని పశువులను ఇతర గ్రామాలకు రవాణా చెయ్యరాదు, మరియు ఇతర గ్రామాల పశువులను గ్రామంలోకి అనుమతించరాదు.

**(బి) పబ్లిక్ మార్కెట్లలో అమ్మకానికి తెచ్చిన జంతువులపై ఫీజు :**

సెక్షను 104(2) ప్రకారము మరియు జి.ఓ. 668, తేది 16.10.1995లో వివరించినట్లు పబ్లిక్ మార్కెట్లలో అమ్మకానికి తెచ్చిన జంతువులపై ఈక్రింది విధంగా ఫీజులు వసూలు చేయవచ్చును.

- గుఱ్ఱము, ఎద్దు, దున్నపోతు, ఆవు మరియు గేదె రూ॥ 5
- గొర్రె, మేక, పంది మరియు ఇతర పెంపుడు జంతువులు రూ॥ 2

ఈ జంతువులకు నీడ, నీరు లాంటి సౌకర్యాలు గ్రామపంచాయితీ తన ఖర్చుతో ఏర్పాటు చేయాలి. డబ్బు చెల్లింపుపై జంతువులకు మేత కూడా ఏర్పాటు చేయాలి. పశువైద్య సౌకర్యం కల్పించాలి.

**ధృవపత్రాలపై రుసుములు :**

గ్రామపంచాయితీ నుండి గ్రామస్తులు వివిధ రకాలైన సేవలను పొందుతారు. ఆస్తి విలువ, నివాసము, వివాహము, జనన మరణాలు



SthanikaBW11_26_August15.indd 22 15/08/15 4:03 AM

మొదలైన ధృవీకరణ పత్రాలు పొందుతారు. ఈ ధృవపత్రాల జారీ నిమిత్తం గ్రామ పంచాయితీ తీర్మానం ద్వారా నిర్ణయించిన ఫీజును వసూలు చేయవచ్చును.

**ఇతరములు :**

గ్రామ పంచాయితీ పరిధిలో ఎవరూ యజమానులుగా క్లెయిమ్ చెయ్యని ఆస్తులు గ్రామపంచాయితీకి చెందుతాయి. (సెక్షన్లు 54 మరియు 55). పంచాయితీ భూముల రిజిష్టరు నందు ఇట్టి భూముల పూర్తి వివరాలు అనగా 1) భూమి స్వభావము 2) సర్వేనెంబరు 3) విస్తీర్ణము 4) హద్దులు వగైరా నమోదు చేయాలి.

**సి. ఆదాయాన్నిచ్చే ఆస్తులు:**

**1. వేలముల ద్వారా ఆదాయం:**

మార్కెట్లు, పశువుల సంతలు, పార్కింగ్ స్థలాలు, కబేళాలు, చెరువుల వేలం ద్వారా గ్రామ పంచాయితీకి ఆదాయం వస్తుంది.

**2. లీజు ఆస్తుల నుండి ఆదాయం :**

గ్రామపంచాయితీ పరిధిలోని స్థలాలను ప్రయివేటు వ్యక్తులకు వ్యాపార నిమిత్తము లీజుకు ఇవ్వటం ద్వారా ఆదాయము పొందవచ్చును. ముఖ్యంగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి వాటి వినియోగానికి ఫీజు వసూలు చేయవచ్చును. లేదా అట్టి ఫీజును వసూలు చేసే పనిని ఏ వ్యక్తికి అయినా లీజుకు ఇవ్వవచ్చును. (జి.ఓ.నెం. 67, తేది : 7.2.96)

**3. పండుగలు, ఉత్సవాల నుండి ఆదాయం :**

సెక్షన్ 114 మరియు జి.ఓ. 127, తేది : 14.3.1996లో సూచించినట్లు ఉత్సవాలు మరియు పండుగలపై వచ్చే ఆదాయం

- గ్రామపంచాయితీ నిర్వహిస్తే మొత్తం గ్రామపంచాయితీకే చెందుతుంది.
- మండల ప్రజాపరిషత్ నిర్వహిస్తే 65% గ్రామ పంచాయత సగభాగం వస్తుంది.
- జిల్లా ప్రజా పరిషత్ నిర్వహిస్తే 37.5 శాతం వస్తుంది.

**వేలములు:**

రేవుల వేలము: (జి.ఓ.యం.ఎస్.నెం. 87, తేదీ:13.03.2000)

- చట్టములోని సెక్షను 57 ప్రకారము గ్రామపంచాయితీ పరిధిలోని గ్రామపంచాతీ నిర్వహణ లో యున్న రోడ్డును ఆనుకొని పూర్తిగా గ్రామపంచాయతీ పరిధిలో యున్న కాలువల రేవులు, గ్రామపంచాయతీకి చెందుతాయి.
- రెండు లేక అంతకన్న ఎక్కువ గ్రామపంచాయతీల పరిధిలో ఓడరేవులు ఉండి ఒకే మండలములో యున్న యెడల సంయుక్త సంఘాలు నిర్వహిస్తాయి.
- మండల పరిషత్ నిర్వహణలో యున్న రోడ్డును ఆనుకొని ఉన్న రేవుల ను మండల పరిషత్ నిర్వహిస్తుంది.
- రెండు లేక అంతకన్న ఎక్కువ మండల పరిధిలో ఓడ రేవులు యున్న యెడల మండల పరిషత్ సంయుక్త సంఘాలు నిర్వహిస్తాయి.

**బందెల దొడ్డి :**

- గ్రామపంచాయతీ కి బందెల దొడ్డి నిర్వహణ ద్వార ఆదాయము వస్తుంది.
- చట్టములోని 52 సెక్షను ద్వార బందెల దొడ్డి నిర్వహణకు అధికారము కల్పించబడినది.
- ప్రతి బందెల దొడ్డికి ఒక నిర్వాహకుడిని నియమించుటకు గ్రామపంచాయతీకి అధికారము కలదు.
- బందెల దొడ్డి ద్వార వచ్చిన ఆదాయము మరియు 1871 పశువుల నియంత్రణ చట్టము ప్రకారము 7 రోజుల వరకు విడిపించని పశువులను వేలము వేయుట ద్వారా సమకూరిన ఆదాయము కూడా గ్రామపంచాయతీ కి చెందుతుంది.

**కబేళాల (జంతు వధశాల) వేలము :**

చట్టములోని సెక్షను 117 ప్రకారము గ్రామపంచాయతీ జంతు వధశాలను నిర్వహించ వచ్చును. లేదా నిర్వహణ బాధ్యతను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించవచ్చు. అయితే ప్రజారోగ్యం దృష్ట్యా జంతు వధశాల నిర్వహణపై కొన్ని నిబంధనలు విధించవచ్చు. ఇతరులకు ఎటువంటి ఇబ్బంది కలుగని రీతిలో, ఏ రోజులలో ఏ సమయంలో తెరచి ఉంచాలి, గాలి, వెలుతురు వచ్చేలా పరిశుభ్రమైన పరిసరాలు ఉండేలా, తగిన నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవచ్చు. విచక్షణారహితంగా సాగే జంతు వధను నియంత్రించే అధికారం పంచాయతీకి కలదు. జి.ఓ.యం.ఎస్. నెం.65, తేదీ:05.02.1996ననుసరించి

- జంతు కళేబరాల కొరకు గుర్తించిన స్థలాలలో షెడ్ల ఏర్పాటు, చుట్టూ ప్రహరీగోడ ఏర్పాట్లు చేయవచ్చు.
- స్థలాల ఎంపిక విషయంలో ఎత్తైన స్థలాన్ని గుర్తించాలి.
- జంతువుల రక్తము, ఇతర పనికిరాని అవయవాలు వంటి వాటిని వినియోగించుకునే హక్కు లేదా విక్రయించుకునే హక్కు గ్రామపంచాయతీకి కలదు.
- గ్రామపంచాయతీ పశువధ శాలలకు అద్దె లేదా రుసుమును నిర్ణయిస్తుంది.

**మార్కెట్టు వేలములు:**

ప్రభుత్వ మార్కెట్టులను గ్రామపంచాయతీ నిర్వహించి నియంత్రిస్తుంది. ప్రైవేటు మార్కెట్లకు లైసెన్సును మంజూరీ చేసే అధికారం గ్రామపంచాయతీకి కలదు. గ్రామపంచాయతీ మార్కెట్లను కౌలుకు ఇవ్వవచ్చు. ఇట్టి విషయాలలో కౌలు షరతులను, పాట దారు మార్కెట్లలో వసూలు చేసుకోవల్సిన రేట్ల పట్టికను పంచాయతీ ఆమోదించి నోటిపై చేయాలి.



SthanikaBW11_26_August15.indd 23 15/08/15 4:03 AM

1. గ్రామపంచాయతీకి సంబంధించిన మార్కెట్ల వేలం ద్వారా సమకూరిన సొమ్ము గ్రామపంచాయతీకి చెందుతుంది.

2. మండల ప్రజాపరిషత్‌కు సంబంధించిన మార్కెట్ల వేలం ద్వారా వచ్చిన సొమ్ము 35% మండల ప్రజాపరిషత్‌కు, 65% గ్రామపంచాయతీకి చెందుతుంది.

3. జిల్లా ప్రజాపరిషత్‌కు సంబంధించిన మార్కెట్ల వేలం ద్వారా వచ్చిన సొమ్ము 25% జిల్లా ప్రజాపరిషత్‌కు, 37.5% మండల ప్రజాపరిషత్‌కు, 37.5% గ్రామపంచాయతీకి చెందుతుంది.

**చేపల చెఱువుల వేలము:**

- గ్రామపంచాయతీ పరిధిలో సాగునీటి కుంటలు, చెఱువుల క్రింద సాగు చేయు విస్తీర్ణము తెలంగాణ ప్రాంతములో 100 ఎకరాలలోపు, ఆంధ్ర ప్రాంతములోనైతే 200 ఎకరాల మించని గల చెఱువులలో కుంటలలో చేపలను పెంచుకొనుటకు మరియు పెరిగిన తరువాత అమ్ముకొను హక్కులను వేలము ద్వారా అప్పగించ వచ్చును.
- చిన్నతరహా సాగునీటి శాఖ ఆధీనములో యున్న చెఱువులు, ప్రాజెక్టులలో చేపల వేలము ద్వారా వచ్చిన మొత్తము 30 శాతము మత్స్యశాఖ వారు పంచాయతీ ఖాతాకు జమచేస్తారు.
- చేపల చెఱువులను వేలము వేయుటకు మద్దతు ధర నిర్ణయించుటకు డివిజనల్ పంచాయతీ అధికారి గారి అధ్యక్షతన సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత సర్పంచు గారు సభ్యులుగా మత్స్య శాఖాభివృద్ధి అధికారి గారు మెంబరు కన్వీనరుగా గల కమిటీ చెఱువుల లో నీటి లభ్యత, చేప పిల్లలు వేసిన వాటి సంఖ్య, అవి పెరిగిన తరువాత వాటిని అమ్మే సమయానికి ఎంత ధనము వస్తుందనే వాటిని పరిగణలోకి తీసుకొని వేయు అంచనా బట్టి మద్దతు ధర నిర్ణయించవలెను.

**కేటాయించబడు వనరులు**

**వృత్తిపన్ను: యాక్ట్ 1987 రూల్ (35)**

ఎ) గ్రామపంచాయితీ పరిధిలోని చాకలి, మంగలి మొదలైనవారి వృత్తి పన్నులను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించటం వల్ల గ్రామపంచాయితీలకు ఆ చర్యవల్ల కలిగే ఆర్థిక నష్టాన్ని భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటు విడుదల చేస్తుంది.

బి) రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న వృత్తి పన్నులో గ్రామీణ ప్రాంతాల్లోని వసూళ్లలో దాదాపు 90 శాతాన్ని గ్రామ పంచాయితీలకు వారి జనాభా ప్రాతిపదికన కేటాయిస్తారు.

**వినోదపు పన్ను :(1604-బి)**

గ్రామపంచాయితీ పరిధిలో సినిమాహాలు లేదా ఏదేని శాశ్వత వినోద ప్రదర్శనశాల ఉండినట్లయితే, ఆ ప్రదర్శన యజమానుల నుండి వసూలు చేసే వినోదపు పన్నును వాణిజ్య శాఖ సంబంధిత గ్రామపంచాయితీలకు, మండల పరిషత్‌లకు 60:40 నిష్పత్తిలో జమచేస్తుంది.

**స్టాంపుడ్యూటీ పై సర్‌ఛార్జీ:**

గ్రామపంచాయతీ పరిధిలో ఆస్తుల బదిలీల పై రిజిస్ట్రేషను శాఖ వారు, ఆస్తుల మార్కెటు విలువపై 4% కంటే ఎక్కువ గాకుండ వసూలు చేయు స్టాంపు డ్యూటీ విధించిన పై 1.5% సర్‌చార్జ్ ను పంచాయతీలకు ప్రతి మూడు మాసములకు ఒకసారి జమ చేస్తారు. (జి.ఓ.యం.ఎస్ నెం.226, పి.ఆర్ ఆర్.డి (పి.టి.ఎస్-1), తేదీ: 06.04.2013)

ఈ మొత్తం గ్రామ పంచాయితీ, మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్తులను 3:1:1 నిష్పత్తిలో సంబంధిత సబ్ రిజిస్ట్రార్ వారు ప్రతి మూడు నెలలకొకసారి బదిలీ చేస్తారు.

**సీనరేజ్ రుసుం :**

మైనర్ మినరల్ కన్‌సెషన్ రూల్స్, 1966 ననుసరించి లఘు ఖనిజములపై సీనరేజ్ రుసుం మరియు సెస్సు వసూలు చేస్తారు. జి.ఓ.నెం. 255 ప.రా. తేదీ.2.8.2001 ప్రకారం, ఈ వసూలు చేసిన మొత్తాన్ని గ్రామపంచాయితీ, మండల ప్రజాపరిషత్తు మరియు జిల్లా ప్రజాపరిషత్తు మధ్య 25:50:25 నిష్పత్తిలో కేటాయిస్తారు.

ఇసుక వేలం ద్వారా వచ్చు సీనరేజిని కూడా పై నిష్పత్తిలో జిల్లా ప్రజాపరిషత్ కేటాయిస్తుంది. ఇసుక వేలం వేయతగ్గ ప్రదేశములను ప్రభుత్వ నూతన విధానం పై మైన్సు జియాలజీ శాఖ వేలాలు నిర్వహిస్తుంది. ఏ గ్రామపంచాయితీ పరిధి నుంచి ఇసుక వేలం ద్వారా సీనరేజి రుసుం వసూలు చేయబడుతుందో ఆ గ్రామపంచాయితీ / మండల పరిషత్‌కు మాత్రమే వాటా కేటాయించబడుతుంది.

**నీటి తీరువా పన్ను :**

రెవెన్యూ శాఖ వారు వసూలు చేయుచున్న నీటి తీరువా పన్ను ఎకరా ఒక్కంటికి రూ.200 లలో రూ.10 రూపాయలు గ్రామపంచాయతీ నిధికి జమచేయవలసినదిగా ప్రభుత్వము జి.వో.యం.యస్.నెం. 115 (రెవెన్యూ. భూరికార్డుల.3) శాఖ తేది.13.02.2001 ద్వారా ఆదేశాలు జారీ చేసింది.

**షెడ్యూల్డు ప్రాంతాలలో నీటి తీరువా పన్ను :**

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ షెడ్యూల్డు ప్రాంతాల విస్తరణ చట్టము నియమాల ప్రకారము షెడ్యూల్డు ప్రాంతాలలోని చిన్న నీటి వనరులను పూర్తిగా పంచాయతీ రాజ్ సంస్థలైన గ్రామపంచాయతీలు, మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్‌లకు చెందుతాయి. కాబట్టి ఆ ప్రాంతమలలో నీటి తీరువా పన్ను ఎంత వసూలు చేయాలనేది నిర్ణయించు, వసూలు చేయు మరియు ఆ పన్ను ద్వారా వచ్చిన ఆదాయమును వినియోగించు అధికారము గ్రామసభకు కలదు మరియు నీటి వినియోగదారుల సంఘాలకు నీటి తీరువా పన్ను ఎంత ఇవ్వాలనేది నీటి వినియోగ సంఘాలు మరియు గ్రామసభ మధ్య పరస్పర అవగాహన కుదుర్చుకోవచ్చును.

**మెజిస్ట్రీరియల్ ఫైన్స్ (న్యాయమూర్తులు విధించిన అపరాధ రుసుములో వాటా) :**

పంచాయతీరాజ్ చట్టము 1994 లోని సెక్షను 74 లోని ఉప నియమము 2 (19) ప్రకారము గ్రామపంచాయతీ పరిధిలో జరుగు అపరాధములకు న్యాయమూర్తి గారు విధించు అపరాధ రుసుములో 10% సమానమైన మొత్తము గ్రామపంచాయతీ నిధులకు జమచేయబడతాయి.

గ్రాంటులు - 1. సాధారణ గ్రాంటులు 2. ప్రత్యేక గ్రాంటు

సాధారణ గ్రాంటు - ఎ. రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటులు :

**1. రూ॥ 4/- తలసరి గ్రాంటు :** రాష్ట్ర ప్రభుత్వం సాలీనా వసూలు చేసే వివిధ ఆదాయం పద్దుల నుండి గ్రామ పంచాయితీకి ఆయా గ్రామ జనాభానుబట్టి ఒక్కొక్కరికి రూ. 4/-ల చొప్పున కేటాయిస్తుంది.

**2. సిబ్బంది వేతన గ్రాంట్లు :**

గ్రామ పంచాయితీలో పనిచేసే పూర్తికాలపు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలను ప్రతి 3 నెలలకోసారి విడుదల చేస్తుంది. పంచాయితీ సర్పంచుల గౌరవ వేతనం కూడా ప్రభుత్వం సగం విడుదల చేస్తుంది.

**3. ఉత్తమ గ్రామ పంచాయితీలకు అవార్డులు:**

గ్రామ పంచాయితీల మధ్య పోటీ తత్వాన్ని పెంచి, వాటి పని తీరును మెరుగు పరిచేందుకు, అభివృద్ధిని వేగిర పరిచేందుకు ఉత్తమ గ్రామ పంచాయితీలకు అవార్డులను యిచ్చే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టింది.

ఈ అవార్డుకు ఎంపిక చేయటానికి గ్రామ పంచాయితీ నిర్వర్తించవలసిన వివిధ రకాల కార్యక్రమాల అమలులో వాటి పనితీరును పరిగణలోనికి తీసుకుంటారు.

1. పన్నుల వసూళ్ళు, (నూరు శాతం)
2. త్రాగునీటి సరఫరా
3. పారిశుద్ధ్య నిర్వహణ
4. ప్రజారోగ్య కార్యక్రమాలు, అంటువ్యాధుల నివారణ
5. వీధి దీపాల ఏర్పాటు, రోడ్లు, డ్రైన్ల నిర్మాణం
6. పాఠశాలలో హాజరు శాతం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన.
7. శిశు, మహిళా సంక్షేమం, అక్షరాస్యత
8. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు
9. స్వయం సహాయక సంఘాలు, నీటి వినియోగదారుల సంఘాల పనితీరు.

**10. పచ్చదనం / పరిశుభ్రత.**

మొదలైన అంశాల్ని పరిగణలోనికి తీసుకొని మార్కుల శాతాన్ని మదింపు చేసి ఉత్తమ గ్రామ పంచాయితీని ఎంపిక చేస్తారు.

ఉత్తమ గ్రామ పంచాయితీ ఎంపిక చేయటం కోసం:

మండల స్థాయిలో - మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి

జిల్లా స్థాయిలో - జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి

రాష్ట్ర స్థాయిలో - పంచాయితీరాజ్ కమీషనర్

మొదలగు వారి అధ్యక్షతన ఒక కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీలు ప్రతి సంవత్సరం ఆయా స్థాయిలలో అనగా మండల జిల్లా రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామపంచాయితీలను సూచికల ఆధారంగా గ్రేడింగులు ఇచ్చి ప్రతి సంవత్సరం మార్చి నెలాకరులోగా జిల్లా ప్రజాపరిషత్తుకు ఫండు విడుదలకోసం సిఫారసు చేస్తారు. అట్టి బహుమతిని జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథి చేతగాని, జిల్లా కలెక్టర్ గారిచేత గాని సర్పంచ్ గారికి అందజేయబడుతుంది. ఆ బహుమతులు క్రిందివిధంగా ఉంటాయి.

**నగదు ప్రోత్సాహక బహుమతులు**

రాష్ట్ర స్థాయి ఉత్తమ పంచాయితీకి -రూ. 10,000/-

జిల్లా స్థాయి ఉత్తమ పంచాయితీకి - రూ. 5,000/-

మండల స్థాయి ఉత్తమ పంచాయితీకి - రూ. 2,000/-

(జి.ఓ. 155, తేది : 31-3-1999)

**5. రాష్ట్ర ఆర్థిక సంఘం గ్రాంట్లు :**

రాష్ట్ర ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో ఏర్పరచిన రాష్ట్ర ఆర్థిక సంఘం సూచించిన విధంగా వారి జనాభాను బట్టి పంచాయితీరాజ్ సంస్థలకు నిధులు విడుదల చేస్తుంది.

**బి. కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు**

**1) కేంద్ర ఆర్థిక సంఘం గ్రాంట్లు :**

కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసే కేంద్ర ఆర్థిక సంఘం గ్రామపంచాయితీల జనాభాను బట్టి వారికి ప్రతి ఏటా నిధులను కేటాయిస్తుంది. ప్రస్తుతం పదకొండవ ఆర్థిక సంఘం నిధులతో పంచాయితీలు అభివృద్ధి కార్యక్రమాలు జరుపుతున్నాయి. ఈ పథకాల నిధుల్ని ఆయా మార్గదర్శక సూత్రాల ప్రకారం ఖర్చు చేయాలి.

**2. ప్రత్యేక గ్రాంటులు**

1. రాష్ట్ర మరియు కేంద్ర ఆర్థిక సంస్థల గ్రాంటు (ఎస్.ఎఫ్.సి టి.ఎఫ్.సి)
2. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషను గ్రాంటు (బీనేవీ)
3. సర్పంచుల గౌరవ వేతనము (జిల్లా/ డివిజనల్ పంచాయతి అధికారుల ద్వారా పంచాయతి ఖాతాకు జమచేయబడుచున్నది)

***- డా॥ ఆంజనేయులు**, టిసిపార్డ్*

# గ్రామ పంచాయితీలకు14వ ఆర్థిక సంఘం నిధులు

అడ్డంగా గాని నిలువుగా గాని అసమానతలు సామాన్య విషయాలుగా అన్ని సమాఖ్య దేశాలలోను కనబడుతాయి. ఈ విషయములో భారతదేశానికి ఏ మాత్రము మినహాయింపు లేదు. రాజ్యాంగపరముగా సంక్రమించిన పన్నులు సాధ్యమైనంత వరకు దేశము అంతటికి అంతర్గత ఆటంకము లేని ఒకే రకమైన ఆర్థిక విధానము అమలుపరచడం దాచుకొలేని సత్యం. రాష్ట్రాలు కేంద్రానికన్న ప్రజలకు దగ్గరగా ఉంటాయి మరియు స్థానిక అవసరాలు తీర్చే బాధ్యత వాటికి అప్పగించబడి ఉన్నందున, రాష్ట్రాని కి సంక్రమించిన ఆదాయమునకు ఖర్చులకు పొంతన లేకుండా ఉన్న ఫలితంగా కొండకు పల్లానికి ఉన్నంత అసమానతలు పెరిగాయి. వనరుల వితరణలో తారతమ్యం, వనరులను పెంచుకోలేని సామర్థ్యము చరిత్రపరంగా ప్రసిద్ధమైన అంశాలు, సమాంతర అసమానతలు పెరగడానికి దోహదపడ్డాయి. మిగతా సమాఖ్య దేశాలకన్న అభివృద్ధిలో స్థాయిలో భిన్నంగా ఉన్న మన దేశములోని రాష్ట్రాలు చాలా తెలివైనవి. ఎన్నో అసమానతలు ఉన్నా రాష్ట్రాలు తమ సమస్యలను పరిష్కరించుటకు కేంద్రము తనకు పన్నుల ద్వారా వచ్చు తన ఆదాయములో నుండి కొంత మేర పంపిణీ చేయుటకు భారత రాజ్యాంగం వీలు కల్పించింది. కేంద్రము నుండి రాష్ట్రాలకు నిధుల బదలాయింపుకు అదనముగా చెప్పుకోదగ్గ అంశము సంస్థగత ఏర్పాట్లు కూడా దానికి తగిన విధముగా చేయబడి ఉన్నాయి. అదే రాజ్యాంగములోని 280 అధికరణము ప్రకారము ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నియమిచబడు కేంద్ర ఆర్థిక సంఘము. దాని యొక్క ప్రధాన కర్తవ్యము పన్నుల ద్వార వచ్చు నికర ఆదాయము కేంద్ర రాష్ట్రాల మధ్య పంపిణీ శాతమును నిర్ణయించడం. ముఖ్యముగా 73 రాజ్యాంగ సవరణ ద్వారా చేయబడిన నియమము ఏమిటంటే పంచాయతీల ఆదాయమునకు అదనపు వనరుల గా చేయుటకు గాను స్థానిక ప్రభుత్వాలకు రాష్ట్ర సంచిత నిధి నుండి పంపిణీ చేయు శాతమును సిఫారసు చేయుటకు రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటుకు వీలు కల్పించింది.

మొదటగా రాజ్యాంగము కేవలం రెండు కేంద్ర పన్నులను మాత్రమే పంచడానికి వీలు కల్పించింది. రాజ్యాంగములోని 270 అధికరణము కేంద్రము విధించి వసూలు చేయు ఆదాయము పన్నును పంచడానికి వీలుకల్పిస్తే, పార్లమెంటు శాసనము చేయుట ద్వారా 272 అధికరణం అనుసరించి కేంద్ర ఎక్సైజు డ్యూటీని పంచడానికి వీలుకల్పించింది. ఈ పద్ధతి 2000 సంవత్సరములో 80వ రాజ్యాంగ సవరణ జరుగు వరకు కొనసాగించింది. ఈ సవరణ పదవ కేంద్ర ఆర్థిక సంఘం సిఫారసు మేరకు జరిగినది. అలా మొదటగా 11వ కేంద్ర ఆర్థిక సంఘం ఒక అడుగు ముందుకు వేసి కేంద్రం అన్ని పన్నులలో రాష్ట్రాల వాటా 37:5 శాతంగా సిఫారసు చేసింది. పదిరెండవ ఆర్థిక సంఘం దానిని 38 శాతమునకు పెంచుతు సిఫారసు చేసింది అదే అదనుగా రాష్ట్రాలు తమకు 50 శాతం కావాలని డిమాండు చేయడం మొదలు పెట్టాయి. అలా 1950లో 10 శాతముగా ఉన్న రాష్ట్రాల వాటా పన్నెండవ ఆర్థిక సంఘం చేత 2005-10 కాలానికి 30.5 శాతాని తీసుకురాబడినది. ఈ విధంగా మొదటి ఏడు ఆర్థిక సంఘాలు నిధుల పంపిణీకి 80 నుండి 90 శాతం జనాభా ప్రాతిపదికన మిగతా 10 నుంది 20 శాతం రాష్ట్రాల ఆర్థిక స్థితి బట్టి నిధుల పంపిణీకి సిఫారసు చేసాయి. ఈ దశలో తొలిసారిగా పంపిణీలో సమన్యాయం అనే నినాదము ప్రాధాన్యతను సంతరించుకుంది. దానివలన ఎనిమిదవ ఆర్థిక సంఘం రాష్ట్రాల ఆదాయమును అనుసరించి 22.5 శాతం మరియు రాష్ట్రాల విస్తీర్ణం మరియు జనాభా ప్రకారము 45 శాతంగా నిర్ణయించింది. అలాగే పన్నెండవ ఆర్థిక సంఘం జనాభా ప్రాతిపదికకు 25 శాతం పెంచి రాష్ట్రాల విస్తీర్ణం మరియు తలసరి ఆదాయము ప్రాతిపదికకు 50 శాతంకు తగ్గించింది. అందులో పదవ ఆర్థిక సంఘం తొలిసారిగా కేంద్రం నుండి రాష్ట్రాలకు వచ్చు వాటాలో 17.5 శాతం స్థానిక ప్రభుత్వాలైన పంచాయతీ రాజ్ సంస్థలకు కేటాయించాలని సిఫారసు చేసింది.

అలా ఇప్పటి వరకు 13 కేంద్ర ఆర్థిక సంఘాల ద్వారా రాష్ట్రాలకు వాటి ద్వార స్థానిక ప్రభుత్వాలైన పంచాయతీ రాజ్ సంస్థలకు ఇతోధికముగా నిధుల పంపిణీ చేయడం జరిగింది. అయినను పల్లె సీమలు అనుకున్న ప్రగతికి చేరుకోలేదు.

**ఈ దశలో రాజ్యాంగంలోని 280 అధికరణం ప్రకారం డా॥వి.వి.రెడ్డి గారు చైర్మన్‌గా 14వ ఆర్థిక సంఘం రాష్ట్రపతిగారిచే నియమించబడినది. ఆ సంఘానికి ఈ క్రింది విషయాల పై అనుసరించ వలసిన విధానాలను సూచించవలసినదిగా నిర్దేశించబడినది.**

1. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పన్నుల ద్వారా వచ్చిన నికర ఆదాయం పంపిణీచేయు విధానము.

2. అధికరణం 275 ప్రకారము అవసరమున్న రాష్ట్రాలకు కేంద్ర సంచిత నిధినుండి గ్రాంటుగా ఇచ్చుటకు అనుసరించవలసిన నియమాలు సూచించుటకు.

3. స్థానిక సంస్థల ఆర్థిక వనరులకు అదనముగా చేర్చుటకు, రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్ర సంచిత నిదిని పెంచుటకు తీసుకోవల సిన చర్యలను సూచించుటకు.

పై విషయాలపై సూచనలు చేయుటకు కేంద్ర ఆర్థిక సంఘం చాలా కసరత్తు చేసి ప్రతి రాష్ట్రం ను సందర్శించి వారినుండి సమాచారము సేకరించి, సూచలను అంద జేసినది.

## 14వ ఆర్థిక సంఘం సిఫారసులు - స్థానిక ప్రభుత్వాలు

14 వ ఆర్థిక సంఘం కేంద్ర ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో చాలా సూచనలు ఉన్నాయి అందులో స్థానిక ప్రభుత్వాలైన గ్రామపంచాయతీలకు సంబందించిన వాటిన మనం మనము తెలుసుకుందాము.

**1.** గ్రామపంచాయతీలు సంబంధిత చట్టాలకు లోబడి వారికి కేటాయించిన విధులైన ప్రాథమిక సేవలపై మాత్రమే ఈ నిదులను ఖర్చు చేయాలి.

**గ్రామపంచాయతీలు చేయవలసిన ప్రాథమిక సేవలు ఏమిటి? తెలంగాణా పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారము**

### ఎ. తప్పని సరిగా చేయవలసిన విధులు:

- ❖ త్రాగు నీటి సరఫరా
- ❖ పారిశుధ్యము మరియు ప్రజారోగ్యం
- ❖ వీధి దీపాల ఏర్పాటు మరియు నిర్వహణ
- ❖ అంతర్గ వీధులు మరియు మురికి కాలువల నిర్వహణ
- ❖ అంటు వ్యాధులను అరికట్టుట
- ❖ సామాజిక ఆస్తుల అభివృద్ధి మరియు నిర్వహణ
- ❖ శ్మశాన వాటికలు దహణ వాటికలు ఏర్పాటు చేయుట మరియు నిర్వహణ

### బి. ఐచ్చికము గా చేయవలసిన విధులు

- ❖ పఠన మందిరాలు
- ❖ సామాజికి అడవుల పెంపకం
- ❖ ప్రాథమిక విధ్య
- ❖ శిశు సంక్షేమం
- ❖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ
- ❖ పార్కులు ఆట స్థలాలు
- ❖ గోదాములు దాన్యాగారాల నిర్వహణ
- ❖ సహకారము మరియు విపత్తుల నిర్వహణ



SthanikaBW11_26_August15.indd 26 15/08/15 4:04 AM

**2.** స్థానిక సంస్థల ద్వారా తయారు చేయబడిన ఖాతాల యొక్క పుస్తకాలు, సొంత పన్నులు మరియు పన్నులు కానివి, రాష్ట్రం నుండి కేటాయించిన పన్నులు మరియు సంక్రమణ నిధుల యొక్క ఖాతా స్పష్టంగా తెలిసేట్టుగా నిర్వహించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల మంజూరుతో కేటాయించిన నిధులను దేనికోసం కేటాయించారో దానికొరకే ఖర్చు చేయాలి. అదనంగా, కంప్ట్రోలర్ ఆడిట్ జనరల్ ద్వారా సాంకేతిక మార్గదర్శకత్వం మరియు మద్దతు ఏర్పాట్లు కొనసాగించాలని, స్థానిక సంస్థల జమాఖర్చుల లెక్కలను త్వరగా పూర్తి చేయుటలో మరియు వాటిని సరైన సమయంలో ఆడిట్ చేయడంలో సులభతరం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోవాలి.

**3.** ప్రతి రాష్ట్ర జనాభా 2011 డేటా ను ఉపయోగించి ఆ రాష్ట్ర పట్టణ మరియు గ్రామీణ జనాభా ఆధారంగా 90 శాతం మరియు ప్రాంతం యొక్క విస్తీర్ణం ఆధారంగా 10 శాతం నిధుల పంపిణీ చేయాలి. నిధులను 2011 జనాభా డేటాను ఉపయోగించి చట్ట ప్రకారం ఏర్పాటు చేయబడిన మున్సిపాలిటీలకు మరియు గ్రామ పంచాయతీలకు ఒక గ్రాంటును రెండుగా విభజించి పంపిణీ చేయాలి.

**4.** 2015-20 కాలం కోసం లెక్క కట్టిన మొత్తం మంజూరు పరిమాణం రూ. 2,87,436 కోట్లు. అందులోనుండి పంచాయతీలకు రూ. 2,00,292.20 కోట్లు మున్సిపాలిటీలకు రూ. 87,143.80 కోట్లు విడుదల చేయాలి. అది సగటున తలసరి ఏడాదికి 488 అవుతుంది అని అంచనా.

**5.** నిధులను రెండు భాగాలుగా విడుదలన చేయాలి. ఒకటి ప్రాథమిక గ్రాంటు రెండవది స్థానిక ప్రభుత్వాల పనితీరు పై గ్రాంటు. గ్రామ పంచాయతీలు విషయంలో, ప్రాథమిక గ్రాంటు 90 శాతం మంజూరు మరియు పనితీరుకు 10 శాతం మంజూరు ఉంటుంది. మున్సిపాలిటీల్లో మాత్రము ప్రాథమిక మరియు పనితీరు మంజూరు మధ్య విభజన ఒక 80:20 నిష్పత్తిలో ఉంటుంది.

**6.** ప్రాథమిక సేవలు అందజేయుటకు గ్రామ పంచాయతీలు నేరుగా బాధ్యత వహిస్తాయి కాబట్టి 14వ ఆర్థిక సంఘం నిధులు ఇతర స్థాయిల కొరకు ఎలాంటి భాగం లేకుండా, నేరుగా గ్రామపంచాయతీలకు మొత్తం నిధులు వెళ్ళాలి. ఇతర స్థాయిల పంచాయతీ రాజ్ సంస్థల యొక్క అవసరాల పై శ్రద్ధ వహించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆర్థిక సంఘం వారు సూచించారు. గ్రామ పంచాయతీలు కోసం కేటాయించే ప్రాథమిక నిదులను పంపిణీ కోసం ఆయా రాష్ట్రాల ఆర్థిక సంఘాలు సూచించిన సూత్రాన్ని ఉపయోగించి, వాటిని పంపిణీ చేయబడాలి. అదేవిధంగా, పట్టణ స్థానిక సంస్థలకు ప్రాథమిక గ్రాంటును స్థాయిల వారీగా వాటాలను విభజించి మరియు ఇచ్చిన సూత్రం ఉపయోగించి ప్రతి స్థాయి అనగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు (టైర్ 2 పట్టణ స్థానిక సంస్థలు) మరియు నగర పంచాయతీలు (టైర్ 3 స్థానిక సంస్థలు) అంతటా పంపిణీ సంబంధిత రాష్ట్ర ఆర్థిక సంఘాలు సూచించిన మాదిరిగా నిదుల పంపిణీ జరగాలి. ఇటీవలి రాష్ట్ర ఆర్థిక సంఘం చేసిన సిఫార్సుల ను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన వాటి నియమాలను ఈ నిధుల పంపిణీ కి ఉపయోగించాలి.

**7.** రాష్ట్ర ఆర్థిక సంఘం మాత్రం అందుబాటులో లేని సందర్భంలో, అప్పుడు పై పేర్కొన్న ప్రతి గ్రామ పంచాయతీ వాటా 10 శాతం ప్రాంతం విస్తీర్ణం ఆధాంగా 90 శాతం 2011 జనాభా ప్రకారంగా సంస్థలకు రాష్ట్రం అంతటా పంపిణీ చేయాలి. పట్టణ స్థానిక సంస్థలు విషయంలో మూడు స్థాయిలలో గల సంస్థలకు 10 శాతం విస్తీర్ణం ఆధారముగా మరియు 90 శాతం 2011 జనాభా ఆధారంగా నిర్ణయించబడినది.

**8.** క్రింది సమస్యలను అధిగమించడానికి పనితీరు ఆధారంగా నిధులను అందించాలి. (1) ఆడిట్ ఖాతాల ద్వారా స్థానిక సంస్థల రసీదులు మరియు వ్యయం ప్రజలకు అందుబాటులో ఉండుటకు నమ్మకమైన అంతర్జాలములో వివరాల నమోదు : మరియు (2) సొంత ఆదాయం మెరుగుదల. వీటికి అదనంగా, పట్టణ స్థానిక సంస్థలు ప్రాథమిక సేవల కోసం సేవా స్థాయి పరిమాణాల ప్రచురించాల్సి ఉంటుంది. ఈ పనితీరు నిధులు 14వ ఆర్థిక సంఘం కాలవ్యవధిలో రెండవ సంవత్సరం నుండి పంపించబడతాయి ఉంటుంది. ఈ 2016-17 నుండి రాష్ట్ర స్థాయిలో పథకం అమలు పర్యవేక్షణ కోసం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

**9.** పనితీరు నిధుల కోసం అర్హత పొందేందుకు, గ్రామ పంచాయతీలు ఒక సంవత్సరం సంబంధించిన వార్షిక ఖాతాలను ఆడిట్ కు సమర్పించవలసి ఉంటుంది. గ్రామ పంచాయతీ పనితీరు గ్రాంటు కోరుకునే సంవత్సరం లో దాని కంటే ముందు రెండు సంవత్సరాల ఖాతాల ఆడిట్ చేయించాల్సి ఉంటుంది. అంతకుముందు ఏడాదితో పైగా స్థానిక సంస్థల యొక్క సొంత ఆదాయం పెరుగుదల చూపించవలసి ఉంటుంది. 2016-17 లో పనతీరు నిధుల కొరకు ధరఖాస్తు చేయాలంటె 2014-15 సంవత్సరానికి ఖాతాల ఆడిట్ చేయించాల్సి ఉంటుంది. 2017-18 లో పనితీరు నిధులకు 2015-16 సంవత్సరం ఖాతాల ఆడిట్ అవసరం అవుతుంది 10. పైన ఇచ్చిన రెండు పరిస్థితులు దృష్టిలో ఉంచడం, రెవెన్యూ అభివృద్ధి ఆధారంగా గ్రామ పంచాయతీలు వాటి పనితీరు ఆధారంగా గ్రాంటు పంపిణీకి కోసం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం వివరణాత్మక విధానం రూపొందించినట్లయితే చాలా మంచిది . ప్రోత్సాహకం నిధుల మొత్తం తో సహా కార్యాచరణ ప్రమాణాలు, పనితీరు తీరు నిధులకు విడులదలకు గ్రామ పంచాయతీలకు కొంత అర్హత నిర్ణయించుట రాష్ట్ర ప్రభుతవ్య నిర్ణయానికే వదిలి వేయబడినది, ఈ విధానంలో విడుదలన కాని నిధుల మొత్తంను అర్హత గల స్థానిక ప్రభుత్వాలకు ఒక సమ న్యాయబద్ధ ఆధారంగా పంపిణీ చేయాలి. పనితీరు నిధులను చెల్లించుటకు అర్హత గల స్థానిక సంస్థల జాబితా తయారీ చెయ్యడానికి, తగిన మార్గదర్శకాలను మార్చి 2016 నాటికి రాష్ట్ర ప్రభుత్వాలు పథకం పేరుతో నియమాలు తయారు చేసి స్థానిక ప్రభుత్వాలకు తెలియజేయబడాలి. కేంద్ర ప్రభుత్వం మంత్రిత్వ శాఖలు కూడా పనితీరు నిధుల విడత విడుదల సులభతరం చేయడానికి తగిన సహాయము చేయాల్సి ఉంటుంది.

**11.** పట్టణ స్థానిక సంస్థలకు పని తీరు గ్రాంటు విడుదల చేయుటకు నిర్దష్ట అర్హత ప్రమాణాలు ఆధారంగా ఒక వివరణాత్మక విధానం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం రూపొందించవచ్చు. పనితీరు నిధుల ను కోరుకునే సంవత్సరం లో అర్హత పొందేందుకు, దానికంటే ముందు రెండు సంవత్సరాల వార్షిక ఖాతాలను ఆటిట్ చేయించిన నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. పైగా సొంత ఆదాయం పెరుగుదల చూపించవలసి ఉంటుంది. వీటికి అదనంగా, అది అవార్డు కాలానికి ప్రతి సంవత్సరం ప్రాథమిక పట్టణ సేవలకు సంబంధించిన సేవా స్థాయి ప్రమాణాలను ప్రచురించి అది ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయాలి. అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ యొక్క సేవా స్థాయి ప్రమాణాలను ఈ ప్రయోజనం కోసం ఉపయోగించవచ్చు. ఆదాయం మెరుగుదలకు మరియు ఏ ఇరత ఆధారంగా కాకుండా ఆడిట్ నివేదికల ఆధారంగా నిర్ణయించబడాలి. ఒక నిర్దిష్ట సంవత్సరంలో సొంత ఆదాయం పెరుగుదల లెక్కించునపుడు , సరుకుల మీద విధించే సుంకం మరియు ఎంట్రీ పన్ను ద్వారా వచ్చే ఆదాయం మినహాయించాలి. అర్హత గల పట్టణ స్థానిక సంస్థలకు పనితీరు గ్రాంటు చెల్లించిన తర్వాత పనితీరు గ్రాంటు కొంత మిగిలిన సందర్భంలో ఆ మొత్తంను పనితీరు గ్రాంటు పొందడానికి షరతులు నెరవేర్చిన అన్ని అర్హత పట్టణ స్థానిక సంస్థలు మధ్య ఒక సమన్యాయబద్ధ ఆధారంగా పట్టణ పని తీరు నిధుల పంపిణీ జరగాలి

**12.** ఈ మార్గదర్శకాలు అవార్డు కాలానికి అమలులో ఉంటాయి. ఆర్థిక సంఘం విస్తృత మార్గదర్శకాలను అనుసరించి ఏ విధమైన ఇతర నిబంధనలు విధించకుండా రాష్ట్రాలు తయారుచేసిన వివరణాత్మక విధానం కేంద్ర ప్రభుత్వం అంగీకరించాలి.



SthanikaColor27_42_August15.indd 27 15/08/15 3:32 AM

13. నిధుల విడుదలకు కేంద్ర ఆర్థిక సంఘం సూచించినవాటిని గాకుండా ఇతరత్రా ఎటువంటి నియమాలు నిబంధను లేదా ఆదేశాలు కేంద్రం గాని లేదా రాష్ట్ర ప్రభుత్వం గాని విధించ కూడదు.

14. ఆర్థిక సంఘం సూచించి నిధులను ప్రతి సంవత్సరం జూన్ మరి యు అక్టోబర్ నెలలలో రెండు వాయిదాలలో విడుదల చేయాలి. ఈ విధానము వలన సంవత్సరంలో స్థానిక సంస్థలకు సకాలంలో వనరులు అంది ప్రణాళిక రచన మరియు పనులను చేయుటకు పంచాయతీలకు సాధికారత ను కలిగించుతుంది. సంవత్సరం లో మొదటి విడతగా 50శాతం నిధులను రాష్ట్రాలకు విడుదల చేయాలి. మిగిలిన ప్రాథమిక గ్రాంటు మరియు ఆ సంవత్సరంనకు పనితీరుకు విడుదల చేయు పూర్తి నిధులు సంవత్సరం రెండవ విడత గా విడుదల చేయాలి. కేంద్ర ప్రభుత్వం తమ ఖాతాలో జమ చేసిన పదిహేను రోజుల్లో రాష్ట్రాలు ఆ నిధులను గ్రామ పంచాయతీలకు పురపాలికలకు విడుదల చేయాలి. ఆలస్యం అయిన విషయంలో, రాష్ట్ర ప్రభుత్వం దాని సొంత నిధులనుండి వడ్డీ చెల్లించి, వడ్డీ మరియు అసలు కలపి విడత విడుదల చేయాలి.

15. నిధుల వినియోగములో ఏదేని అవకతవకలు దుర్వినియోగం అయినట్లు గుర్తించినపుడు బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకొనాలి.

16. రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంఘాలను బలోపేతం చేయాలి. అనగా సరైన సమయములో ఆర్థిక సంఘమును నియమించాలి, అది సమర్థవంతంగా పనిచేయడానికి దానికి తగిన యంత్రాంగము వనరుల ను సమకూర్చాలి మరియు ఆర్థిక సంఘం నివేదికను సకాలములో ఆర్థిక సంఘం సూచనల చర్యతీసుకున్న నివేదికను శాసన సభ ముందు ఉంచాలి.

17. ఆస్తి పన్ను విధింపునకు గల ప్రస్తుత నిబంధనల సమీక్షించి రాయితీల ను కల్పించడం చాలా తక్కు వ స్థాయికి తగ్గించాలి. గ్రామపంచాయతీలలో ఇంటి పన్ను మదింపు (సాధారణ సవరణ) ప్రతి నాలుగు లేదా ఐదు సంవత్సరాలకు చేయమడాలి మరియు పట్టణ స్థానిక సంస్థలు స్వీయ అంచనా వ్యవస్థను ప్రవేశ పెట్టాలి. రాష్ట్రాల తీసుకున్న చర్యలను అన్ని మున్సిపాలిటీల ఆస్తి పన్నుకు సంబంధించిన సమాచారాన్ని , రాష్ట్రం మరి యు కేంద్ర ప్రభుత్వాలు తెలుసుకొనేలా చేయాలి.

18. మున్సిపాలటీలకు దగ్గర గల గ్రామ పంచాయతీలు ఖాళీగా ఉన్న భూమిపై పన్ను విధింపు ను పరిగణించాలి. అదనంగా, భూ వినియోగం మార్పునకు విధించు రుసుములో కూడా కొంత భాగం మున్సిపాలిటీలు, పంచాయతీల రాష్ట్ర ప్రభుత్వాల పంపిణీ చేయాలి.

19. రాష్ట్రాలు అభివృద్ధి రుసుము (బెటర్ మెంట్ చార్జీలు) విధించు పరి స్థితిని సమీక్షించిఅభివృద్ధి రుసుము (బెటర్ మెంట్ చార్జీలు) విధించుటకు స్పష్టమైన నియమాలు సిద్ధం చేయాలి.

20. రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలు మరియు మున్సిపాలిటీలు ప్రకటనల పై పన్ను విదించుటకు దాని ద్వార ఆదాయమును పెంచుటకు తగిన నియమాలు చేయుటకు ఆలోచించాలి.

21. వినోదం పన్ను విదించు నిర్మాణం సమీక్షించి మరింత కొత్త తరహా వినోదములను వినోదపు పన్ను పరిధి లోనిక తీసుకు రావడానికి, దాని పరిధిని పెంచడానికి చర్యలు తీసుకోవాలి.

22. ప్రస్తుతము ఉన్న ఏడాదికి 2500 రూపాయల చొప్పున ఉన్న వృత్తి పన్ను సీలింగును 12,000 రూపాయలకు పెంచడం. రాష్ట్రాలు వృత్తులు పన్ను విధించిన పరిమితులను పెంచడానికి రాజ్యాంగంలోని ఆ ఆర్టికల్ 276 (2) సవరణ కూడా చేయుటకు ఆర్థిక సంఘం సిఫారసుల కట్టుబడి ఉండాలి, కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఏకరీతి పరిమితి సూచించే విదంగా ఉండాలి.

23. ఉత్పత్తి కారక స్థానిక ఆస్తులను గ్రామపంచాయతీలకు సంక్రమించజేయుచు వాటి ద్వార పంచాయతీలు వాటి నుండి అద్దెల ద్వార వేలముల ద్వార మంచి ఆదాయమును పొందుటకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

24. పట్టణ స్థానిక సంస్థల వారు లబ్దిదారుల నుండి ఆపరేషన్ మరియు నిర్వహణ ఖర్చులను తిరిగి వసూలు చేయగల విధంగా వారి సేవరుసుములను క్రమబద్ధీకరణ చేయుటకు.

25. మైనింగా వలన స్థానిక పర్యావరణం మరియు స్థానిక మౌళిక సదుపాయాల పై ప్రభావాలు చూపుతుంది అందువలన మైనింగా వలన కలిగే ప్రభావాలు నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకొనుటకు స్థానిక సంస్థలకు ఆర్థిక పరిపుష్టి కలిగించుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు రాయల్టీలు నుండి వచ్చు ఆదాయంలో కొంత మైనింగా జరుగు పరిధిలోని స్థానిక సంస్థలకు వాటా కూడా కల్పించాలి.

26. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆస్తులకు స్థానిక సంస్థలు కల్పించు చున్న పౌర సేవలు వాటికి తగిన రీతి లో పరిహారము అందజేయుటకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు లోతుగా ఆలోచించాలి అంతే కాక దానికి తగిన విధముగా చట్టమును తీసుకురావాలి.

27. మేము స్థానిక సంస్థలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం నుండి తగిన మద్దతు ఆర్థికముగా పుంజుకొనుటకు పురపాలక బాండ్లను తీసుకు వచ్చుటకు తగిన నియమాలను అన్వేషించడానికి సిఫార్సు. మధ్యస్థ, మరియు చిన్న మున్సిపాలిటీలు నేరుగా మార్కెట్ ప్రాప్తి సామర్థ్యం కలిగి ఉండవు అలాంటప్పుడు రాష్ట్రాలు మధ్యవర్తిగా ఎవరిన సహాయంగా ఏర్పాటు సాధ్యమవుతుందా అనేది ఆలోచించాలి అయితే పెద్ద మున్సిపల్ కార్పొరేషన్లు నేరుగా మార్కెట్లు చేరుకోవడానికి అనుమతించవచ్చు.

28. 275(1) కు నిబంధన పరిధిలోనికి వచ్చు, అలాగే ఫైనాన్స్ కమిషన్ పరిశీలనలో నుండి మినహాయించబడ్డ ప్రాంతాలలో మరింత సమర్థవంతమైన ప్రత్యక్ష పరిపాలన అభివృద్ధి కోసం ఇతర ప్రాంతాల్లో మాదిరి సమానంగా అభివృద్ధి విషయము కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

పై విధంగా 14 ఆర్థిక సంఘం నివేదిక ద్వార ఎన్నో సూచనలు చేయబడినప్పటకి స్థానిక ప్రభుత్వాలలో చివరి స్థాయి అయిన గ్రామపంచాయతీలకు నేరుగా మొత్తం నిధులను విడుదల చేయాల నడంలో సరైన కారణం లేకపోలేదు. కేంద్రప్రభుత్వమునకు గాని రాష్ట్ర ప్రభుత్వమునకు గాని పన్నుల ద్వార వచ్చే మొత్తం లో అధిక శాతం స్థానిక సంస్థలలో నివసించు ప్రజల వద్దనుండే అని అనడం లో ఎలాంటి సందేహం లేదు. అందుకొరకు ఆ ప్రాంతాల నివసించు ప్రజల భవతవ్యం తేల్చేది కూడా ఆ స్థానిక ప్రభుత్వాలే. కేంద్రమైనా , రాష్ట్రమైనా, జిల్లా అయిన ఆఖరు కు మండలమైన చేయవలసిన అభివృద్ధి గ్రామ స్థాయి(స్థానిక స్థాయి)లోనే అన్నది జగమెరిగిన సత్యం. ప్రజా స్వామ్యం లో ప్రజలే ప్రభుత్వాది నేతలు కావున వారి భవిష్యత్తును అభివృద్ధిని నిర్ణయించేది ప్రజలే కావున ప్రజలు పన్ను రూపేన చెల్లించిన ధనము తిరిగి వారి భవిష్యత్తు కొరకు వారి చేతనే వారు నిర్ణయించిన విదానము లో ఖర్చు చేయమని సూచించిన విషయము ప్రజా స్వామ్యంలో ఒక విశిష్టమైన పరిణామం.

పైనచూపిన విషయములు అన్ని సమన్వయించుకొని గ్రామజ్యోతి కార్యక్రమములో ఆర్థిక సంఘ నిధులతో ప్రగతిని సాదిద్దాం

**యస్.శంకరయ్య (యస్.ఆర్.పి.)**


SthanikaColor27_42_August15.indd 28 15/08/15 3:32 AM

# షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీల విస్తరణ (పెసా చట్టం)



ముఖ్యాంశాలు:

**'షెడ్యూలు ప్రాంతాలకు పంచాయతీల విస్తరణ (పెసా) నియమావళి' ని జారీ చేయడంతో రాష్ట్రంలో పెసా చట్టం అమలకు మార్గం సుగమమైనది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ద్వారా స్థానిక సంస్థలకు అధికారాలు కట్టబెట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం వేసిన మరో ముందడుగుగా ఈచర్యను అభివర్ణించవచ్చును. ఈ చర్య ద్వారా దేశంలో పెసా చట్టం అమలుకు నియమాలు విడుదల చేసిన తొలి రాష్ట్రంగా ఖ్యాతి దక్కించుకుంది. తద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజన ప్రజలకు గ్రామసభ, ఇతర పంచాయతీరాజ్ సంస్థల ద్వారా అత్యంత కీలకమైన అధికారాలు లభించాయి.**

ఇక వీటిని అవగాహన చేసుకొని చట్టం ద్వారా సంక్రమించిన అధికారాలను ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు మేలు కలిగే రీతిలో సమర్ధవంతంగా వినియోగించుకోవాల్సిన బాధ్యత స్థానిక సంస్థలపై ఎంతైనా వుంది. అధికార యంత్రాంగం కూడా తదనుగుణంగా సహకరించాల్సిన అవసరం వుంది.

## పీసాచట్టం ఆవశ్యకత:

భారతదేశంలో గిరిజనులు (ఆదివాసులు) అనాదికాలం నుంచి జీవిస్తున్నారు. వీరు ప్రధాన జనజీవన స్రవంతికి దూరంగా, ప్రశాంతంగా జీవనం కొనసాగిస్తుంటారు. గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, కట్టుబాట్లు ప్రత్యేకంగా ఉంటాయి. అటవీ ప్రాంతంలో జీవించే గిరిజనులకు అడవులతో అవినాభావ సంబంధం వుంటుంది. వారు జీవనోపాధికై ప్రధానంగా అడవులపైనే ఆధారపడతారు. చిన్నతరహా అటవీ ఉత్పత్తులు, చిన్నతరహా ఖనిజాలు, చిన్ననీటి వనరులు గిరిజనుల జీవితాలలో ప్రత్యేకపాత్ర పోషిస్తున్నాయి.

అటవీ ప్రాంతంలో లభించే చిన్న తరహా ఖనిజ వనరులపైన గిరిజన సమాజానికి ప్రత్యేక హక్కులున్నాయి. అటవీ ప్రాంతంలోని చిన్న తరహా నీటి వనరులను కూడా గిరిజన సమాజాలు సామూహికంగా వారి అవసరాలకు వినియోగించుకోవడం జరుగుతుంది. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని పెసాచట్టం ద్వారా గ్రామసభకు విస్తృతమైన అధికారాలు ఇవ్వడం జరిగింది.

## పెసాచట్టం ప్రాధాన్యత:

పెసా చట్టం 1996 మొత్తం గ్రామసభ నిర్వచనం, గ్రామసభకు కట్టబెట్టిన అధికారాలపై ఆధారపడి వుంది. సాధారణంగా 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన పంచాయతీరాజ్ చట్టాల్లో గ్రామసభ అంటే మొత్తం గ్రామపంచాయతీకి సంబంధించిన ఓటర్లతో కూడిన సభగా వుంటుంది. ఒక్కో గ్రామపంచాయితీలో సాధారంణంగా ఒకటికి మించి రెవిన్యూ గ్రామాలు, శివారు గ్రామాలు, ఆవాస ప్రాంతాలు వీటన్నిటికి సంబంధించి ఒకే గ్రామసభ గ్రామపంచాయతీ కేంద్రస్థానంలో జరుగుతుంది.

పెసా చట్టం మాత్రం షెడ్యూల్డ్ ప్రాంతాల భౌగోళిక నేపథ్యాన్ని, గిరిజనుల ప్రత్యేక జీవన విధానాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామసభకు ప్రత్యేక నిర్వచనం ఇచ్చింది.

## గ్రామం - నిర్వచనం:

పెసా చట్టం ప్రకారం గ్రామం అంటే షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని ఆచార, సాంప్రదాయాలను పాటిస్తున్న సమాజం నివసించే ఆవాస ప్రాంతం (హ్యాబిటేషన్) లేదా ఆవాస ప్రాంతాల సముదాయము లేదా శివారు ప్రాంతం (హామ్లేట్)లను గ్రామం అనవచ్చు. ఈ విధంగా గుర్తింపబడిన ప్రతి గ్రామానికి ఒక గ్రామసభ జరుపుకునే చట్టబద్ధత వుంది.

## గ్రామసభ అధికారాలు :

- గ్రామసభ అంటే గ్రామంలోని ప్రజల ఆచార, సాంప్రదాయాలను వారి సాంస్కృతిక విలక్షణతను, సామాజిక వనరులను కాపాడడానికి, సంరక్షించడానికి వారి ఆచారాలను అనుసరించి వివాదాలను పరిష్కరించడానికి సమర్ధత కలిగి ఉంటుంది.
- ప్రణాళికలు, కార్యక్రమాలు, ప్రాజెక్టుల ఆమోదం: సామాజిక, ఆర్ధిక, అభివృద్ధి కోసం ప్రణాళికలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులు అన్నీ కూడా అమలు చేయడానికి ముందస్తుగా గ్రామసభ అనుమతి పొందాల్సి ఉంటుంది.
- లబ్దిదారుల ఎంపిక: పేదరిక నిర్మూలన, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో లబ్దిదారుల గుర్తింపు, ఎంపికకు గ్రామసభ బాధ్యత వహించాల్సి వుంటుంది.
- నిధుల వినియోగ ధృవీకరణ పత్రం (యు.సి) పైన వివరించిన విధంగా అమలవుతున్న ప్రణాళికలు, కార్యక్రమాలు, ప్రాజెక్టుల పరిమాణాలు, గ్రామస్థాయిలో ఖర్చు చేసిన నిధులకు వినియోగ ధృవీకరణ పత్రాలు గ్రామసభ ద్వారా పొందాల్సి వుంటుంది.
- స్వయం పరిపాలనా సంస్థగా గ్రామసభకు అధికారాలు: షెడ్యూల్డ్ ప్రాంత పంచాయతీలకు స్వయం పరిపాలనా సంస్థలుగా వ్యవహరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింద సూచించిన అధికారాలను సరైన స్థాయిలో ఉన్న పంచాయతీకి, గ్రామసభకు కట్టబెట్టాలి.
- మత్తు పదార్ధాల వినియోగంపై నిషేధం లేదా మత్తు పదార్ధాల అమ్మకం, వినియోగంపై నియంత్రణ లేదా క్రమబద్ధీకరణ చేయడానికి అధికారం.
- చిన్నతరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్య హక్కులు
- షెడ్యూల్డు ప్రాంతాల్లో భూమి అన్యాక్రాంతం కాకుండా చూసే అధికారం, చట్ట విరుద్ధంగా అన్యాక్రాంతం అయిన భూములను తిరిగి స్వాధీనపరచడానికి అధికారం.
- గ్రామీణ మార్కెట్టు (సంత)ల నిర్వహణకు అధికారం
- గిరిజన ప్రజలకు రుణం ఇస్తున్న సంస్థలు, వ్యక్తులపై నియంత్రణ అధికారం
- స్థానిక ప్రణాళికలు, వాటికి కావల్సిన వనరులపై నియంత్రణ అధికారం.

## అభివృద్ధి ప్రాజెక్టుల అమలు:

భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం: షెడ్యూల్డు ప్రాంతాల్లో ఏదేని



SthanikaColor27_42_August15.indd 29 15/08/15 3:32 AM

అభివృద్ధి ప్రాజెక్టు అమలు చేయడానికి భూమిని స్వాధీనం చేసుకోవాల్సి వచ్చిన లేదా అట్టి ప్రాజెక్టు వలన నిర్వాసితులైన వారికి పునరావాసం కల్పించాల్సి వచ్చినా ముందుగా గ్రామసభ లేదా సరైన స్థాయిలోని పంచాయతీని తప్పనిసరిగా సంప్రదించాలి.

**చిన్నతరహా నీటి వనరుల నిర్వహణ, ప్రణాళికలు:**

షెడ్యూల్డు ప్రాంతంలోని చిన్నతరహా నీటి వనరులు నిర్వహణ, ప్రణాళికలకు సంబంధించిన బాధ్యత సరైన స్థాయిలోని పంచాయతీకి కట్టబెట్టాలి.

**చిన్నతరహా ఖనిజాల త్రవ్వకానికి గనుల లీజు:**

**షెడ్యూల్డ్ ప్రాంతాలలో గ్రామాలను ప్రకటించడం:**

- పెసా చట్టం ప్రకారం గ్రామసభ జరుపుకోవడానికి అనువుగా పెసా చట్టం నిర్వచించిన విధంగా గ్రామాలను గుర్తించి ప్రకటించాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ పెసా నియమాల ప్రకారం ఈ ప్రక్రియ క్రింద సూచించిన ప్రకారం జరుగుతుంది.

ఈ విధంగా రూపొందించిన ప్రతిపాదనలను గిరిజన సంక్షేమశాఖ కమీషనరుకు సమర్పించాలి. కమీషనరు ఈ ప్రతిపాదనలను సమీక్షించిన మీదట షెడ్యూలు ప్రాంతాలలోని గ్రామాలను ప్రకటిస్తారు.

**గ్రామసభ విధి విధానాలు:**

- పై విధంగా ప్రకటించిన ప్రతి గ్రామానికి గ్రామస్థాయిలోని ఓటర్ల జాబితాలో పేర్లు నమోదయిన వారితో కూడిన గ్రామసభ ఉండాలి.
- గ్రామపంచాయతీకి సర్పంచ్ అధ్యక్షుడుగా ఉంటాడు. ప్రతి గ్రామసభకు ఒక ఉపాధ్యక్షుడిని, కార్యదర్శిని ఎన్నుకోవాలి.
- ఇందు నిమిత్తం ఐ.టి.డి.ఏ.పి.ఓ నియమావళి ప్రకారం మొట్టమొదట గ్రామసభ నిర్వహించడానికి డిప్యూటి తాహసీల్దారు హోదాకు తక్కువ కాని ఒక అధికారిని డిప్యూట్ చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా నిర్వహించే సమావేశానికి సంబంధిత పంచాయతీ సర్పంచ్ అధ్యక్షత వహించాలి.
- గ్రామసభ సమావేశానికి కోరం గ్రామసభ సభ్యులలో 1/3 వ వంతుకంటే తక్కువగా ఉండరాదు. అందులో కనీసం 50% ఎస్.టి సభ్యులు ఉండాలి.
- గ్రామసభ ఉపాధ్యక్షుడిని, కార్యదర్శిని గ్రామసభ సభ్యులలో నుండి ఎన్నుకోవాలి. ఉపాధ్యక్షులు, కార్యదర్శి షెడ్యూల్డు తెగకు చెందిన వారై ఉండాలి. పదవీకాలం 5 సంవత్సరాలు. ఉపాధ్యక్షులు, కార్యదర్శి ఎంపిక విధానం చేతులు ఎత్తడం ద్వారా ఉంటుంది.
- గ్రామసభ శాసనపరమైన సమావేశాలను ఏడాదిలో కనీసం రెండుసార్లు నిర్వహించాలి. అయితే, శాసన పరమైన సమావేశాలకు అవసరమైనప్పుడు అదనంగా, గ్రామసభ నిర్ణయించినట్టి ప్రదేశం, సమయంలో సమావేశం కావచ్చును.
- హాజరు పట్టీని నిర్వహించాలి. అందులో అధ్యక్షత వహించే సభ్యుడు సందర్భాన్ని బట్టి గ్రామసభకు హాజరైన సభ్యులందరి సంతకాలను లేదా వేలిముద్రలను తీసుకోవాలి.
- గ్రామసభలో తీర్మానించిన ప్రతి అంశాన్ని ప్రత్యేకంగా రికార్డు చేయాలి. సభ్యులు తమ ఆమోదాన్ని చేతులు ఎత్తడం ద్వారా తెలియజేయాలి.
- గ్రామసభ సమావేశాలలో ఆమోదించిన తీర్మానాలను ఒక రిజిస్టరులో నమోదు చేసుకోవాలి. గ్రామసభ కార్యదర్శి/ఉపాధ్యక్షుడు సందర్భాన్నిబట్టి సభ్యుల సంతకం /వేలి ముద్రలను తీసుకోవాలి.

ఈ తీర్మానాలను నాలుగు వారాలలోపు గ్రామసభ కార్యదర్శి ప్రభుత్వ ఏజెన్సీ/సంస్థలకు సంబంధిత శాఖలకు పంపాలి.

- గ్రామసభ సమక్షంలో పరిశీలనార్ధం ఈక్రింది విషయాలను సమర్పించాలి.
- గ్రామ వ్యవసాయ ఉత్పత్తి ప్రణాళికలు
- గ్రామాలలో ఉన్న పంచాయతీకి చెందిన పోరంబోకు భూముల ప్రదేశాల జాబితా, ఇతర సంబంధిత వివరాలు
- ఇళ్ళ యాజమాన్యాలు, ఇతర స్థిరాస్థుల బదిలీ జాబితా
- గ్రామపంచాయతీ ఆమోదించిన బడ్జెట్ అంచనాలు
- పంచాయతీ అకౌంట్లపై ఆడిట్ నివేదిక
- గ్రామపంచాయతీకి రావలసిన పన్నులు, రుసుములు బకాయిలు ఉన్న వారి జాబితా
- చౌకధర దుకాణం / డి. ఆర్ డిపో పనితీరు
- అంగన్‌వాడీ పనితీరు
- ఉపకేంద్రాల పనితీరు
- పాఠశాలల పనితీరు
- సంక్షేమ హాస్టళ్ళ పనితీరు
- త్రాగునీటి సౌకర్యం
- విద్యుత్ సౌకర్యం
- ఏదేని ఇతర అభివృద్ధి కార్యక్రమాలు

గ్రామసభకు విడుదల చేసిన నిధుల విషయంలో సంబంధిత ఏజన్సీ/ప్రభుత్వ శాఖకు నిధుల వినియోగ ధృవ పత్రాన్ని సమర్పించాలి.

**అనుసూచిత ప్రాంతాలలో చిన్న తరహా ఖనిజాలు:**

చిన్న తరహా ఖనిజాల కోసం పారిశ్రామిక లైసెన్సు లేదా గనుల త్రవ్వకం కౌలు మంజూరు: చిన్న తరహా ఖనిజాల కోసం పారిశ్రామిక లైసెన్సు లేదా గనుల త్రవ్వకం కౌలు మంజూరుకు లేక వేలం ద్వారా గనుల త్రవ్వకాల కోసం రాయితీ మంజూరుకు షెడ్యూల్డు తెగలకు చెందిన స్థానిక వ్యక్తులు లేదా కేవలం షెడ్యూల్డు తెగలకు చెందిన స్థానిక సభ్యుల సంఘాలు మాత్రమే అర్హత కలిగి ఉంటాయి.

గ్రామ పంచాయతీ 4వారాలలోపు సముచిత తీర్మానాన్ని వ్యక్తిగత లేదా గిరిజన సొసైటీలు, గిరిజన గనుల త్రవ్వకం సంస్థల విషయంలో తమ ఆమోదాన్ని లేదా నిరాకరణను తెలియజేయాలి.

**చిన్న తరహా అటవీ ఉత్పత్తుల యాజమాన్యం మరియు విక్రయము:**

- చిన్న తరహా అటవీ ఉత్పత్తుల యాజమాన్యం మరియు విక్రయ హక్కులు గ్రామసభ వ్యక్తిగత సభ్యులకు ఉన్నప్పటికీ ట్రేడ్ రెగ్యులేషన్ 1979, జి.వో.ఎమ్.ఎస్.నెం.20,ఎస్.డబ్ల్యు (ఎఫ్ 2) శాఖ, తేది.14.02.1983ను అనుసరించి వెదురు మరియు బీడీ ఆకులు మినహాయించి చిన్న తరహా అటవీ ఉత్పత్తుల సేకరణ, యాజమాన్య విక్రయ గుత్తాధిపత్య హక్కులు జి.సి.సి.కి చెందుతాయి. అటవీ శాఖ విధి నిర్వహణ ప్రణాళికలను అనుసరించి, శాస్త్రీయ పద్ధతులలో అడవుల అభివృద్ధికి సంబంధిత డివిజన్‌లలో అటవీ శాఖ పాటుపడుతుంది. దీనికి అనుగుణంగా వెదురు మరియు బీడీ ఆకుల నిర్వహణ, కోత, విక్రయము వంటివి శాఖ చేపడుతుంది. వెదురు, బీడీ ఆకుల ఆదాయాన్ని సంబంధిత గ్రామసభ ద్వారా సంబంధిత గ్రామసభ సభ్యులకు అందజేస్తుంది.

**గ్రామసభ నిర్వహించవలసినవి:**

(ఎ) అనుభోక్తలతో సహా పట్టాదారుల పేర్లు, కలిగివున్న భూమి విస్తీర్ణం వివరాలతో ఉన్న భూకమతదారుల జాబితాను తయారుచేయాలి.

(బి) పట్టాదారు వాస్తవమైన గిరిజనుడేనా అనేదానికి సంబంధించి పట్టాదారులు అందరి సామాజిక హోదా యదార్థతను పరిశీలించాలి.

(సి) భూములను గిరిజన మహిళ పేరిట కొనుగోలు చేసి, గిరిజనేతరుడు అనుభవిస్తున్నాడా అనే విషయాన్ని పరిశీలించాలి.



SthanikaColor27_42_August15.indd 30 15/08/15 3:32 AM

(ఇ) ప్రభుత్వ భూమి కేటాయింపు కోసం లబ్ధిదారుల జాబితాను ఆమోదించాలి.

(ఎఫ్) పైన పేర్కోన్న (ఎ) నుండి (ఇ) వరకు గల అన్ని కేసులలో క్షుణ్ణమైన దర్యాప్తు తరువాత గ్రామసభ ఆయా సందర్భాలలో సవరించబడిన భూ బదిలీ నిబంధనావళి 1959కి విరుద్ధంగా నిశ్చితమైన కేసులు ఉన్నాయని సంతృప్తి చెందినట్లయితే, గ్రామసభ ఉల్లంఘన వివరాలను పేర్కొంటూ ఒక తీర్మానాన్ని ఆమోదించాలి. ఆయా సందర్భాలలో సవరించబడిన భూ బదిలీ నిబంధనావళి 1959 క్రింద సమర్ధ అధికారి తదుపరి పర్యవసాన చర్యను ప్రారంభించాలి.

- భూముల స్వాధీనత విషయంలో విభేదాలతో కూడిన కేసులు ఉన్నట్లయితే, గ్రామసభ ఒక సమావేశాన్ని నిర్వహించి, సముచిత తీర్మానాలను జారీ చేయడానికి సంబంధిత వారి నుండి అట్టి క్లెయిములకు ఋజువులను సమర్పించవలసినదిగా కోరి, ఆంధ్రప్రదేశ్ అనుసూచిత ప్రాంతాల భూ బదిలీ నిబంధనావళి, 1959 క్రింద సమర్ధ అధికారిని తదుపరి పర్యవసాన చర్యను ఆరంభించవలసిందిగా కోరాలి.
- గిరిజనేతరుడి పేరిట ఏదేని భూమి కేటాయింపుపై ఏదేని ఫిర్యాదు అందిన మీదట లేదా స్వయంగా ఒక సమావేశాన్ని నిర్వహించి, సముచిత తీర్మానాన్ని, ఆభూమిని అనుసూచిత ప్రాంతంలోని భూమి బదిలీ చేసిన గిరిజనుడికి తిరిగి అప్పగించడానికి అవసరమైన చర్య తీసుకోవడానికి సమర్ధ అధికారికి పంపాలి.
- గ్రామసభ తీర్మానం ద్వారా నష్టపోయిన ఎవరేని వ్యక్తి తీర్మానం తేదీ నుండి 60 రోజుల గడువు లోపల, ఆంధ్రప్రదేశ్ అనుసూచిత ప్రాంతాల భూ బదిలీ నిబంధనావళి, 1959 క్రింద సమర్ధ అధికారికి పిటీషను దాఖలు చేయవచ్చును.
- ఆంధ్రప్రదేశ్ అనుసూచిత ప్రాంతాల భూ బదిలీ నిబంధనావళి, 1959 క్రింద సమర్ధ అధికారి పిటీషనును అనుమతించడం గాని లేదా తిరస్కరించడం గాని లేదా పున:పరిశీలన కోసం సంబంధిత గ్రామసభకు నిర్దేశించడంగాని చేయవచ్చును.
- అట్టి నిర్దేశం అందిన తరువాత, 30 రోజులలోపు గ్రామసభ సమావేశమై, పిటీషను వాదనలు విని, అట్టి నిర్దేశంపై తీర్మానాన్ని జారీ చేసి, దానిని ఆంధ్రప్రదేశ్ అనుసూచిత ప్రాంతాల భూ బదిలీ నిబంధనావళి, 1959 క్రింద సమర్ధ అధికారికి పంపాలి.
- ఆంధ్రప్రదేశ్ అనుసూచిత ప్రాంతాల భూ బదిలీ నిబంధనావళి, 1959 క్రింద సమర్ధ అధికారి గ్రామసభ తీర్మానాన్ని పరిశీలించి, పిటీషనును ఆమోదిస్తూ గాని లేదా తిరస్కరిస్తూ గాని సముచిత ఉత్తర్వును జారీ చేయాలి.
- ఆంధ్రప్రదేశ్ అనుసూచిత ప్రాంతాల భూ బదిలీ నిబంధనావళి, 1959 క్రింద సమర్ధ అధికారి తప్పనిసరిగా గిరిజన మరియు గిరిజనేతరునికి జరిగిన భూబదలాయింపు కేసులో సంబంధిత గ్రామసభ వారు పరిశీలించిన అభిప్రాయం కోసం దావా వేసేటట్లు చేయాలి. సంబంధిత గ్రామసభ దావా వేయాలి. గ్రామసభ అభిప్రాయాన్ని తగురీతిగా పరిశీలించాలి.
- ఆంధ్రప్రదేశ్ అనుసూచిత ప్రాంతాల భూ బదిలీ నిబంధనావళి, 1959 క్రింద సమర్ధ అధికారి ప్రతి కేసులో తీర్పు ప్రతులను సంబంధిత గ్రామసభకు సమకూర్చాలి.

గ్రామసభ మార్కెట్‌లు/ షాండీస్/ సంతలు/ అంగడులు లేదా ఏ పేరుతో పిలిచినప్పటికీ వాటి నిర్వహణ:

- అనుసూచిత ప్రాంతాలలో సంతలను (ఏ పేరుతో పిలిచినప్పటికీ) నిర్వహించడానికి సంబంధిత గ్రామ పంచాయతీ మార్కెట్ కమిటీగా ఉంటుంది.
- వారంవారీ మార్కెట్లు ఉన్న (ఏ పేరుతో పిలిచినప్పటికీ) అనుసూచిత ప్రాంతాలలో గ్రామాల పంచాయతీలు అనుసూచిత ప్రాంతాలలో మార్కెట్ కమిటీగా ఈ క్రింది విధులను నిర్వహించాలి.
- స్థానిక గిరిజనులకు మాత్రమే లైసెన్సు మంజూరు చేయాలి.
- మార్కెట్ యార్డుల నిర్వహణ, అమలు.
- గ్రామపంచాయతీలు మార్కెట్ యార్డులో క్రమబద్ధంగా తెరుచుట, మూసివేయుట మరియు లావాదేవీలను తాత్కాలికంగా నిలుపుదల చేయు అంశాల క్రమబద్ధీకరణ.
- మార్కెట్ నిర్వహణ అధికారులపై పర్యవేక్షణ.
- లైసెన్సు షరతుల అమలు.
- వ్యవసాయ ఉత్పత్తులు, కర్ర తప్ప ఇతర అటవీ ఉత్పత్తులు, పశు సంపద వాటి సంబంధిత ఉత్పత్తులు, అందుకు సంబంధించిన అన్ని మార్కెటింగా అంశాలు అమ్మకపు ఒప్పందాలు కుదుర్చుకోవడం, అమలు లేదా రద్దు, తూనికలు, కొలతలు, బట్వాడా చెల్లింపులు మరియు ఇతర విషయాలు క్రమబద్ధీకరణ.
- జీవనోపాధి కోసం ఒక సముదాయము/ లేక వ్యక్తులు వారు సేకరించిన అటవీ ఉత్పత్తుల విక్రయం కోసం హెడ్‌లోడ్, సైకిల్, తోపుడు బండ్ల ద్వారా అటవీ ప్రాంతంలో స్థానిక స్థాయిలో ప్రాసెసింగా, వాల్యు ఎడిషన్ రవాణాతో సహా చిన్న తరహా అటవీ ఉత్పత్తిని విక్రయించడం.
- మార్కెట్ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తి, కర్ర మినహా ఇతర అటవీ ఉత్పత్తులు మరియు పశు సంపద లేదా పశు సంపద ఉత్పత్తులు మార్కెటింగా అవసరమైన సదుపాయాలను సమకూర్చడం.
- ప్రకటిత వ్యవసాయ ఉత్పత్తులు, కర్ర మినహా ఇతర అటవీ ఉత్పత్తులు, పశు సంపద లేదా పశు సంపద ఉత్పత్తులు, ఇతర ఉత్పత్తులు వీటికి సంబంధించిన అన్ని విషయాలలో మార్కెటింగా సంబంధం గల ఏదేని లావాదేవీలలో కొనుగోలుదారుడు అమ్మకందారులకు ఇతరులకు మధ్య ఉత్పన్నమయ్యే అన్ని వివాదాలకు పరిష్కారం.

**సమీక్ష, సవరణ అంశాలలో అధికారం:**

- గ్రామసభ తీర్మానం ద్వారా నష్టపోయిన ఎవరేని వ్యక్తి/ సంస్థ గ్రామసభచే అట్టి తీర్మానం జారీ చేయబడిన తేదీ నుండి 60 రోజులలోపు కమీషనరు సమక్షంలో అప్పీలును దాఖలు చేయవచ్చును. అప్పుడు కమీషనరు, ఆ నిర్ణయానికి సంబంధించి దాని వాస్తవికత లేదా చట్ట బద్ధత గురించి పరిశీలన జరిపి, గిరిజనుల ప్రయోజనాల విషయంలో యోగ్యమని, సక్రమమని భావించిన విధంగా అట్టి ఉత్తర్వు/ఆదేశాన్ని సంబంధితులకు జారీ చేయవచ్చును.
- కమీషనరు ఆదేశం / ఉత్తర్వుచే నష్టపోయిన ఎవరేని వ్యక్తి/సంస్థ అట్టి ఉత్తర్వు / ఆదేశం జారీ అయిన తేదీ నుండి 90 రోజులలోపు ప్రభుత్వ సమక్షంలో ఒక సవరణ పిటీషన్‌ను దాఖలు చేయవచ్చును.
- గిరిజనుల ప్రయోజనాల విషయంలో యోగ్యమని, సక్రమమని భావించిన విధంగా సంబంధితులకు తగిన ఆదేశాలను జారీ చేయడానికి ప్రభుత్వం సమర్ధ అథారిటీగా ఉంటుంది.

షెడ్యూలు ప్రాంతాలు గల గ్రామపంచాయతీలలో పై చూపిన పెసా చట్టం ననుసరించి గిరిజన ప్రాంతాల పంచాయతీల గ్రామాభివృద్ధి ప్రణాళిక గ్రామజ్యోతి కార్యక్రమములో ముసాయిదాను తయారు చేసుకొనగలరు

**బి. లింబగిరిస్వామి, టిసిపార్డ్**



SthanikaColor27_42_August15.indd 31 15/08/15 3:32 AM

# షెడ్యూల్డ్ కులాల మరియు తెగల ఉప ప్రణాళిక

**భారత స్వాతంత్ర్య సంగ్రామ పోరాట సమయంలో భారతదేశములో నివసిస్తున్న కోట్లాది నిమ్న జాతీయులు అనుభవిస్తున్న దుర్భర దారిద్ర్యము, నిరక్షరాస్యత, అస్పృస్యతలను సామాజిక, ఆర్థిక, శాస్త్రీయ కోణాలలో, లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశములలో ప్రపంచ సమాజము ముందు ఉంచడంలో భారత రత్న డా॥బి.ఆర్.అంబేద్కర్ కృతకృత్యులు కాగలిగారు. దాని ఫలితముగా బ్రిటీషు ప్రభుత్వము భారత దేశములోని నిమ్న జాతులకు ప్రత్యేక నియోజకవర్గాల నుండి ఎన్నిక కాబడేటట్లు ప్రకటించుట జరిగింది. ప్రత్యేక నియోజక వర్గాల నుండి నిమ్న జాతుల ఎంపిక విధానానికి నిరసనగా మహాత్మాగాంధీ గారు ఎఱ్ఱవాడ జైలులో ఆమరణ నిరాహార దీక్షను విరమింపజేయుటకు డాక్టరు అంబేద్కర్ మరియు గాంధీజీల మధ్య కుదిరిన అంగీకారమే పూనా ఒడంబడికకు దారితీసింది. పూనా ఒడంబడిక ప్రకారము షెడ్యూల్డ్ కులాల వారికి ప్రత్యేక నియోజక వర్గాలనుండి ఎన్నిక కాబడే విధానానికి బదులుగా రాజకీయ రిజర్వేషన్లు, విద్యాసంస్థలు, ఉద్యోగాలలో రిజర్వేషన్లతో పాటుగా వారి అభివృద్ధికి నిధులను కేటాయించుటకు అంగీకారముకుదిరినది. పూనా ఒడంబడికలోని అంశాలు ఆధారముగానే 1935 భారత ప్రభుత్వ చట్టము, ఆ చట్టము ప్రాతిపదికగా భారత రాజ్యాగములో షెడ్యూల్డ్ కులాల వారికి ప్రత్యేక రక్షణలు, రాయితీలు మరియు రిజర్వేషన్లు కల్పించబడ్డాయి.**

సభ్య సమాజానికి దూరముగా కొండ, కోనల్లో ఉంటూ నిరక్షరాస్యత, దుర్భర దారిద్ర్యము, అనారోగ్యము, నిరక్షరాస్యతల కారణముగా షెడ్యూల్ కులాలతోపాటు షెడ్యూల్డ్ తెగల వారికి ప్రత్యేక, రక్షణలు రాయితీలు మరియు రిజర్వేషన్లు కల్పించబడ్డాయి.

భారత రాజ్యాంగ రచనా సంఘానికి అధ్యక్షులుగా ఉన్న డా॥బి.ఆర్. అంబేద్కర్ గారు షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి హక్కుల పరిరక్షణకు అస్పృస్యత నిషేధముతో పాటుగా, ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాల రూపములోనే కాకుండా వారి సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా అభివృద్ధి చెందటానికి సూచించిన మార్గాలకు అనుగుణంగానే కేంద్ర–రాష్ట్రాల ఆర్థిక ప్రణాళికలు, బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయించుటకు అవకాశము ఏర్పడింది.

ప్రజల సంక్షేమానికి ముఖ్యముగా స్వాతంత్ర్యము అనంతరము షెడ్యూల్డు కులాలు మరియు తెగల సర్వతో ముఖాభివృద్ధికి, కమ్యూనిటీ నేషనల్ ఏక్షన్ సర్వీస్, సమగ్ర గ్రామీణ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ అభివృద్ధి పథకాలు, పంచవర్ష ప్రణాళికలు, సాంఘిక సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టుట జరిగినప్పటికి ఆశించిన రీతిలో ఈ వర్గాల అభివృద్ధి జరగలేదు. షెడ్యూల్డ్ కులాలు, తెగలుమరియు ఇతర ఆర్థికముగా వెనుకబడిన వారి సంక్షేమమును ఉద్దేశించి వారిని భాగస్వామ్యులుగా చేయుటకు వెట్టిచాకిరిని నిషేదించి, బ్యాంకుల జాతీయాకరణ చేయుట జరిగినది.

మొదటి పంచవర్ష ప్రణాళికలో (1951–56), 1951 జనాభా లెక్కల ప్రకారము 498.37 లక్షల షెడ్యూల్డు కులాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం రూ.4 కోట్లు ఖర్చు చేయగా రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10 కోట్లు నిధులు కేటాయించటం జరిగినది. రెండవ పంచవర్ష ప్రణాళిక (1956–61)లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిలో భాగముగా గృహనిర్మాణము, త్రాగునీటి సదుపాయము, ఆర్థికాభివృద్ధికి మరియు అస్పృస్యత నివారణ కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సహాయార్థం కేంద్ర ప్రభుత్వం రూ.6.25 కోట్ల నిధులను కేటాయించగా మొత్తము రెండవ పంచవర్ష ప్రణాళికలో రూ.21.28 కోట్ల రూపాయల నిధులు కేటాయించడమైనది. మూడవ పంచవర్ష ప్రణాళిక (1961–66)లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి రూ.40 కోట్లు నిధులను కేటాయించడము జరిగినది. నాలుగవ పంచవర్ష ప్రణాళికలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి పథకాల స్థిరీకరణ, అభివృద్ధి మరియు పథకాల అమలును నిరంతరాయముగా అమలు జరుపుటకు నిర్ణయించబడినది. ఐదవ పంచవర్ష ప్రణాళిక (1974–78)లో 1979–80 నాటికి షెడ్యూల్డ్ కులాల ఆర్థిక అభివృద్ధి పథకాలకు రూ.112.6 కోట్ల నిధులను ఖర్చు చేయుట జరిగినది.

## షెడ్యూల్ కులాలకు ప్రత్యేక ఉప ప్రణాళిక

మొట్టమొదటిసారిగా ఆరవ పంచవర్ష ప్రణాళిక (1980–85)లో షెడ్యూల్డ్ కులాలకు ప్రత్యేక ఉప ప్రణాళిక ద్వారా స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ పేరున ఆర్థిక అభివృద్ధిని సాధించుటకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించుటకు అవకాశము కల్పించబడింది. ఉప ప్రణాళిక ప్రకారము ప్రతి సెక్టరులోను షెడ్యూల్డ్ కులాల వారికి భౌగోళిక, నిధులు కేటాయింపులలో తగిన వాటా కల్పించుటకు అవకాశము కల్పించడబడింది. ఆరవ పంచవర్ష ప్రణాళికలో షెడ్యూల్డ్ కులాల గ్రూపుల, సమూహాముల అభివృద్ధికి కేంద్రప్రభుత్వము నుండి మంజూరీ చేయుటకు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్పొరేషన్‌ల ద్వారా అభివృద్ధి సాధించుటకు అవకాశము కల్పించబడింది.

## షెడ్యూల్ కులాలవారికి రక్షణలు

భారత రాజ్యాంగ రచనా సంఘానికి అధ్యక్షులుగా ఉన్న డా॥బి.ఆర్. అంబేద్కర్ షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల వారి హక్కుల పరిరక్షణకు అస్పృశ్యత నిషేధముతో పాటుగా, ప్రాథమిక హక్కులు మరియు ఆదేశ సూత్రాల రూపములోనే కాకుండా వారి సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, విద్యా పరంగా అభివృద్ధి చెందటానికి రక్షణలు కల్పింపచేసారు. సాంఘిక రక్షణలలో భాగంగా రాజ్యాంగపు 17, 23, 24, అధికరణాలు అస్పృశ్యతా నిషేధము, వ్యభిచార వృత్తి నిషేధము, బాల కార్మిక వృత్తి నిషేధము, దేవాలయాలలో ప్రవేశమునకు అవకాశము కల్పించబడ్డాయి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత, 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టము, 1989 లో అత్యాచార నిషేధ చట్టము, మొదలగు అనేక చట్టాలు చేయబడినవి.

ఆర్థిక రక్షణలలో భాగంగా రాజ్యాంగపు 46 వ అధికరణం ప్రకారము విద్యా, ఆర్థికాభివృద్ధి కొరకు ప్రత్యేక పథకాలను ప్రారంభించుటకు అవకాశం కల్పించబడినది. విద్యా, సాంస్కృతిక పరిరక్షణలో భాగముగా విద్యా సంస్థలలో రిజర్వేషన్లను మరియు భాషా సంస్కృతులను పరిరక్షించుటకు రాజ్యాంగపు 29(1) మరియు 350 (ఎ) అధికరణలు అవకాశం కల్పిస్తున్నాయి.

రాజకీయ పరిరక్షణలో భాగంగా గ్రామ స్థాయి నుండి పార్లమెంటు స్థాయి వరకు షెడ్యూల్డ్ కులాల వారికి రాజకీయ రిజర్వేషన్లు కల్పించబడినవి.

సర్వీస్ రంగము పరిరక్షణలో భాగంగా ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు కల్పించారు. షెడ్యూల్డు కులాల హక్కుల పరిరక్షణలో భాగంగా కేంద్రంలో రాజ్యాంగ ప్రతిపత్తి కలిగిన షెడ్యూల్డు కులాల జాతీయ కమీషన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల కమీషన్‌లు ఏర్పాటుచేయబడ్డాయి. ఈ రక్షణల లక్ష్యాలను సాధించుటలో భాగంగానే షెడ్యూల్డు కులాలకు కేంద్ర–రాష్ట్రాల ఆర్థిక ప్రణాళికలు, బడ్జెట్‌లలో ప్రత్యేక నిధులను కేటాయించుట జరుగుచున్నది.

## షెడ్యూల్డ్ కులాలు మరియు గిరిజన ఉప ప్రణాళికలు

కేంద్రప్రభుత్వము షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల సమగ్ర అభివృద్ధి కొరకు 1974లో గిరిజన ఉపప్రణాళికను, 1979 లో షెడ్యూల్డు కులాలకు ఉప ప్రణాళికలను తీసుకువచ్చింది. రాష్ట్రాలు తమ బడ్జెట్‌లలో జనాభా దామాషా ప్రకారం ఈ వర్గాలకు నిధులను కేటాయించుట, వనరుల సమీకరణ, సమీకృత ప్రణాళికలతో పథకాలు అమలుచేయుట ఈ ఉప ప్రణాళికల లక్ష్యాలు. రాష్ట్రాల ఉప ప్రణాళికల అమలు మరియు పర్యవేక్షణ బాధ్యతలను కేంద్ర ప్రణాళికా సంఘానికి అప్పచెప్పుటవలన, రాష్ట్రాలకు నియమ, నిబంధనలను భారత ప్రణాళికా సంఘము జారీ చేయుట జరుగుచున్నది.

## ఉప ప్రణాళిక ఉద్యేశాలు లక్ష్యాలు

(ఎ) లబ్దిదారుల ఆదాయ వనరులను పెంచి ఆర్థికాభివృద్ధి సాధించుట

(బి) షెడ్యూల్డ్ కులాల బస్తీల అభివృద్ధిలో భాగముగా త్రాగునీరు, లింకురోడ్లు



SthanikaColor27_42_August15.indd 32 15/08/15 3:32 AM

నిర్మాణము, ఇళ్ళస్థలాలు, ఆ ఇల్లుల కట్టుచూ మౌళిక వసతులు కల్పించుట (సి) పాఠశాలలు, వైద్య కేంద్రాలు, వృత్తి కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు, స్త్రీ కేంద్రాలు మొదలగు వసతులు కల్పించి విద్య మరియు సామాజిక అభివృద్ధి సాధించుట.

ఏడవ పంచవర్ష ప్రణాళికలో ఉప ప్రణాళిక ద్వారా సమగ్ర ఆర్థిక అభివృద్ధి లబ్దిగా సూక్ష్మము చేపట్టాలని నిర్ధేశించుట జరిగింది. ఈ ప్రణాళికలో ఉప ప్రణాళిక ఆధారముగా వారి జీవన విధానము మెరుగుపరచుటకు ఆదాయము తగని విధముగా పాకీ వృత్తి తగ్గింగుచుటకు, విద్యాభివృద్ధికి, వృత్తి కొరకు ఇతర ప్రాంతాలలకు వెళ్ళుటకు మానవ వనరుల అభివృద్ధికి, దళారుల నియంత్రణ, మాతా శిశు సంక్షేమము సంపాదించుటకు, 75 శాతం షెడ్యూల్డ్ కులాల కుటుంబాలను దారిద్ర్యము నుండి విముక్తి కలిగించుటకు అవకాశము కల్పించబడింది. వ్యవసాయ కార్మికులు, చిన్న మధ్య తరహా రైతులు, చర్మకారులు, మత్స్యకారులు మొదలగు సముదాయాల అభివృద్ధి క్షేమముగా పేర్కొనుట జరిగినది. ముఖ్యమైన సదుపాయాలయిన త్రాగునీరు, మురుగు కాలువల నిర్వహణ, వీధి దీపాలు వేయించుట, ఆరోగ్య పరిరక్షణ, ఎలిమెంటరీ విద్య, వయోజన విద్య మొదలగు సదుపాయాలు కల్పించుటకు అవకాశము కల్పించబడినది. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక (1992-97) లో షద్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు ప్రజలకు సమాజములోని ఇతర ప్రజల మధ్య ఉన్న అంతరాయాలను, అగాధాలను పూడ్చుటకు ప్రాధాన్యత ఇవ్వబడినది. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి అవరోధముగా ఉన్న సమస్యలను గుర్తిచి వాటిని అధికమించుటకు, షెడ్యూల్డ్ కులాలప్రగతి నిరోధక శక్తులను వారి అణచివేతను నిరోధించకుటకు అవకాశము కల్పించబడినది. ఆదాయము పొంది బీదనరకము పోయే విధము ఉపాధి, శిక్షణా కార్యక్రమాలను రూపొందించింది, పారిశుధ్య పనిని నిరోధించి వారికి ప్రత్యామ్నాయ ఉపాధిని కల్పిస్తూ షెడ్యూల్డ్ కులాల స్త్రీల అభివృద్ధి జరిగేలా స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సాహించి వారి సహకారము షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి దోహదపడే విధముగా పరిపాలనా విధానములో మార్పులు చేయవలసి ఉంటుంది..

తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక (1997-2002) ప్రకారము 16.5% నిధులకు బదులు 27.8% నిధులు షెడ్యూల్డ్ కులాల వారికి మరియు 8.1% నిధులకు బదులు 10.8% నిధులు షెడ్యూల్డ్ తెగల వారికి నిధుల ను కేటాయించుట జరిగింది. ప్రత్యేక కేంద్ర సహాయక నిధులను రూ.930 కోట్లు నుండి రూ.1125 కోట్లు రూపాయలకు పెంచుట జరిగింది.

## బిల్లులోని ముఖ్యాంశాలు

షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల నిరంతర ప్రగతితో ఆర్థిక, విద్యా, మానవ వనరుల అభివృద్ధితో పది సంవత్సరాలలో సమానత్వము సాధించి వారికి భద్రత సాంఘిక జీన్నత్వము సాధించుటతోపాటు షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల మధ్య సమతుల్యము సాధించే లక్ష్యముగా రాష్ట్ర ప్రణాళికా నిధులలో షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల జనాభా దామాషా ప్రకారము నిధులను కేటాయించి సమర్థవంతమైన యంత్రాంగము ద్వారా పథకాలను అమలుపరచి వారి సర్వతో ముఖాభివృద్ధిని ఆశిస్తూ ఈ చట్టాన్ని చేయుట జరిగినది.

1. ఽ చట్టము తెలంగాణ రాష్ట్రానికంతా వర్తిస్తుందనీ, గెజిట్‌లో ప్రకటించిన తేదీ నుండి అమలు జరుగుతుందని, పదిసంవత్సరాల తరువాత అమలులో ఉండదు.
2. తెలంగాణ రాష్ట్రము ప్రతి ఆర్థిక సంవత్సరము ప్రణాళికా నిధుల మొత్తము నుండి షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల వారికి వారి జనాభాదామాషా ప్రకారము కేటాయించే నిధులను షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల ఉప ప్రణాళికగా పరిగణించబడుతుంది. ఈ ఉప ప్రణాళికల నిధులను ఆర్థిక సంవత్సర ప్రారంభానికి ఆరు నెలలు ముందు కేటాయించి, రాష్ట్ర ఆర్థిక పద్దుల ఖరారు చేసే నిదులకు అనుగుణంగా మార్పుచేయబడుతుంది.
3. ప్రతీ ఆర్థిక సంవత్సరము ప్రభుత్వముచే ఎంపిక కాబడిన శాఖ మిగతా ప్రభుత్వ శాఖలకు షెడ్యూల్డ్ కులాల మరియు తెగల ప్రణాళికల పనులను పరిశీలించడం కొరకు పంపించవలసి ఉంటుంది. దాని ప్రకారము ఉప ప్రణాళికలు రూపొందించబడతాయి.
4. వివిధ శాఖలు తయారుచేసే ఉప ప్రణాళికలు అభివృద్ధిలోపాలను సవరించేవిగా ఉంటూ, షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల వ్యక్తులకూ కుటుంబాలకు, వారు నివసించే ప్రాంతాల అభివృద్ధికి ఉద్దేశించిన అభివృద్ధి ఫలాలు లబ్ధిదారులకు చేరే విధముగా పథకాలు ఉండాలి. ఈ ఉప ప్రణాళికలు రాష్ట్ర దార్శిక బడ్జెట్, పంచవర్ష ప్రణాళికలు, రాష్ట్ర ప్రాముఖ్యాలకు లోబడి ఉండాలి. ఉప ప్రణాళికలు రాష్ట్ర వార్షిక బడ్జెట్, పంచవర్ష ప్రణాళికలు, రాష్ట్ర ప్రాముఖ్యాలకు వ్యతిరేకముగా ఉండరాదు.
5. ప్రభుత్వ శాఖలు తయారు చేసే ఉప ప్రణాళికలు షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల లోగల ఉప కులాల వారు సమాన లబ్ధిపొందేలా సమతుల్యంగా ఉండాలి.
6. అందరికి సంబంధించిన పథకాలలో ఉప ప్రణాళికలతో సంబంధం లేకుండా అర్హులైన షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల వారికి అందరికి అందుబాటులో ఉన్న సదుపాయాలను కూడా అనుభవించే ఏర్పాటు చేయ్యాలి.
7. ప్రతీ శాఖ, షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి ఆటంకాలను గుర్తించి, వారి అభివృద్ధిలో వారి అవసరాలను, అవసరాల ప్రాధాన్యతలను గుర్తించి, చర్చల ద్వారా అభివృద్ధి పథకాలను రూపొందించవలసి ఉంటుంది.
8. ప్రతీ శాఖ, ప్రతీ సంవత్సరము ఉప ప్రణాళికలను నిర్ధేశించిన సమయములోగా నోడల్ శాఖకు పరిశీలనకు పంపి దాని ఆమోదముతో సాధారణ వార్షిక బడ్జెట్‌లలో పొందుపరచబడుతుంది.
9. వివిధ శాఖలు పంపించిన ఉప ప్రణాళికల ముసాయిదాల షెడ్యూల్డ్ కులాలను నోడల్ ఏజన్సీ మరియు షెడ్యూల్డ్ తెగల నోడల్ ఏజన్సీలు పరిశీలించి నియమ నిబంధనల ప్రకారము ఉన్నదీ లేనిదీ పరిశీలిస్తుంది.
10. ఈ క్రింది నియమ నిబంధనలను ఉప ప్రణాళికలకు నిధులను కేటాయించేటప్పుడు నోడల్ ఏజన్సీలు పాటించవలసి ఉంటుంది.

(ఎ) షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల వారికి ప్రత్యేకముగా ఉపకారిగా ఉండి షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల వ్యక్తులు గాని కుటుంబాలు గాని లబ్ధిపొందే పథకాలకు 100 శాతము నిధులను ఉప ప్రణాళిక నిధుల నుండి కేటాయించాలి.

(బి) షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల నివాస ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే పథకాలకు 100 శాతము నిధులను ఉప ప్రణాళిక నిధుల నుండి కేటాయించాలి. మిగతా ప్రాంతాలలో జనాభా దామాషా ప్రకారము నిధులను కేటాయించవలసిన ఉంటుంది.

(సి) అందరికీ అందుబాటులో ఉన్న సాధారణ పథకాల విషయములో షెడ్యూల్డ్ కులాల తెగల వ్యక్తులకు ఉపయోగికారిగా ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాల మరియు తెగల లబ్ధిదారు దామాషా ప్రకారము ఉప ప్రణాళిక నిధులను కేటాయించవలసి ఉంటుంది.

(డి) మౌలిక సదాపాయాల కల్పనలో ప్రత్యేకముగా షెడ్యూల్డ్ తెగలకు నిధులను కేటాయించడానికి వీల ఽపడినప్పుడు ప్రత్యేకముగా నిర్ణయించిన మేరకు మాత్రమే నిధులను కేటాయించవలసి ఉంటుంది.

11. ఈ చట్టము నిర్ధేశించిన నిబంధలకు అనుకూలముగా ఉన్న అర్థవంతమైన పథకాలను బడ్జెట్ ప్రతిపానలకు ముందు సాంఘిక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమముల నోడల్ ఏజన్సీల అనుమతి పాటించిన వాటిని ఉప ప్రణాళికల క్రింద పరిగణించబడటానికి షెడ్యూల్డ్ కులాల తెగల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన సీటు కౌన్సిల్ ఆమోదము పొందవలసి ఉంటుంది.
12. షెడ్యూల్డ్ కులాల తెగల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన స్టేట్ కౌన్సిల్ ఆమోదము పొందిన బడ్జెట్ మాత్రమే ఆయా శాఖల పద్దులలో సాధారణ వార్షిక బడ్జెట్‌లో ఉప ప్రణాళిక కింద కేటాయించబడుతుంది.
13. ఆర్థిక శాఖలో ఉప ప్రణాళికల అమలుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయబడుతుంది.
14. వార్షిక సాధారణ బడ్జెట్‌లో ఉప ప్రణాళిక క్రింద కేటాయించిన నిధుల మేరకు బడ్జెట్ ఆమోదము తరువాత సంబధిత శాఖలకు నిబంధనల ప్రకారము శాసన సభ బడ్జెట్ రిలీజ్ ఆర్డర్‌ను జారీ చేస్తుంది.

## ముగింపు

షెడ్యూల్డు కులాల ఉప ప్రణాళిక నియమ నిబంధనలు తెలియని కారణముగాను, ఉన్న నియమ నిబంధనలు పాటించనికారణముగాను మొత్తము షెడ్యూల్డు కులాల ఉపప్రణాళిక నిధులలో గిరిజన ఉపప్రణాళికలలో ఎక్కువ భాగము మరియు ఎక్కువ శాతము నిధులు షెడ్యూల్డు కులాల వ్యక్తులకుగాని, షెడ్యూల్డు కులాల కుటుంబాలకుగాని లేక షెడ్యూల్డు కులాలు నివసించే ప్రాంతాల అభివృద్ధికిగాని, షెడ్యూల్డు తెగల వ్యక్తులకుగాని, షెడ్యూల్డు తెగల కుటుంబాలకు గాని నివసించే ప్రాంతాలకు గాని లేక తాండాలకు గాని ఉపయోగపడేవిగాలేవు. ప్రభుత్వ ఉత్తర్వు జీ.ఓ.యం.యస్.నెం.17 ప్రణాళికా శాఖ తేది 07.11.2005 ప్రకారము ప్రణాళికా నిధులలో 16.2 శాతము షెడ్యూల్డు కులాల ఉపప్రణాళికకు, 6.6 శాతము నిధులు కేటాయించవలసి ఉన్నందున ఆమేరకు ఉపప్రణాళికల నిధులలో ఎక్కువభాగము నిధులు సాగునీటి పథకాలకు, రోడ్లు భవనాల నిర్మాణాలకు కేటాయించుట జరిగినది.

రాష్ట్ర ప్రభుత్వము షెడ్యూల్డు కులాల ఉపప్రణాళిక, ఉపప్రణాళికల చట్టము 2013 లక్ష్యాలను, ఉద్ధేశ్యాలను ఆశయాలను ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు వివరించి, షెడ్యూల్డు కులాలు వ్యక్తులకు, కుటుంబాలకు మరియు వారు నివసించే ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే పథకాలకు నిధులను కేటాయించుట ద్వారా షెడ్యూల్డు కులాలు సర్వతోముఖాభివృద్ధికి దోహదపడి, అది అంతిమముగా షెడ్యూల్డు కులాలు ప్రజలకు సభ్యసమాజములోని మిగతా ప్రజల మధ్య ఉన్న అగాధము, అంతరాయాలు తగ్గుటకు దోహదపడుతుందని ఆశిద్దాము.

కోటా మోహన్‌రావు, టి.సిపార్డ్



SthanikaColor27_42_August15.indd 33 15/08/15 3:32 AM

# తెలంగాణ పల్లె ప్రగతి

## తెలంగాణ రూరల్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ ప్రాజెక్ట్ (TRIGP)

**తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్థితి గతులను మార్చడానికి ప్రభుత్వం రూపొందించిన ప్రతిష్టాత్మకమైన కార్యక్రమము "తెలంగాణ పల్లె ప్రగతి" జి.ఓ.యం.యస్.నెం.16, తేది.30.01.2015 ముఖ్యకార్యనిర్వహణాధికారి, సెర్ప్ ద్వారా మొదటి సారిగా ఈ కార్యక్రమానికి బీజం వడింది. తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్నే తెలంగాణ రూరల్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ ప్రాజెక్ట్ అని కూడా అంటారు. ప్రపంచ బ్యాంకు వారి సహకారంతో ఈ ప్రాజెక్టునకు 75 మిలియన్ డాలర్లు (రూ.450 కోట్లు) ఐదు సంవత్సరాల వరకు అందించడం ద్వారా తెలంగాణా రాష్ట్రంలో పేదరికం నిర్మూలనకి సహకరించడం జరుగుతుంది.**

తెలంగాణ రూరల్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో వెనకబడిన 150 మండలాలలో మొదటి దశగా ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసుకోబడిన వెనుకబడిన పేదల ఆదాయాలను, మానవ అభివృద్ధి సేవలను మరియు సామాజిక హక్కులను పెంపొందించబడుతుంది. ఈ ప్రాజెక్టు కాల పరిమితి 1 ఫిబ్రవరి 2015 నుండి 1 ఫిబ్రవరి 2020 వరకు (5 సంవత్సరములు)

### లబ్ధిదారుల ఎంపిక

- చిన్న, మరియు సన్నకారు పేద రైతులు
- షెడ్యూలు కులములు/షెడ్యూలు తెగలు
- ఇతర నిరుపేదలు

### ప్రాజెక్టు వివరణ

తెలంగాణ రూరల్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆర్థిక మరియు మానవ అభివృద్ధి సూచికలను వెనుకబడిన 150 మండలాలలో మెరుగుపరచడం. ఈ ప్రాజెక్టులో 4 భాగాలు కలవు. అవి:

1. వ్యాల్యూ చేయిన్ డెవలప్‌మెంట్
2. మానవ వనరుల అభివృద్ధి
3. డిజిటల్ స్థానిక ప్రభుత్వాలు
4. ఐసిటి, టిఎ మరియు భాగస్వామ్యాలు

ఈ ప్రాజెక్టు నందలి 4 భాగాల గూర్చి వివరంగా తెలుసుకుందాం.

***1. వ్యాల్యూ చేయిన్ డెవలప్‌మెంట్ భాగం -1 :*** ఈ భాగం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా 2,50,000 ల చిన్న మరియు సన్న కారు రైతుల ఆదాయాన్ని 50% ఉత్పాదనల పెంపుదల చేస్తూ తద్వారా మెరుగైన మార్కెట్‌ను కల్పించడం. ప్రాజెక్టులోని ఈ భాగం భూమి లేని పేద ప్రజలకు, చిన్న, సన్నకారు రైతులు, వారు ఉత్పత్తి చేసే వరి, ఎర్రపప్పు, కాయగూరలు, పాలు, పాడి ఇతర్రతావాటికి మంచి అభివృద్ధి అవకాశాలను కల్పిస్తారు.

గ్రామాలలో నివసించే రైతులకు మరియు సంస్థల మధ్య గ్రామంలోనే సంతలను ఏర్పాటుచేసి గ్రామ ఉత్పత్తులను సరియైన ధరలకు, రైతులకు లబ్ధిపొందే విధంగా చేస్తారు.

***2. మానవ వనరుల అభివృద్ధి భాగం-2 :*** మానవ వనరుల అభివృద్ధి చేకూర్చటం కోసం ప్రాజెక్టులోని ఈ భాగం డిమాండ్ మరియు సప్లయ్ రెండింటిని సమం చేస్తోంది. అలాగే నాణ్యమైన సేవలు అందించడానికి అవసరమైన, ఐసిడియస్, ఆరోగ్యం, పారిశుద్ధ్యం వంటి ప్రజా వ్యవస్థలను పటిష్టంచేయడం ద్వారా మానవ వనరుల అభివృద్ధి అవుతుంది.

మానవ వనరుల అభివృద్ధి సూచికలు గ్రామ అభివృద్ధి ప్రణాళికలను మెరుగుగా చేయడానికి దోహదపడతాయి. వినూత్నమైన కార్యక్రమాలను సమర్థవంతంగా సమన్వయ కమిటీల ద్వారా గ్రామ, మండల మరియు జిల్లా స్థాయిలలో పర్యవేక్షించబడుతుంది.

***3. డిజిటల్ స్థానిక ప్రభుత్వాలు భాగం-3 :*** పంచాయతీరాజ్ సంస్థలలో "సమగ్ర సేవా కేంద్రాలు" పౌరుల డిమాండ్‌ను బలోపేతం చేయడం, గ్రామ సామాఖ్య అధ్యక్షులు/స్వయం సహాయక సంఘాలు మరియు సామాజిక సేవలను మెరుగుపర్చటం. ఇది కాక వికలాంగులకు మెరుగైన సేవలను అందించడం. ఇందులో భాగంగా బ్యాంకింగ్ సేవలు, ఇన్సూరెన్స్ సేవలు, ఆసరా పెన్షన్లు మరియు ఉపాధి హామీ పథకంలో కూలి చెల్లించడం, మీ-సేవ మరియు ఈ పంచాయతీ సేవలను అందుబాటులో ఉంచబడతాయి.

***4. ఐసిటి, టిఎ మరియు భాగస్వామ్యాలు భాగం-4***

భాగం-1, భాగం-2, భాగం-3 లలో చెప్పబడిన సేవలను ఒక నిర్దిష్టమైన పద్ధతిలో అందించడం ఈ భాగం ముఖ్య ఉద్దేశ్యం. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని హార్డ్‌వేర్‌తో జతచేస్తూ, గ్రామస్థాయిలో సమాచారము అందించడానికి దోహదం చేస్తుంది.

### ప్రాజెక్టు పెట్టుబడి (ఆర్థిక సహాయం)

ప్రతిపాదిత ప్రాజెక్టు కోసం మొత్తం ప్రాజెక్టు వ్యయం 107 మిలియన్ డాలర్లు (రూ.642 కోట్లు) ఉంటుందని అంచనా వేయబడినది. దీనిలో ప్రభుత్వం యొక్క వాటా 32 మిలియన్లు (రూ.192 కోట్లు) ఉంటుంది. మిగిలిన మొత్తం 75 మిలియన్లు అప్పు రూపంలో ప్రపంచ బ్యాంకు వారు అందజేస్తారు. అంశాల వారీగా మొత్తం ప్రాజెక్టు ఖర్చు సారాంశం ఈ క్రింద ఇవ్వబడినది.

*(గమనిక: 1 యు.ఎస్ డాలర్ 60 రూపాయలు పరిగణిస్తూ)*

### అంచనా ఫలితాలు

***తెలంగాణ రూరల్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ ప్రాజెక్ట్ క్రింద 5 సం॥లలో ఆశించబడే ఫలితాలు.***

1. ఎంపిక చేసిన మండలలాలలోని 2,50,000 పేద ఉత్పత్తి దారులు లక్ష్యంగా ఆదాయాభివృద్ధి చేయడం.
2. 2,50,000 పేద కుటుంబాలు లక్ష్యంగా వారికి తగిన ఆరోగ్యం, పోషన మరియు పారిశుద్ధ్యపు అలవాట్లను పెంపొందించడం.
3. 5,00,000 పేద కుటుంబాలు లక్ష్యంగా వారందరికి మెరుగైన సమాచారం, సామాజిక రక్షణ నమోదు చేసుకోవడం, ఆసరా పెన్షన్లు అందించడం, ఎం.జి.ఎన్.ఆర్.జి.యస్ ద్వారా వేతనాలు ఇవ్వడం.



SthanikaColor27_42_August15.indd 34 15/08/15 3:32 AM

## అమలుకు తగిన ఏర్పాట్లు

తెలంగాణ రూరల్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ ప్రాజెక్ట్ కార్యక్రమాన్ని అమలు చేసే ఏజన్సీ గ్రామ పేదరిక నిర్మూలన సంస్థ తెలంగాణ సెర్ప్ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ). జిల్లాలో డి.ఆర్.డి.ఎ.లు, ఐటిడిఏలు, మండలాలలో మండల సమైక్యలు దీనిని అమలు పరుస్తాయి

పల్లె ప్రగతి ప్రాజెక్టు పాలన మరియు నిర్వహణ కోసం ఈ క్రింది కమిటీలను ఏర్పాటు చేయనైనది.

***1. స్టీయరింగ్ కమిటీ*** – ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం పాలన, విధి విధానాలను రూపొందించడంలో మార్గదర్శకత్వం చేయాలని మరియు ముఖ్యకార్యదర్శి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళా శిశు అభివృద్ధి, ఆర్థిక శాఖ, విద్యా శాఖ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం మరియు ముఖ్యకార్యనిర్వహణాధికారి, సెర్ప్, తెలంగాణ వారు సభ్యులుగా, ఛీఫ్ సెక్రటరీ, తెలంగాణా రాష్ట్రం యొక్క నాయకత్వంలో ఏర్పాటు చేసి సంస్థాగం చేయబడుతుంది. ముఖ్యకార్యదర్శి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ వారు ఈ కమిటి సమావేశం నిర్వహిస్తారు. ఈ కమిటీ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి విధి విధానాలపై మార్గదర్శకత్వం మరియు ప్రభుత్వ జారీ చేసిన సంబంధింత విధానాలను నిర్ధారించడానికి దోహదపడుతుంది.

***2. ప్రాజెక్టు అమలు మరియు సమిక్షా కమిటీ*** – ఈ కమిటీ వివిధ శాఖల అధిపతులను సభ్యులుగా కలిగిఉంటుంది.

ముఖ్యకార్యదర్శి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ అధ్యక్షులు

సంచాలకులు, గ్రామీణాభివృద్ధి శాఖ సభ్యులు

సంచాలకులు, ఆర్థిక శాఖ– సభ్యులు

సంచాలకులు, మహిళా శిశు అభివృద్ధి శాఖ సభ్యులు

సంచాలకులు, ఆరోగ్యం శాఖ సభ్యులు

సంచాలకులు, కుటుంబ మరియు సాంఘిక సంక్షేమ శాఖ సభ్యులు

సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ సభ్యులు

ముఖ్యకార్యనిర్వహణాధికారి, సెర్ప్, (తెలంగాణ) సభ్యులు

ముఖ్యకార్యనిర్వహణాధికారి, సెర్ప్ (తెలంగాణ) వారు ఈ కమిటీకి కన్వీనరుగా ఉంటారు. ఈ కమిటి ప్రాజెక్టు యొక్క వివిధ రంగాలు మరియు వివిధ శాఖలను సమన్వయపరచటానికి, ఏకీకృతం చేయడానికి ఏర్పాటు చేయడమైనది. ఈ కమిటీ వివిధ విభాగాల మధ్య సమన్వయం ఏర్పచటానికి కావలసిన మార్గదర్శకత్వాలు మరియు ప్రాజెక్టు అమలుకు కావలసిన ప్రణాళికలు మొదలైనవి ఆమోదిస్తుంది.

***3. ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యూనిట్***

సెర్ప్ (తెలంగాణ)లో ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యూనిట్‌ను తెలంగాణ పల్లెప్రగతి ప్రాజెక్టు అమలుకోసం రూపొందించబడినది ముఖ్యకార్యనిర్వహణాధికారి, సెర్ప్ (తెలంగాణ) వారి నేతృత్వంలో ఈ యూనిట్ పనిచేస్తుంది. దీనిలో 6 కార్యాచరణ కమిటీలు ఉంటాయి. అవి:

1. వాల్యూ చేన్ డెవెలప్‌మెంట్
2. మానవ వనరుల అభివృద్ధి యూనిట్ (ఆరోగ్యం, పౌష్టికాహారం, ప్రీ స్కూల్స్ మరియు పారిశుద్ధ్యం)
3. ఎన్‌టైటిల్‌మెంట్ సెల్
4. పర్యవేక్షణ మరియు మూల్యాంకణ విభాగము
5. సమాచారం, కమ్యూనికేషన్ మరియు సాంకేతికత విభాగము
6. ఆర్థిక విభాగము

## ప్రాజెక్టు సిబ్బంది

ఈ ప్రాజెక్టు అమలు కోసం వివిధ విభాగాలలో పనిచేసే వారికి కనీస అనుభవం సంబంధిత సామర్థ్యాలు మరియు నైపుణ్యాలు కలిగిన సిబ్బందిని సెర్ప్, తెలంగాణ నుండి నియమిస్తారు. విషయ నిపుణులు/ఎక్స్‌టర్నల్ కన్సల్టెంట్స్/సంస్థలు ప్రాజెక్టుల యొక్క అవసరాన్ని బట్టి నియమించడం జరుగుతుంది.

## పర్యవేక్షణ మరియు మూల్యాంకణము

ప్రాజెక్టు యొక్క ముఖ్య వాటాదారులకు ఖచ్చితమైన అభిప్రాయాలను అందించడానికిక ఈ పర్యవేక్షణ మరియు మూల్యాంకన పద్దతులను రూపొందించడం జరగింది. నిరంతరంగా ఉండే సమస్యలను గుర్తించడానికి గానూ, మరింత లోతైన విశ్లేషణ చేయడానికి ఉపయోగపడే విధంగా ప్రాజెక్టు యొక్క వ్యవస్థను మరియు సామర్థ్యాల పెంపుదలపై పెట్టుబడి పెడుతుంది. ప్రాజెక్టు యొక్క కార్యక్రమాలపై విభాగాల వారీగా సమాయానుసారంగా మూల్యాంకన చేయడం ద్వారా ప్రాజెక్టు యొక్క ప్రభావాన్ని పరిశీలించడం జరుగుతుంది.

## ఆర్థిక వనరుల నిర్వహణ

తెలంగాణా రాష్ట్ర పల్లె ప్రగతికి కావలసిన ఆర్థిక వనరులను సెర్ప్ తెలంగాణ రూపొందిస్తుంది. వార్షిక కార్యక్రమాలు మరియు ఆర్థిక ప్రణాళిక (ఎడబ్ల్యూఎఫ్‌పి) ప్రాజెక్టు యొక్క విభాగాలు, ఉప విభాగాల కార్యక్రమాలు తమ ఉప కార్యక్రమాల ఆధారంగా వార్షిక కార్యచరణ ప్రణాళిక ఆధారంగా ఏకమొత్తంగా నిధులను అందుకుంటుంది.

ఎ) చెల్లింపి ఏర్పాట్లు – తెలంగాణ ప్రభుత్వం యొక్క బడ్జెట్ ఆధారంగా ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని ఖర్చులను భరించడానికి ముందుగానే డబ్బును ఇవ్వడం జరుగుతుంది. వాస్తవ వ్యయం ఆధారంగా ఈ డబ్బును తిరిగి చెల్లించడం జరుగుతుంది.

బి) ప్రొక్యూర్‌మెంట్ నిర్వహణ– ప్రపంచ బ్యాంకు మార్గదర్శకాల ఆధారంగా ప్రొక్యూర్‌మెంట్ నిర్వహణ చేపట్టబడతాయి. సామాగ్రి పనులు మరియు ఇతర సేవలు, ఐ.బి.ఆర్.డి ఋణాలు ఐ.డి.ఎ ఋణాలు మరియు ప్రపంచ బ్యాంకు ద్వారా అందిన గ్రాంట్లు జనవరి 2011ను జూలై 2014గా సవరణ చేయడమైనది. ఈ ప్రొక్యూర్‌మెంట్ పి. ఎమ్. యు స్థాయిలో అవుతుంది మరియుకమ్యూనిటీ ప్రొక్యూర్‌మెంట్ జిల్లా సమాఖ్య మరియు మండల స్థాయిలలో జరుగుతుంది.

సి) ఎ మరియు బి లో సూచించిన విధంగా ఈ ప్రాజెక్టు కోసం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, ఐ.డి.ఎ (ఇంటర్‌నేషన్ డెవలప్‌మెంట్ అసోషియేషన్) అప్పు రూపంలో 75 మిలియన్లు (రూ.450 కోట్లు) మంజూరి ఆమోదము తెలుపడమైనది.

డి) వ్యవసాయంపై ఆదాయాభివృద్ధి మరియు మానవ అభివృద్ధి సేవలు సామాజిక హక్కును పొందడానికి రాష్ట్రంలోని 150 మండలాల నుండి పేద కుటుంబాలను ఎంపిక చేయడం జరిగినది.

ఇ) సి.ఇ.ఓ సెర్ప్, తెలంగాణ ఈ ప్రాజెక్టు పై రోజువారీ సమీక్ష మరియు ఆశించిన ఫలితాలపై పర్యవేక్షణ చేస్తారు.

'తెలంగాణ పల్లెప్రగతి' కార్యక్రమం వల్ల ఈ 5 సంవత్సరాలలో పేదరికం నిర్మూలనకి పాటుపడుతూ తెలంగాణా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 'గ్రామజ్యోతి' కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని చేరుకునే దిశగా అడుగులు వేద్దాం.

*– కుసుమ మాధురి, టిసిపార్డ్*



SthanikaColor27_42_August15.indd 35 15/08/15 3:32 AM

# తెలంగాణాకు హరిత హారం

**'పచ్చని చెట్లు-ప్రగతికి మెట్లు' చెట్ల పెంపకానికి ప్రగతికి ఉన్నటువంటి సంబంధం ఏమిటి.?**

**పచ్చని చెట్లు వున్న ప్రాంతాలు చూడటానికి ఆహ్లాదకరంగా ఉండటవే కాక ప్రజానీకానికి పలు ప్రయోజనాలు చేకూర్చుతూవున్నాయి. ముఖ్యంగా చెట్లు వాతావరణ కాలుష్య నివారణలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయనడం జగమెరిగిన సత్యం. హానికరమైన కార్బన్‌డయాక్సైడ్‌ను గ్రహించి జనసమూహానికి అవసరమైన ఆక్సిజన్ వాయువును విడుదల చేయడం పచ్చని చెట్ల ప్రత్యేకత.**

కొన్ని మొక్కలు పూలు,పండ్లు అందజేసి ఫలసాయాన్ని అందిస్తే మరి కొన్ని నీడనిచ్చి వాతావరణంలోని వేడిని తగ్గించడం, కొన్ని మానవాళికి అవసరమైన కలపను, వనమూలికలను, ఔషధాలను అందించడం జరుగుతుంది. వెరసి ఆ ప్రాంతం ఒక ఆరోగ్యకర వాతావరణాన్ని సంతరించుకుని తద్వారా ప్రగతి పధానికి బాటలు వేయడం గమనించదగ్గ అంశం. పచ్చని చెట్ల సమూహం వనాలుగా, అడవులుగా ఏర్పడి వివిధ రకాల వన్యప్రాణులకు, పశుపక్షాదులకు నిలయంగా మారడం వాస్తవ విషయం.

ప్రస్తుత సరళిలోనే మన భూగోళం వేడెక్కుతూ వాతావరణ మార్పులు పెరుగుతూపోతే భవిష్యత్ దశాబ్దాలలో బ్రతుకు దుర్భరమై, మానవుడితోపాటు వివిధ రకాల జీవరాశుల మనుగడకే ముప్పు వస్తుందని ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఇలా జరగడానికి ముఖ్యకారణం, ప్రమాదకర వాయువులు పర్యావరణంలోకి అధికంగా చేరుకోవడమేనని వారు నిర్ధారించారు. ఈ పరిస్థితికి దారితీసినట్లుగా శాస్త్రజ్ఞులు పేర్కొంటున్న అంశాలలో అడవుల తరుగుదలతోపాటు చెట్లు నరికివేయడం ఒకటి. ఎందుకంటే పర్యావరణంలోనికి విడుదలవుతున్న కార్బన్‌డైయాక్సైడ్‌ను సంగ్రహించి ప్రాణాధారమైన ఆక్సిజన్ వాయువును వెదజల్లే చెట్ల సంఖ్య తగ్గిపోతున్నది.

పూర్వం మన పెద్దలు ప్రతి గ్రామానికి ఒక చెరువు, ఒక తోపు (వనం) ఒక గ్రామనత్తం (ఖాళీస్థలం)ఏర్పాటు చేసే వారు. కారణం చెరువుల ద్వారా త్రాగు, సాగునీరు అందించడం. తోపు (వనం) ద్వారా గ్రామంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించడం, వనభోజనాలకు ఉపయోగించుకొవడం అలాగే గ్రామ ఖాళీస్థలంలో సంత మార్కెట్లు, పశువులు సంతలు జరుపుకోవడం ఆనవాయితీ.

అయితే కాలానుగుణంగా చెరువులు దురాక్రమణలకు గురికావడం, వనాలను వివిధ అవసరాలకోసం ధ్వంసం చేయడం, ఆక్రమించుకొవడం అలాగే ఖాళీస్థలాలలో ఆక్రమ నిర్మాణాలు సర్వసాధారణమైపోయి పై గ్రామ ఉమ్మడి ఆస్తులు కనుమరుగైపోయే పరిస్థితులు ఏర్పాడ్డాయి.

ఇది గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో అనువైన చోట్ల అనువైన మొక్కలు పెంపకాన్ని చేపట్టి పచ్చదనాన్ని ప్రోత్సాహించడంకోసం 'హరిత హారం' అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది.

ఈ పథకం క్రింద వచ్చే మూడేళ్ళలో 230 కోట్ల మొక్కలను నాటేందుకు కార్యచరణ జూలై మొదటివారంలో మన ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా ప్రారంభమయింది. ఈ 230 కోట్ల మొక్కలలో 100 కోట్లు అటవీప్రాంతాలలో నాటబడతాయి. మిగిలిన 130 కోట్ల మొక్కలలో 120 అరణ్యేతర ప్రాంతాలలోను,10 కోట్లు హెచ్ఎండిఏ పరిధిలోను నాటబడతాయి.

***ముఖ్యంగా ఈ పథకం లక్ష్యాలు మూడు:***

1. క్షీణించిన అడవుల పునరుజ్జీవనం
2. ఉన్న అడవులను కాపుడుకోవడం.
3. భారీస్థాయిలలో చెట్లు నాటడం తద్వారా భూమిలో తేమను నిలబెట్టడం.

కార్యక్రమ సక్రమ అమలుకు గ్రామంలో ఎన్నికకాబడిన ప్రజాప్రతినిధులు,గ్రామస్థాయి అధికారులు స్వచ్ఛంద సేవకులు, గ్రామ ఐక్యసంఘసభ్యులు మరియు గ్రామ పెద్దలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని క్రింది విధంగా కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలి.

- ★ మొట్టమొదట మొక్కలు నాటుటకు అనువైన ప్రభుత్వ భూములను, ప్రభుత్వ కార్యలయాలను,రోడ్ల కిరువైపు ఖాళీస్థలాలను మరియు ఇతర ప్రదేశాలను గుర్తించడం.
- ★ ఆయా ప్రదేశాలకు అందుబాటులో వున్నటువంటి నీటి వసతులను గుర్తించడం(మొక్కలకు నీరు అందించుటకు)
- ★ ఆయా ప్రదేశాలలోని భూముల రకాలను తెలుసుకోవడం.
- ★ వ్యవసాయశాఖ,ఉద్యానవనశాఖ మరియు అటవీశాఖ అధికారుల సిఫారులమేరకుఏ ప్రదేశాలలో ఎటువంటి మొక్కలు నాటాలో నిర్ణయించుకోవడం.
- ★ నాటిన మొక్కలకు రక్షణ కల్పించే విధానం.
- ★ నాటిన మొక్కలకు నష్టం కలిగించే వారిపై చర్యలు.
- ★ ఈ కార్యక్రమానికి అనువైన ప్రభుత్వ పథకాలు పట్టికలో ఇవ్వబడ్డాయి

*ఉదా:*

1. ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన పొలాలలో వివిధ ప్రభుత్వ పథకాల క్రింద పండ్లతోటల పెంపకం లేదా కలపనందించే చెట్ల పెంపకం.
2. రైతుల పొలంగట్ల వెంట మరియు వ్యవసాయక్షేత్రాలలోని అంతర్గత రహదారుల వెంట టేకు ఎర్రచందనం మరియు ఇతర కలపనందించే మొక్కల పెంపకం.

***3. ఇందిరమ్మ పచ్చతోరణం పథకం క్రింద పండ్ల తోటల పెంపకం.***

***అనువైన రకాలు (పండ్ల జాతులు) :***

మామిడి – హిమాయత్, బంగినపల్లి, దశేరి మరియు కేసర్.

సపోట– కాలిపట్టి,క్రికెట్‌బాల్.



SthanikaColor27_42_August15.indd 36 15/08/15 3:32 AM

## నాటుకు అనువైన వృక్ష జాతులు

| ప్రదేశం | మొక్కల జాతులు |
|---|---|
| 1. రోడ్డుకు ఇరువైపులా,ప్రభుత్వ ఖాళీ భూములు, కాలువగట్లు మరియు ప్రభుత్వ కార్యాలయాలు | 1. ఫలజాతులైన సపోట, జామ, శీతాఫలం, నేరేడు మరియు మామిడి, నీడనిస్తూ అల్ప ఫల సాయం అందించే చింత, వేప, కానుగ, కేవలం నీడనిచ్చే, సుంకేసుల, దిరిసెనం, పచ్చతురాయి, అడవి తంగేడు, కలపనందించే టేకు మొదలైనవి. |
| 2. మట్టిలోతు తక్కువగా వుండే వాలు ప్రదేశాలు, నీటి లభ్యత తక్కువగా వుండే గుట్టలు ఎగుడు దిగుడు భూములు. | 2. ఫలసాయం అందించే సీతాఫలం, కలప, వంట చెరుకు మరియు పచ్చిమేతనందించే సుబాబుల్, నీడనిచ్చే రావి, మర్రి, జువ్వి. |
| 3. నీరు నిలువ వుండే లోతట్టు భూములు మరియు చెరువుల వెనుకభాగం (Tank fore shore). | 3. రైతు పనిముట్లకు కలపనందించే నల్లతుమ్మ (బాబుల్). |
| 4. చెరువులు మరియు చెక్‌డ్యామ్‌ల గట్లపైన, కాంటూర్ ట్రెంచ్‌ల గట్లపైన. | 4. కానుగ , అడవి తంగేడు మరియు సీతాఫలం. |

పైతెలిపిన వివిధ ప్రభుత్వ భూములే కాకుండా ప్రవేటు వ్యక్తులను, సంస్థలను మరియు రైతులను కూడా వారికి అనువైనరీతిలో మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహించి పచ్చదనాన్నిపెంపొందించవచ్చు.

జామ – లక్నో 49, అలహాబాద్ సఫేద్.

సీతాఫల్ – బాలానగర్

నేరేడు – నరేంద్ర, జె-32 మరియు స్థానికంగా లభించే మేలు రకాలు.

***మొక్కల ఎంపిక, నాటుట మరియు తదుపరి చర్యలు***

★ పై రకాల మొక్కలను కనీసం 2 సంవత్సరాల వయస్సు తక్కువ కాకుండా నమ్మకమైన నర్సరీల నుండి మాత్రమే సేకరించుకోవాలి.
★ మొక్క నాటటానికి రకాన్ని బట్టి అర మీటరు నుండి ఒక ఘన మీటరు వరకు గుంతను ఏర్పాటు చేయడం.
★ మొక్క నాటే ముందు సిఫారుసు మేరకు సేంద్రీయ మరియు రసాయనిక ఎరువులు వాడటం.
★ సిఫారసు మేరకు మొక్కకు మొక్కకు మధ్య దూరాన్ని పాటించడం.
★ మొక్కలను సకాలంలో, సరియైన పద్ధతిలో అనువైన నేలలో నాటుకోవాలి.
★ నాటిన వెంటనే తగిన నీటి వసతిని మరియు రక్షణ ఏర్పాటు చేసుకోవాలి.
★ వీలైనచోట మొక్క మొదలు చుట్టూ కందకపు గుంత (ట్రెంచ్‌పిట్) ఏర్పాటు చేయడం ద్వారా మొక్కలకు రక్షణ కల్పించడం అలాగే వర్షపు నీరు నిల్వ ఉంచడం.
★ వర్షపు నీటి నిల్వ కోసం మొక్కకు మొక్కకు మధ్య 3 ఇ 1ఇ1 మీటర్ల కందకాలు తవ్వడం, మట్టిని వాలుకు క్రింది వైపు వేయడం.

ఇతర మొక్కలను అటవీశాఖ లేదా ఇతర ప్రభుత్వ నర్సరీల నుండి ఉచితంగా పొందవచ్చు.

పై కార్యక్రమం విజయవంతానికి అందుబాటులో వున్న ప్రభుత్వ పథకాలు (మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమగ్ర నీటి పరీవాహక అభివృద్ధి పథకం,జాతీయ ఉద్యాన పంటల పథకం) వినియోగించుకోవచ్చు.

అలాగే విద్యాసంస్థలు, కార్పొరేట్ ఆఫీసులు, బ్యాంకులు మరియు ఇతరం దాతల సహకారంతో మొక్కలకు శాశ్వత రక్షణ వలయాలను ఏర్పాటు చేయవచ్చు. దీనికి తోడుగా గ్రామ సమీపంలోని కొండలు, గుట్టలలో వర్షం పడిన రోజున రెండు, మూడు రోజులు ముందుగా నీటిలో నానబెట్టిన 'సుబాబుల్' విత్తనాన్ని ఎక్కువ మోతాదులో వెదజల్లడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు.

***పచ్చదనాన్ని పెంపొందించడం వల్ల కలిగే లాభాలు:***

ా పర్యావరణ పరిరక్షణ.

★ కాలుష్య నివారణ.
★ వర్షపు నీటి పారుదలను అరికట్టి భూమిలోకి ఇంకింపజేయడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించడం.
★ నేలకోతను నివారించడం.
★ ఉష్ణోగ్రత తీవ్రతను తగ్గించడం.
★ వర్షాలను ఆకర్షించడం.
★ ఫలసాయాన్ని,కలపను పొందడం ద్వారా గ్రామ పంచాయితీకి అదనపు ఆదాయాన్ని సమకూర్చడం
★ పశుపక్ష్యాదులకు ఆశ్రయం కల్పించడం.
★ వివిధ ఫలాలు గ్రామంలోనే ఉత్పత్తి చేయడం.
★ మొత్తం గ్రామ పరిధిలో ఒక ఆహ్లాదకరమైన పశుపక్ష్యాదులకు ఆశ్రయం కల్పించడం.
★ వివిధ ఫలాలు గ్రామంలోనే ఉత్పత్తి చేయడం.
★ మొత్తం గ్రామ పరిధిలో ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం.

పక్కా ప్రణాళికతో,ప్రజలను చైతన్య పరచి వారి భాగస్వామ్యంతో 'హరితహారాన్ని' అమలు చేస్తే పచ్చని తెలంగాణా రాష్ట్రం సాధ్యమే.

*– జి. జయపాల్‌రెడ్డి, టిసిపార్డ్*



SthanikaColor27_42_August15.indd 37 15/08/15 3:32 AM



# మిషన్ కాకతీయ - పనితీరు

తెలంగాణ గ్రామీణ ప్రజానీకానికి జీవనాధారం చెరువు. పల్లెకు ప్రాణమైన చెరువులు గత దశాబ్దకాలంగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. చెరువులు బాగు పరిచి వాటి నీటినిల్వ సామర్థ్యం పెంచకపోతే ఇక భవిష్యత్ లేదని ప్రభుత్వం గుర్తించింది. చిన్న నీటి వనరులను పునరుద్ధరించాలని సంకల్పించింది. ఈ మేరకు సర్వే జరిపింది. తెలంగాణలో 46,531 చెరువులు ఉన్నాయని, ఆ చెరువులు, కుంటల క్రింద 10 లక్షల హెక్టార్ల ఆయకట్టు ఉందని గుర్తించింది చెరువులను పునరుద్ధరించి ఆయకట్టును కాపాడాలనే సంకల్పంతో మిషన్ కాకతీయ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ. 2,083 కోట్లు కేటాయించింది. అవసరమైన మేరకు నిధులు సమకూర్చడానికి ప్రణాళిక రూపొందించింది. చెరువు పనులు త్వరగా పూర్తి చేసిన గ్రామాలకు ప్రత్యేక నజరానాలను ప్రకటించింది.

ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కాకతీయ మిషన్‌ను అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంగా చేపట్టారు తెలంగాణలోని అన్ని జిల్లాలు తిరిగారు. చెరువుల పూడికతీత వల్ల జరిగే ప్రయోజనాలపై ప్రజలను చైతన్యవంతం చేశారు. స్వయంగా పలుగు, పార పట్టి చెరువుల పూడిక పనులకు శ్రీకారం చుట్టారు. 2014 ఏప్రిల్ 26న నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని చెరువు పూడికతీత పనులతో చంద్రశేఖర్ రావు కాకతీయ మిషన్ ప్రాధాన్యతను తెలంగాణ ప్రజానీకానికి తెలియపరిచారు.

1974లో బచావత్ అవార్డు కింద గోదావరి, కృష్ణా బేసిన్ ద్వారా 265 టిఎంసిల నీరు తెలంగాణలోని చిన్న నీటి వనరులకు కేటాయించిందని, ఈ నీటి ద్వారా తెలంగాణలోని 46 వేల చెరువులు నింపినట్లయితే మూడు సంవత్సరాల వరకు కరువు దరి చేరదని వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల చెరువుల్లో పూడికలు పెరిగిపోయాయని పూడికలు తొలగించి తెలంగాణను సస్యశ్యామలం చేయడానికి ప్రతి ఒక్కరు

చెరువు పునరుద్దరణ కార్యక్రమంలో భాగంగా పూడికలు తీసి చెరువుల కుంటల నీటి నిల్వ సామర్థ్యం పెంచడం జరుగుతుంది. తొలగించిన పూడికను రైతుల తరలించుకుపోయి తమ పంట పొలాల్లో పరచడం జరుగుతుంది చెరువు కట్టలను బలోపేతం చేస్తున్నారు. చెరువు అలుగు, తూములను మరమ్మత్తు చేయడం, క్రాస్ డ్రైనేజ్ స్ట్రక్చర్‌లను మరమ్మత్తు చేయడం జరుగుతుంది. చెరువుల్లో పెరిగిన తుమ్మచెట్లను నరికి వేయడం, గుర్రపు డెక్క, లొట్టపీసు మొక్కలను తొలగించడం జరుగుతుంది. గొలుసుకట్టు చెరువులను బాగు చేసుకోవడం, కట్ట బలోపేతానికి సరిపడే మొరం పూడిక మట్టిని వాడుకోవడం అవసరమైన చోట్ల ఫీడర్ ఛానల్లను రీ సెక్షన్ చేయడం పూడిక తీయడం, చెరువుల శిఖం భూములను కబ్జాల బారి నుండి రక్షించడం మొదటి దశలో ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గం కేంద్రంలో ఒక పట్టణ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి పర్చడం లాంటి కార్యక్రమాలు కాకతీయ మిషన్ కింద తెలంగాణ అంతటా కొనసాగుతున్నాయి.

సహకరించి కాకతీయ మిషన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

గత ఏప్రిల్‌లో ప్రారంభమైన మిషన్ కాకతీయ పనులు ఊపందుకున్నాయి. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పనులు కొనసాగుతున్నాయి. కొన్ని జిల్లాల్లో పనులను పూర్తి చేశారు. కొన్ని జిల్లాల్లో పనులు చివరి దశలో ఉన్నాయి. సాగునీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు ప్రతి నిత్యం చెరువుల పూడిక తీత పనులను సమీక్షిస్తున్నారు. అక్రమాలు తావులేని విధంగా నిర్ధిష్ట ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు.

పల్లె ప్రజల నుండి మిషన్ కాకతీయకు సంపూర్ణ మద్దతు లభిస్తుంది పలుగు, పార పట్టుకొని తరలి వచ్చే జనంతో పూడికతో నిండిపోయిన చెరువుగట్టు ప్రాంతాలు జనంతో నిండిపోయాయి సాంప్రదాయ బతుకమ్మలు, బోనాలు, పీర్ల ఊరేగింపు, కోలాటాలు, యక్షగానాలు, డప్పు వాయిద్యాలతో చెరువు పరిసరాల్లో పండుగ వాతావరణం కనిపించింది.

మైనర్ ఇరిగేషన్ తెలంగాణలు మేజర్ ఇరిగేషన్ అనే వాస్తవాన్ని కాకతీయ మిషన్ కార్యక్రమంతో ప్రభుత్వం గుర్తు చేస్తుంది. తెలంగాణ గ్రామీణ వ్యవస్థకు చెరువే ఆధారం అనే వాస్తవాన్ని ప్రజలందరికీ తెలియచేస్తుంది. కాకతీయ కాలం నాటి నుండి అసఫ్ జామీ, కుతుబ్‌షాహీల పాలన సాగినంత కాలం తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల నిర్మాణం పెద్ద ఎత్తున జరిగింది పాత చెరువులను పరిరక్షిస్తూనే, నిజాం పాలకులు కూడా కొత్త చెరువులను నిర్మించడం జరిగింది. ప్రతి పల్లె చెరువు నిర్వహణ సజావుగా సాగడం వల్లనే అప్పట్లో వ్యవసాయం లాభసాటిగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణలో చెరువులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. నిండుగా నీటితో కలకలలాడిన అనేక చెరువులు శిధిలావస్థకు చేరాయి.

> కాకతీయ రెడ్డి రాజులను గుర్తుకు తెచ్చుకుంటూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని ప్రారంభించి చైతన్యాన్ని రగిలించారు గతాన్ని స్మరించుకుంటూ, భవిష్యత్తును నిర్మించుకోవాలనే ఉద్దేశంతో కాకతీయుల కాలం నుండి తెలంగాణకు కల్పతరువుగా భాసిల్లుతున్న చెరువుల పునరుద్దరణకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు వెయ్యేండ్ల క్రితమే కాకతీయ రెడ్డి రాజులు వాటర్‌షెడ్ అంటే ఏమిటో ప్రపంచానికి చాటి చెప్పారని గుర్తు చేశారు. ఆనాటి చెరువులను పునరుద్ధరించుకొని మన బతుకులు మనం బతకడానికి ముందుకు రండని ముఖ్యమంత్రి కొన్ని కార్పోరేట్ సంస్థలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మరికొన్ని సంస్థలు చెరువులను దత్తత తీసుకుంటామని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాయి. చెరువు పునరుద్దరణకు అయ్యే ఖర్చును పూర్తిగా భరించిన పక్షంలో వారి పేరు చెరువుకు పెట్టడానికి అభ్యంతరం లేదని ప్రభుత్వం ప్రకటించడంతో పలువురు ప్రవాస తెలంగాణ వాసులు తమ స్వగ్రామల్లోని చెరువుల పునరుద్దరణకు అయ్యే ఖర్చులను ప్రభుత్వానికి అందచేసి సొంత గ్రామంపై తమకు ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. ఫలితంగా ప్రజా ఉద్యమంగా కాకతీయ మిషన్ కార్యక్రమాలు సాగిపోతున్నాయి.

> కాకతీయ మిషన్ కార్యక్రమంలో భాగంగా పూడిక మట్టిని తమ పొలాల్లో వేసుకున్న రైతులు మంచి దిగుబడి వస్తుందనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు పూడిక మట్టిలో సూక్ష్మ పోషకాలు మంచి పోషక శక్తిగా మారి పంటల దిగుపడి పెరగడానికి దోహదపడుతుందని పేర్కొంటున్నారు. పూడిక మట్టిని ఉపయోగించిన గ్రామాల్లో ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపి మరిన్ని విషయాలును వెల్లడించారు. పూడిక మట్టిని వినియోగించడం వల్ల పంట పొలాల్లోని నేలలో తేమను నిలుపుకొనే సామర్థ్యం 4 నుండి 7 రోజులకు పెరిగిందని నిర్ధారించారు. హెక్టారుకు రూ. 2,500 నుండి రూ. 3,750 ల వరకు రసాయన ఎరువుల వాడకం తగ్గిందని తేల్చారు మొక్కజొన్న పంట దిగుబడి హెక్టారుకు 700 కిలోలు పెరిగిందన్నారు. పత్తి పంట దిగుబడి హెక్టారుకు 1000 కిలోలు పెరిగిందని నిర్ధారించారు. మొక్కల సంఖ్య పెరగడం, మొక్కల ఎత్తు పెరగడం కూడా పూడిక మట్టి వినియోగంతో సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఫలితంగా రైతులు చెరువుల్లోని పూడిక మట్టిని తమ పొలాలకు తరలించడానికి ఆసక్తి కనబరుస్తున్నారు.

చెరువుల వైభవం తగ్గిన కొద్దిగా ఆ చెరువులపై ఆధారపడిన గ్రామీణులు వివిధ వృత్తుల వారు, రైతులు, అష్టకష్టాలపాలయ్యారు. పంటలు లేక వలసలు వెళ్లారు. కుల వృత్తులకు ఆదరణ లేక గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నమైంది. చెరువుల పునరుద్ధరణతో పల్లెలకు జవజీవాలు తెచ్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది వేల కోట్ల వ్యయంతో చెరువులను పునరుద్ధరించి నీటి నిల్వలను పెంచడానికి బృహత్తర కార్యక్రమం చేపట్టింది ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుంది "మా ఊరు–మా చెరువు " అనే స్ఫూర్తితో గ్రామీణులు చెరువుల పునరుద్దరణ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. ఆయకట్టు దారులు సంతోషంతో ఉప్పొంగిపోతున్నారు ఇక పొలం దున్ని పంటలు పండించగలం అనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు వాగులు, ఒంకల నుండి వృధాగా పోయో వాన నీటిని పరిరక్షించడం, వర్షం నీటిని చెరువుకు మళ్లించడం, కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని గ్రామాలకు బచావత్ అవార్డు ప్రకారం నీటిని మళ్లించి చెరువులు నింపుకోవడం కోసం ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఇప్పుడు తెలంగాణ పల్లెల్లో మిషన్ కాకతీయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి ఏ పల్లెలో చెరువు చూసినా ప్రొక్లెయినర్లు, ట్రాక్టర్లు, పలుగు, పారలు చేతపట్టిన జనంతో సందడిగా కనిపిస్తున్నాయి తమ బతుకుతెరువైన చెరువుల పరిరక్షణకు ఊరు ఊరంతా కదలి వస్తుంది ప్రజా ప్రతినిధులు, మంత్రులు కూడా తలపాగచుట్టి, పలుగు, పార చేపట్టి మిషన్ కాకతీయ పనుల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామీణ ప్రజలు కూడా అంతే ఉత్సాహంతో చెరువులను పునరుద్దరించుకుంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెరువుల పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. అక్రమాలకు తావు లేని విధంగా కార్యాచరణ అమలు జరగడానికి ప్రభుత్వం నిరంతరం నిఘాను కట్టుదిట్టం చేసింది. ప్రజల భాగస్వామ్యంతో పనులు జరిపించడం వల్ల నాణ్యత పెరుగుతుందని గుర్తించడం జరిగింది. ప్రతి పల్లె పాడి పంటలతో హరిత వనంగా మారబోతుంది.

*–డా॥ కె. ఆసయ్య, హెడ్, సి.ఎం.పి*



SthanikaColor27_42_August15.indd 39 15/08/15 3:32 AM

# తెలంగాణలో ఆహార భద్రత

**స్వతంత్ర్యం వచ్చినప్పటి ఎన్నో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడినాయి. అందులో ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ఒకటి ఆహార భద్రత.**

స్వతంత్ర్యం వచ్చినప్పటినుండి నిరుపేదలకు సబ్సిడీతో నిత్యావసర సరుకులను ప్రభుత్వ పరంగా అందచేయడం జరుగుతుంది. కానీ దానికి ఒక చట్టం అంటూ లేదు. అందుకోసమే భారత ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టం ప్రవేశపెట్టింది. ఇది జులై 5, 2013 నుండి అమల ులోనికి వచ్చింది.

- ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పౌర సరఫరా పథకం నుండి అర్హులైన వారికి రాయితీపై ఆహార ధాన్యాలు పొందే హక్కు ఈ చట్టం ద్వారా కల్పించబడింది.
- గర్భవతులు మరియు పాలిచ్చే తల్లులకు జాతీయ సహాయం క్రింద ఉచిత భోజనం డెలివరీ అయిన ఆరు నెలల వరకు పొందవచ్చు.
- గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార లోపం గల పిల్లల ను గుర్తించి వారికి పై చూపబడిన పద్ధతిలో పౌష్టికాహారం సరఫరా చేయుట
- ఒకవేళ పౌష్టికాహార సరఫరా చేయలేని పరిస్థితులలో ప్రభుత్వం ద్వారా ఆహార భద్రత భృతి పొందుటకు పౌరులకు హక్కు కలదు.
- దీనికి రాష్ట్ర ప్రభుత్వం సరియైన నియమాలు జారీ చేయబడాలి.
- రేషన్‌కార్డు మాత్రం 18 సం॥లు నిండిన ఆడవారి పేరున ఇవ్వాలి.
- రేషన్‌కార్డు గలవారి జాబితా ముఖ్యమైన ప్రదేశంలో ప్రదర్శించాలి.
- ఆహార భద్రతా పథకంలో వచ్చు సమస్యలను పరిష్కరించుటకు ప్రతిస్థాయిలో అనగా రాష్ట్ర, జిల్లా మండలం మరియు గ్రామపంచాయతీ స్థాయిలో నిఘా కమిటీ ఏర్పాటు చేయాలి.

తెలంగాణ ప్రభుత్వం జి.ఓ.నెం.9, పౌరసరఫరాల శాఖ, తేదీ:16‌072015 నాడు ప్రతిస్థాయిలో నిఘా కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీచేయబడినవి.

గ్రామపంచాయతీ స్థాయి కమిటీ నిఘా కమిటీకి సర్పంచు అధ్యక్షునిగా, గ్రామ రెవిన్యూ అధికారి మెంబర్ కన్వీనియర్‌గా ఈ క్రింది సభ్యులతో నిఘా కమిటీ ఏర్పాటు చేయబడినది.

1. సర్పంచ్ – ఛైర్‌పర్సన్
2. మెంబర్, యం.పి.టి.సి సభ్యులు (ఆ గ్రామనికి చెందిన వారు) – మెంబర్
3. ఇద్దరు వార్డుసభ్యులు (ఒకరు మహిళా సభ్యులు) – మెంబర్
4. ఐ.కె.పి గ్రామ సమాఖ్య అధ్యక్షుడు
5. సర్పంచ్‌చే నామినేట్ చేయబడిన మహిళా ప్రతినిధి
6. సర్పంచ్‌చే నామినేట్ చేయబడిన యస్.టి ప్రతినిధి
7. సర్పంచ్‌చే నామినేట్ చేయబడిన యస్.సి ప్రతినిధి
8. సర్పంచ్‌చే నామినేట్ చేయబడిన అనాథ
9. సర్పంచ్‌చే నామినేట్ చేయబడిన అంగవైకల్యం కలిగిన అనాథ
10. పంచాయతీ కార్యదర్శి
11. గ్రామ రెవిన్యూ అధికారి

పై కమిటీ ప్రతి నెల మొదటి సోమవారం సమావేశమై గ్రామపంచాయతీ పరిధిలోని చౌకధరల దుకాణం పనితీరును సమీక్షించడంతో పాటు ఈ క్రింది విషయాలు సమీక్షించాలి.

1. గత సమావేశంలో నిర్ణయాలపై తీసుకున్న చర్య నివేదిక పై సమీక్ష
2. గ్రామస్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఆహార ధాన్యాల లభ్యత
3. చౌకధరల దుకాణమునకు సరఫరా అయిన నిత్యావసర వస్తువుల వివరములు మరియు వాటి పంపిణీ
4. ప్రతి నెల మొదటి తారీకు చౌకధరల దుకాణాల వారిగా ఉన్న నిత్యావసర వస్తువుల స్టాకు
5. చెల్లించబడిన ధర మరియు రవాణా ఖర్చులు
6. సరైన తేదీలో యం.ఎల్.ఎస్ పాయింట్ నుండి డీలర్ తీసుకున్న సరుకుల పరిశీలన
7. యం.ఎల్.ఎస్ పాయింట్ నుండి తహశీల్దార్ ఉత్తర్వుల ప్రకారం సరుకులు పూర్తిగా తీసుకున్నారా లేదా
8. సరుకుల నాణ్యత, అమ్మకం రేటు మరియు తూకంలో వ్యత్యాసం మొదలగు వాటి ఫిర్యాదుల గురించి చర్చ
9. ఇంకా చాలా విషయాలపై గ్రామపంచాయతీ స్థాయి ఆహార నిఘా సంఘం చర్చించవచ్చు.

ఏదేని అధికారి ఆహారభద్రత పథకంలోని ఫిర్యాదులను విచారించు కమీషను, అధికారి తప్పు చేసినట్లు నిర్ధారణ జరిగినప్పుడు రూ.5,000/ల వరకు అపరాధ రుసుము విధించవచ్చు.

– **శంకరయ్య,** టిసిపార్డ్



SthanikaColor27_42_August15.indd 40 15/08/15 3:32 AM

# త్రాగునీరు మరియు పారిశుద్ధ్యం – గ్రామ పంచాయితీల పాత్ర

## త్రాగునీరు

గ్రామ పంచాయితీ స్థాయిలో త్రాగునీటి సరఫరా గ్రామ అభివృద్ధిపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ప్రభావం చూపుతుంది. త్రాగునీటి వనరులను గుర్తించడం, త్రాగునీటి సరఫరాకు కావాల్సిన వ్యవస్థలను రూపొందించుకోవడం, సరిపడా పరిమాణాన్ని, తగు నాణ్యతను పాటిస్తూ అన్ని కాలాల్లో నీటి సరఫరా చేయడంలో మన గ్రామ పంచాయితీలు రాజ్యాంగ బద్ధంగా తమకు సంక్రమించిన బాధ్యతల నిర్వహణలో నిమగ్నమై ఉన్నారు.

అయితే త్రాగునీటి సరఫరా విషయంలో అంతాసవ్యంగా ఉందనుకుంటే పొరపాటే, ఈ విషయంగా మన గ్రామ పంచాయితీలు ఇంకా ఎంతో అభివృద్ధి సాధించవలసి ఉంది. నేటికీ త్రాగునీటి విషయంగా మన పంచాయితీల్లో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

### *త్రాగునీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలు*

- ★ త్రాగునీరు కుళాయిల ద్వారా సమయానికి, తగినంత నీరు సరఫరా కాకపోవడం
- ★ అన్ని కాలలలో సరఫరా జరగకపోవడం
- ★ నాణ్యత లేని త్రాగునీరు సరఫరా అవ్వడం
- ★ కొన్ని వీధులకు (ఎత్తు ప్రాంతాలకు) నీరు అసలు సరఫరా కాకపోవడం

### *తత్ఫలితంగా కలిగే దుష్ప్రభావాలు*

- ★ దూర ప్రాంతాల నుండి త్రాగునీరు తీసుకు రావడం వల్ల విలువైన సమయం వృధా అవడం
- ★ బడికి వెళ్ళే పిల్లల చదువుకు ఆటంకం కలుగడం.
- ★ పబ్లిక్ కుళాయిలు/ ట్యాంకుల దగ్గర పొడవైన క్యూ ఉండటం, కొన్ని సంధర్భాలలో అయితే ఆ క్యూ రాత్రి వరకు కొనసాగడం
- ★ ప్రజల ఆరోగ్యం పాడవడం (ముఖ్యంగా మహిళలు)

ప్రతి గ్రామ పంచాయితీ త్రాగునీటి సరఫరాకై సమగ్ర ప్రణాళిక తయారు చేయునప్పుడు పైన చెప్పిన సమస్యలను దృష్టిలో వుంచుకొని, పరిష్కారాలతో కూడిన ప్రణాళిక తయారు చేయడంతో పాటు ప్రణాళిక తయారీలో క్రింది ముఖ్య విషయాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి.

1 నీటి వనరుల లభ్యత (భూ ఉపరితల నీరు/ భూగర్భ జలాలు)

2 వనరులు చాలినంతగా ఉండేటట్లు చూసుకోవడం (పరిమాణం)

3 నీరు నాణ్యత కలిగి ఉండడం (రసాయనిక/ బాక్టీరియా రహిత త్రాగునీరు)

4 వనరులు సుస్థిరంగా కొనసాగేలా చూసుకోవడం (దీర్ఘ కాలం పాటు)

5 తగిన నీటి సరఫరా వ్యవస్థ (చేతి పంపు/ సింగిల్ విలేజ్ స్కీమ్/ మల్టీ విలేజ్ స్కీమ్ మొదలైనవి)

### *త్రాగునీటి సరఫరా విషయంగా తెలుసుకోవలసిన కొన్ని ప్రశ్నలు, జవాబులు.*

**ప్ర. గ్రామ పంచాయితీ పరిధిలో త్రాగునీటి అందుబాటు అంటే ఏమిటి?**

**జ.** జాతీయ గ్రామీణ త్రాగునీటి పథకం మార్గదర్శకాల ప్రకారం గ్రామంలో ప్రతి ఇంటికి 500 మీటర్ల కన్నా తక్కువ దూరంలో త్రాగునీరు అందుబాటులో ఉంచాలి లేదా 30 నిమిషాల వ్యవధిలో మంచి నీళ్ళు తెచ్చుకొనే విధంగా వీలు కల్పించాలి. ఈ ప్రకారం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న అన్ని ఆవాస గ్రామాలలో, అన్ని కుటుంబాలకు నాణ్యత కలిగిన త్రాగునీరు అందుబాటులో ఉంచాలి.

**ప్ర. గ్రామ పంచాయితీ పరిధిలో అన్ని కుటుంబాలకు సరిపడా త్రాగు నీరు అందుబాటులో ఉంచాలంటే ఎంత పరిమాణంలో నీరు సరఫరా చేయాలి?**

**జ.** ప్రతి గ్రామీణ కుటుంబానికి సాధారణంగా ప్రస్తుత జాతీయ ప్రమాణాల ప్రకారం తల ఒక్కింటికి రోజుకి 55 లీటర్ల త్రాగునీరు సరఫరా చేయగలగాలి. కాని మన తెలంగాణా నీటిగ్రిడ్ అమలు తరువాత గ్రామీణ ప్రాంతాలలో పైపుల ద్వారా తలసరి నీటి సరఫరా 100 లీటర్లుగా ఉంటుంది.

**ప్ర. గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న నీటి సరఫరా వ్యవస్థ నాణ్యమైన మరియు సురక్షితమైందిగా గుర్తించడం ఎలా?**

**జ.** భవిష్యత్ తరాల వారికి సైతం త్రాగునీరు అందుబాటులో ఉండేలా సుస్థిరమైన నీటి సరఫరా వ్యవస్థను రూపొందించుకోవాలి. సుదీర్ఘ కాలం పాటు నీటి వనరులు వినియోగించుకోవడమే నీటి సరఫరా వ్యవస్థలో సుస్థిరత సాధించుకోవడం.

**ప్ర. గ్రామ పంచాయితీ పరిధిలో త్రాగునీటి సరఫరా విషయంగా వివిధ వ్యక్తుల / కమిటీల పాత్ర ఏమిటి?**

**జ.** గ్రామసభ:



SthanikaColor27_42_August15.indd 41 15/08/15 3:32 AM

గ్రామ పంచాయితీ పరిధిలో ప్రజలందరూ కలిసి తమ గ్రామానికి కావలసిన త్రాగు నీటి ప్రణాళికను తయారు చేయుటకు మరియు సమస్యలను చర్చించుకుని పరిష్కరించుకునేందుకు గ్రామ సభ ముఖ్యమైన వేదిక. గ్రామసభలో త్రాగునీటికి సంబంధించి ఈ క్రింది విషయాలు చర్చించుకోవాలి.

★ తమ గ్రామానికి త్రాగునీరు ఎంత మేరకు అవసరమవుతుంది?

ా ఏ విధమైన నీటి వనరులు అందుబాటులో ఉన్నాయి? వాటిలో ముఖ్యమైన నీటి వనరులు ఏవి?

★ తమ గ్రామానికి ఏ విధమైన నీటి సరఫరా వ్యవస్థ అనుకూలంగా ఉంటుంది?

★ నీటిసరఫరా వ్యవస్థ ఏర్పాటుకు అయ్యే ఖర్చులో గ్రామస్తుల నుండి ఎంత మేరకు సమకూరుతుంది?

★ నీటి వినియోగ చార్జీలను ఎన్ని కుటుంబాలవారు చెల్లించగలరు?

★ షెడ్యుల్డ్ కులాలు, షెడ్యుల్డ్ తెగలు మరియు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ఏ విధమై మినహాయింపు అందించగలం?

గ్రామ నీరు మరియు పారిశుద్ధ్య కమిటీ తయారు చేసిన గ్రామ ప్రణాళికను గ్రామ సభలో చర్చించి, ఆమోదించవలసి వుంటుంది.

## గ్రామ పంచాయితీ

★ తమ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికీ త్రాగునీటి సరఫరా పథకం ద్వారా త్రాగునీరు అందించే బాధ్యత గ్రామ పంచాయితీదే.

★ నీటి అమలుకు కావాల్సిన ప్రణాళిక పెట్టుబడులను ఆమోదించడం, వనరులను సమకూర్చడం

★ గ్రామసభలో చర్చించిన పిదప వార్షిక బడ్జెట్‌ను ఆమోదించడం

★ వినియోగచార్జీల విధింపు అంశాన్ని గ్రామ సభ ముందుంచడం

★ నీటి సరఫరా వ్యవస్థ నిర్వహణ ఏజన్సీతో స్పష్టమైన ఒప్పందాలను చేసుకొని సరిగా పర్యవేక్షించడం లేక సుశిక్షితులైన మెకానిక్‌లను, ఆపరేటర్లను నియమించుకుని వారు వారి వారి పనులు సమర్థవంతంగా నిర్వహించేలా చూడటం.

★ మండల, జిల్లా స్థాయి మరియు ఇతర మద్దతు సంస్థలతో కలిసి పనిచేయడం

## సర్పంచ్

గ్రామానికి సర్పంచ్ పెద్ద, గ్రామ పంచాయితీ పరిధిలో ప్రతి కుటుంబానికి త్రాగునీటి భద్రతను కల్పించే బాధ్యత సర్పంచ్‌దే. గ్రామ పంచాయితీ నీరు మరియు పారిశుద్ధ్య కమిటీని మార్గదర్శకాలకనుగుణంగా ఏర్పాటు చేసి వారి సహకారంతో సాంకేతిక సహాయక బృందంవారి సహాయంతో ముందుకు పోవాలి. అన్ని వర్గాలను కలుపుకొని పోయే విధంగా సరైన నాయకత్వాన్ని ఇవ్వాలి. అంతేకాదు ఈ క్రింది బాధ్యతల నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించాలి.

★ గ్రామ సభలను నిర్వహించడం

★ గ్రామ పంచాయితీ పరిధిలో నీరు మరియు పారిశుద్ధ్య కమిటిని ఏర్పాటు చేసి సమర్ధవంతంగా కమిటీ పని చేసేలా చూడాలి

★ అవసరమైన సంధర్భాల్లో వివాదాల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలి

★ పనుల నాణ్యతను, ఆధాయ, వ్యయాలను పర్యవేక్షించాలి

★ ఎస్సీలకు, ఎస్టీలకు, బలహీన వర్గాల వారికి మరియు సుదీర్ఘ ప్రాంతాల ఆవాస గ్రామాల వారికి త్రాగునీరు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

★ మండల, జిల్లా స్థాయి మరియు వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో ముందుకు వెళ్ళాలి

## వార్డు సభ్యులు

వార్డు సభ్యులు తమ తమ వార్డు పరిధిలో ఉన్న ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయడం, గ్రామ సభల్లో చురుకుగా పాల్గొనే విధంగా చూడటం, తమ వార్డులోని ప్రజల అవసరాలను గుర్తించి గ్రామ ప్రణాళికల్లో తగు ప్రాతినిధ్యం ఉండే విధంగా కృషి చేయడం, ప్రతి రోజు తమ వార్డులోని నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించడం వార్డు సభ్యుల బాధ్యత.

★ నీటి సరఫరాలో జరిగే కాంట్రాక్టు పనులను పర్యవేక్షించాలి.

ఇలా నీటి సరఫరా సరిగా, సాఫీగా సాగేందుకు కావలసిన అన్ని చర్యలు విడబ్ల్యుయస్‌సి చేపట్టాలి. ఇట్టి విడబ్ల్యుయస్‌సికి అధ్యక్షునిగా సర్పంచ్ వ్యవహరిస్తారు.

## గ్రామజ్యోతి – నీటి ప్రణాళిక

ఏ దేశంలోనైనా నీటి లభ్యత, త్రాగునీటి నాణ్యతా ప్రమాణాలు ఆ దేశంలోని ప్రజారోగ్య స్థాయిని, ఆహార భద్రత, మహిళాభ్యుదయము ఇత్యాది ముఖ్యమైన అంశాలను ప్రత్యక్షంగాను లేక పరోక్షముగాను శాసిస్తాయి. భవిష్యత్తరాలు తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కోగల అవకాశాల ఎన్న దేశాలతో భారత్ కూడా ఒకటని నిపుణుల హెచ్చరిస్తున్నారు. ఈ నేపధ్యంలో స్థానిక ప్రభుత్వాల ప్రమేయంతో సామాజిక సమీకరణ ద్వారానే నీరు, పారిశుద్ధ్య రంగాలలో మెరుగుదలకు ఉత్తమ అవకాశాలుంటాయని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపబడింది. అందుకే గ్రామజ్యోతిలో నీరు పారి శుద్ధ్య ప్రణాళికలకు ప్రముఖ స్థానమివ్వబడింది.

*గ్రామ నీటి ప్రణాళిక అంటే ఏమిటి?*

సులభంగా చెప్పాలంటే, గ్రామ పంచాయితీ స్థాయిలో అందుబాటులో ఉండే నీటి వనరులు, నీటి సరఫరా వ్యవస్థలు, గ్రామం వివరాలు, ప్రస్తుత సమస్యలు అవాంతరాలు, సమస్యల పరిష్కారానికి ప్రతిపాధనలు, మరియు ఆర్థిక వనరుల లభ్యత మొ.లగు అంశాల సమాహారం, ఇదే త్రాగునీటి ప్రణాళిక.

*గ్రామ నీటి ప్రణాళికలో ఏఏ భాగాలుంటాయి?*

*ప్రధానంగా గ్రామ నీటి యాజమాన్య ప్రణాళికలో*

1. గ్రామ నీటి వనరుల స్థిరీకరణ ప్రణాళిక
2. గ్రామ నీటి రక్షతా ప్రణాళిక



SthanikaColor27_42_August15.indd 42 15/08/15 3:32 AM

3. నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణా ప్రణాళిక మరియు

4. సేవల మెరుగుదల ప్రణాళికలు భాగాలుగా ఉంటాయి.

* గ్రామ స్థాయి నీటి భద్రతా ప్రణాళిక తయారీలో పరిగణలోనికి తీసుకోవలసిన మార్గదర్శకాలు ఏమిటి?
* గ్రామ నీటి భద్రతా ప్రణాళిక తయారీలో సాంకేతిక సహకారం సాంకేతిక సహాయ బృందం నుండి లభిస్తుంది. ప్రణాళిక తయారీలో
* కుటుంబాల వారీ, గ్రామాల వారీ సమాచార సేకరణ విడబ్ల్యుయస్‌సి మెంబర్ల ద్వారా చేపట్టాలి. విడబ్ల్యుయస్‌సి మెంబర్లలో మహిళా సభ్యులు ఉండేలా చూడాలి.
* సర్వే నిర్వహించే సమయంలో సబ్–డివిజనల్ లేబరేటరీ నుండి మొత్తం పరికరాలతో వాటర్ టెస్టింగ్‌లు నిర్వహించాలి.
* జిపియస్ మిషన్ సహాయంతో అన్ని నీటి వనరులను గుర్తించి, నీటి వనరుల మ్యాప్‌ను తయారు చేయాలి (సాంకేతిక నిపుణులు సహకారం తప్పనిసరి). రాబోయే రోజుల్లో నీటిగ్రిడ్ ద్వారా లభించే నీరు కూడా పరిగణలోకి వస్తుంది
* నీటి కాలుష్యానికి దారి తీసే అవకాశాలను గుర్తించాలి.
* గ్రామ మహిళా సంఘాలు పూర్తి స్థాయిలో ప్రణాళిక తయారీలో పాల్గొనాలి.
* గ్రామ పెద్దలు వారి చిన్న నాటి జ్ఞాపకాలతో అప్పట్లో ఉన్న సాంప్రదాయక నీటి సంరక్షణ విధానాలు/ నిర్మాణాలతో కూడిన నీటి ప్రణాళికను తయారు చేయాలి. ఈ ప్రణాళికను దృష్టిలో ఉంచుకోని గ్రామ నీటి ప్రణాళికను సిద్ధం చేయాలి.

**ప్ర. నీటి ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయితీ స్థాయిలో అనువైన నీటి సరఫరా పథకాన్ని ఎలా నిర్ణయించుకోవాలి?**

**జ.** సర్వే తదుపరి సమాచారాన్ని క్రోడీకరించుకున్న తరువాత గ్రామ స్థాయిలో గ్రామ పంచాయితీ, విడబ్ల్యుయస్‌సి మెంబర్లు, ప్రజలు, సాంకేతిక నిపుణులు మరియు సలహదారులలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలి. సమావేశం నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్ధేశ్యం ఏమంటే,

* సమస్యలను గుర్తించడం
* పరిష్కారాలను చర్చించడం
* అందుబాటులో వున్నా పరిష్కార మార్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలి
* నీటి వనరుల స్థిరత్వానికి తీసుకోవలసిన చర్యలను ఖరారు చేయడం అందుకు కావలసిన పెట్టుబడి వ్యయము మరియు నిర్వహణా వ్యయాన్ని లెక్కించడం ద్వారా
* నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణకు సమర్ధ విధానాన్ని రూపొందించుకోవడం.
* అందరికీ సమానంగా నీటి సరఫరాకై ఎలాంటి నియంత్రణా చర్యలు గుర్తించాలి.
* నిర్వహణా వ్యయాన్ని భరించడం ఎలా అని అంశాలను ప్రజా భాగస్వామ్యంతో ఖరారు చేయాలి.
* విడబ్ల్యుయస్‌సి సభ్యులకు, పంపు ఆపరేటర్లు, మెకానిక్‌లు, ఇతర సిబ్బందికి అవసరమగు శిక్షణా/ అవగాహనా కార్యక్రమాలను గుర్తించాలి.
* చిట్టి చివరిగా గ్రామ పంచాయితీ తయారు చేసిన ప్రణాళికలను గ్రామ పంచాయితీ/ గ్రామ సభ ఆమోదం తీసుకోవాలి. ఇంకా ఆమోదం పొందిన గ్రామ నీటి భద్రతా ప్రణాలిక అమలు పరచాలి

## తెలంగాణా నీటిగ్రిడ్

మన దేశంలో భూగర్భ జలాల వినియోగం విపరీతంగా పెరుగుతూ వస్తోంది. త్రాగునీటి పథకాలు సుమారు 80 శాతము మేరకు భూగర్భ జలాధారితమే. దీనికి అనువుగా భూమిలోకి నీరు నింపడం జరగక పోవడంతో పర్యావరణానికి తూట్లు పడటం, త్రాగునీటి ఎద్దడి తీవ్రతరం కావటం, నీరు కలుషితం కావడం జరుగుతోంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తరాల వారు తమ మనుగడకు ప్రతికూల పరిస్థితుల నెదుర్కొంటారు.

ఈ పరిస్థితిని గుర్తించి తెలంగాణా ప్రభుత్వము ఈ ప్రమాదకర సరళికి కళ్ళెం వేయటానికి ఉద్యమ స్థాయిలో హరితహారం, కాకతీయ మిషన్‌లను ప్రారంభించింది. ఈ పథకాలు పర్యావరణానికి మేలు చేకూర్చి ఉపరితల జల వనరులను (పరోక్షంగా భూగర్భ నీటి మట్టాన్ని కూడా) పెంచేందుకు ఉపకరిస్తాయి.

అదే స్పూర్తితో ప్రజల అవసరాల మేరకు త్రాగునీటి వనరులను పెంచి దాని కోసం భూగర్భ జలాలుకాకుండా ఉపరితల నీటిని వాడుకోనే బృహత్తర ఆశయంతో భారీ స్థాయిలో తెలంగాణా నీటి గ్రిడ్ అనే పథకానికి ప్రణాళికలు రచించి దాని కార్యాచరణ కూడా ప్రారంభించింది.

***ఈ పథకం సంక్షిప్త వివరాలు ఇలా ఉన్నాయి***

**1. ఉద్దేశం:** రాబోయే నాలుగేళ్ళలో తెలంగాణాలో 9 జిల్లాలో 25000 గ్రామీణ జనావాసాలకు, 67 పట్టణ జనావాసాలకు సురక్షిత త్రాగునీటి ఈ క్రింద కనబరచిన పరిమాణంలో అందజేయటం

| | | |
|---|---|---|
| గ్రామీణ ప్రాంతాలు | - | రోజుకు మనిషికి 100 లీటర్లు |
| మునిసిపాలిటీలు | - | రోజుకు మనిషికి 135 లీటర్లు |
| కార్పొరేషన్లు | - | రోజుకు మనిషికి 150 లీటర్లు |

**2. నీటి సేకరణ:** జీవనదులైన గోదావరి, కృష్ణా జలాలను వాడటం జరుగుతుంది. వివిధ ప్రాజెక్టులు/ రిజర్వాయర్ల నుండి 34 టిఎమ్‌సిల గోదావరీ జలాలను, 21.50 టిఎమ్‌సిల కృష్ణా జలాలను సేకరించడం జరుగుతుంది.

**3. గ్రిడ్ స్వరూపము:** 9 జిల్లాలలో గ్రిడ్‌ను 26 సెగ్మెంట్లు (విభాగాలు)గా విభజించి 26 పాయింట్లను నిర్ధారించారు. ఎక్కడి నుండి ఎంత నీరు తీసుకొని ఏయే ప్రాంతాలకు పంపింగా చేయాలనేది వివిధ అంశాలపై



SthanikaBW43_58_August15.indd 43 15/08/15 4:02 AM

నిశిత అధ్యయనం తరువాత నిర్ణయించడమైనది.

పైపులైన్ల మొత్తము పొడవు సుమారు 1.27 లక్ష కిలో మీటర్లు కాగా, వీటిలో ప్రధాన పైపులైన్ (మెయిన్స్) సుమారు 5000 కి.మీ.ల మేరకు, సెకండరీ పైపులైన్‌లు దాదాపు 50,000 కి.మీ.ల మేరకు, ఇక చివరి స్టేజి నీటి పంపిణీ పైపులైన్లు సుమారు 75000 కి.మీ.ల మేరకు ఉంటాయి.

మురుగునీటి సేకరణ, నిల్వ, శుద్ధీకరణ వ్యవస్థలు కూడా గ్రిడ్‌లో భాగాలే.

***పథకం ఆర్థిక అంశాలు, అమలు:***

వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు వ్యయం అంచనా రూ.35000 కోట్లు. మొదటి సంవత్సరంలోనే ఒకటో దశ పనులకు రూ.1518 కోట్లను కేటాయించడమైనది. ఇటీవలే 11 సెగ్మెంట్లలోని పనులకు రూ.15887 కోట్ల అంచనాతో టెండర్ల ప్రకటన విడుదల అయింది. మిగిలిన 15 సెగ్మెంట్లలోని పనులకు కూడా త్వరలో టెండర్లు పిలవటం జరుగుతుంది.

## పంచాయితీల పాత్ర

సమీప నీటి వనరుల నుండి నీటిని తోడి గ్రామాలకు నీరు పంపిణీ చేయడమే ఈ గ్రిడ్ ముఖ్య ఉదేశ్యం. అంటే ఎక్కడికక్కడ నీటి స్థిరీకరణ చర్యలను ఆయా గ్రామపంచాయితీలు, సంస్థలు చేపట్టే భారాన్ని రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయ పద్ధతిలో కొంతవరకు ఈ పథకం చేస్తోందన్నమాట.

గ్రామ పంచాయితీ పొలిమేరల వరకు భారీ నీటి సరఫరా(ఔఠిజిది ఇబిశిలిజీ ఐఠిచీచీజిగి)ను ఈ గ్రిడ్ నిర్వహిస్తుంది. ఆ తరువాత గ్రామ పంచాయితీలు తమ తమ నీరు, పారిశుద్ధ్య కమిటీల ద్వారా ఈ నీటి తదుపరి స్థానిక యాజమాన్యం (శుద్ధీకరణ వ్యవస్థ, సరఫరా వ్యవస్థ, జమా ఖర్చులు) చేపట్టవలసి ఉంటుంది.

## పారిశుధ్యం

ప్రజల సంక్షేమ రీత్యా పారిశుద్ధ్య మెరుగుదల తప్పనిసరి భాధ్యతగా సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరూ స్వీకరించాలి. ఒక నిర్ణీత కాలవ్యవధిలో గ్రామపంచాయితీ పరిధిలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడానికి ఒక ప్రణాళిక ప్రకారం కార్యాచరణలోకి దిగాలి.

మార్గదర్శక సూత్రాలననుసరించి గ్రామ నీరు మరియు పారిశుద్ధ్య కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ కమిటీ పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి వెంటనే అవసరమగు సహకారం గ్రామ పంచాయితీ అందించాలి. దీనికి సాంకేతిక సహాయక బృందంతో సంప్రదించి వారి సూచన గైకొనాలి.

అందుకై సర్పంచ్ మరియు నీరు, పారిశుద్ధ్య కమిటీ సభ్యులందరూ పంచాయితీ పరిధిలోని పారిశుద్ధ్య సమస్యలను గుర్తించాలి. సాధారణంగా పారిశుద్ధ సమస్యలు ఎలాంటివి అంటే,

- ★ బహిరంగ మల విసర్జన
- ★ ఎక్కడ పడితే అక్కడ చెత్తను పడవేయడం
- ★ డ్రైనేజి పూడుకుపోయి కొన్ని వీధులు మరి కొన్ని వీధులలో అసలు డ్రైనేజీ లేక వృధా నీరంతా రోడ్డు మీద ప్రవహించడం
- ★ పబ్లిక్ టాప్‌లు, ప్రైవేటుటాప్‌లు, బోరు బావులు మరియు చేతి పంపుల చుట్టూ మురుగు నీరు, చెత్త చెదారం చేరి ఉండడం
- ★ అంగన్‌వాడి కేంద్రం మరియు పాఠశాలలోని మరుగుదొడ్లు తగు సంఖ్యలు లేకపోవడం, ఉన్నా ఉపయోగంలో లేని పరిస్థితి
- ★ చేతులు శుభ్రంగా కడుగుకొనుట మరియు ఇతర వ్యక్తిగత శుభ్రతా అలవాట్ల మీద అవగాహన లేకపోవడం

## బహిరంగ మల విసర్జన

ప్రస్తుతము పారిశుద్ధ్య సాధనలో గ్రామపంచాయతీల ముందున్న అతి పెద్ద సమస్య బహిరంగ మల విసర్జన. ఎందుకంటే 65 శాతం మంది గ్రామీణ ప్రజలు నేటికీ బహిరంగ మలవిసర్జన అలవాటు కలిగి ఉన్నారు. సురక్షితం కాని పద్ధతిలో గ్రామీణ పరిసర ప్రాంతాలలో మానవ మలాన్ని వదిలి వేయడం జరుగుతుంది. ఆ మానవ మలంలో వ్యాధిని కలిగించే క్రిములు పెద్ద సంఖ్యలో ఉంటాయి. అట్టి సూక్ష్మ క్రిములున్న మలం,

వివిధ రకాల ద్వారా మనగ్రామంలోకి, మన ఇంటిలోకి మనం తినే ఆహారంలోకి మనం త్రాగే నీటిలోనికి ప్రవేశిస్తుంది. ప్రజల ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. అలాగే మలవిసర్జన తర్వాత సబ్బుతో శుభ్రం చేయని చేతుల ద్వారా కూడా ఈ క్రిములు శరీరంలోకి చేరతాయి.

***బహిరంగ మల విసర్జన ఎందుకు చేస్తున్నారు?***

ఇంటిలో మరుగుదొడ్డి సౌకర్యం లేని కారణం చేతగాని లేదా కట్టిన మరుగుదొడ్డి వాడకపోవడం కారణం చేతకాని ప్రజలు బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. అందుకు ముఖ్య కారణాలు

1. మానసిక అవరోధాలు
2. సాంప్రదాయ విశ్వాసాలు మరియు మూఢ నమ్మకాలు
3. స్థలము, ధనము, నీరు, అవగాహన సరిపడినంత లేకపోవడం

సర్పంచ్/వార్డు సభ్యులు/గ్రామ నీరు మరియు పారశుద్ధ్య కమిటీ సభ్యులు బహిరంగ మల విసర్జన ఈ సమస్యను అధిగమించడానికి ఏమి చెయ్యాలి?

- ★ బహిరంగ మల విసర్జన ద్వారా కలిగే చెడు ఫలితాలను గురించి గ్రామస్తులలో వివిధ పద్ధతుల ద్వారా అవగాహన పెంచాలి, గ్రామసభలలో, వార్డు స్థాయి సమావేశాలలో, గ్రామసంఘాల సమావేశాలలో, వీధి సమావేశాలలో, అందుబాటులో ఉన్న ప్రసార సాధనాలైన పోస్టర్స్, ఫిల్మ్‌లు, పాంప్లెట్స్, డప్పువేయడం, స్థానిక కేబుట్ టీ.వి, మైకులతో ప్రచారం చేయడం ద్వారా, అవగాహన పెంచాలి.
- ★ మొదటి ప్రాధాన్యతగా, మరుగుదొడ్లు లేని కుటుంబాలకు మరుగుదొడ్డి నిర్మాణం కొరకు స్వచ్ఛ భారత్ మిషన్ నుండి లభించే ఆర్థిక సహాయం గురించి వివరించాలి. అందుబాటులో ఉన్న తేలికపాటి సాంకేతిక


SthanikaBW43_58_August15.indd 44 15/08/15 4:02 AM

పద్ధతులను గురించి వివరించాలి.

- ★ మరుగుదొడ్ల వాడకానికై చిన్నపాటి మరమ్మత్తులు అవసరమైన కుటుంబాల వారికి సులువైన సాంకేతిక పద్ధతులు మరియు మరుదొడ్డి లోపాన్ని సరిచేయడానికి కావలసిన మార్గదర్శకాలను అందించడం ద్వారా వారి మరుగుదొడ్డి అందుబాటులోనికి తెప్పించాలి.
- ★ కొంత వరకు మరుగుదొడ్డి సౌకర్యం ఉపయోగించుకొనే వారిని మరియు మరుగుదొడ్డి సౌకర్యం పూర్తిగా వాడని వారిని మరుగుదొడ్డి వాడేలా ప్రోత్సహించాలి.
- ★ ఏ కుటుంబం అయితే తమ వ్యక్తిగత మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో వాడుతున్నారో మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తున్నారో వారిని గుర్తించి, అభినందించాలి
- ★ అలాగే, కొత్తగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొన్న వారిని మరియు ఉపయోగంలేని మరుగుదొడ్లను వాడంకంలోకి తెచ్చి వాడుతున్న కుటుంబాలను ఇతరులకు ఉదాహరణలుగా చూపాలి.

***బహిరంగ మల విసర్జన చేయకుండా ఉండడానికి గ్రామపంచాయతీ, గ్రామ ప్రజలను ఏవిధంగా సమీకరించవచ్చు:***

- ★ గ్రామ ప్రజల పారిశుద్ధ్య అలవాట్లలో మార్పు తీసుకొచ్చేంత వరకు వారితో పాటు పడాలి.
- ★ బహిరంగ మల విసర్జన నిర్మూలించడం పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలిత
- ★ బహిరంగ మల విసర్జన సత్వర నివారణ కొరకు గ్రామ ప్రజలందరినీ సమీకరించి సమిష్టిగా కృషి చేసే విధంగా వారిని సన్నద్ధం చేయాలి. (సర్పంచ్ ఇవ్వదగ్గ నమూనా సందేశం జతపరచడమైనది)
- ★ పంచాయతీ స్థాయి అధికారుల సహకారం పొందాలి.

***గ్రామంలో సరిపడినంత నీరు లేనట్లయితే మనం ఏవిధంగా బహిరంగ విసర్జన ఆపి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి?***

మనం గమనించిన్నట్లైతే ఇక్కడ ప్రధాన సమస్య నీరు లేకపోవడం కాదు. పరిశుభ్రత గురించి సరియైన అవగాహన లేకపోవడం. కొన్ని క్షామ పీడిత ప్రాంతాలలో సైతం మరుగుదొడ్లు నిర్మించుకొని వాటిని ఉపయోగించుకొంటున్నారు.

ఈ విషయంగా ఆ కుటుంబాలను మరుగుదొడ్లు వాడకం/ నిర్మాణంకై క్రింది అంశాలు తెలియ చెప్పాలి.

ఎ) మరుగుదొడ్డిని వినియోగించుకోవడం తప్పనిసరి కనుక నీటిని సమీకరించుకోవాలి. పొదుపు చర్యలు పాటించాలి.

బి) మరుగుదొడ్డిలో ఎక్కువ పల్లంగా ఉండే పాన్(రూరల్ పాన్) వాడినట్లయితే తక్కువనీరు సరిపోతుంది.

సి) మరుగుదడ్డి వాడబోయే ముందు కొంత నీటిని పాన్ మీద పోయటం వలన విసర్జించిన మలం పాన్ మీద నిలవ ఉండకుండా లోనికి వెళ్ళుటకు తోడ్పడి, తద్వారా తక్కువనీరు సరిపోతుంది..

గ్రామాలకు పనిచేయడానికి వలస వచ్చిన కూలీల బహిరంగ మల విసర్జనను ఎలా ఆపగలం?

వలస వచ్చిన కూలీల బహిరంగ మల విసర్జన అనేది కాలానుగుణమైన సమస్య. వలస కార్మికుల బహిరంగ మలవిసర్జన విషయంలో తాత్కాలికంగా కందకాలు ఏర్పాటు చేసి, మట్టిలో మలాన్ని కప్పి వేయడంద్వారా సమస్యను తాత్కాలికంగా పరిష్కరించి, తర్వాత కమ్యూనిటీ టాయిలెట్లకై కృషి చేయవచ్చు.

***మరుగుదొడ్డి నిర్మాణం పూర్తయ్యేలోగా వినియోగానికై తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మాణం ఎలా నిర్మించుకోవాలి?***

- ★ నీటి వనరులకు దూరంగా స్థలాన్ని ఎంపిక చేసుకోవాలి.
- ★ కందకం (గొయ్యి) 0.75 మీ॥ లోతు ఉండే విధంగా త్రవ్వాలి.
- ★ మరుగుదొడ్డి వాడకందారుల సంఖ్యను బట్టి గొయ్యి పొడవు (కందకం) ఆధారపడి ఉంటుంది.
- ★ స్థానికంగా దొరికే మెటీరియల్‌తో గుంత చుట్టూ కర్టెన్‌గానీ లేదా తెరగాని నిర్మించాలి. తద్వారా మహిళలకు, బాలికలకు భద్రత, మదుగు వంటివి కల్గుతాయి.(ఉదా: తాటి ఆకులు, కొబ్బరి ఆకులు, నాపరాళ్ళు మొదలగునవి).

***మల విసర్జన తదుపరి మలాన్ని మట్టితో కప్పివేయడం చేయాలి.***

- ★ గొయ్యి నిండడానికి దగ్గరగా వచ్చినప్పుడు, భూమి ఉపరితలంకు సమాంతరంగా గొయ్యిని మూసి వేయ్యాలి, కనీసం రెండు సంవత్సరముల తర్వాత అది పూర్తి ఎరువుగా మారుతుంది. .

గ్రామంలో ఎవరికి మరుగుదొడ్డి వాడే అలవాటు లేదు, కాని అందరూ ***ఆరోగ్యంగానే ఉన్నారు, మరుగుదొడ్డి అవసరం ఏముంది?***

ప్రస్తుతం గ్రామంలో అందరూ ఆరోగ్యంగా ఉండి ఉండవచ్చు. అయితే, అదేకొనసాగుతుందనుకోవడం తప్పు. ఎందుకంటే,

- ★ బహిరంగ మల విసర్జన ప్రభావం ఒక కుటుంబం మీదనే కాదు, గ్రామంలో ఉన్న అన్ని కుటుంబాల మీద ఉంటుంది. కారణం బ్యాక్టీరియా మరియు వైరస్ గాలి, నీటి ద్వారా వ్యాప్తి చెంది గ్రామంలో ఎవరిపైనైనా ప్రభావము చూపవచ్చు. తదనుగుణంగా అవి వ్యాధికి కారణమై వ్యక్తిగత వ్యాధినిరోధక శక్తిని బట్టి వ్యక్తికి, వ్యక్తికి మధ్య తేడా చూపుతాయి.
- ★ బహిరంగ మల విసర్జన వల్ల కలిగే దుష్ప్రభావాలు మరీ ముఖ్యంగా పిల్లల విషయంలో వారి దీర్ఘకాలంలో వారి సక్రమమైన ఎదుగుదల జరగకుండా తక్కువ సామర్థ్యం కలిగి ఉండేటట్లు చేస్తాయని అనేక పరిశోధనలలో వెల్లడయింది.
- ★ ఇంకొక ముఖ్యమైన అంశం గ్రామాలలో మరుగుదొడ్లు వాడడం అనేది ఆలోచనా దోరణిలో ఉన్నతత్వం/హోదాను సూచిస్తుంది. మరీ ముఖ్యంగా మహిళలు మరియు బాలికలకు అవమానకర పరిస్థితి నుండి, సామాజిక వ్యతిరేక శక్తుల భారినుండి, పాముకాటువంటి



SthanikaBW43_58_August15.indd 45 15/08/15 4:02 AM

అనర్థాల నుండి కాపాడుతుంది.

***మరుగుదొడ్లు వృద్ధులు/వ్యాధిగ్రస్తులు/వికలాంగులలకు ఎలా సహాయపడతాయి?***

వృద్ధులు/వికలాంగులు/ వ్యాధిగ్రస్తులు బహిరంగ మల విసర్జనకు చాలా దూరం వెళ్ళడం చాలా కష్టంతో కూడినది. ఈ కారణంగా కడుపునిండా కూడు కూడా తినలేని పరిస్థితి దాపురిస్తుంది. అందుకై గ్రామపంచాయతీ ప్రణాళికలలో ఇటువంటి కుటుంబాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, మరుగుదోడ్ల నిర్మాణానికి తగు సహాయం అందించాలి.

***పూర్తిగా పేద ప్రజలతో నిండి ఉండే గ్రామాలలో మరుగుదొడ్లు నిర్మించడం సాధ్యమా?***

సాధ్యమే, గ్రామం మొత్తం పేదరికంలో ఉన్నప్పటికీ మరుగుదొడ్ల నిర్మాణానికి ఖర్చుపెట్టే డబ్బు వృధా పోదు. దీని వల్ల మనకు దీర్ఘకాలంలో ఆరోగ్యం మెరుగుపడడం, శారీరక ధారుఢ్యం పెరుగుదల, శక్తివంతంగా పనిచేయగల సామర్థ్యం ద్వారా ఎన్నో రెట్లు అధికంగా ప్రయోజనం పొందవచ్చు.

కొంత కాలానికి అనవసరమైన ఖర్చులను పొదుపుచేయడం ద్వారా ఫలితానిస్తుంది. మరుగుదొడ్డిపై మొదట్లో పెట్టే ఖర్చు కన్నా రాబోయే ఆర్థికార్జనఎక్కువగా ఉంటుంది.

అంతేకాకుండా మరుగుదొడ్లపై పెట్టే ఖర్చు, సాంప్రదాయక కార్యక్రమాలైన వివాహము, పండుగలు మరియు జాతరల కార్యక్రమాల కొరకు పెట్టే ఖర్చుకంటే తక్కువే.

స్వచ్ఛ భారత మిషన్ క్రింద గ్రామీణ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 12000.00ల వరకు ఆర్థికపరమైన సహాయాన్ని పొందటం వీల వుతుంది. ఇందుకు గ్రామ పంచాయితీ నుండి తగు సమాచారం సేకరించాలి.

***చిన్న పిల్లల మలం హానికరం కాదు అని అంటారు, ఇది నిజమా?***

ఇది నిజం కాదు. పెద్దల మలంలో ఎంత సంఖ్యలో అయితే బ్యాక్టీరియా/వైరస్‌లు ఉంటాయో అంతే సంఖ్యలో పిల్లల మలంలో కూడా బ్యాక్టీరియా/వైరస్‌లు ఉంటాయి. కాబట్టి చిన్న పిల్లల మలాన్ని కూడా సురక్షితంగా మరుగుదొడ్డిలో పడవేయటం లేదా భూమిలోపల పూడ్చడం చేయాలి.

***పొలంలో బహిరంగ మలవిసర్జన నేలకు ఎరువుగా ఉపయోగపడుతుంది కదా ఎందుకు మరుగుదొడ్డి ఉపయోగించాలి?***

పొలంలో మలం విసర్జించడం వల్ల అది పర్యావరణంలో కలిసిపోతుంది. తద్వారా మానవులు మరియు జంతువులలో వ్యాధులు వ్యాపించడానికి అవకాశాలు ఎక్కువగా కలిగించినట్లవుతుంది. సురక్షిత పద్ధతిలో భద్రపరచిన మలాన్ని మాత్రమే ఎరువుగా వాడవచ్చు అంతేకాని, కుళ్ళని వ్యర్థం ఎరువుకానే కాదు.

***గ్రామపంచాయతీలో పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యం సౌకర్యాల కల్పనలో సామాజిక న్యాయం అంటే ఏమిటి?***

సామాజికంగా మరియు ఆర్థికంగా బలహీన వర్గాలైన షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగలు నివసించే ప్రాంతాలలో అందుబాటులో ఉన్న పారిశుద్ధ్య సౌకర్యాల కల్పన గురించి గ్రామ పంచాయితీ, గ్రామ నీరు మరియు పారిశుద్ధ్య కమిటీ సభ్యులు కొంత ఎక్కువ శ్రమ తీసుకొని మరుగుదొడ్ల నిర్మాణం కొరకు ఈ ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించి, వారిచేత బహిరంగ విసర్జన ఆపివేయించి మరుగుదొడ్లు వాడుకోనే విధంగా వారిని ప్రోత్సహించాలి. అప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది.

***మహిళలకు మరుగుదోడ్లు ఎందుకు అవసరం?.***

మహిళలు మరుగుదోడ్లు వాడినట్లైతే అసాంఘిక శక్తుల బెడద, బిడియం, భయం, శారీరక ఇబ్బంది, శ్రమ ఇత్యాదులను నివారించవచ్చు.

***పారిశుద్ధ్యానికి కావలసిన వస్తువులు:***

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొనేవారు అవసరమయిన నిర్మాణ మెటీరియల్ కొనుగోలు చేయడానికి పట్టణ ప్రాంతాలకు చాలా దూరం వెళ్ళవలసిన అవసరం లేకుండా దగ్గరలోనే మెటీరియల్ కొనుగొళ్ళకు అందుబాటులో వుండే విధంగా గ్రామపంచాయితీ గ్రామీణ పారిశుద్ధ్య వస్తు విక్రయ కేంద్రాలు/ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఒక పంచాయితీకి గాని లేదా కొన్ని పంచాయితీలకు కలిపి గాని ఏర్పాటు చేసుకోవచ్చు.

గ్రామీణ పారిశుద్ధ్య మార్టుల ద్వారా మరుగుదొడ్లకు అవసరమయిన వివిధ రకాల మెటీరియల్ (పాన్‌లు/ బేసిన్‌లు/పైపులు, వాల్స్, పి.ట్రాప్‌లు, సిమెంటు రింగులు, ఇటుకలు, గుంత మీద మూతలు, ప్రధాన నిర్మాణానికి అవసరమయిన వస్తు సామాగ్రి మెటీరియల్) అందుబాటులో ఉంచడమేకాక గ్రామపంచాయితీ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటును కూడా ప్రోత్సహించవచ్చు.

స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద వీటి ఏర్పాటు విషయంలో ఔత్సాహికులను ప్రోత్సహించి, గ్రామపంచాయితీ జిల్లా నీరు మరియు పారిశుద్ధ్య సంస్థను సంప్రదించాలి.

ఎక్కువ నీటి మట్టం కలిగిన ప్రాంతాలలో ఏ రకమైన మరుగుదొడ్లు అనూకూలమైనవి? నీటి మట్టం ఎక్కువగా ఉన్నట్లయితే, భూగర్భజలం కలుషితం కాకుండా నిరోధించాలి. నీటి మట్టానికి పైగా ఒక మీటరున్నర ఎత్తు నుండి గుంత అడుగు భాగం మొదలవ్వాలి. మరుగు దొడ్డి వాడే వారి సంఖ్యను బట్టి గుంత పరిమాణం నిర్ణయించుకోవాలి.

***– ఎ. నాగేశ్వరరావు, టిసిపార్డ్***



SthanikaBW43_58_August15.indd 46 15/08/15 4:02 AM



# లింగుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**నిజామాబాద్ జిల్లా దోమకొండ మండలంలోని లింగుపల్లి ఒక మారుమూల గ్రామం. ఈ గ్రామాన్ని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ప్రభుత్వ అధికారులు సందర్శించారు లింగుపల్లిని సందరిృంచిన వారిలో ముఖ్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్, రాష్ట్ర పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి శ్రీ జె. రేమాండ్ పీటర్ ఐ.ఎ.ఎస్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు సిపార్డ్ కమీషనర్ శ్రీమతి అనితరామచంద్రన్ ఐ.ఎ.ఎస్. మొదలైన అధికారులు ఉన్నారు.**

ఈ సందర్భంగా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, జిల్లాలో బహిరంగ మలవిసర్జన నిషేధిత గ్రామంగా లింగుపల్లి గ్రామం పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపికైందని, పోచారం, లింగుపల్లి గ్రామాలు అన్ని రంగాల్లో ముందు నుండి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం 13వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసిందని, ఈ నిధులు పారిశుద్ధ్యానికి ఖర్చు చేస్తుందని, ఒక్క మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 12 వేలు ప్రభుత్వం అందజేస్తుందని అధికారులు తెలిపారు.

ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూ, మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. మరుగుదొడ్లు వాడకంతో గ్రామం పరిశుభ్రంగా వుంటుందని గ్రామస్థులు మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఉద్యమంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ, మరుగుదొడ్ల నిర్మాణంలో లింగుపల్లి గ్రామం జిల్లాకు ఆదర్శంగా నిలవాలని, కాలనీలో తిరుగుతూ నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించి, గ్రామంలో మురికి కాల్వలు శుభ్రం చేయకపోవడంతో దోమలు బెడద ఎక్కువగా వుందని గమనించి మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పంచాయితీ అధికారులను ఆదేశించారు.

వంద శాతం మరుగుదొడ్లు నిర్మించే లక్ష్యంతో దోమకొండ మండలంలోని లింగుపల్లితోపాటు మాచిరెడ్డి మండలంలోని మంథని, దేవునపల్లి నిజామాబాద్ మండలంలోని మల్లారం గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేసినట్లు తెలిపారు. మరుగుదొడ్లు నిర్మించుకోదలచిన వారు 900 రూపాయలు డి.డి. తీస్తే ప్రభుత్వం 12 వేలు చెల్లిస్తుందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం పాతపద్ధతిలో కాకుండా, కొత్త విధానాలు అవలంభిస్తున్నట్లు చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసేందుకు అన్ని గ్రామాల ప్రజలు ముందుకు రావాలని సూచించారు.

ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మరియు గ్రామాభివృద్ధి ముఖ్య కార్యదర్శి శ్రీ జె. రేమండ్ పీటర్ సందర్శించి, మాట్లాడుతూ, లింగుపల్లి గ్రామం బహిరంగ మలవిసర్జన లేని గ్రామంగా రికార్డు సాధించినదని అన్నారు . పైలెట్ గ్రామంగా ఎంపిక చేసిన కేవలం 14 రోజుల్లోనే ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకుని, ఇతరులను ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.

గ్రామంలోని 90 కుటుంబాలు వారు ప్రభుత్వం అందించిన 12 వేల ఆర్థిక సహాయంతో కేవలం 48 గంటలలో మరుగుదొడ్లు నిర్మించుకున్నారు.

స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణా ప్రభుత్వ ధ్యేయంగా లింగుపల్లిని ఆదర్శంగా చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గ్రామంలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషిచేసిన గ్రామస్తులను కలెక్టర్‌తో పాటు అధికారులు అభినందించారు. మిగతా గ్రామాలు ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

*– యం.ప్రదీప్‌కుమార్, టిసిపార్డ్*



SthanikaBW43_58_August15.indd 47 15/08/15 4:02 AM

# ఇబ్రహింపూర్

**ఇబ్రహింపూర్ గ్రామము సిద్ధిపేట మండలం మెదక్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలో కలదు. ఏ అభివృద్ధికి నోచని గ్రామము. ఈ గ్రామములో పూర్వము మురుగు కాల్వలు సరిగాలేవు. మౌళిక వసతులు సరిగాలేవు. ఉన్నా నాణ్యత లేవు. వర్షాకాలంలో మురుగునీరంత రోడ్లపైన పారేది. ఎన్నికలైన తరువాత కొత్తగా ఏకగ్రీవంగా ఎంపికైన మహిళా సర్పంచ్ గారి వారి బృందం గ్రామసభలు జరిపి అభివృద్ధిలో వార్డు సభ్యులు ప్రజల భాగస్వామ్యముతో అభివృద్ధి చేయాలని ఆలోచన ముందుకు సాగింది.**

ప్రతి ఇంటి నుండి ఒక సభ్యుని ఆహ్వానించి సమస్యలను పిలిచి, గ్రామసభలో చర్చించి తీర్మానించినారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులందరు ఏకగ్రీవంగా తీర్మనం చేసుకొని మొదట వార్డులో ప్రారంభం చేసి ఇంకుడుగుంత రకాలు ఉపయోగాలు, చేయువిధానము, గురించి సభ్యులకు వివరించి నీరు ఇంకే విధానము, ఏర్పాటు చేయు విధానము పై అవగాహన కల్పించి ప్రజా ప్రతినిధులు ముందుగా మ్యాజిక్ (సోకే పిటా ఇంకుడుగుంత) 6 ఫీట్ల ఎత్తు 5 ఫీట్ల వెడల్పుతో గుంతలు తీసి ఒకటిన్నర ఫీట్ల పెద్దగులకరాళ్ళు ఒకటిన్నర మధ్యస్థ గులకరాళ్ళు 3 ఫీట్లు చిన్న గులకరాళ్ళు ఇసుక మధ్యలో నీరు నిల్చుటకు 3 ఫీట్లు చిన్నగుంత ఏర్పాటుచేసి పైన కప్పు ఏర్పాటుచేసి ఒక వైపు బిగించారు. దీని వలన నీరంతా గుంతలోకి వెళ్ళడం జరుగుచున్నది. దీనిని చూసి గ్రామమునుంచి వారంతా చేయించు కొనసాగినారు. అలాగే అందరు ఇళ్ళ వారు చేయించుకొనేటట్లు చేశారు. గ్రామములో ఏకగ్రీవముగా గ్రామపంచాయతీ సర్పంచ్ సభ్యులను ఎంపికైనారు. 96% శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటారు. అసెంబ్లీ ఎన్నికలలో 100% ఇంటి పన్నులు 2014లో వసూలైనవి. 100% వ్యక్తిగత కుటుంబాల ట్రినాల నిర్మాణం కొరకు 2013 సం॥లో నిర్మల్ పురస్కార్ అవార్డు పొందియున్నారు. 2 కోట్లు లీటర్ల నీరు భూమిలోకి ఇంకినది. ప్రతి సం॥ము 36000 లేబర్ చార్జీలు గ్రామపంచాయతీకి మిలిగినవి. మురుగు కాల్వల నిర్మాణం చేస్తే అయ్యే ఖర్చు 2 కోట్లు రూ॥విలువ ప్రభుత్వానికి మిగిల్చినారు. ఇలా చేయటం వలన దోమలు లేవు దోమలు కుట్టి ఇతర వ్యాధులు సోకక ఆరోగ్యపరంగా కూడా బాగున్నారు. దీని పరంగా డబ్బు ఆదా అవుతుంది. మొక్కలు చనిపోకుండా కాపాడగల్గినారు. ఈ కార్యక్రమాన్ని సందర్శించటానికి ప్రక్క మండలాలల గ్రామ సంర్పంచులే కాక గౌరవ శ్రీ హరీష్ రావు గారు నీటిపారుదల శాఖ మంత్రివర్యులు సందర్శించినారు.

**- బి. లింబగిరిస్వామి,** టిసిపార్డు

# గ్రామీణ ఆరోగ్యం - పౌష్టికాహారం

**ఆరోగ్యమే మహాభాగ్యము. ఆరోగ్యసంరక్షణ ప్రతి పౌరుని యొక్క బాధ్యత. కానీ నేడు మనదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో గ్రామీణ వైద్య సంరక్షణ ఒకటి. గ్రామీణ ప్రజలు గ్రామాల్లో సౌకర్యాలు లేక పట్టణాలలోని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తూ సమయం, డబ్బు వృధా చేసుకుంటున్నారు. వీటిన్నింటిని అధిగమించటానికి సరైన గ్రామ ఆరోగ్య ప్రణాళిక తోడ్పడుతుంది. ఒక గ్రామానికి కావలసిన ఆరోగ్య ప్రణాళిక గ్రామ సర్పంచ్, అధికారులు, ప్రజలు అందరూ కలిసి చేసుకోవలసి ఉంటుంది. దానిలో గుర్తించ వలసిన అంశాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.**

- గ్రామంలో ఉన్న జనాభా దానిలో పురుషులు, స్త్రీలు, పిల్లలు ఎంతమంది ఉన్నారు.
- గ్రామంలో ప్రజలు తరచుగా ఏయే వ్యాధులకు గురవుతున్నారు.
- ఆ వ్యాధులు రావటానికి గల కారణాలు ఏమిటి.
- నీళ్ల ద్వారా వచ్చే వ్యాధులు వాటి నివారణ చర్యలు.
- అపరిశుభ్ర వాతావరణం వల్ల వచ్చే వ్యాధులు వాటి నివారణ చర్యలు.
- దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు తీసుకుంటున్న చికిత్స.
- కాలానుగుణంగా వచ్చే వ్యాధులు వాటి నివారణ చర్యలు.
- తరచుగా వచ్చే అంటువ్యాధులు, జ్వరాలకు నివారణ చర్యలు.

ఆరోగ్య ప్రణాళిక చేసుకున్న తర్వాత గ్రామానికి దగ్గరగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, మండలస్థాయి ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లాస్థాయి ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులు, సౌకర్యాలు, చికిత్స పద్ధతులకు, వివిధ సదుపాయాలు గుర్తించి గ్రామ ప్రజలకు తెలిసేటట్లు చేయాలి. దీని ద్వారా ప్రజలు అందుబాటులో ఉన్న సౌకర్యాలు తెలుసుకుని ఎక్కడ చికిత్స పొందాలో తెలుసుకుంటారు.

మన దేశం లో ప్రతి సంవత్సరం లక్షల మంది ప్రజలు నివారించగల వ్యాధులకే మరణిస్తున్నారు. అందులో ఎక్కువగా గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారని ఒక అంచనా. ఇలాంటి మరణాల నుండి మనల్ని మనం ముందుగా కాపాడుకోవటం మన కనీస బాధ్యత. ప్రజాప్రతినిధుల ంగా ప్రజలందరినీ కాపాడటం మన బాధ్యత, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సాధారణంగా వచ్చే వ్యాధుల గురించి, వాటి లక్షణాల గురించి అవి రాకుండా ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మన ప్రణాళికలో చేర్చుకోవాలి.

ప్రస్తుతం భారతదేశం మాతృమరణాల రేటులో 180 దేశాలలో 126వ స్థానంలో ఉంది. ప్రతి పది నిమిషాలకు ఒకసారి ఒక మాతృ మరణం సంభవిస్తుంది. మాతృ మరణాల రేటు (సాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్(2010-2012 ప్రకారం) ప్రతి10,000 కాన్పులకు 110 ఉంది. అలాగే శిశు మరణాల రేటు 43 (సాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ 2011) ప్రతి 1,000 మంది శిశు జననాలకు. సురక్షిత మాతృత్వం ద్వారా మాతృ శిశు మరణాల రేటును తగ్గించవచ్చు.

**- విద్యుల్లత,** టిసిపార్డు



SthanikaBW43_58_August15.indd 48 15/08/15 4:02 AM

# గ్రామజ్యోతి విద్యాభివృద్ధి - గ్రామపంచాయతీల పాత్ర

**భారతదేశానికి పల్లెలే పట్టు కొమ్మలని చెప్పిన మన జాతిపిత గాంధీజి గారి ఆదర్శంగా తీసుకోని మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ.కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు, మన తెలంగాణ రాష్ట్రభివృద్ధి పల్లే ప్రగతితోనే సాధ్యమవుతుందన్ని విశ్వాసించి ఎంతో ప్రతిష్ఠాత్మకమైన "గ్రామజ్యోతి" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమము ద్వారా నాలుగు సంవత్సరలలో గ్రామలలో గుణాత్మకమైన మార్పును తీసుకురావటానికి గ్రామ ప్రజలందరిని సంఘటిత పరచి గ్రామం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తు ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే. సంకల్పంతో ప్రతి గ్రామంలో వ్యవసాయం, విద్యా, వైద్యం, పరి శుభ్రత, త్రాగు మరియు సాగు నీరు మౌళిక సదుపాయల కల్పన మొదలైన వాటిని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో "గ్రామజ్యోతి" కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టారు.**

చాలా కాలంగా మన తెలంగాణ ప్రాంతం నిర్లక్ష్యనికి గురియై అన్ని రంగాలలో ఎంతో వేనుకబడింది. ముఖ్యంగా గ్రామంలో పరిస్థితి చాలా దయనీయంగా వుంది. పచ్చని చెట్లు, పంట పొలాలు మరియు పాడి పశువులతో కలకలలాడవలసిన మన గ్రామాలు వర్షలు లేక చేళ్ళు బీడుబారి. చెరువులు ఎండిపోయి వ్యవసాయానికి మరియు త్రాగడానికి నీరు, తినడానికి తిండి లేక మన రాష్ట్ర ప్రజలు పట్టేడన్నం కోసం ఇతర ప్రాంతలకు వెళ్ళవలసిన దుస్థితి ఉంది. ఈ పరిస్థితిలో మార్పు తేచ్చి మనం మన రాష్ట్రన్ని "బంగారు తెలంగాణగా" మార్చుకోవలంటే ముందుగా మన గ్రామల పరిస్థితిని చక్కదిద్దుకోవలంటే, విద్యను ఒక సాధనంగా ఉపయోగించుకోవాలి. విద్యలేనివాడు వింత పశువు అన్నారు. మన పెద్దలు అంటే విద్యలేనివారు మంచి చెడులను విచక్షణ చేయలేనివారని అర్థం. విద్యార్జన వలన వ్యక్తి సంపూర్ణంగా ఆలోచించి సమగ్ర విచారణ చేసుకోని తదనుగుణంగా తన చుట్టు ఉన్న సహజ వనరులను సద్వినియోగించుకోని తాను అభివృద్ధి పథంలో పయనిస్తు, తన కుటుంబాన్ని, తన గ్రామన్ని మరియు తన రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా అభివృద్ధి పర్చడానికి తోడ్పడతాడు.

**"ప్రపంచంలో అన్ని దానాలకంటే విద్యాదానం చాల గొప్పది. విద్యాదానం చేయడం వలన జ్ఞాన సంపద పెరుగుతుందే గాని తరగదు"**

దేశ స్వాతంత్ర్యం తరువాత భారత ప్రభుత్వం మన విద్యావిధానాన్ని అభివృద్ధి పరచడానికి మరియు ఉచిత విద్యను అందించడానికి విశిష్టమైన కృషి చేసిందనే చెప్పవచ్చు. దీని కోసం వివిధ రకాలైన పథకాలను మరి యు చట్టాలను ప్రవేశపెట్టిరి. దీనిలో Right to Education Act.

(బాలల ఉచిత, నిర్భంద విద్యా హక్కు చట్టం) ముఖ్యమైనది, ఈ చట్టం ద్వారా 6 నుంచి 14 సం॥ల పిల్లలందరికి ఉచిత నిర్భంద విద్యను ప్రవేశపెట్టడం జరిగింది.

## విద్య ప్రాముఖ్యత - సామాజిక అభివృద్ధి

విద్య వ్యక్తిని పరిపూర్ణుడుగా చేస్తుంది. 2000 సంవత్సరాలకు పూర్వమే కౌటిల్యుడు అనే తత్వవేత్త విద్య యొక్క ఆవశ్యకత గురించి చాలా చక్కగా అభివర్ణించాడు. "విద్య వలన ప్రజలు తమను తాము అర్థంచేసుకొనే సంపన్నులుగా చేస్తుంది" అని చెప్పారు.

ఐక్యరాజ్య సమితి సేకరించిన గణాంకాలను పరిశీలిస్తే అక్షరాస్యత వివిధ అంశాలను ఎలా ప్రభావితం చేస్తున్నదో అర్థమవుతుంది. అక్షరాస్యులు ఎక్కువగా ఉన్న దేశాలలో శిశుమరణాలు, పోషకాహార లోపం తక్కువ. సగటు ఆయుర్ధాయం, ప్రజల సగటు ఆదాయం, బిడ్డలను బడికి పంపడం ఈ దేశాల్లో ఎక్కువ. పంట దిగుబడి, కుటుంబ పరిమితి ఇలా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను అక్షరాస్యత ప్రభావితం చేస్తున్నది. అందుకే అభివృద్ధిని కోరుకొనే ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి కృషి చేయాలి.

గ్రామస్థాయిలో అక్షరాస్యతా ప్రాధాన్యత మరియు అక్షర జ్ఞానం, సంఖ్య పరిజ్ఞానంతో స్వశక్తి అంటే (Three R's)

గ్రామస్థాయిలో అధిక అక్షరాస్యతను సాధించిన గ్రామాలకు, సాధించని గ్రామాల ప్రజల జీవన నాణ్యతలలో స్పష్టమైన తేడా ఈ క్రింద పట్టికలో తెలుస్తుంది.

| అంశం | అక్షరాస్యత ఎక్కువ వున్న గ్రామాలు | అక్షరాస్యత తక్కువ వున్న గ్రామాలు |
|---|---|---|
| జననరేటు (వెయ్యి జనాభాకు) | 18 | 22 |
| శిశుమరణాల రేటు | 24 | 60 |
| గర్భస్థ మాతృమరణాల రేటు | 136 | 220 |
| బడి పిల్లల నమోదు | 98% | 85% |
| బడికొనసాగింపు (విద్యాతరగతి వరకు) | 80% | 60% |



SthanikaBW43_58_August15.indd 49 15/08/15 4:02 AM

## 1. చదవడం

ఎ) అభ్యాసకులు తమకు ఆసక్తిగల విషయాలకు సంబంధించిన ఒక పేరాను, నిమిషానికి 30 పదాలు చొప్పున చదవడం

బి) సరళమైన భాషలో ఉన్న చిన్న పేరా నిమిషానికి 35 పదాలు తమలో తాము చదువుకోవడం.

సి) రహదారి, ట్రాఫిక్ గుర్తులను, పోస్టర్లను, చిన్న చిన్న సందేశాల ను, నూతన అభ్యాసకులకు ఉద్దేశించబడిన వార్తాపత్రికలను చదివి అర్థం చేసుకోగలగడం.

## 2. రాయడం

ఎ) నిమిషానికి 7 పదాల చొప్పున అవగాహన చేసుకొని, చూసి రాయడం

బి) డిక్టేషన్ చెబితే నిమిషానికి 5 పదాల వేగంతో రాయగలగడం

సి) వరస క్రమంలో పదాల మధ్య ఖాళీ ఇస్తూ రాయగలగడం.

డి) చిన్న ఉత్తరాలు, దరఖాస్తులు, ఫారాలు సొంతంగా రాయడం.

3. సంఖ్యా పరిజ్ఞానం

ఎ) 1 నుండి 100 వరకు గల అంకెలు చదవడంతో పాటు రాయగలగడం.

బి) మూడు స్థానాల వరకు గల సంఖ్యలతో చిన్న చిన్న కూడికలు, తీసివేతలు, రెండు అంకెల గుణకార, భాగహారాలు చేయగలగడం.

సి) తూనికలు, కొలతలు, ద్రవ్యమానం, దూరమానం, క్షేత్రమానం, కాలమానం వంటి వాటిలో పరిజ్ఞానం

డి) తమ వృత్తి, జీవన పరిస్థితులకు అవసరమైనంతవరకు నిష్పత్తులు, వడ్డీ మొదలైన వాటిలో పరిజ్ఞానం కలిగి ఉండడం.

## విద్యావలన కలిగే ప్రయోజనాలు

**1. వ్యక్తిగత ప్రయోజనాలు :** అక్షరాస్యతను సాధించిన వ్యక్తులు ఆత్మవిశ్వాసం కలిగి ఉంటారు. తమ తమ వృత్తి వ్యాపకాల్లో నైపుణ్యతను పెంచుకోగలిగి సాధికారతను సాధించగలుగుతారు, ఆధునిక విజ్ఞాన పరిణామాలను ఆకళింపు చేసుకోగలుగుతారు, కుటుంబం–ఆరోగ్యం వంటి ప్రధాన అంశాల పట్ల అవగాహన పెరిగి, జాగరూకత వహించగలుగుతారు.

**2. సాంస్కృతిక ప్రయోజనాలు :** 'అక్షరాస్యత' మనుషుల మధ్య నైతిక విలువలను పెంపొందింపజేస్తుంది. మంచి – చెడులను భేరీజు వేసుకోగల ఆత్మవిమర్శకు అక్షరాస్యత అంకురార్పణ చేస్తుంది. వ్యక్తి చైతన్యం పెరిగి భిన్న సమూహాల మధ్యనున్న విభేదాలు–అపోహలు తగ్గడానికి, 'సామాజిక సమానత్వం' దిశగా సాగి సామాజిక మార్పుకు దోహదపడుతుంది.

**3. సామాజిక ప్రయోజనాలు :** అక్షరాస్యతా ప్రభావంతో వ్యక్తుల వ్యక్తిగత జీవన స్థాయి మెరుగుపడి, అంతిమంగా సామాజికస్థాయి విలువలు పెరుగుతాయి. వ్యక్తుల్లో ఆరోగ్యం – పర్యావరణం వంటి సామాజిక అంశాలపట్ల అవగాహన పెరిగి జీవన ప్రమాణాలు పెరిగే వీలుంటుంది. సామాజిక అభివృద్ధికి కొలబద్ధలైన అంశాలలో ప్రగతి సాధ్యమవుతుంది.

## మన విద్యా విధానం

విద్యాభివృద్ధికై మన రాష్ట్రంలో చాలా రకాలైన పాఠశాలలు అమలులో ఉన్నాయి. విద్యాభివృద్ధికి మన రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ప్రజలు పెద్దపీట వేస్తున్నారు. అంతేగాక ఎంతోమంది దాతలు మరియు కార్పొరేట్ సంస్థలు కూడా పాఠశాలలను నిర్వహించడానికి ముందుకొస్తున్నారు.

## గ్రామ పంచాయతీ పరిధిలో బడి వయస్సు పిల్లలను గుర్తించడం ఎలా?

1. గ్రామపంచాయతీ పరిధిలోని 0–14 సం॥ల వయస్సు గల పిల్లలందరి వివరాలను రికార్డు చేయాలి.

2. 3 మంది 5 సం॥వయస్సు గల పిల్లలందరికి అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి విద్య మరియు పౌష్టికాహారం సరిగా అందేటట్లు చర్యలు తీసుకోవాలి.

3. గ్రామ పంచాయతీ పరిధిలోని 6–14 సం॥వయస్సు గల పిల్లలందరిని పాఠాశాలలో చేర్పించి వారు సక్రమంగా పాఠశాలలకు వెళ్ళేటట్లుగా చర్యలు తీసుకోవాలి.

4. బడికి వెళ్ళడం లేని/ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారి వయస్సుకు తగిన తరగతిలో చేర్పించి ప్రత్యేక శిక్షణ ద్వారా విద్యనందించాలి. ఎప్పటికప్పుడు వారిని గమనిస్తూ వారిని పాఠశాలలో కొనసాగేలా చర్యలు తీసుకోవాలి.

## స్త్రీ విద్య వలన ఉపయోగాలు

"కుటుంబంలో స్త్రీ విద్యావంతురాలైతే ఆ కుటుంబం అంతా చదువుకున్నట్లే"

అవును, చదువు పిల్లలందరికి అవసరమే. ఇందులో ఆడ, మగ, బీద, బిక్కి అనే తేడాలేమి ఉండవు. సనాతన కాలంనుండి మగవారితో పోలిస్తే స్త్రీలలో అక్షరాస్యతా శాతం తక్కువగానే ఉండడం గమనించాలి. మన సమాజంలో సనాతన కాలంనుంచి స్త్రీ విద్యకు ప్రాముఖ్యత తక్కువనే చెప్పవచ్చు. ఈ విషయాన్ని స్త్రీ, పురుష అక్షర్యాత శాతంలోని అంతరాలు ధృవీకరిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఈ పరిస్థితిలో కొద్దిగా మార్పు వచ్చిందనే చెప్పవచ్చు. ముఖ్యంగా 1991-2001 మధ్యకాలంలో స్త్రీ



SthanikaBW43_58_August15.indd 50 15/08/15 4:02 AM

అక్షరాస్యత పెరుగుదలతో చాలా మార్పులను మనం గమనించవచ్చు. ఇంకా కూడా స్త్రీ విద్యపైన దృష్టిసారించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

### పాఠశాల ఎలా ఉండాలి

పాఠశాలలోనే పిల్లల యొక్క మానసిక మరియు శారీరక అభివృద్ధికి గట్టి పునాదులు వేయబడుతుంది. విద్యార్థులను, బాధ్యతగల పౌరులుగా మరియు వారిని మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. పిల్లల శక్తి సామర్థ్యాలను గుర్తించి వాటికి సానపట్టడం కూడా పాఠశాలలోనే జరుగుతుంది.

పాఠశాలలు సువిశాల స్థలంలో నిర్మించాలి. వాటికి సొంత భవనము మరియు ఆట స్థలములు కూడా కలిగి ఉండాలి. సరియైన గాలి, వెలుతురు, పరిశుభ్రమైన వాతావరణము, త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యంకూడా ఉండే విధంగా చూసుకోవాలి. ఒకవేళ సరియైన సౌకర్యములు లేకపోతే పాఠశాల యాజమాన్య కమిటీ మరియు మండల పరిషత్‌లో చర్చించి సంబంధిత శాఖల దృష్టికి తీసుకువెళ్ళాలి. అంతేకాకుండా పాఠశాల పరిసరాలలో కల్లు/సారా కేంద్రాలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలి.

**1. పాఠశాల యాజమాన్య కమిటి భాధ్యతలు:** కమిటి గ్రామపంచాయతీ పరిధిలో గల అన్ని పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలి. సిబ్బంది యొక్క రోజువారీ హాజరు, పాఠశాలలో బోధించే విద్యా ప్రమాణాలు, పాఠశాలయందు గల మౌళిక సదుపాయాలు, మధ్యాహ్నభోజన పథకంలోని పదార్థాల నాణ్యతను కూడా పరిశీలించాలి.

2. గ్రామపంచాయతీలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు మరియు ఒకరిద్దరు ఉపాధ్యాయులతో కలిసి ప్రతి శనివారము ఉప కమిటీ సమావేశము నిర్వహించి, పాఠశాలలోని ఉపాధ్యాయుల హాజరు మరియు విద్యార్ధుల నమోదు, గైర్హాజరు, డ్రాప్‌అవుట్ విద్యార్థుల వివరములు, పాఠశాలకు అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులు మొదలగు వాటిపై చర్చించాలి.

3. ఈ కమిటీ ఉపాధ్యాయుల హాజరు, తని చేసే అధికారంతో పాటు పాఠశాల సక్రమ నిర్వహణ, పాఠ్యపుస్తకాల పంపిణీ, పాఠశాలలోని ఫర్నిచర్, పుస్తకాలు, లాబరేటరీ పరికరాలు సక్రమంగా వినియోగించుకొనే విధంగా తనిచేసే అధికారం ఉంది.

4. పాఠశాలల అభివృద్ధికి అవసరమైన మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం, ఫర్నిచర్ సరఫరా వంటి పనులను తని చేసి నాణ్యతా ప్రమాణాలను పరీక్షించాలి. ఏవైనా లోపాలున్నట్లయితే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలి.

అంగన్‌వాడీ కేంద్రాలలో ఏ విధమైన సదుపాయాలు లభ్యమౌతాయి? వాటి నిర్వహణలో గ్రామ పంచాయతీల పాత్ర ఎలా ఉండాలి?

1. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, 6 నెలల నుండి 6 సంవత్సరములలోపు చిన్నారులకు అనుబంధ పోషక ఆహారము అందిస్తారు.

2. 3 నుండి 6 సంవత్సరముల మధ్య వయస్సు గల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తారు.

3. 11 నుండి 18 సంవత్సరముల వయస్సు గల బాలికలకు (కిశోర) అనుబంధ పోషక ఆహారము అందిస్తారు.

4. పిల్లల దత్తత, అనాధ లేదా నిరాదరణకు గుర్వైన పిల్లల సంరక్షణ.

**గ్రామ పంచాయతీల యొక్క పాత్ర:** పై అంశాలను అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు ఇతర సిబ్బంది వారి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని పర్యవేక్షించాలి. అంతేకాక గ్రామ పంచాయతీ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలికలు మరియు అర్హులైన పిల్లలు మరియు కిశోర బాలికలు ఈ కేంద్రం ద్వారా లభించే సేవలను సక్రమంగా వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టాలి.

బాల బడి: డి.ఆర్.డి.ఎ మరియు అంగన్ వాడి కేంద్రాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. 2.5 నుండి 5.5 సం।ముల వయసు పిల్లలు ఈ పాఠశాలకు అర్హులు. ఈ బడిలో పిల్లలలో పఠన నైపుణ్యాలు పెంచి పరినితి చెందిన పిల్లలుగా ఉపయోగపతుంది. పిల్లల సంపూర్ణ అభివృద్ధియే లక్ష్యంగా బాల పడులు పనిచేస్తున్నాయి.

### సాంఘిక సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణ

గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేసే వసతి గృహాలను పర్యవేక్షించాలి. పాఠశాల యూనిఫామ్‌లు, పుస్తకములు మరియు ఇతర సామాగ్రి సరఫరా మరియు పంపిణీల పనితీరును సమీక్షించాలి. గృహాలలో అందించే ఆహార నాణ్యత మరియు ఇతర సౌకర్యాలను కూడా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. లోపాలేమైనా ఉంటే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలి. అర్హులైన విద్యార్థులకంతా ఈ వసతి గృహాలలో ప్రవేశం లభించేందుకు కృషి చేయాలి.

## మధ్యాహ్న భోజన పథకం

మధ్యాహ్న భోజన పథకం అమలులో గ్రామపంచాయతీల పాత్ర ఎలా ఉండాలి?

1. ఈ పథకం 1 జనవరి 2003 సంవత్సరంలో అన్ని ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగింది.

2. 1వ తరగతి నుండి 7వ తరగతి చదివే విద్యార్థులకంతా ఈ పథకం వర్తిస్తుంది.

3. ఈ పథకం ద్వారా పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందించడంతోపాటు పాఠశాలలోని హాజరు శాతాన్ని పెంచడానికి, అభ్యసనా స్థాయిని పెంచడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

4. మహిళా మండళ్ళు, స్వయం సహాయక సంఘాలు, ఆయా పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల భాగస్వామ్యంతో ఈ పథకం అమలుచేయబడుతుంది.

5. నియమించిన స్వయం సహాయక సంఘాల ద్వారా పాఠశాల పరిసరాలలోని ఆహారం తయారుచెయ్యాలి. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుని పర్యవేక్షణలో జరుగుతుంది.



SthanikaBW43_58_August15.indd 51 15/08/15 4:02 AM

6. ఈ పథకం సమర్థవంతంగా నిర్వహిస్తున్నారా లేదా, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని గ్రామపంచాయతీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.

విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలు/చట్టాలు ఏవి? వాటి అమలులో గ్రామపంచాయతీల పాత్ర :

1. బాలల ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 :

బాలల ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009, ఏప్రిల్ 1, 2010 నుంచి అమలులోనికి వచ్చింది.

ముఖ్యాంశాలు :

1. 6 సం॥లు నుండి 14 సం॥ల వయస్సులో ఉన్న పిల్లలందరికీ ఉచితంగా విద్యను (8వ తరగతి పూర్తి) తప్పనిసరిగా అందించాలి.

2. బడి బయట పిల్లలందరినీ వయస్సుకు తగిన తరగతిలో బడిలో చేర్పించి, ప్రత్యేక శిక్షణ ద్వారా విద్యనందిస్తూ బడిలో కొనసాగేటట్లు చూడాలి.

3. 3 సం॥ల నుంచి 5 సం॥ల వరకు వయస్సున్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి విద్యను అందించాలి.

4. విద్యార్థులను అదే తరగతిలో ఒకటి కంటే ఎక్కువ సంవత్సరాలు కొనసాగించటం, బడి నుండి తీసివేయడం నిషేధం.

5. ప్రవేశ రుసుము, ప్రవేశ పరీక్ష నిషేధం

6. బాల బాలికలను, శారీరకంగా మానసికంగా శిక్షించడం చట్టరీత్యా నేరం.

### గ్రామపంచాయతీల పాత్ర :

1. గ్రామపంచాయతీ పరిధిలోని 0-14 సం॥ల వయస్సు గల పిల్లలందరి రికార్డును నిర్వహించాలి.

2. పాఠశాల యాజమాన్య కమిటీ సర్పంచ్/ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలి. ఈ యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి.

3. పాఠశాల భవనం, బోధనా సిబ్బంది, బోధనా పరికరాలతో సహా అన్ని మౌలిక సదుపాయాల కల్పనలో సహకరించాలి.

4. క్రమం తప్పకుండా ప్రతి నెల యాజమాన్య కమిటీ సమావేశాలను నిర్వహించి కార్యాచరణ రూపొందించాలి.

ఈ చట్టం రాజీవ్ విద్యా మిషన్ ఆధ్వర్యంలో అమలు చేయబడుతుంది.

### 2. సర్వశిక్షా అభియాన్ :

ఉద్దేశ్యం : 6-14 సం.లలోపు గల పిల్లలందరకూ ప్రాథమిక విద్యను అందచేయుట

### గ్రామపంచాయతీ, గ్రామసభల పాత్ర

* తిడి ఈడు కల్గిన పిల్లలందరినీ పాఠశాలల్లో, విద్యా హామీ కేంద్రాలలో, మళ్ళీ బడికి వంటి కార్యక్రమాల ద్వారా పాఠశాలల్లో చేర్పించటం
* తిడిలో నమోదులో, హాజరులో మరియు గ్రహణా సామర్థ్యాలలో లింగ, సామాజిక అంతరాలు తొలగించుట
* ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలలో గల విద్యార్థుల గ్రహణ సామర్థ్యాలను చెప్పుకోదగినంత రీతిలో పెంపొందించుట
* పాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేయుట
* పాఠశాల స్థాయి లేదా గ్రామస్థాయి కమిటీల పనితీరును పర్యవేక్షించుట

### 3. సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐ.సి.డి.ఎస్.)

* 0-6 సం.ల వయస్సులో గల పిల్లల పోషకాహార మరియు ఆరోగ్య స్థాయిలో మెరుగుదల తీసుకునిరావటం.
* 0-6 సం.ల వయస్సు గల పిల్లలకు మానసిక, శారీరక మరియు సామాజిక వికాసానికి అవసరమైన పునాదులను ఏర్పరచుట.
* శిశు మరణాల రేటు, బుద్ధిమాంద్యత, కుపోషణ మరియు డ్రాప్ అవుట్ శాతాలను తగ్గించుట.
* పిల్లల వికాసానికి దోహదపడేలా వివిధ శాఖల పాలసీలలో మరియు పథకాల అమలులో సమన్వయాన్ని సాధించుట.
* పిల్లలకు సాధారణ పోషకాహారం అందచేయటం మరియు ఆరోగ్య సంరక్షణా విధానాలు పాటించుటలో తల్లులకు కావలసిన ఆరోగ్య, పోషకాహార విద్యను అందచేయుట.

### గ్రామపంచాయతీ, గ్రామసభల పాత్ర

* అనుసంధ పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య శిబిరాలు, రిఫరల్ సేవలు, ఆరోగ్య విద్య, అనియత విద్య వంటి సమగ్ర సేవలు అందేటట్లు చూడడం.
* అంగన్‌వాడీ సెంటర్లకు భవనాల నిర్మాణం, త్రాగునీటి సదుపాయం మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించుటకు కృషి చేయుట.
* తల్లుల కమిటీల ఏర్పాటు మరియు పనితీరు పర్యవేక్షణ
* అంగన్‌వాడీ సెంటర్లకు పిల్లలందరినీ పంపేవిధంగా తల్లితండ్రులను ప్రోత్సహించాలి.
* బాల్య వివాహాలు జరుగుకుండా నిరోధించుట.
* తల్లిదండ్రులకు ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కల్పించుట.

### 4. సాక్షర భారత్ :

దేశంలో అక్షరాస్యత పెంచేందుకు జాతీయ సాక్షరతామిషన్ 'సాక్షర భారత్' కార్యక్రమానికి రూపకల్పన చేసింది. సెప్టెంబరు 8, 2009

నాడు అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని మన ప్రధానమంత్రి 'సాక్షర భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**సాక్షర భారత్ ప్రధాన లక్ష్యాలు నాలుగు అవి :**

1. ప్రాథమిక అక్షరాస్యత : అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం లేని వయోజనులకు ప్రయోజన అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం అందించడం.

2. ప్రాథమిక విద్య : ప్రాథమిక అక్షరాస్యతను మించి తమ చదువు కొనసాగించేందుకు, నియత విద్యను సమతుల్యమైన విద్యను పొందేందుకు వయోజన నూతన అక్షరాస్యులకు అవకాశాలు కల్పించడం.

3. నైపుణ్యాభివృద్ధి : నూతన అక్షరాస్యులు, ఇతరులు వారి సంపాదన, జీవన పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి తగు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందించడం.

4. నిరంతర విద్య : వయోజన నూతన అక్షరాస్యులకు, ఇతరులకు నిరంతర విద్యకు అవకాశాలు కల్పించడం. అక్షరాస్యత, అక్షరాస్యానంతర, నిరంతర విద్యా కార్యక్రమాలను ఒకదాని తర్వాత మరొకటి వరుస క్రమంలో నడపడం కాకుండా, పరస్పర కొనసాగింపుగా కలగలిపి నడపడం 'సాక్షర భారత్' ప్రత్యేకత.

**ప్రాధాన్యతా వర్గాలు :**

1. వయోజన నిరక్షరాస్యులందరూ ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు.

2. సాక్షరభారత్ కార్యక్రమం ప్రధానంగా మహిళా కార్యక్రమం. ఈ కార్యక్రమంలో 85 శాతం మంది లబ్ధిదారులు మహిళలే.

3. అక్షరాస్యతా శాతం తక్కువగా ఉన్న షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, అల్పసంఖ్యాక వర్గాలలోని వయోజన నిరక్షరాస్యులపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తారు. ముఖ్యంగా ముస్లింలపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

4. పంచాయతీ రాజ్ సంస్థలలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి ప్రాధాన్యత నిస్తారు.

విద్యాభివృద్ధి కోసం గ్రామపంచాయతీలు చేయవల్సినవి.....

1. తల్లిదండ్రులతో విద్యా కమిటీలను ఏర్పాటు చేసి గ్రామంలోని విద్యాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయవచ్చు.

2. గ్రామంలోని విద్యావంతులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించడంలో వారి సహకారంను తీసుకొనవచ్చును.

3. పాఠశాలలోని మౌలిక సదుపాయాల కల్పన కోసం దాతల సహాయం కోరవచ్చు, పర్యవేక్షణలో దాతలను మరియు ప్రజలను కూడా భాగస్వాములను చేయవచ్చు.

4. విద్యా ఆవశ్యకతపై పిల్లలలో మేథోమథనం కల్పించి వారిని ఉన్నత విద్యవైపు ఆకర్షితులను చెయ్యవచ్చు.

5. గ్రామంలోని విద్య పూర్తయిన తరువాత చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఎక్కడ ఉన్నత విద్యకు అవకాశాలు ఉన్నాయో గుర్తించి వాటిని ఉపయోగించుకోవడానికి విద్యార్థులకు కావలసిన రవాణా మరియు ఇతర సౌకర్యముల కల్పనలో కృషి చేయాలి.

6. పాఠశాల యొక్క పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో విద్యార్థులను కూడా భాగస్వామ్యులను చేసి ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు.

7. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం క్రమం తప్పకుండా పాఠశాలలో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి వారికి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహనను పెంచి వాటిని ఆచరించే విధంగా ప్రోత్సహించాలి.

8. విద్యారంగంలో ప్రైవేటు/కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రవేశించడం వలన మరియు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతా ప్రమాణాలు తగ్గడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పిల్లలకు కోరుకున్న విద్యను అందించడం తలకుమించిన భారం అయినది. కనుక గ్రామ పంచాయతీలు మరియు ఉపాధ్యాయులు కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచడానికి మరియు విద్యార్థుల తల్లిదండ్రులలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యా బోధనపై నమ్మకాన్ని పెంచడానికి విస్తృత కృషి చేయాల్సిన అవసరం చాలా ఉంది.

సమాజ అభివృద్ధిలో విద్య కీలకమైన పాత్ర పోషిస్తుంది. గ్రామాలలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి "గ్రామజ్యోతి" కార్యక్రమములో క్రింద అంశాలను దృష్టిలో ఉంచుకొని ఒక విద్యా ప్రణాళికను తయారు చేసుకుని వాటిని సక్రమంగా అమలు జరిగే విధంగా ప్రజల భగస్వామ్యంతో విద్య కమీటిలు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మరియు విద్యా వంతులు సంపూర్ణ విశేశ కృషి చేయాలి.

(1) గ్రామంలోని 6-14 సం॥లోపు పిల్లలందరిని పాఠశాలలో చెర్పించడము వారు క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలి.

(2) పాఠశాలలో ఉపాధ్యయుల పని తీరును పర్యవేక్షిస్తూ నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలి.

(3) పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు జరిగేల చూడడం.

(4) అంగన్‌వాడీ కేంద్రల ఏర్పాటు చేసి అర్హులైనలందిరికి దాని యొక్క సేవలను వినియోగించుకొనేలా చేయడం, మరియు దాని పర్యవేక్షణ.

(5) వసతి గృహలను పర్యవేక్షిస్తు అర్హులైన విద్యార్థులను వసతి గృహలలో చేర్పించడం.

(6) గ్రామంలో 15సం॥ పై బడిన నిరక్షరాస్యులందరికి వయోజన విద్యను అందించడం.

**ఎ. విజయలక్ష్మి**
**టిసిపార్డు**



SthanikaBW43_58_August15.indd 53 15/08/15 4:02 AM

# గ్రామీణ పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు

భారతదేశంలో పేదరికం నిర్మూలణ అనునది "శతాబ్ది లక్ష్యాలు" మిలీనియం డవలప్‌మెంట్ గోల్స్‌లో ప్రధానమైనదిగా చెప్పుకోవచ్చును. దేశ ఆర్థికాభివృద్ధి కోసం పేదరిక నిర్మూలణ ఒక్క పెద్ద సవాలులాంటిది. వివిధ రాష్ట్రాలు వివిధ ఆర్థిక ప్రణాళికలను తయారుచేసుకొని అమలు పరుస్తారు. దేశం అంతటా ఒకే విధంగా పేదరికం అరికట్టే విధానాలు తీసుకురావడం కొంచెం కష్టమైన పనే. అయిననూ ప్రభుత్వం కాలానుసారంగా, సమయానుసారంగా పేదరిక నిర్మూలణకై కృషి చేస్తూనే ఉంది. 1980 లో పేదరికం చాలా వరకు తగ్గినదనే చేప్పొచ్చు. కాని కొత్తగా చేయబడిన సర్వేలను ఆధారం తీసుకుంటే తొమ్మిదవ పంచవర్ష ప్రణాళికలలో పేదరికం నిర్మూలనకై చర్యలు తీసుకున్ననూ భారత దేశంలో పేదరికం అనునది ఇంకా వ్యాప్తిచెందుతుంది.

అయితే తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక పేదరికం నిర్మూలించడంలో ఆర్థిక అభివృద్ధి యొక్క పాత్రని మొదటి సారిగా గుర్తించడం జరిగింది. పేద ప్రజల ఆదాయ వనరులను పెంపుదలకై స్వయం ఉపాధజ మరియు వేతన ఉపాధి పథకములు, ఆహార బద్రత మరియు సామాజిక భద్రత, సామర్థ్యాల పెంపుదల అనగా కనీస అవసరములైన విద్య, ఆరోగ్యం, ఇళ్ళను గుర్తించుచూ పంచాయతీ రాజ్ సంస్థలు సమర్థవంతంగా పాల్గొనేలా చేయడం వలన పేదరికం నిర్మూలణ చాలా వరకు అరికట్టువచ్చును.

గ్రామీణాభివృద్ధి సాధించడానికి పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేశారు. ఈ సంస్థలు ప్రజా సంస్థలుగా రూపొంది తమ అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించుకొని ప్రజల భాగస్వామ్యంతో "గ్రామ స్వరాజ్" ను స్థాపించాలన్నది లక్ష్యం. గ్రామాలలో అర్హత గల యువతీ

యువకులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుటకు ప్రభుత్వం పథకాలు తయారుచేయడమైనది. అందులో కొన్ని ప్రభుత్వ పథకాలు మీ ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నాం.

### 1. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్(ఎన్.ఆర్.ఎల్.యం):

పేదరికం నిర్మూలన మరియు గ్రామాలలో ఉపాధి అవకాశాలు పెంచడం కోసం మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, భారతప్రభుత్వం వారు ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం స్వయం సహాయక సంఘాల పేద మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పరచడం, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం.

### లక్ష్యాలు- ఉద్దేశ్యాలు

1. దారిద్ర్య రేఖ అట్టడుగున/దిగువన ఉండే పేద ప్రజలను పేదరికం నుండి విముక్తులను గావించడం
2. పేదలకు ప్రణాళిక రూపకల్పనలో, అమలు మరియు పర్యవేక్షణలో యాజమాన్యపు హక్కులు పొందేటట్లు చూడడం.
3. అన్ని విధములైన ప్రక్రియలో మరియు సంస్థలలో పారదర్శకత ఉండేటట్లు చర్యలు తీసుకోవడం.
4. కమ్యూనిటీలను స్వావలంబన మరియు స్వయ ఆధార పదేవిధంగా చూడడం.
5. ఆర్థిక సేవలు, క్యాపిటల్ సేవలు, ఉత్పత్తి సేవలు, ఉత్పాదకత అభివృద్ధి సేవలు అందించడం, అనగా సాంకేతిక విజ్ఞానం, నైపుణ్యాలు, ఇన్‌పుట్‌లు మరియు మార్కెట్ లింకేజిలు
6. దారిద్ర్య రేఖ దిగువన ఉన్న ఆశక్తి గల గ్రామీణ యువతి యువకులకు నైపుణ్యాల అభివృద్ధి, కౌన్సిలింగా ఇచ్చి వారి అభిరుచికి అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం.

### 2. గ్రామీణ ఉపాధి హామీ పథకము :

గ్రామాలలో నివసించే ప్రజలు ***వేరే ప్రాంతాలకు వలసలు వెళ్ళకుండా ఉండడానికి ఈ గ్రామీణ ఉపాధి*** హామీ పథకం రూపొందిచనైనది. 2005 సం॥లో ఈ పథకం భారతదేశంలోకి అమలులోకి వచ్చింది. పనికోరిన గ్రామీణ కుటుంబాలలోని పేద వాళ్ళకు ఒక ఆర్థిక సంవత్సరములో కనీసం 100 రోజులు పనికల్పించడము.

### లక్ష్యాలు/ఉద్ధేశ్యాలు

1. దారిద్ర్య రేఖ దిగువన ఉండే నైపుణ్యం అవసరంలేని కూలిపనిచేయడానికి సిద్ధంగా ఉన్న గ్రామీణ ప్రాంత వాసులు.
2. బలహీన వర్గాలకు పథకములో ప్రాధాన్యత ఇవ్వడం అనగా, యస్.సి./యస్.టి. కులాల వారి భూముల అభివృద్ధి మరియు సాగునీటి సౌకర్యములు కల్పించడము.

### పనులు కల్పించడము, వేతనాలు చెల్లించడము

- ★ పనులుకోరేవారికి గ్రామ పంచాయితీ జాబ్ కార్డులు ఇస్తుంది.
- ★ పనులు చేయడానికి ధరఖాస్తు చేసుకున్న వారికి 15 రోజులలోగా పనులు ప్రారంభిస్తుంది లేదా నిరుద్యోగ భృతి చెల్లిస్తుంది.
- ★ కూలీలలకు చేసిన పని ప్రకారం వేతనాలు బ్యాంకుల ద్వారా/ పోస్టాఫీసుల ద్వారా చెల్లిస్తారు.
- ★ సామాజిక తనిఖీకి అవకాశం.

### పని ప్రాంతములో సౌకర్యాలు

- ★ పనిచేసేచోట త్రాగునీరు, నీడ, ప్రథమచికిత్స సౌకర్యాల ఏర్పాటు.

### చేయదగు పనులు

- ★ నీటి వనరులను సంరక్షించి భూగర్భ జలాలను పెంపుచేసేపనులు.



SthanikaBW43_58_August15.indd 54 15/08/15 4:02 AM

* వనరులను పునరుద్ధరణ గావించడము, భూమి అభివృద్ధి పరచడము.
* కరువు నెదుర్కొనడానికి చెట్లను, అడవులను పెంచడము.
* సూక్ష్మ మరియు చిన్న నీటి వనరుల నిర్మాణము, అభివృద్ధి.

గ్రామీణాభివృద్ధి సాధించడానికి పంచాయితీ రాజ్ సంస్థలను ఏర్పాటు చేశారు. ఈ సంస్థలు ప్రజా సంస్థలుగా రూపొంది తమ అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించుకొని ప్రజల భాగస్వామ్యంతో "గ్రామ స్వరాజ్"ను స్థాపించాలన్నిది లక్ష్యం. అభివృద్ధి, సంక్షేమ శాఖలు ఈ ప్రజా సంస్థల సమన్వయంతో పని చేయవలసి వుంది.

**3. సెర్ఫ్ :**

సెర్ఫ్ అనగా సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ. సెర్ఫ్ అనునది రాష్ట్ర ప్రభుత్వం పేద గ్రామీణ మహిళల జీవనోపాధులను మెరుగుపరచడానికి రూపొందించిన కార్యక్రమముగా చెప్పుకోవచ్చును.

***ఎ. ఇందిరాక్రాంతి పథకం (ఐకెపి):***

ఎన్.ఆర్.ఎల్.యం పథకం క్రింద చేర్చబడిన పథకం ఇందిరా క్రాంతిపథకం. ఈ పథకం ద్వారా గ్రామాలలో నివసించే పొదుపు సంఘం మహిళలక మరియు స్వయం సహాయక సంఘాలకు జీవనోపాధులు మెరుగుపరచుకొనే అవకాశం ఉంటుంది.

**ఉద్దేశ్యము**

* నైపుణ్యాలను పెంపొందించాలి, మహిళా సంఘాలకు చిన్నతరహా వ్యాపారాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా జీవనోపాధి కల్పించబడును.

**ప్రయోజనాలు**

* గ్రామైఖ్య సంఘాల పనితీరు మెరుగుపర్చుట ఎస్.హెచ్.జి.సంఘాల నైపుణ్యాలను పెంచుట
* చిన్నతరహా వ్యాపారాలు చేసుకొనుటకు ఆర్థికసహాయం అందించుట
* మ్యాచింగ్ గ్రాంటు
* అవసరాల నిమిత్తం పావలావడ్డీ ఋణాలు అందించుట
* బ్యాంక్ లింకేజి
* అభయ హస్తం

**అమలు చేయు యంత్రాంగం:**

* ప్రతి మండలానికి ఒక కమ్యూనిటీ రిసోర్స్‌పర్సన్ గ్రామీణాభివృద్ధి శాఖ నుండి ఈ కార్యక్రమాన్ని అమలు పరుస్తారు.

***బి. పావలావడ్డీ పథకం:***

గ్రామాలలో నివసించే స్వయం సహాయక సంఘాల పేద మహిళలక పావలాకే వడ్డీ ఇచ్చే సౌకర్యం ఈ పథకం కలిపిస్తుంది. 15 మంది సభ్యులు సంఘంగా మారి ఒక వి.ఓ ని ఎన్నుకుంటారు. ప్రతి మాసంలో సభ్యులు అందరు వారి ఆదాయంలో కొంత మొత్తమును పొదుపు చేసుకుంటారు. ఆ పొదుపు చేసుకున్న మొత్తాన్ని సంఘం పేరు మీద బ్యాంక్‌నందు జమపరుస్తారు. తద్వారా ఈ పథకానికి బ్యాంక్ లింకేజీ ఉంటుంది.

ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా గ్రామీణ ప్రాంతాలలో మహిళలను స్వయం సహాయక శక్తులుగా మార్చడం. ఈ పథకంలో ఆర్థిక లావాదేవీల పై సాంకేతిక పరిజ్ఞాన సాధనాలు అందుబాటులో కల వు. అనగా ఈ-బుక్ కీపింగా. ఈ పరిజ్ఞానం వలన స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలన్నీయూ ఒక క్రమపద్ధతిలో కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయబడును. దీనివలన జవాబుదారీతనం మరియు పారదర్శకత మెరుగుపడును.

**4. డిస్ట్రిక్ రూరల్ డెవలప్‌మెంట్ ఏజన్సీ (డి.ఆర్.డి.ఎ):**

మండలాలలో వివిధ గ్రామాలక సంబంధించిన పేద, ఎస్.సి. ఎస్.టి, యువతీ, యువకులు మహిళలకు, మైనారటీలకు, వికలాంగులకు డి.ఆర్.డి.ఎ పథకం క్రింద ప్రభుత్వం వివిధ రకములైన లోన్‌లు మంజూరు చేయబడును. ఈ లోన్‌లకు సబ్సిడీ మండలంలో ఉన్న బ్యాంకు ద్వారా ఇవ్వబడును. తద్వారా నిరుపేద గ్రామ ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుంది. గ్రూపులు మరియు ఇన్‌డివిజువల్ సెక్టార్‌ల క్రింద లోన్‌లు ఈ క్రింద చూపబడిన విధంగా ఇవ్వబడును.

**ఐ.ఎస్.బి సెక్టార్**

* పేయింటింగ్ రేడియం వర్క్స్
* ఎంబ్రాయిడరీ టైలరింగా
* ఫుట్‌వేర్ లెదర్ వస్తువుల తయారీ
* పిండిగిర్ని
* వెట్‌గ్రైండింగ్ యూనిట్
* కిరాణదుకాణం లేడీస్ కార్నర్
* డిటిపి, జిరాక్సు యూనిట్
* ఫొటో స్టూడియో
* టెంట్‌హౌస్, క్యాటరింగ్
* సౌండ్‌సిస్టమ్

**రవాణా**

* పాసింజర్ ఆటో (మూడు చక్రాలు)
* ఆటో ట్రాలీ (మూడు చక్రాలు)

**వ్యవసాయపు భూమి కొనుగోలు (గ్రూపు)**

***ఎ. మైనర్ ఇరిగేషన్ (గ్రూపు)***

★ బోర్‌వెల్స్ ★ ఆయిల్ ఇంజన్స్ ★ పైప్‌లైన్‌లు

***ఎ. పశు సంవర్థక యూనిట్లు***

★ గొర్రెలు (20) ★ గేదెలు (2) ★ ఆవులు (2)

★ గోపాల మిత్రకి ఆర్థిక సహాయం

***ఎ. స్వయం సహాయక సంఘాలు (గ్రూపు)***

★ అల్లం వెల్లుల్లి తయారీ యూనిట్ ★ మిర్చిపొడర్ యూనిట్

★ విస్తరాకులు/పేపర్ ప్లేట్ల తయారీ యూనిట్

★ కొబ్బరితాడు తయారీ ★ కాటన్ చీరల రోలింగ్

★ యాసిడ్ తయారీ యూనిట్ ★ బట్టల తయారీ యూనిట్

★ పచ్చళ్ళ తయారీ యూనిట్ ★ డైరీ యూనిట్



SthanikaBW43_58_August15.indd 55 15/08/15 4:02 AM

**5. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పి.యం.జి.ఎస్.వై)**

**ఉద్దేశ్యము**

★ 500 మరియు ఆ పై జనాభా కలిగిన రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు

**ప్రయోజనాలు**

★ రోడ్డు సౌకర్యము లేని గ్రామాలకు రోడ్లు నిర్మించి రవాణా సౌకర్యం మెరుగు పర్చడం

***అమలు చేయు యంత్రాంగం : ఆర్ బి / పంచాయతీరాజ్***

**6. రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుద్దీకరణ యోజన (ఆర్.జి.జి.వి.వై)**

**ఉద్దేశ్యము**

★ విద్యుద్దీకరణకు నోచుకోని గ్రామాలలో విద్యుద్దీకరణ చేయుట

***ప్రయోజనాలు :*** గ్రామీణ ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్‌లు, స్తంభాలు ఏర్పాటు

***అమలు చేయు యంత్రాంగం :*** విద్యుత్ శాఖ

**7. జాతీయ సాంఘిక భద్రతా కార్యక్రమాలు (యన్.ఎస్.ఎస్.పి)**

***అర్హులు:***

★ 65 సం॥ దాటిన వృద్ధులు (రేషన్‌కార్డు/ఓటర్ గుర్తింపు కార్డులో 65 సం॥దాటి ఉండాలి)
★ నిరాధారమైన వితంతువులు
★ విభిన్న ప్రతిభావంతులు (40% పైబడి అంగవైకల్యం గల విభిన్న ప్రతిభావంతులు)
★ చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, కల్లుగీత కార్మికులు

***ప్రయోజనాలు***

★ 65 సం॥ దాటిన వృద్ధులకు, వితంతువులకు, విభిన్న ప్రతిభావంతులకు మరియు వృద్ధ చేనేత కార్మికులకు ప్రతినెల పింఛను ఇవ్వబడును.

***అమలు చేయు యంత్రాంగం:*** డి.ఆర్.డి.ఎ, మండల ప్రజా పరిషత్తు, గ్రామపంచాయతి

**8. స్వచ్ఛ భారత్**

అక్టోబర్ 2, 2014 సం॥రము నుండి నిర్మల్ భారత్ అభియాన్ పథకాన్ని "స్వచ్ఛ భారత్ మిషన్" గా పునర్వ్యవస్థీకరించటం జరిగింది. ఈ పథకం క్రింద వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణ వ్యయం రూ.10,000/- నుండి రూ.12,000/- లకు పెంపుదల చేయబడినది. సదరు వ్యయాన్ని 75:25 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి.

వ్యక్తిగత మరుగుదొడ్లకు ఎమ్.జి.ఎన్.ఆర్.జి.ఎ. నుండి చెల్లించబడుచున్న చెల్లింపులను ఆపివేసి మొత్తం కేంద్ర ప్రభుత్వ వాటా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) నిధుల నుండి చెల్లించబడుతుంది.

నిర్మల్ భారత్ అభియాన్ లో తెలుపబడిన విధంగానే ఘన, ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ (75:25 – కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు) మరియు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సుల (60:30:10–కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కమ్యూనిటి) నిర్మాణానికి కావలసిన నిధులు స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కేటాయించబడినవి.

ఈ కార్యక్రమం అమలులో ప్రవర్తనలో మార్పు, మరుగుదొడ్ల నిర్మాణం, వాడుక విషయమై సమాజంలో ట్రిగ్గరింగ్ మరియు ప్రభావవంతమైన సాంకేతికత, మీడియా సహాయంతో పరిశుభ్రమైన పారిశుద్ధ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై సందేశాన్ని వ్యాపింపచేయటం అనే విషయాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుంది.

**9. సర్వశిక్ష అభియాన్**

***ఉద్దేశ్యము***

★ 6–14 సం॥లోపు పిల్లలందరికి ప్రాథమిక విద్య నందించడం.

**ప్రయోజనాలు**

★ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించుట
★ తరగతి గదుల నిర్మాణం
★ బడిలో చదివే పిల్లలందరికి మధ్యాహ్న భోజనం అమలు చేయుట

***అమలు చేయు యంత్రాంగం***

★ జిల్లా విద్యాశాఖ, మండల విద్యాశాఖ

**10. జాతీయ ఆరోగ్య మిషన్ (యన్.ఆర్.హెచ్.యమ్)**

***ఉద్దేశ్యము***

★ పేద గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం
★ ప్రసవ సమయంలో మాతా, శిశు మరణాల తగ్గింపు

***ప్రయోజనాలు***

★ మాతా, శిశువుల ఆరోగ్య సంరక్షణ
★ వ్యాధి నిరోధక టీకాలు వేయడం
★ ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రసవానికి ఆర్థిక సహాయం అందచేయుట
★ పారిశుద్ధ్య నిర్వహణకు గ్రామపంచాయతికి రూ.10000/-లు గ్రాంటు విడుదల

***అమలు చేయు యంత్రాంగం***

★ ప్రాథమిక, కమ్యూనిటి ఆరోగ్య కేంద్రము

**11. జాతీయ గ్రామీణ త్రాగు నీటి పథకం (ఎన్.ఆర్.డి.డబ్ల్యూ.పి)**

***ఉద్దేశ్యము***

★ త్రాగునీటి సదుపాయం లేని అన్ని ఆవాసాలకు మంచినీరు అందించుట

***ప్రయోజనాలు***

★ గ్రామీణ ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించుట

***అమలు చేయు యంత్రాంగం***

★ జిల్లా గ్రామీణ త్రాగు నీరుశాఖ, మండల ఏ.ఇ

**12. సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథక కార్యక్రమాలు(ఐ.సి.డి.ఎస్.)**

*అర్హులు*

- ★ గర్భవతులు, బాలింతలు మరియు నవజాత శిశువులు (0-6 నెలలు)
- ★ 6 నెలల నుండి 2 సం॥ల వయస్సు గల పిల్లలు
- ★ 3 సం॥రాల నుండి 6 సం॥ల వయస్సు గల పిల్లలు
- ★ కిశోర బాలికలు (11-18 సం॥)
- ★ మహిళలు (18-45 సం॥)

*ప్రయోజనాలు*

- ★ 6 నెలల నుండి 6 సం.లలోపు పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు మరియు కిశోర బాలికలను అంగన్‌వాడి కేంద్రాలలో నమోదు చేసుకొని అనుబంధ పోషకాహారం పంపిణీచేయుట
- ★ 3 సం॥ల నుండి 6 సం॥ల వయస్సుగల బాల బాలికలకు పూర్వ ప్రాథమిక విద్య అందించుట
- ★ లబ్దిదారులందరికి వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య పరీక్షలు, రిఫరల్ సేవలు అందించుట
- ★ మహిళలు (18-45సం), కిషోర బాలికలకు ఆరోగ్య, పౌష్టికాహార విద్య నందించుట

*అమలు చేయు యంత్రాంగం*

- ★ పథక సంచాలకులు, సి.డి.పి.ఓ/సూపర్ వైజర్/అంగన్‌వాడీ కార్యకర్త

*ఎ. సమగ్ర బాలల రక్షణ పథకం (ఐ.సి.పి.యస్.)*

*అర్హులు / అర్హతలు*

- ★ రక్షణ మరియు సంరక్షణ అవసరమున్న బాలలు
- ★ నిర్భాగ్యులైన బాలనేరస్తులు
- ★ చట్టప్రకారం బాధిత పిల్లలు/ సాక్షులుగా ఉన్న పిల్లలు

*ప్రయోజనాలు*

- ★ చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నెం.1098
- ★ దత్తత, పిల్లల ఆలనా పాలన (శిశుగృహ/శిశు విహార్ ద్వారా)
- ★ బాలల సంరక్షణ కేంద్రాలు
- ★ పరిశీలనాగృహాలు
- ★ బాల సదనాలు
- ★ రక్షిత గృహాలు
- ★ తదనంతర సేవలు అందించే గృహాలు

*అమలు చేయు యంత్రాంగం*

- ★ రాష్ట్ర స్థాయిలో బాలల రక్షణ విభాగాధికారి
- ★ జిల్లా బాలల రక్షణ విభాగాధికారి

*జిల్లాస్థాయి*

- ★ బాలల సంక్షేమ కమిటి
- ★ జువైనల్ జస్టిస్ బోర్డు
- ★ ప్రత్యేక జువెనైల్ పోలీస్ యూనిట్

*బి. రాజీవ్‌గాంధీ కిశోర బాలికల సాధికారితా (సబల) పథకం*

*అర్హులు* : 11-18 సం॥రాల బాలికలు

*ప్రయోజనాలు :*

- ★ పై పథకంలో అందించు సేవలతోపాటుగా అంగన్‌వాడీలో అందించే అనుబంధ పోషకాహారం మరియు ప్రతి అంగన్‌వాడి కేంద్రానికి రూ.1000/- విలువ గల ట్రైనింగా కిట్ అందించుట

*అమలు చేయు యంత్రాంగం*

- ★ పి.డి/సిడిపిఓ/సూపర్‌వైజర్/అంగన్‌వాడీ కార్యకర్త

*సి. బాలికా, శిశు సంరక్షణ పథకం (జి.సి.పి.యస్.) 2005*

*అర్హులు*

- ★ ఒక్కరు లేదా ఇద్దరు ఆడపిల్లలు కలిగి, కుటుంబ నియంత్రణ పాటించిన బి.పి.యల్. కుటుంబాలు

*ప్రయోజనాలు*

- ★ ఒక్క బాలికకు లక్ష రూపాయలు
- ★ ఇద్దరు బాలికలకు ఒక్కొక్కరికి రూ.30వేల చొప్పున

*అమలు చేయు యంత్రాంగం*

- ★ పథక సంచాలకులు సి.డి.పి.ఓ/సూపర్‌వైజర్/అంగన్‌వాడీ కార్యకర్త

*డి. ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగా యోజన పథకం (ఐ.జి.ఎం.ఎస్.వై.) నల్లగొండ జిల్లాలో మాత్రమే*

*అర్హులు*

- ★ 19 సం॥రాలు నిండి, మొదటి సారి గర్భం దాల్చిన మహిళలు

*ప్రయోజనాలు*

- ★ రూ.4,000/-లు మూడు విడతలుగా ఆమె ఖాతాలో జమ చేయుట
- ★ మొదటి విడత ఆరు నెలల గర్భిణీగా ఉన్నప్పుడు రూ.1500/-,
- ★ రెండవ విడత కాన్పు అయి శిశువు జననాన్ని నమోదు చేసిన తరువాత 1500/-
- ★ మూడవ విడత శిశువుకు వ్యాధి నిరోధక టీకాలు అందించిన తరువాత రూ.1000/-లు

*అమలు చేయు యంత్రాంగం*

- ★ పథక సంచాలకులు సిడిపిఓ/సూపర్‌వైజర్/అంగన్‌వాడీ కార్యకర్త

గ్రామాలలో నివసించే వారికి ఉపాధిఅవకాశాలు మెరుగుపరచుకునేందుకు రూపొందించిన ఇలాంటి పథకాలపై ప్రజలకు అవగాహన ఉండడం అవసరం. తద్వారా గ్రామాలలో నిరుపేద ప్రజలకు స్వయం ఉపాధి పథకాలు గూర్చి అవగాహన ఇస్తూ పేదరికం నిర్మూలించవచ్చును. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మకమైన "గ్రామజ్యోతి" కార్యక్రమం ద్వారా గ్రామాలలో నివసించే ప్రజలకు కనీస అవసరాలైన త్రాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య మొదలగువాటిని ప్రణాళికల తయారీలో వాటిని చేర్చడంవలన పేదరిక నిర్మూలించవచ్చును.

***- కుసుమ మాధురి, టిసిపార్డ్***



SthanikaBW43_58_August15.indd 57 15/08/15 4:02 AM

# మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలు పరచుటలో గ్రామపంచాయతీ నిర్వహించవలసిన కార్యక్రమము

**జాతీయ గ్రామీణ ఉపాధీహామీ చట్టం 2005 ఆగష్ట్ 23వ తేదీన పార్లమెంట్‌లో ఆమోదం పొందిందీ. (జాతీయ గ్రామీణ హామీచట్టం, 2005) చట్టం 3042గా 2005 సెప్టెంబర్ 5వ తేదీ గెజిట్‌నందు ప్రకటించడమైనది. ఈ పథకం మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా నార్పల మండలంలోని బండపల్లి గ్రామం నందు అప్పటి ప్రధానిగారు ఫిబ్రవరి 2006 లో ప్రారంభించటమైనది.**

జాతీయ గ్రామీణ ఉపాధీహామీచట్టం 2005లోని సెక్షన్ (1) కి 2009 అక్టోబర్ 2వ తేదీన సవరణ గావించి, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టానికి మహాత్మాగాంధీ పేరును ఆపాదించి 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీహామీ చట్టంగా (యం.జి.యన్.ఆర్.ఇ.జి.ఎ.) మార్చారు. (భారత గెజిట్ ప్రత్యేక నోటిఫికేషన్ 2009 అక్టోబర్ 2వ తేదీ నెం. 53) ఈ చట్టం దేశ చరిత్రలో ఒక మైలురాయి వంటిది.

భారతదేశంలో మొదటిసారి 200 జిల్లాలు రెండవ సంవత్సరం 130 జిల్లాలు, మూడవ సంవత్సరం 2008-09లో మరో 285 జిల్లాలలో ప్రారంభించటమైనది. ఇప్పటివరకు మొత్తం మనదేశంలో 619 జిల్లాలలో ఈ పథకం అమలులో ఉన్నది.

పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటిసారిగా 13 జిల్లాలు రెండవ విడత 6 జిల్లాలు, మూడవ విడత 3 జిల్లాలలో ఈ పథకం ప్రారంభించటమైనది. ఇప్పుడు మొత్తం 9 తెలంగాణా జిల్లాల్లో ఈ పథకం అమలులో ఉన్నది.

నైపుణ్యం అవసరంలేని కూలిపని చేయడానికి ముందుకువచ్చే ప్రతి కుటుంబంలోని వయోజనులందరికి వందరోజులు (ఒక కుటుంబానికి) తక్కువ కాకుండా ఒక ఆర్థిక సంవత్సరంలోఉపాది కల్పించటంతోపాటు సుస్థిరమైన ఆస్తులు కల్పించుటకే ముఖ్య ఉద్దేశ్యంతో అమలుకాబడుతున్న చట్టమే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం 2005.

## ఉద్దేశ్యాలు:

జాబ్‌కార్డు కలిగివుండి, పనికోసం(ధరఖాస్తు) నమోదు చేసుకున్న ప్రతి కుటుంబానికి, చట్టబద్ధమైన హామీతో ఒక ఆర్థిక సంవత్సరములో కనీసం 100 రోజులు పని కల్పించడం.

సుస్థిరమైన ఆస్తుల సృష్టి ద్వారా నిరుపేదల జీవనోపాధిని మెరుగుపరచడం.

గ్రామపంచాయతీలో మహాత్మాగాంధీ (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేయవలసిన కార్యక్రమాలు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణా ఉపాధి హామీ పథకం నందు గ్రామపంచాయతీ ప్రతి సంవత్సరం.ఈ పథకం యొక్క ప్రాముఖ్యత గూర్చి, గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామాలకు, టాయ్, టామ్ ద్వారాగానీ, మైకు ద్వారా గానీ గ్రామ ప్రజలందరికీ తెలియజేసి, గ్రామసభ సమావేశం ఏర్పాటు చేసి డిమాండ్‌ను అంచనా వేసి వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఎన్ని ప్రాధాన్యతా గల పనులను చేపట్టవచ్చో వాటిని ప్రతిపాదిస్తుంది. గ్రామంలో పనులు ఉండే కాలాన్ని మరియు వలసలు పోయే కాలాన్ని పరిగణలోనికి తీసుకుంటూ అందరికీ వీలైన సమయంలో గ్రామసభను ఏర్పాటు చేయటం వలన పనికోరే వారందరూ ఈ గ్రామ సభలో పాల్గొని వారివారి ప్రాధాన్యతలను, అవసరాలను తెలియజేస్తారు. దీనికి అనుగుణంగా వార్షిక ప్రణాళికలను తయారు చేయాలి.

పనులు గుర్తించే ముందు, గుర్తించి తరువాత, గ్రామసభ నిర్వహించి గ్రామము యొక్క అవసరాల గ్రామసభలో చదివి, అందరికి తెలియజేసి లేబర్ బడ్జెట్ మరియూ వేతనము మెటిరియల్ నిష్పత్తి (60:40)లో అధికంగా చేయువారి 1.5% కూడా కలిపి లేబర్ బడ్జెట్టును తయారు చేయవలయును.

గ్రామసభ ప్రణాళికా టీమ్ సభ్యులైన పి.ఓ, బిపిఓ, ఈసి,టిఏ, ఎఫ్ఏ; మరియూ పంచాయితీ సెక్రటరీ సర్పంచి గారి అధ్యక్షతన నిర్వహించవలయును.

లేబర్ బడ్జెట్, వేతనము మరియూ మెటీరియల్ తయారుచేయు విధానము:

రిజిష్టరు చేసుకున్నటువంటి ప్రతి కూలీ కుటుంబానికి 100 పని కల్పించబడునట్లు రూపొందించవలయును.

## కూలీల హక్కులు

గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద గ్రామీణ ప్రజలకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ద్వారా కొన్ని హక్కులు కల్పించబడినవి.

**1.** నైపుణ్యత అవసరంలేని కూలీ పనిచేయటానికి ముందుకువచ్చే 18సం॥లు నిండిన వయోజనులందరూ తమపేరును గ్రామ పంచాయతీలో నమోదు చేసుకొని జాబ్‌కార్డును పొందేహక్కు.



SthanikaBW43_58_August15.indd 58 15/08/15 4:02 AM

**1.** నైపుణ్యత అవసరంలేని కూలీ పనిచేయటానికి ముందుకువచ్చే 18సం॥లు నిండిన వయోజనులందరూ తమపేరును గ్రామ పంచాయతీలో నమోదు చేసుకొని జాబ్‌కార్డును పొందేహక్కు.

**2.** గ్రామపంచాయతీలు నమోదు చేసుకుని జాబ్‌గారు పొందినవారికీ పనిని కోరేహక్కు, పని కోరిన ప్రతిఇంటికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజులకు తక్కువ కాకుండా పనిని తప్పనిసరిగా కల్పించాలి.

**3.** పనికొరకు దరఖాస్తు చేసుకున్న 15 రోజులలో కుటుంబ పరిమితికి లోబడి కోరుకున్న పని దినాలు కల్పిస్తారు, పని కల్పించని పక్షంలో కూలీలకు రోజువారీ నిరుద్యోగ భృతిని పొందేహక్కు కల్పించబడినది

**4.** నిరుద్యోగ భృతిని మొదటి 30 రోజులకు కనీసం కూలీరేటులో 25% మిగిలిన రోజులకు 50% చొప్పున చెల్లించాలి.

**5.** చేసిన పనికి సంబంధించిన కూలీని 15 రోజులలోపు చెల్లించాలి, లేనిచో ఆలస్యపు చెల్లింపులను చేసినందులకు కూలీలకు వారి వేతనంతోపాటు అదనంగా నష్టపరిమారం చెల్లించాలి. దీనిద్వారా కూలీలకు పనిచేసిన 15 రోజుల లోపు వేతనం పొందు హక్కు అలా పొందలేనిచో ఆలస్యవేతన చెల్లింపులకు గాను నష్టపరిహారం పొందే హక్కు కల్పించబడినది.

**6.** పనివద్ద కనీస సౌకర్యాలు పొందే హక్కు

**7.** సమానవేతన చట్టం 1976 ప్రకారం స్త్రీ,పురుషులకు సమానవేతనం పొందే హక్కు ఈ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మాత్రమే కల్పించబడినది

పనిచేసే ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే నష్టపరిమారం రూ. 50,000/- తీవ్ర అంగవైకల్యము సంబంధిస్తే 25,000/- రూ॥ చెల్లిస్తారు. అదేవిధంగా గాయపడిన వ్యక్తికి ఆసుపత్రిలో చేరి ఉంచాల్సి వస్తే ఆసుపత్రిలో అయిన ఖర్చు, వైద్యం మందుల ఖర్చుతో పాటు కూలీ రేటులో 50% తగ్గకుండా ఆసుపత్రిలో ఉన్నన్ని రోజులు వేతనాన్ని పొందేహక్కు కూడా ఈ ఉపాధితో హామీ చట్టం 2008 ద్వారా కూలీలకు కల్పింపబడింది.

## జాబ్‌కార్డు పొందే విధానం:

**1.** గ్రామంలో నివసిస్తున్న పని చేయుటకు సిద్ధంగా ఉన్న అర్హులైన వారికి జాబుకార్డు, ధరఖాస్తు చేసుకున్న యెడల జాబ్‌కార్డు ఇవ్వవలయును.

**2.** ఎఫ్-1 నమూనా ధరఖాస్తు ఫారం నింపి గ్రామపంచాయితీ సెక్రటరీ / ఫీల్డు అసిస్టెంట్‌కు ఇచ్చి రశీదు పొందవలయును.

**3.** ధరఖాస్తు ఫారంనకు రేషన్‌కార్డు జిరాక్సు కాపీ జతపర్చవలెను.

**4.** ధరఖాస్తు చేసిన 15 రోజులలోపు జాబ్‌కార్డు పొందవచ్చును.పనిపొందే విధానం

1. జాబు కార్డు కలిగియున్న ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో పనిపొందే హక్కు ఈ చట్టములో కల్పించబడినది.

2. జాబుకార్డు కలిగి ఉండి, నైపుణ్యం లేని పనులను చేయటానికి సిద్దంగా ఉన్నవారు, ఏదేని తాత్కాలిక శ్రమశక్తి సంఘ సభ్యులై ఉండాలి.

3. గ్రామంలో ఎవరైనా వికలాంగులు పనిచేయుటకు సిద్ధంగా ఉన్నచో వారు వికలాంగుల శ్రమశక్తి సంఘంలో సభ్యులై ఉండాలి.

4. పై విధంగా ఏదేని సంఘంలో సభ్యులు పని కోరినచో వారికి ధరఖాస్తు చేసుకున్న 15 రోజుల లోపు పనిని పొందే హక్కు కలదు.

ఆలస్యపు వేతన చెల్లింపు పరిహారము

మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005లోని 6వ అధికరణలోని మూడవ ఉపఖండంలో పేర్కొన్న విధంగా రోజువారీ వేతనాల చెల్లింపులను వారంలో ఒకసారి లేదా పని పూర్తి చేసిన పక్షం రోజులకు మించకుండా చెల్లించాలి.

చట్టం 25వ అధికరణంలో చెప్పినట్టుగా చట్టంలోని అంశాలకు భిన్నంగా వ్యవహరిస్తే పరిహారం విధించేందుకు వేతనాల చెల్లింపులో జాప్యం జరిగితే అది కూడా ఆ చట్టంలోని ప్రధాన అంశాలను ఉల్లంఘించినట్లే అవుతుంది.

**టి.ఎం.కె. గాంధీ**
టిసిపార్డు



SthanikaColor59_66_August15.indd 59 15/08/15 3:33 AM

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో పలు సంక్షేమ మరియు సామాజిక భద్రత పథకాలను రూపొందించి అమలు పరుస్తున్నది. వాటిలో కొన్ని "ఆసరా పథకము" "కళ్యాణ లక్ష్మి" మరియు "షాది ముబారక్" పథకాలు.

ఆసరా పథకం ద్వారా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, గీత కార్మికులకు, బీడి కార్మికులకు, చేనేత కార్మికులకు మరియు ఎయిడ్స్ బాధితులకు మొదలగు వారందరికి కనీస అవసరాలను తీర్చుకుని సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని వారి జీవితంలో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో నెలసరి పింఛన్ పథకమును ప్రవేశపెట్టి వారి జీవితానికోక భరోసా కల్పిస్తున్నది.

అదే విధంగా షెడ్యూల్డ్ కులాల మరియు తెగల కుటుంబంలో పుట్టిన ఆడపిల్ల పెళ్లిని భారంగా భావించడం, చదువు చెప్పించకపోవడం, చిన్నతనం నుండే ఆడపిల్లనే వివక్షత చూపడం, వంటి చర్యలకు పాల్పడటం, ఆర్థిక ఇబ్బందులను ఎదురుకోవడం వంటి వాటి నుండి వారికి మనోధైర్యం కల్పించడానికి 'కళ్యాణ లక్ష్మి' అనే పథకం ప్రవేశపెట్టి ఈ పథకము ద్వారా 18 సం॥లు నిండిన ఆడపిల్ల పెళ్లి సమయంలో ఒకేసారి రూ.51,000/ అందజేయబడుతుంది.

అలాగే మరియొక పథకము "షాది ముబారక్" పథకము. దీని ద్వారా 18సం॥లు పైబడిన పేద ముస్లిం ఆడపిల్ల పెళ్లికి రూ.51,000 అందజేస్తారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆడపిల్ల తల్లిదండ్రులకు ఆడపిల్ల పెళ్లి భారంగా భావించరాదనే ఉద్దేశ్యంతో వారిని గౌరవంగా పెంచి, సంతోషంగా పెళ్లి చేయాలి, అందుకనే రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా కల్గించే కార్యక్రమం.

పై పథకాలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశ్యముతో రూపకల్పన చేసినారు. అట్టి ఉద్దేశ్యం నెరవేరాలంటే ఈ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే చెందాలి, ఈ పథకాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపైన వుంది.

ముఖ్యంగా గ్రామాలలో పని చేయుచున్న ప్రభుత్వ సిబ్బంది, రాజకీయ నాయకులు, చదువుకున్న యువకులు, స్వచ్ఛంద సంస్థలు మొదలగు వారి బాగస్వామ్యం చాలా అవసరం ఎందుకంటే గ్రామీణ ప్రజలలో అక్షరాస్యత శాతం తక్కువ కనుక అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాల ద్వారా లబ్ధిపొందేలా చర్యలు చేపట్టాలి.

## ఆసరా పథకము

ప్రతి పేదవాడి మోములో చిరునవ్వు చూడాలని గతనికి భిన్నంగా, వినూత్నంగా, ఉపయుక్తంగాఉండే 'ఆసరా' సామాజిక భద్రత పింఛన్ పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది, ఈ పథకాన్ని వయస్సు పైబడి ఎలాంటి పని చేయలేని వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, చేనేత, గీత, బీడి కార్మికులందరికి మరియు ఎయిడ్స్ బాధితులకు, మొదలగు వారందరికి కనీస అవసరాలను తీర్చుకొనటానికి ఆసరా పథకము ద్వారా నెలసరి పింఛన్ అందజేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేయడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి పథకము

అభివృద్ధిలో భాగంగా షెడ్యూలు కూలాలు మరియు తెగల కొరకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకము ద్వారా 18 సంవత్సరాలు పైబడిన యస్.సి, యస్.టి ఆడ పిల్ల పెళ్లి కొరకు రూ.51,000 ఒకేసారి పెళ్ళి సమయంలో చెల్లించే విధముగా ఉత్తర్వులు జారి చేసింది.

***అర్హతలు:***

- షెడ్యూలు కూలాలు మరియు తెగల (యస్.సి, యస్.టి) పెళ్లి కాని ఆడపిల్లలు.
- తెలంగాణ రాష్ట్ర ప్రాంతం వారు అయి ఉండాలి.
- 18సం॥లు వయస్సు నిండిన వారు అయి ఉండాలి.
- కుటుంబ సంవత్సర ఆదాయం రూ.2,00,000 మించరాదు.
- వివాహము అక్టోబర్ ,2 2014 తరువాత అయి ఉండాలి.

## షాది ముబారక్ పథకము

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పేద ముస్లిం ప్రజల అభివృద్దే ధ్యేయంగా పలు అభివృద్ధి పథకాలను అమలు పరుస్తున్నది. ముఖ్యంగా పెళ్లి కాని ఆడ పిల్లల కొరకు "షాది ముబారాక్ పథకము అమలు చేస్తున్నది. ఈ పథకము ద్వారా 18సం॥లు నిండిన పెండ్లి కాని ఆడపిల్లలకు పెండ్లి సమయంలో రూ.51,000 చెల్లించే విధముగా ఉత్తర్వులు జారి చేసింది.

***అర్హతలు:***

- పెళ్లి కాని ఆడపిల్ల ముస్లిం అయి ఉండాలి.
- ఈ అమ్మాయి తెలంగాణ రాష్ట్ర ప్రాంతం వారు అయి ఉండాలి.
- ఈ అమ్మాయి 18సం॥లు వయస్సు నిండి ఉండాలి.
- కుటుంబ సంవత్సర ఆదాయము రూ.2,00,000 మించరాదు.
- పెళ్లి అక్టోబర్ 2, 2014 తరువాత జరిగి ఉండాలి.

ఈ పైన పెర్కొన్న పథకాల గురించి గ్రామంలో విస్తృతంగా ప్రచారము చేసి అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ధిపొందెలా, గ్రామ ప్రణాళిక తయారు చేసుకొని అమలు పరచడము మరియు గ్రామసభ మీటింగాలో సమీక్షించడము ద్వారా ఈ పథకాలు విజయవంతము అవుతాయి, ప్రభుత్వ ఉద్దేశ్యము నెరవేరి పేద ప్రజల అభ్యున్నత జరుగుతుంది. ఇలా జరగాలంటే ప్రజల భగస్వాస్వాం చాలా అవసరం.

*– ఇ. రాజు, టిసిపార్డ్*



SthanikaColor59_66_August15.indd 60 15/08/15 3:33 AM

# తెలంగాణాలో కార్మిక సంక్షేమం

**కార్మిక సంక్షేమ పథకాలలో నమోదైన ప్రతి భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగాలలోని నిర్మాణ కార్మికుల తెలంగా ప్రభుత్వము చాలా మంచి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నది. అందులో కొన్ని గ్రామీణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు**

- భవన నిర్మాణ కార్మికునిగా నమోదైన 12 నెలల తరువాత అతని భార్యకు రెండు కాన్పుల వరకు ప్రతి కాన్పుకు రూ. 10,000/- చొప్పున ఇవ్వడం జరుగుతుంది. అలాగే అతని ఇద్దరి పిల్లలకు మరియు అతని కూతుళ్ళకు మొదటి కాన్పునకు రూ. 10,000/- ఇవ్వడం జరుగుతుంది.
- ప్రసూతి సమయంలో వైద్య ఖర్చులు కాక ఇతర వైద్య ఖర్చులకుగాను రూ. 30,000/-ల వరకు ఇవ్వడం జరుగుతుంది.
- ఇది లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో మాత్రమే జమచేయబడుతుంది.
- రిజిష్టరు కార్మికులకు ప్రమాదవశాత్తు కానీ, సహజ మరణం కాని సంభవించినచో దహన ఖర్చులకు రూ. 20,000/- ఇవ్వబడును.
- రిజిష్టరు కాని భవన నిర్మాణ మరియు ఇతర కార్మికులకు పనిచేయు ప్రదేశంలో ప్రమాదవశాత్తు చనిపోతే సహాయనిధిగా రూ. 60,000/- ఇవ్వబడుతుంది.
- పైన తెలిపిన మొత్తమును వారసులకు కానీ, నామినీకి కానీ దహన మరి యు ఖనన సమయంలో చెల్లించబడును.
- ఈ పథకం 01.05.2015 నుండి అమలులోనికి వచ్చింది.
- రిజిష్టరు అయిన లేక రిజిష్టరు కాని కార్మికుడు పనిచేయుచుండగా ప్రమాదవశాత్తు చనిపోతే అతని మృతదేహమును సొంత స్థలం చేర్చుటకు కి.మీకు రూ. 20/- చొప్పున చెల్లించబడును. ఒకవేళ దహన ఖర్చులు సరి యైన సమయంలో చెల్లించకపోతే ఇతర భృతి చెల్లించునప్పుడు దానితో పాటుగా చెల్లించాలి.
- బోర్డులో రిజిష్టరు అయిన కార్మికులు పనిచేసే ప్రదేశంలో కాని, వేరే చోట కాని చనిపోయిన లేక శాశ్వత వికలాంగులుగా మారిన వారికి రూ. 3,00,000/-లు చెల్లించబడుతుంది.
- రవాణా వాహన డ్రైవర్‌లకు, హెూం గార్డులకు, పత్రికా విలేఖరులకు సామాజిక భద్రత పథకం క్రింద ప్రమాధ భీమా క్రింద రూ. 5,00,000/- చెల్లించబడుతుంది.

అంతే కాక ఇంకా పలు సంక్షేమ పథకాలు కార్మికుల కోసం అమలు పరుస్తున్నాయి.

గ్రామ జ్యోతి కార్యక్రమం వేదికగా మన గ్రామ పంచాయితీలో ఉన్న సోదరీ సోదరమణులకు ప్రభుత్వ పథకాలు అందేటట్లు ప్రయత్నము చేయడం మన బాధ్యత.

**శ్రీ లింబగిరి స్వామి, టి. సిపార్డ్**

# ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు

**జీవనోపాదులను పెంచటమే లక్ష్యంగా నిరుద్యోగ గ్రామీణ యువతకు బోర్డు ద్వారా యువతకు అగరువత్తుల తయారి, పేపరు మేకింగు, ఫైల్ అట్టల తయారి, తాటి బెల్లం తయారి, నూనెల గానుగలు, సబ్బుల తయారి, క్రొవ్వొత్తుల తయారి, మురుక్కుల తయారి, తేనె పరిశ్రమ, వస్త్రముల తయారి, నిల్వ పదార్థాల తయారి, తోలు వస్తువుల తయారి, పేపర్ బ్యాగు తయారి తదితర గ్రామీణ ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని అనుబంధ కార్యక్రమాల పైన శిక్షణలు కల్పిస్తున్నారు.**

**జాతీయ గ్రామీణ జీవనోపాదుల పథకము:** ఈ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతములో నివసించే వారికి ఆదాయాలను పెంచే ప్రయత్నములో జీవనోపాదులను పెంచటమే లక్ష్యంగా ప్రవేశపెట్టినారు. బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయము పొంది గ్రామీణ ప్రాంతాలలో వీలుండి చేపట్టే ప్రతి పని టీ కొట్టు, హాటల్, తినుబండారముల తయారి, పిండిమర, రైస్‌మిల్, బ్యూటిపార్లర్, చేతి వృత్తుల వారు కమ్మరి, కుమ్మరి, వడ్రంగము, కంసాల, సాలె, పనులలో నైపుణ్యం పెంచడం, పంచర్ షాపు, కిళ్ళీకొట్టు, కిరాణ షాపు, దుకాణములు తదితరంగాల యందు ప్రోత్సహించుచున్నారు.

దీనిని ప్రోత్సహించుటకు ఋ్రాూణే-జుఌజ ల ద్వారా ుశీ లను తగు శిక్షణలు చీోవీ పైన ఇచ్చి పథకం ఉద్దేశ్యం, నిర్వహణ, తీరుతెన్నుల గురించి వివరంగా వివరిస్తున్నారు. ఈ ుశీ ల ద్వారా గ్రామీణ ప్రాంత పొదుపు సంఘ సభ్యులకు వివరించుచున్నారు. అలాగే నైపుణ్యాలను పెంచి ఆదాయాలను పెంచుటకు శిక్షణలు, సబ్సిడీ, ఆర్థిక సహాయ సహకారాలనందించుచున్నారు. ఆదాయాలను పెంచుచున్నారు.

**ఇందిరా క్రాంతి పథకము:** సెర్ప్ ద్వారా డి.ఆర్.డి.ఏ. ద్వారవ ఇందిరా క్రాంతి పథం అమలు చేయుచున్నారు. ఇందులో భాగంగా అణగారిన ఆదరణకు నోచుకోని ప్రజలను వారిలో అందరిని ఒక చోటకు తీసుకువచ్చి వారిలోని శక్తి సామర్థ్యాలను గుర్తించి సంఘటిత పరచి అవసరాలను గుర్తించి వారి ఆదాయాలను పెంచడం.

పేదరికం నిర్మూలన కొరకు ప్రయత్నం చేయడంలో భాగంగా పేద ప్రజలను రీసర్వే ఆధారంగా పేదలు, నిరు పేదలుగా గురి ంచి వారిలో చిన్న పొదుపు సంఘాలుగా ఏ ర్పాటుచేసి యస్.హెచ్.సి. వారినుండి 20 సం॥లకు ఒక గ్రామైక్య సంఘంగా ఏర్పరచి వారినుండి మండల మహిళా సమాఖ్యగా ఏర్పాటు చేసి వారినుండి జిల్లా సమాఖ్యగా ఏర్పాటు చేసి ఆ సభ్యులందరికి పొదుపు చేయుట నేర్పించి, మీటింగుల నిర్వహణ గురించి తెలిపి అప్పులు పొందుట, పుస్తకాలు వ్రాయుట నేర్పించి వారికి బ్యాంకు లింకేజీలు, సి.ఐ.యఫ్., రివాల్వింగా ఫండ్, మ్యాచింగా గ్రాంటు ద్వారా ఆదాయాలను పెంపొందింపచేయటం, సక్రమ పుస్తకాల నిర్వహణ పంచ సూత్రాలు, కట్టుబాట్లు ఏ ర్పాటు చేసి మహిళలు, విభిన్న ప్రతిభావంతులలో సంఘాలుగా ఏర్పాటు చేసి వారితో మార్కెటింగు, యన్.పి.యం., యన్.ఆర్.ఎల్.యం., వివిద ఆదాయ మార్గాల ద్వారా పేదరిక నిర్మూలన దిశగా పనిచేస్తున్నాయి.

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణాభివృద్ధి ఉపాధి హామీ పథకం:** గ్రామ ప్రాంతాల వారికి ప్రకృతి వనరుల ఆదారంగా గాలి, నీరు, భూమి, అడవులు, ఆకాశం తదితర అంశాలలో 100 రోజులు జాబ్ కార్డ్ ద్వారా పని కల్పించి పురుషులతో సమానంగా మహిళలకు సమాన వేతనం చెల్లించుట 100 రోజుల పని కల్పించుట పని కల్పించలేక పోతే నిరుద్యోగ బృతి ఇవ్వబడును. వాటర్‌షెడ్ పండ్లతోటల పెంపకం, భూమి నీరు నిల్వల పనులు చేపట్టు ఉపాధి కల్పించడం

**ఐ.జె.పి ఇందిరా జలప్రభ:** గ్రామ ప్రాంతాల బడుగు వర్గాల కోసం, వారికొరకు ఇందిరా జలప్రభ భూమి అభివృద్ధి చేసి, నీరు కొరకు బోరుబావులు త్రవ్వించి పూలు, పండ్ల తోటలు పెంపకం, వ్యవసాయం చేసుకొనుటకు ఏర్పాటు చేసి పని కల్పించి ఆదాయాల ను పెంచడం.

**జి. రామేశ్వరరావు , టి. సిపార్డ్**



SthanikaColor59_66_August15.indd 61 15/08/15 3:33 AM

# గ్రామంలో మౌలిక వసతులు

గ్రామాల్లో మౌళిక వసతుల ఏర్పాటు చాలా కీలకమైనది

నీరు, పారిశుధ్యం, విద్యుదీకరణ, ప్రజా రవాణా బయోగ్యాస్, స్టోరేజ్ గొడౌన్లు, కమ్యూనిటి సెంటర్లు, పాఠశాలలు, అంగన్‌వాడి భవనములు, మూత్రశాలల నిర్మాణం, రిపేర్లు మొదలైనవి చేయతల పెట్టినప్పుడు, ముందుగా గ్రామ పంచాయితీ సమావేశంలో ప్రాధాన్య క్రమంలో చర్చించి, బడ్జెట్ కేటాయింపుల పరిమితిలో అంచనాలు తయారు చేయటానికి, సాంకేతిక విభాగం వారిని కోరుతూ తీర్మానం చేయాలి.

### గ్రామ వసతులు కల్పించడంలో కీలక అంశాలు

1) పథకం అమలు

2) పర్యవేక్షణ అధికారాలు

3) మూల్యాంకన

4) ఎంట్రి పాయింట్ ప్రవేశ కార్యక్రమాలు

5) సంస్థాగత నిర్మాణం, సామర్థ్యం

6) క్రోడీకరణ

ప్రతి గ్రామ పంచాయితీకి, గ్రామంలో గల ప్రజలందరికీ కావలిసిన మౌళిక సదుపాయాలు అందించాల్సిన బాధ్యత ఉంది. దీనిలో భాగంగానే, గ్రామ పంచాయితీ, వివిధ కమీటిల సమన్వయంతో సంయుక్తంగా, ప్రజలందరికీ ఉపయోపడేటట్లు ప్రణాళికలు వేయడం, అమలుపరచడం, దానికి కావల్సిన యాజమాన్యం చేయడం వంటివి ఖచ్చితంగా అమలు చేయాలి. దీనిలో భాగంగా, గ్రామ పంచాయితీ సమావేశంలో చర్చించి, ఈ క్రింది విధంగా అమలు చేయాల్సి ఉంటుంది.

***(1) సన్నాహక దశ/మొదటి దశ:*** ప్రాధన్య క్రమంలో పనులను గుర్తించి, వాటిని ఎక్కడ ప్రారంభించాలి అని నిర్ణయించుట.



***(2) ప్రణాళిక దశ:*** ఇంజనీరింగ్ విభాగాలలో సంప్రదించి, అంచనాలుత తయారు చేయించి గ్రామ సభలో తెలియపరచడం.

***(3) అమలు దశ:*** పనిని ప్రారంభించి, సకాలంలో పూర్తి చేయించడం.

***(4) పర్యవేక్షణ, ఆడిటింగ్:*** చేపట్టిన పనులను గ్రామ పంచాయితీ ద్వారా పర్యవేక్షించి, ఆడిటింగ్ చేయించాలి.

గ్రామ స్థాయిలో ఉండే వ్యక్తులు, సంస్థల యొక్క పాత్ర - బాధ్యతలు



***గ్రామ సభ:*** గ్రామ సభలో గ్రామంలో గల అందరిని దృష్టిలో పెట్టుకొని ఈ క్రింది విధంగా నిర్ణయాలు తీసుకోవాలి:

(1) జనాభా ఎంత మంది, వారికి కావల్సిన సదుపాయముల గురించి తెలుసుకొనుట

(2) గ్రామానికి కావలిసిన మౌళిక సదుపాయములు

(3) అనుకూలంగా ఉన్న వనరులు ఏమిటి?

(4) ఎటువంటి పథకం మనకు కావాలి?

(5) ఈ పథకాన్ని ముందుకు తీసుకొని పోవడానికి ప్రతి కుటుంబం ఎంత వరకు దోహదపడుతుంది.

(6) ప్రతి కుటుంబం ఎంత వరకు, వారి స్థాయిని బట్టి యూజర్ ఛార్జీలు చెల్లించగలరు?

(7) గ్రామంలో గల యస్.సి, యస్.టి మరియు దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు కావల్సిన సబ్సిడీలు ఏమి ఇవ్వవచ్చును?

వీటికి అనుగుణంగా గ్రామ సభ గ్రామ ప్రణాళికకు అమోదం తెలియజేస్తుంది.

## గ్రామాల్లో మౌలిక సదుపాయముల గురించి రూపొందించిన వివిధ పథకములు

1. Niramal Bharath abhiyan(నిర్మల్ భారత్ అభియాన్) మరుగుదొడ్ల నిర్మాణం.
2. Sarva siksha abhiyan (సర్వశిక్ష అభియాన్) పాఠశాల గదులు మరియు మౌలిక సదుపాయములు నిర్మాణం
3. Integrated child development (ICDS) బిల్డింగ్ నిర్మించుటకు
4. Woman & Child Development Department ద్వారా ICDS (Integrated child development Scheme) లో బిల్డింగ్ నిర్మాణం.
5. Rural water Supply – ద్వారా Water Tank నిర్మాణం.
6. PMGSY (Pradhana Mantri Grameena sadak Yozana) ద్వారా వివిధ రోడ్ల నిర్మాణం.
7. NRHM - (National Rural Health Mission) ద్వారా వివిధ సానిటరి మరియు మురుగ కాల్వలు నిర్మాణం.

*గ్రామ పంచాయితీ:* గ్రామ పంచాయితీ గ్రామ సభను నిర్వహించి, ఈ క్రింది విధంగా బాధ్యతలను నిర్వర్తిస్తుంది:

1. ప్రణాళికను అమోదింప చేసుకోవడం, నిధులను సమకూర్చుకోవడం.
2. గ్రామ సభలో యూజర్-ఫీ ఛార్జీలను అమోదింప చేసుకోవడం.
3. ఇంజనీరింగ్ విభాగంలో సంప్రదించి అంచనాలు రూపొందించి, అమలు చేయించుకోవడం.
4. పనులు ప్రారంభించ చేసుకోవడం.
5. పలు విభాగాలను సమన్వయపరిచి, అమలు చేయించుకోవడం.
6. శిక్షణ పొందిన పని వారిని ఎంపిక చేసుకోవడము.

### గ్రామ సర్పంచ్

గ్రామ సర్పంచ్ ఆ గ్రామ పెద్దగా మౌళిక సదుపాయాల విషయంలో బాధ్యతతో, నాయకత్వంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాల్సి ఉంటుంది. గ్రామ సభను నిర్వహించి, ప్రజలందరిని భాగస్వాములుగా చేసి, నిర్వహణా పరంగా పలు కమీటిలను నిర్మించి, క్రియాత్మకంగా ఏర్పడేటట్లు, పని చేసేటట్లు చేయాలి. కార్యక్రమం సజావుగా జరిగేటట్లు, అన్ని వర్గాలకు, యస్.సి, యస్.టి మరియు పేద కుటుంబాలకు అందరికి సమానంగా మౌళిక వసతులు అందేటట్లు చూడాలి. మౌళిక వసతులకు కావల్సిన నిర్మాణాలు చేపట్టడం, ఉన్న నిధులతో, తక్కువ ఖర్చుతో కార్యక్రమాలు చేపట్టడం, మండలాధికారుల సమన్వయంతో కార్యక్రమాన్ని అమలు చేయడం వంటివి చేయాలి.

### పంచాయితీ / వార్డు మెంబర్లు

పంచాయితీ సభ్యులు, వార్డ్ సభ్యులు వారి వార్డులలో గల ప్రజలకు అవగాహన కల్పిస్తూ తగు నాయకత్వం వహించాలి. గ్రామ సభలో ప్రజలు క్రియాశీలకంగా పాల్గొనేటట్లు చేయడం, వారి వార్డులలోని అన్ని గృహాలకు సరిపడినంత నీరు సరఫరా అయ్యేటట్లు చూడటం, కావలసిన అన్ని మౌళిక సదుపాయములు గుర్తించడం, ప్రణాళికలో పాల్గొనడం, కార్యక్రమాన్ని పర్యవేక్షించడం, నిర్మాణాల పర్యవేక్షణ మొదలైనవి చేయాలి.

### గ్రామ పంచాయితీ ద్వారా మౌళిక సదుపాయాలు

ప్రభుత్వ నిధులకు, గ్రామ పంచాయితీ నిధులు చేర్చి, ప్రజా విరాళాలు సేకరించి, శ్రమదానం రూపంలో ప్రజల సహాయ సహకారాలను పొంది ప్రస్తుతము ఉన్న పథకాలను అభివృద్ధి పరిచి, కొత్త పథకాలను చేపట్టడం.

మురుగు కాల్వల నిర్వహణ సరైన పద్ధతిలో చేయడం, సోక్ పిట్టు తవ్వి మురుగు నీటిని మళ్ళించాలి.

గ్రామంలో బేస్‌లైన్ సర్వేచేసి, దారిద్ర్యరేఖకు దిగువన మరియు ఎగువన ఉన్న వారిలో మరుగు దొడ్లు లేని వారు, ఉన్న వారిని గుర్తించడం – పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రములలో మంచినీటి వసతులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేనిచో వాటిని కట్టించాలి. గ్రామస్తులందరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని, వాటిని తప్పనిసరిగా ఉపయోగించుకొనేటట్లు చేయడం.

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి కావలిసిన మరుగుదొడ్లు, పాఠశాల, మరియు అంగన్‌వాడీ కేంద్రాలకు కావలిసిన నిధులు గుర్తించి మెంబర్ సెక్రటరీ (యస్.ఇ.డబ్ల్యు.యస్) పారిశుధ్య కమిటీ (డి.డబ్ల్యు.యస్.సి) కి తెలియచేయాలి. అర్హులకు మరుగుదొడ్లు మంజూరు చేయించడవ, వారికి కావలిసిన శిక్షణ పొందిన తాపీ మేస్త్రీలను, నిర్మాణంలో సహాయం, సలహాలు అందజేయాలి. తక్కువ ఖర్చులో నిర్మించే మరుగుదొడ్ల నమూనాలు, సాంకేతిక సమాచారం ప్రజలకు అందచేయాలి.

గ్రామజ్యోతి కార్యక్రమంలో మౌలిక సదుపాయాల ప్రాధాన్యతాంశాలను గుర్తించి చేపట్టాలి.

*– పి. వెంకటరామిరెడ్డి*



SthanikaColor59_66_August15.indd 63 15/08/15 3:33 AM

గ్రామజ్యోతి

# గ్రామాభివృద్ధికి భాగస్వామ్య ప్రణాళిక

**ప్రధానముగా భాగస్వామ్య ప్రణాళికల తయారీలో ప్రధాన లబ్దిదారులైన గ్రామస్థాయిలో గ్రామసభలోని సభ్యులైన గ్రామపంచాయతీలో నమోదైన ఓటర్లు మరియు గ్రామ సభ గ్రామపంచాయతీ మరియు గ్రామపంచాయతీ పాలక వర్గములోని ముఖ్యుడైన సర్పంచులకు ఉద్దేశించినది. ప్రస్తుత ప్రధానమైన సమస్య ఏమిటంటె గ్రామస్థాయిలోని పేద వారి భాగస్వామ్యము లేకపోవడము మరియు ఎన్నికైన ప్రజా ప్రతినిధులలో స్థానిక సమస్యలను అధిగమించడములో సరైన పద్ధతిలో సిద్ధముగా ఉండకపోవడం. అందుకొరకు స్థానిక సుపరపాలన కొరకు భాగస్వామ్య ప్రణాళిక రచన అవసరమవుచున్నది.**

**ఉద్దేశము:**

1. పంచాయతీరాజ్ లోని ఉద్యోగులకు మహిళలతో సహా వారి అవగాహన పెంచుట ద్వార వారిలో దాగి ఉన్న నైపుణ్యమును బయటకు తీసి వారి సమస్యలను వారు పరిస్కరించుటలో వారికి గల శక్తి సామర్థ్యములను ఉపయోగించునటుల అవగాహన పెంపొందించుట. చాలా సందర్భాలలో మహిళా సర్పంచులకు వారు పోషించు సర్పంచు అనే క్రొత్త పాత్రపై వారికి సమగ్ర అవగాహన పెంచుటలో ఉపయోగ కారిగా చేయడం.
2. భాగస్వామ్య ప్రణాళిక రచనలోని పద్దతులను తెలియ జేయుట ద్వార వారి అవగాహణా సామర్థ్యాన్ని పెంచి, ప్రణాళిక రచనలో భాగస్వాములకు మంచి సలహాదారులుగా తయారు చేయడం.
3. భాగస్వామ్య ప్రణాళిక రచనలో గల వివిధ దశలు అనగా సమాజిక చైతన్యము నుండి సామాజిక పర్యవేక్షణ మరియు మూల్యాంకణము వరకు గల దశలను కలిసి ఉండుటయే గాక భాగస్వామ్య ప్రణాళిక రచనలలో ఉపయోగించు వివిధ పద్ధతులను తెలుపుతుంది.

**భాగస్వామ్య ప్రణాళికల తయారి మరియు నిర్వహణ.**

**భాగస్వామ్య ప్రణాళిక తయారి:**

భాగస్వామ్య ప్రణాళిక తయారీ అనే పద్దతిలో సామాజిక వర్గము వారు అనుకున్న స్థాయికి చేరుకొనుటకు, ప్రస్తుతము ఉన్న సమస్యల తీవ్రతను దానికి దారి తీసిన పరిస్థితులను అవగాహణ పర్చుకొని, ఆ సమస్యలను అదిగమించుటకు చేయవలసిన కార్యాచరణను తయారు చేయడం. ప్రతిభా శాలురు కావాలి కాని వారు మాత్రము కేవలం సంధాన కర్తలు, సహాయకారులు గా మాత్రమే పనిచేయాలి. అంతే కాకుండా తమది కాని దానికొరకు ఎవరూ కూడా భాగస్వాములు కావడానికి ఇష్టపడరు. ఇతరులు ప్రతిభావంతులైనప్పటికిని వారు తయారు చేసిన ప్రణాళికలు అమలు పరుచుటలో ప్రజలు భాగస్వాములు కావడానికి వారిని ఉత్తేజ పరచలేవు.

ఏది ఏమైనప్పటికి క్రొత్తగా ఎన్నికైన లక్షలాది ప్రజా ప్రతినిధులకు అందులో సగం మంది మహిళలు అయిన వారికి స్థానిక భాగస్వామిక ప్రణాళిక తయారు చేయుటలో మరియు నిర్వహణలో ప్రతిభను పెంచడం అనేది చాలా పెద్ద సవాలు. ఈ మార్గదర్శిణి జిల్లా స్థాయిలో గాని మండల స్థాయిలో గాని ఆఖరుకు గ్రామ పంచాయతీ స్థాయిలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సర్పంచులతో సహా మరియు ఆయా స్థాయిలోని ప్రభుత్వ ఉద్యోగులకు అవగాహణ కల్పించుటకు చాలా ఉపయోగ పడుతుంది.

**భాగస్వామ్య ప్రణాళిక తయారీలో ని నియమాలపై అవగాహణ కల్పించుట**

పై స్థాయి నుండి తయారుచేయబడిన ప్రణాళికలను క్రింది స్థాయిలో అమలు పరుచుట ద్వార సాదించిన అభివృద్ధి కన్న క్రింది స్థాయిలో నుండి పై స్థాయి కి అను విధానము ద్వార ప్రణాళికలు తయారు చేయబడి క్రింది స్థాయిలో అమలు పర్చబడిన విధానము లో సాదించిన అభివృద్ధి ఎక్కువగా ఉందని మనము చూస్తూనే ఉన్నాము.

అభివృద్ధి క్రమము అనేది నిపుణులు మరియు శిక్షణ దానికంటె ప్రాథమికముగా వారు నమ్మిన దానిని నేర్చుకొనుట ద్వార ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. స్థానికముగా ఉన్న ప్రజలకు వారు తీసుకున్న నిర్ణయాలు వారికి కలగజేసినంత నమ్మకము శిక్షణ ఇవ్వ బడిన నిపుణుల ద్వార కలుగ జేయలేమనే విషయము చాలా ముఖ్యమైనదిగా గుర్తించాలి. వివిధ శాఖల సాంకేతిక సిబ్బంది స్థానిక ప్రభుత్వాలతో కలసి పనిచేయాలే తప్ప స్థానిక ప్రభుత్వాలచే తయారు చేయబడిన ప్రణాళికలపై తీర్పులు చెపుతూ కూర్చోరాదు.

భాగస్వామిక ప్రణాళిక తయారీలో స్థానిక సాంప్రదాయక అభివృద్ధి ప్రణాళిక తయారు దారునకు తాను పనిచేయు పద్ధతిలో చాలా ఊహలు ఉంటాయి. ప్రస్తుత వికేంద్రీకృత ప్రణాళిక పద్ధతులు ఒకో సారి ప్రణాళిక తయారీ క్రమము లో ప్రజలను దూరంగా ఉంచుతాయి అలాంటివి స్థానిక అభివృద్ధిలో అనుకున్న ఫలితాలను ఇవ్వడములో వాటి సమర్థతను అదుపులో ఉంచి మళ్ళీ కేంద్రీకృత నిర్ణయాలకు దారి తీస్తాయి. ప్రాథికమిక సమస్య ఏమిటంటె మొదలు ప్రజలు మారాలా? లేక ప్రణాళిక తయారీ పద్ధతులు మారాలా? అనేదానికి సమాదానము ఇంకా ఇవ్వబడలేదు.

స్థానిక మార్పు కోరు సహాయకులుగా, అభివృద్ధి ప్రణాళిక తయారీ దారులైన ప్రజలకు అర్థం గాని ప్రణాళిక పద్దతలను మార్చి చాలా సులభముగా అర్థమయ్యేలా ప్రణాళిక పద్ధతులను తయారు చేయాలి. ప్రస్తుతము ఉన్న పరిస్థితులకు అనుకూలంగా స్థానిక ప్రణాళిక తయారీలో చాలా సులభమైన పద్ధతులను మరియు సాంకేతిక పద్ధతులను వారికి అర్థమయ్యేలా మరియు స్థానికేతరుల ప్రమేయాన్ని వీలైనంత తగ్గించు టకే ఈ కరదీపికలను తయారు చేయాల్సి వచ్చింది

**స్థానిక అభివృద్ధి ప్రణాళిక అమలులోని వివిధ దశలు**

1.పథక సమన్వయ కర్తను నియమించుట, 2.పథకం అమలు మరియు పర్యవేక్షణ కమిటీ వేయుట., 3.సిబ్బంది శిక్షణ, 4. పారదర్శకత, 5. ఆటంకాలను ముందుగానే ఊహించుట, 6. సమయాను సారముగా నిధుల విడుదల

73వ రాజ్యాంగ సవరణ ద్వార గ్రామ సభ ఏర్పాటు చేయబడి సామాజిక సమీకరణ కు చాలా శక్తివంతమైన ఆయుధముగా మారింది. వివిద రకాల సంఘాలు, ఆరోగ్య మరియు అక్షరాస్యత కార్యక్రమాలు, మహిళా సంఘాలు, సమాచార ప్రసార సాధనాలైన వార్తా పత్రికలు,రేడియో, టెలివిజన్ కూడా సమాజ స్థాయిలో సామాజిక సమీకరణలో చాలా ప్రముఖ పాత్ర పోషిస్తాయి. సమాజ స్థాయిలో గ్రామీణ పేదల సాంఘిక సమీకరణ చేయుట ద్వార వారి జీవితాలను ప్రభావితము చేయు సమస్యలకు నేరుగా జత చేయుటవలన వారు అభివృద్ధి ఫలాలను పొందగలగుతారు. గ్రామీణ పేదల సాంఘిక సమీకరణ సక్రమముగా జరగాలంటె స్థానిక అభివృద్ధిపై వారి జీవన విధానాల సమస్యల పై జరుగు సమాచారమును ఎక్కువగా వారు పొందగలగాలి. స్థానిక అభివృద్ధి పథకాలు మరియు కార్యక్రమాల యొక్క సమాచారమును గ్రామీణ పేదలకు ఉచితముగా దొరుకు వెసులుబాటు కల్పించడమే దీనికి మంచి మార్గము. ఈ విషయమే కేరళ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పంచాయతీ రాజ్ వ్యవస్థ విజయానికి కారణమయింది.

యస్. శంకరయ్య , టిసిపార్డ్



SthanikaColor59_66_August15.indd 64 15/08/15 3:33 AM

# గాంధీజీ కలలుగన్న స్వరాజ్యస్థాపనకు ఆదర్శం ఈ గంగదేవిపల్లి

**గ్రామీణ సుస్థిర అభివృద్ధి సాధనలో కొత్త ఒరవడులు సృష్టిస్తూ ఎందరికో స్ఫూర్తినందిస్తున్నది గంగదేవిపల్లి గ్రామం. సమస్యల సుడిగుండమైన గంగదేవిపల్లి గ్రామ ప్రజలు.. సమైక్యత.. ముందుచూపు.. స్వయంపాలన...సామ్మిడి నిర్వహణ వంటి వినూత్నసమర్థ విధానాల ద్వారా గ్రామ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ, ఆంధ్ర రాష్ట్రానికే గాక యావద్దేశానికే ఆదర్శ గ్రామంగా అనేక అవార్డులు స్వీకరించింది.**

సమస్యల పరిష్కారానికై గ్రామంలో పలు కమిటీలను ఏర్పాటు చేసుకొని ఐక్యతతో పాటుగా బహుముఖనాయకత్వాన్ని పెంపొందిస్తూ, ప్రజల సంపూర్ణ భాగస్వామ్యంతో అడుగులు ముందుకు వేస్తూ ప్రగతికి బాటలు వేస్తున్నారు. సాటి గ్రామాలకే కాకుండా సమాజ సేవా రంగంలో నిమగ్నమై ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలకు కూడా స్ఫూర్తినిస్తున్న గ్రామం గంగదేవునిపల్లి.

గంగదేవిపల్లికి సందర్శకుల రద్దీ దినదినం ఎక్కువైతూ వస్తుంది. ఇందులో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, అభివృద్ధికాముకులైన అధికారులూ వున్నారు. సందర్శకులకు గ్రామాభివృద్ధి తెలియజేయుటకు, సమస్యలను అధిగమించటానికి తీసుకున్న చర్యలు, కమిటీల భాగస్వామ్యం మొదలగు విషయాలలో అవగాహన కల్పించుటకు ప్రత్యేకంగా "చైతన్య శిక్షణా కమిటీ"ని గ్రామంలో ఏర్పరచుకోవడం జరిగింది.

**2. గంగదేవిపల్లి నాడు – నేడు**

1995కు పూర్వం ఈ గ్రామం మచ్చాపూర్ క్రింద శివారు పల్లెగా వుండేది. భౌగోళికంగా వరంగల్ నర్సంపేట రహదారిలో పి.డబ్ల్యు.డి. రోడ్డు నానుకొని వున్న గ్రామం అయినా ప్రాథమిక సదుపాయాలు కూడా లేకుండేవి. చిన్న ఊరే కొన్ని పూరిగుడిసెలు మరికొన్ని పెంకుటిండ్లు. భూస్వాములే పెద్దరైతులు ఈ వూళ్ళోలేరు. సన్న చిన్నకారు రైతులు వ్యవసాయ కూలీలే పశుపోషణ వీరి వృత్తి. నాడు ఈఊళ్ళో చదువుకున్న వారి సంఖ్య కూడా వ్రేళ్ళ మీద లెక్కించదగిన సంఖ్యే వుండేది. ఆ రోజుల్లో గ్రామాభివృద్ధి, వనరుల అభివృద్ధి మరియు పరిశుభ్రత గూర్చి పట్టించుకున్న వాళ్ళేలేరు. ఊళ్ళోకి రావడానికి రోడ్డు సరిగా వుండేది కాదు. కాస్త రేగడి నేల కావటం వల్ల కొద్ది వానకే ఆ వున్న యిరుకు రోడ్డు బురదమయం. ప్రజలకు మరుగుదొడ్డి మాటే తెలియదు. దీని మూలంగా రోడ్డంతా అస్తవ్యస్తంగా, అపరిశుభ్రంగా వుండడంతో రోడ్డుపై నడవడమే దుర్భరంగా నరకంగా అనిపించేది. 1972 వరకు ఇండ్లల్లో కిరోసిన్ దీపాలే! విద్యుచ్ఛక్తి సదుపాయం లేదు. ఈ గ్రామ పరిధిలో చెరువులుగాని ప్రవహించే వాగులు గాని లేవు. దినదినం భూగర్భజలం అడుగంటుతున్న పరిస్థితులలో ఈ ఊళ్లో మంచి నీటి కరువు బాగా వుండేది. ఊరి మధ్యలో ఒక బావి. అందులో నీళ్ళు కూడా అంతంత మాత్రమే వుండేవి. గ్రామస్థులందరూ బిందెలు పట్టుకొని వరుస క్రమంలో నీళ్ళు తోడుకునేవారు. రాత్రింబగళ్ళు యిదే వరుస. అయినా సరిపడా నీరు దొరికేది కాదు. మహిళల గోలలు బకెట్లు బిందెల చప్పుడుతో బావి వద్ద రేయింబవళ్ళు సందడే సందడి. సరిపడా నీరు దొరకనప్పుడు పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య జీవన విధానాలెలా వుంటాయో మనం ఊహించవచ్చు, నేటికి గ్రామానికి 23 కి.మీ. దూరం నుండి వెళ్ళుతున్న కాకతీయ కాలువ వలన కూడా ఈ గ్రామానికి ప్రయోజనం లేకుండా వుంది.

గ్రామంలోని తగాదాలకు ముఖ్యకారణం సారాయి త్రాగడం, దీన్ని అరికట్టడానికి గ్రామప్రజలను సమీకరించి మంచిచెడులను వివరించి సారా నిషేధానికి గ్రామంలో శ్రీకారం చుట్టడం తొలి సంస్కరణ. సాధకబాధలు అనేకం కావచ్చు. గ్రామంలోని యువకులు కూడా అనేక చీవాట్లు పడవచ్చు. విసిగి వేసారకుండగా అనేక తడవలు గ్రామసభ నిర్వహించవచ్చు కాని విజయం సాధించే పట్టుదలతో గ్రామస్థులు ఏకంకావడం ఒక సన్మార్గాన్ని ఎంచుకోవడం ఇది గంగదేవిపల్లికే ఒక అలంకరంగా, చెప్పుకోదగిన అంశముగా, సంస్కరణగా నిలిచింది. గ్రామంలో త్రాగునీటి కరువు వున్న సందర్భంలో రాజమౌళి గారి నాయకత్వంలో గ్రామ ప్రజలు బాలవికాసను ఆశ్రయించడంతో గ్రామంలో రెండు మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం గావించడం వలన గ్రామంలో మంచినీటి కొరత తొలగిపోయింది.

నీటి వసతి లేని ఈ గ్రామంలో ఊరి ప్రక్కనే యున్న అతిచిన్న కుంటను రెండు సార్లు బాలవికాస పూడిక తీయించడంతో కూడా గ్రామస్థుల ఐక్యతానిబద్ధతను సంస్థ గమనించింది. ఈగ్రామంలో మంచినీటి నిర్వహణ తీరు రాష్ట్రంలోని ఆర్.డబ్ల్యు.ఎస్ గ్రామీణ సరఫరా శాఖ అధికారులే మంచినీటికమిటి ద్వారా జరుగుచున్న నీటి పంపిణీ విధానాన్ని అడిగి తెలుసుకొని, కమిటీని అభినందించడం చెప్పుకోదగిన అంశం.

1993 నుండి ప్రతీ రోజు గ్రామస్థులకు గా॥ 600 గం॥ నుండి 1000 గం॥ల వరకు కుళాయిల (నల్లాల) ద్వారా నీరందించడం. ఒక్క రూపాయికే 20 లీ. ఫ్లోరైడ్ లేని ఆరోగ్యకరమైన మంచినీరు నిత్యం అందించడం అసమాన్యమైన విషయం. 1993 నుండి ఈరోజు వరకు వాటర్ సప్లైబోరు మోటారు కాలికపోవడం మరో విశేషంగా చెప్పుకోవచ్చు. 3. 3. ప్రస్తావన

గ్రామంలో నివసించే ప్రజలు వారి సదుపాయాల కోసం 'ఎవరో వస్తారని ఏదో చేస్తారని' ఎదురుచూసే స్వభావం నుంచి దూరం కావాలి. ఎవరి గ్రామాన్ని వారే అభివృద్ధి చేసుకునే వుద్దేశంతో ఒక ప్రణాళికాబద్ధంగా ఐక్యతగా నిబద్ధతతో పనిచేస్తే గ్రామం బాగుపడటమే కాక గ్రామస్థుల సౌకర్యాలు మెరుగుపడతాయి. 'కృషితో నాస్తి దుర్భిక్షం' అనే ఆర్యోక్తి ప్రకారం అంకితభావంతో పనిచేస్తే అభివృద్ధి శిఖరాలను అధిరోహిస్తారనడంలో సందేహం లేదు. ఇదే ప్రాతిపదికన వుత్సాహంగా విజయపథం వైపు పయనిస్తున్న గ్రామం గంగదేవిపల్లి.

వరంగల్‌నర్సంపేట ప్రధాన రహదారిపై జిల్లా కేంద్రానికి 14 కిలోమీటర్లు, మండల కేంద్రమైన గీసుకొండకు 5 కిలోమీటర్ల దూరంలో వున్నటువంటి చిన్నగ్రామం గంగదేవిపల్లి. ఫ్లోరైడ్ రహిత మంచి నీటిని గ్రామ ప్రజలకు సమర్థవంతంగా అందించడం, గ్రామంలో కొంతమేర సి.సి.రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం, నూటికి నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం మరియు వాటిని వుపయోగించుకోవడం, ఈ విధంగా గంగదేవిపల్లిలో ప్రవహిస్తున్న చైతన్యదీప్తి జిల్లాలోనే కాకుండా, రాష్ట్రంలోని ఎన్నోగ్రామాలకు ప్రసరించడంవల్ల ఆయా గ్రామాలు కూడా ఈ స్ఫూర్తితో ముందుకు కదిలే ప్రయత్నాలు చేస్తున్నాయి. వివిధ అభివృద్ధి పథకాల అమలులో ఈ గ్రామం సాధిస్తున్న పురోగతి దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులను ఆకర్షిస్తోంది. గ్రామంలో 16 కమిటీలు పనిచేస్తున్నప్పటికీ, మంచినీటి కమిటీ మరియు గ్రామపంచాయితీ కమిటీ సంయుక్తంగా గ్రామాభివృద్ధిలో ప్రధాన భూమికను పోషిస్తున్నందున మండల, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో రాజకీయాలకు అతీతంగా గుర్తింపు పొందింది.

గ్రామంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధిని ఎప్పటికప్పుడు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా రాష్ట్రంలోనే గాక దేశ విదేశాలలో గూడా గంగదేవిపల్లి ప్రగతిని తెలియజేడయం వలన ఈ గ్రామానికి సందర్శకుల ఒత్తిడి పెరుగుతూ వస్తుంది.

ప్రభుత్వాలు, స్వచ్ఛందసంస్థలు, ప్రజాప్రతినిధులు, టాటా కంపెనీ, ఆంధ్రాబ్యాంక్, ఇంకా మనసున్న మహనీయులందరి సహాయ సహకారాలు ఈ అభివృద్ధికి తోడ్పడినాయి. మనమందరం కూడా గ్రామజ్యోతి కార్యక్రమం లో మన గ్రామ పంచాయితీని ఒక ఆదర్శవంతమైన పంచాయితీగా తీర్చిదిద్దుకునుటకు కృషి చేద్దాం.



SthanikaColor59_66_August15.indd 65 15/08/15 3:33 AM

# ఆదర్శగ్రామం అంకాపూర్

ఆదర్శగ్రామం అంకాపూర్, పసిడి గ్రామమే అంకాపూర్, ఈ గ్రామాభివృద్ధి వెనక దాగి ఉన్న చెమట చుక్కలు, కట్టుబాట్ల వెనక ఉన్న ఐకమత్య బలమే, ఒకే మాటపై నిలబడి, భూమిలో నుండి బంగారం దొరుకుతుందని, నిధులు దొరుకుతాయని కథల్లోనే చదవాలి కాని భూమిలో నుండి బంగారాన్ని తీయొచ్చనే నిజాన్ని నిజం చేసి సాధించి చూపించారు అంకాపూర్ గ్రామపంచాయతీ ప్రజలు.

ఆర్మూర్‌కు 6 కిలోమీటర్ల దూరంలో నిజామాబాద్‌కు 16 కి.మీ దూరంలో ఈ గ్రామము కలదు. ఈ గ్రామములో జనాభా 5689 కలదు. 4128 ఓటర్లు కలరు, 1240 గృహాలు కలవు. 2205 ఎకరాల భౌగోళిక విస్తీర్ణం, గ్రామకంఠము 160, వ్యవసాయ భూమి 1790 ఎకరాలు కలదు.

*పాడిపంటలకు నిలయమై, పసిడి కాంతులతో విరాజిల్లుతున్న అంకాపూర్ గ్రామము సాధించి ప్రగతి.*

* ఉదయాన్నే 4 గం॥లకు రామరామ అంటూ మైకులో విని నిద్రలేస్తుంది ఊరు.
* ఉదయం 6 గం॥లకు పంటపొలాల్లో పండిస్తున్న పంటలకు శ్రమించడం
* ఉదయం 8 గం॥లకు మార్కెట్లకు బండ్లల్లో, ఆటోల్లో, ద్విచక్రవాహనాలలో కూరగాయలు, పాలు తరలించడం.
* అంకాపూర్ గ్రామములో గ్రామభివృద్ధి కమిటీ 1974లో ఏర్పడినది.
* ఈ కమిటీ అందరి సహకారంతో భవనం నిర్మించినది. అదే సర్వసమాజ భవనం నిర్మించబడినది. ఈ గ్రామభివృద్ధి కమిటీలో జనాభా ప్రాతిపదికన 32 మంది సభ్యులు ఉంటారు. ప్రతి సం॥ ఆగష్టున క్రొత్త సభ్యులను నామినేట్ చేస్తారు.
* సర్వ సమాజ్ వారు చేసే ప్రతి ఖర్చును జమ, ఖర్చు వివరాలను అన్ని కుల సంఘాలకు జిరాక్సు కాపీని సభ్యుల ద్వారా పంపిస్తారు.
* సామరస్య పూర్వకంగా అన్ని సమస్యలను పరిష్కరించడము సర్వ సమాజ ప్రధాన లక్ష్యం.
* గ్రామములో జరిగే ఏ వివాధాలైనా పోలీస్‌స్టేషన్ కు వెళ్ళవు.
* కమిటీ నిర్ణయానికి గ్రామస్తులు కట్టుబడి ఉంటారు. అభివృద్ధి పనులకు, ఉత్సవాలకు, పండుగలను కమిటీ వారే ముందుండి ఆర్థిక పరమైన అంశాలు చూసుకుంటారు.
* నూతన పాఠశాలను కమిటీ నిర్మాణం చేయించారు.
* పశువులు నీరు త్రాగుటకు గ్రామము నలువైపుల నీటి తొట్లు నిర్మాణం చేశారు.
* పేకాట, జూదం, సారా నిషేదించారు.
* అంకాపూర్‌లో మొదటిసారి 1970 సం॥లో గంగా, కావేరి పేరిట సీడ్ ప్రాసెసింగ్ ప్లాంటు ఏర్పాటు చేశారు.
* ఈ గ్రామములో 9 నెలల పాటు పసుపు పంట పండిస్తారు.
* మొక్కజొన్నలో అంత పంటగా పసుపు సాగు చేస్తారు.
* రకరకాల కూరగాయలకు నిలయం అంకాపూర్ గ్రామము.
* పాడి పరిశ్రమలో ఈ గ్రామము ముందుంది.
* పశువుల ఆసుపత్రి కలదు.
* అదునాతనమైన సౌకర్యాలతో గ్రంథాలయం, అన్ని హంగులతో రైతు సంఘం
* గ్రామస్తులే స్వయంగా నిర్మించుకున్న గ్రామపంచాయతీ భవనము
* అంకాపూర్ అభివృద్ధిలో భాగమైన ఆంధ్రాబ్యాంకు

మొత్తముగా అంకాపూర్ ఒక అభ్యుదయ క్షేత్రం. రైతన్నల దివ్య క్షేత్రం, సమిష్టితత్వం వారి ప్రవృత్తి. వ్యవసాయమే వారి జీవనాధారం. రాత్రింబవళ్ళు దానికే వారు అంకితం.

***"అన్నదాతా సుఖీభవ"***

***ఆదర్శగ్రామము "అంకాపూర్"***

'గ్రామజ్యోతి కార్యక్రమంలో మన గ్రామముకూడా ఒక ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుకుందాము.

*– బి. లింబగిరి స్వామి, టిసిపార్డ్*

## పల్లె సమగ్ర సేవాకేంద్రం

సొసైటీ ఫర్ రూరల్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ ద్వారా తెలంగాణలో 150 వెనుకబడిన మండలాల్లో తెలంగాణ పల్లె ప్రగతి (TKIGP) కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. దీనిలో భాగంగానే పల్లె సమగ్ర సేవా కేంద్రం (వన్ స్టాప్ షాప్) ను నెలకొల్పనున్నది. దీని ద్వారా అన్ని రకాల ఆర్థిక లావాదేవీలు జరుపబడతాయి. ముఖ్యంగా లబ్ధిదారులకు ఉపాధీ కూలీ చెల్లింపు పింఛన్లు మొదలన చెల్లింపులు ఇతర ఆర్థిక అంశాలు జరుపబడతాయి. ఈ పల్లె సమగ్ర సేవా కేంద్రం స్వయం ప్రతిపత్తి గల కేంద్రంగా వ్యవహరిస్తూ, మీ–సేవా, ఇతర బ్యాంక్‌లతో అనుసంధానంగా పనిచేస్తుంది. అంతేకాకుండా MGNREGS మరియు పెన్షన్ల చెల్లింపులు ఈ పల్లె సమగ్ర సేవా కేంద్రం నుండి జరుగుతాయి. పల్లె సమగ్ర సేవా కేంద్రం ద్వారా లబ్ధిదారులకు అనేక లాభాలు ఉన్నాయి. ముఖ్యంగా వీరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది, అనుకూలంగా, పారదర్శకంగా, జావాబుదారీ తనంతో ఉంటుంది. అంతేకాకుండా వారి ఆర్థిక అంశాలకు సంబంధించిన సమస్యల పరిష్కారిస్తుంది.

*– శ్రీ కె. యాదయ్య, టిసిపార్డ్*

Printed & Published by: Anita Ramachandran, Commissioner, on behalf of TSIPARD, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. Telangana, Published at TSIPARD, Rajendranagar, Hyderabad-500 030 **Editor : Anita Ramachandran**



SthanikaColor59_66_August15.indd 66 15/08/15 3:33 AM